సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం

వెల: ₹ 7.00


సంపుటి: 15

సంచిక: 315

ఆదివారం

5-2-2023

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | MUMBAI | BANGALORE | CHENNAI | DELHI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



'పారదర్శకతతో పథకాలు అమలు చేస్తే చిట్టచివరి వ్యక్తికి కూడా సంక్షేమం అందుతుంది'



తేజ్‌నారాయణ్ అర్ధ సెంచరీ

జింబాబ్వే, వెస్టిండీస్ జట్ల మధ్య తొలి టెస్టు తొలి రోజు ఆటకు వర్షం దెబ్బ కొట్టింది. బులవాయోలో శనివారం మొదలైన ఈ మ్యాచ్‌లో తొలి రోజు వర్షం కారణంగా ఆట ముగిసే సమయానికి వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 51 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 112 పరుగులు సాధించింది. విండీస్ దిగ్గజ క్రికెటర్ శివనారాయణ్ చందర్‌పాల్ కుమారుడు తేజ్‌నారాయణ్ చందర్‌పాల్ (170 బంతుల్లో 55 బ్యాటింగ్; 8 ఫోర్లు) కెరీర్‌లో రెండో అర్ధ సెంచరీ చేశాడు. కెప్టెన్ క్రెయిగ్ బ్రాత్‌వైట్ (138 బంతుల్లో 55 బ్యాటింగ్; 2 ఫోర్లు) కూడా క్రీజులో ఉన్నాడు.

ముంబైను నిలువరించిన హైదరాబాద్

ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్‌ఎల్) టోర్నీలో హైదరాబాద్ ఫుట్‌బాల్ క్లబ్ (ఎఫ్‌సీ) ఖాతాలో మూడో 'డ్రా' చేరింది. ముంబై సిటీ ఎఫ్‌సీ జట్టుతో శనివారం ముంబైలో జరిగిన మ్యాచ్‌ను హైదరాబాద్ 1-1తో 'డ్రా'గా ముగించింది. 23వ నిమిషంలో డియాజ్ గోల్‌తో ముంబై 1-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. 65వ నిమిషంలో హితేశ్ శర్మ గోల్‌తో హైదరాబాద్ స్కోరును సమం చేసింది. 16 మ్యాచ్‌లు ఆడిన హైదరాబాద్ 36 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది.



జాతీయ రికార్డుతో జ్యోతికి రజతం



సాక్షి, హైదరాబాద్: మిరామస్ ఎలైట్ ఇండోర్ ట్రాక్ అంతర్జాతీయ అథ్లెటిక్స్ మీట్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన ఆంధ్రప్రదేశ్ అమ్మాయి జ్యోతి యర్రాజీ 60 మీటర్ల హర్డిల్స్‌లో రజత పతకం సాధించింది. అంతేకాకుండా 60 మీటర్ల హర్డిల్స్‌లో కొత్త జాతీయ రికార్డు నెలకొల్పింది. ఫ్రాన్స్‌లో జరిగిన ఈ మీట్‌లో విశాఖపట్నంకు చెందిన జ్యోతి ఫైనల్ రేసును 8.17 సెకన్లలో ముగించింది. సైప్రస్ అథ్లెట్ డాఫ్నీ జార్జియు కూడా 8.17 సెకన్లలోనే రేసును ముగించింది. అయితే రియాక్షన్ టైమ్ ఆధారంగా డాఫ్నీ (0.145 సెకన్లు) స్వర్ణ పతకం దక్కించుకోగా... జ్యోతి (0.175 సెకన్లు) ఖాతాలో రజతం చేరింది. అంతకుముందు హీట్స్‌లో జ్యోతి 8.18 సెకన్లతో జాతీయ రికార్డును సృష్టించగా... ఫైనల్లో తన రికార్డును ఆమె మరోసారి సవరించింది.

ప్రణయ్‌కు పసిడి పతకం


ప్రణయ్


రుచిత


ఆశీర్వాద్

సాక్షి, హైదరాబాద్: ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో తెలంగాణ క్రీడాకారుల తమ పతకాల వేట కొనసాగిస్తున్నారు. భోపాల్‌లో జరుగుతున్న ఈ క్రీడల్లో శనివారం అథ్లెటిక్స్ బాలుర ట్రిపుల్ జంప్‌లో తెలంగాణ ప్లేయర్ కొత్తూరి ప్రణయ్ పసిడి పతకాన్ని సొంతం చేసుకోగా.. బాలికల 100 మీటర్ల హర్డిల్స్‌లో నామాయి రుచిత రజత పతకాన్ని గెల్చుకుంది. శుక్రవారం 1500 మీటర్ల రేసులో సుమిత్ కాంస్య పతకాన్ని దక్కించుకున్నాడు. శనివారం జరిగిన జూనియర్ పురుషుల సైక్లింగ్ కెరిన్ రేసు వ్యక్తిగత విభాగంలో ఆశీర్వాద్ సక్సేనా మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని సాధించాడు. బ్యాడ్మింటన్‌లో అండర్-19 బాలుర సింగిల్స్ విభాగంలో కె.లోకేశ్ రెడ్డి తెలంగాణకు స్వర్ణ పతకాన్ని అందించాడు. ఫైనల్లో లోకేశ్ రెడ్డి 21-19, 15-21, 22-20తో అభినవ్ ఠాకూర్ (పంజాబ్)పై గెలుపొందాడు. బాక్సింగ్‌లో బాలుర 51 కేజీల విభాగంలో బిలాల్... బాలికల 75 కేజీల విభాగంలో గుణనిధి పతంగె కాంస్య పతకాలు సాధించారు. పతకాల పట్టికలో ప్రస్తుతం తెలంగాణ పది పతకాలతో 14వ ర్యాంక్‌లో ఉంది.

వరల్డ్ గ్రూప్-2కు పడిపోయిన భారత్

డెన్మార్క్ చేతిలో పరాజయం



హిలెరాడ్ (డెన్మార్క్): ప్రపంచ పురుషుల టీమ్ టెన్నిస్ టోర్నమెంట్ డేవిస్ కప్‌లో 2019లో కొత్త ఫార్మాట్ మొదలుపెట్టాక... భారత జట్టు తొలిసారి వరల్డ్ గ్రూప్-2కు పడిపోయింది. డెన్మార్క్ జట్టుతో ఆదివారం ముగిసిన వరల్డ్ గ్రూప్-1 ప్లే ఆఫ్ మ్యాచ్‌లో భారత్ 2-3 తేడాతో ఓడిపోయింది. తొలి రోజు రెండో సింగిల్స్‌లో సుమిత్ నగాల్ 4-6, 6-3, 6-4తో ఆగస్ట్ హోమ్‌గ్రెన్‌ను ఓడించడంతో భారత్ స్కోరున 1-1తో సమం చేసింది. అయితే రెండో రోజు డబుల్స్ మ్యాచ్‌లో హోల్గర్ రూన్-ఇంగిల్డ్‌సెన్ జోడీ 6-2, 6-4తో 65 నిమిషాల్లో రోహన్ బోపన్న-యూకీ బాంబ్రీ ద్వయంపై గెలిచి డెన్మార్క్‌కు 2-1తో ఆధిక్యం అందించింది. నాలుగో మ్యాచ్‌లో హోల్గర్ రూన్ 7-5, 6-3తో సుమిత్ నగాల్‌పై నెగ్గడంతో డెన్మార్క్ 3-1తో విజయాన్ని ఖరారు చేసుకుంది. ఫలితం తేలిపోవడంతో... నామమాత్రమైన ఐదో మ్యాచ్‌లో భారత ప్లేయర్ ప్రజ్నేశ్ గుణేశ్వరన్ 6-4, 7-6 (7/1)తో ఎల్మెర్ మోలెర్‌ను ఓడించాడు.

'మా వద్దా స్పిన్ అస్త్రాలు ఉన్నాయి'

- ఆసీస్ బౌలింగ్ బృందంపై కమిన్స్ విశ్వాసం
- తొలి టెస్టుకు అందుబాటులో గ్రీన్!


మీడియా సమావేశంలో ఆస్ట్రేలియా జట్టు కెప్టెన్ కమిన్స్, కోచ్ మెక్‌డొనాల్డ్

బెంగళూరు: భారత గడ్డపై టెస్టు సిరీస్ అంటే స్పిన్ బౌలింగ్ ప్రాధాన్యత ఏమిటో అందరికీ తెలుసు. అశ్విన్, జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్‌లాంటి స్పిన్నర్లను ఎదుర్కొని ఆస్ట్రేలియా ఎలా పరుగులు సాధిస్తుందనేది ఆసక్తికరం. అయితే మరోవైపు తమ స్పిన్ కూడా బలమైందేనని ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ నమ్ముతున్నాడు. ఈ నెల 9 నుంచి బోర్డర్-గావస్కర్ ట్రోఫీ ప్రారంభం కానున్న నేపథ్యంలో కమిన్స్ శనివారం మీడియాతో మాట్లాడాడు. తమ జట్టులోనూ నాణ్యమైన స్పిన్నర్లు ఉన్నారని, భిన్నమైన ప్రత్యామ్నాయాలు అందుబాటులో ఉన్నాయని కమిన్స్ అన్నాడు. ఈ సిరీస్‌లో నాథన్ లయన్ ఆసీస్ ప్రధానాస్త్రం కాగా, ఇతర స్పిన్నర్లు అతనికి అండగా నిలవనున్నారు. 'మా జట్టులోనూ ఆఫ్‌స్పిన్నర్, లెగ్‌స్పిన్నర్, లెఫ్టార్మ్ పేసర్... ఇలా భిన్నమైన బౌలర్లు అందుబాటులో ఉన్నారు. అయితే పరిస్థితులను బట్టి 20 వికెట్లు తీయగల సామర్థ్యం ఉన్న బౌలింగ్ బృందాన్నే ఎంచుకుంటాం. నాగపూర్‌లో తొలి టెస్టు సమయానికే స్పష్టత వస్తుంది' అని కమిన్స్ చెప్పాడు. తమ స్పిన్నర్లపై మేనేజ్‌మెంట్‌కు గట్టి నమ్మకం ఉందని అతను వెల్లడించాడు. 'ఆస్టన్ అగర్ మంచి ప్రతిభావంతుడు. గత రెండు విదేశీ పర్యటనల్లో ఆడిన స్వెప్సన్‌కు అనుభవం వచ్చింది. మర్ఫీ కూడా గత సిరీస్ ఆడాడు. ట్రవిస్ హెడ్ కూడా మంచి ఆఫ్‌స్పిన్ వేయగలడు. కాబట్టి వీరంతా లయన్‌కు సహకరించగలరు' అని ఆసీస్ కెప్టెన్ అభిప్రాయపడ్డాడు. అయితే స్పిన్‌పై చర్చలో తమ పేస్ బౌలర్ల పదును గురించి ఎవరూ చర్చించడం లేదని కమిన్స్ వ్యాఖ్యానించాడు. 'అన్ని పరిస్థితుల్లోనూ సత్తా చాటగల పేస్ బౌలర్లు మాకు ఉన్నారు. పేస్‌కు పెద్దగా సహకరించని సిడ్నీ పిచ్‌లపై కూడా వారు చెలరేగారు. గత భారత పర్యటనలో రాంచీ టెస్టులో నేను మంచి ప్రదర్శన కనబర్చడం మరచిపోలేను. ఈసారి నాపై మరింత బాధ్యత ఉంది' అని కంగారూ టీమ్ సారథి పేర్కొన్నాడు. మరోవైపు వేలి గాయం నుంచి కోలుకుంటున్న ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్ తొలి టెస్టు ఆడే అవకాశాలు మెరుగవుతున్నాయి. తాజా సన్నాహక శిబిరంలో అతను బాగా బౌలింగ్ చేశాడని, బ్యాటింగ్‌లో కొంత అసౌకర్యంగా ఉన్నా... మ్యాచ్ సమయానికి కోలుకుంటే తుది జట్టులో స్థానం ఖాయమని ఆస్ట్రేలియా హెడ్ కోచ్ ఆండ్రూ మెక్‌డొనాల్డ్ వెల్లడించాడు. గ్రీన్ టీమ్‌లోకి వస్తే అదనపు స్పిన్నర్‌ను ఆడించేందుకు ఆసీస్‌కు అవకాశం ఉంటుంది.

'రివర్స్ స్వింగ్' పని చేస్తుంది: క్యారీ

భారత్‌లో స్పిన్ బౌలింగ్ ప్రభావం గురించే అంతా మాట్లాడుతున్నారని, అయితే రివర్స్ స్వింగ్ తమను ఇబ్బంది పెట్టవచ్చని ఆస్ట్రేలియా వికెట్ కీపర్ అలెక్స్ క్యారీ అభిప్రాయపడ్డాడు. 2018లో ఆసీస్ 'ఎ' తరఫున ఇక్కడ ఆడినప్పుడు స్పిన్ కోసం సిద్ధమైతే భారత పేసర్లు రివర్స్ స్వింగ్‌తో తమను పడగొట్టారని గుర్తు చేసుకున్నాడు. బుమ్రా, పంత్‌లాంటి ఆటగాళ్లు లేక ప్రస్తుత భారత జట్టు కొంత బలహీనంగా కనిపిస్తోందని, కొద్దిగా కష్టపడితే ఆస్ట్రేలియా టెస్టు సిరీస్ గెలిచే అవకాశం ఉందని మాజీ కెప్టెన్ గ్రెగ్ చాపెల్ వ్యాఖ్యానించాడు. టీమిండియా కోహ్లిపై అతిగా ఆధారపడుతోందన్న చాపెల్... ఖాజా, లబుషేన్‌లాంటి ఆటగాళ్లకు ఇది అతి పెద్ద పరీక్షగా అభివర్ణించాడు.

'టాప్'లోకి శ్రీనిధి డెక్కన్ ఎఫ్‌సీ



సాక్షి, హైదరాబాద్: జాతీయ ఫుట్‌బాల్ 'ఐ' లీగ్ చాంపియన్‌షిప్‌లో శనివారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో శ్రీనిధి డెక్కన్ ఎఫ్‌సీ (హైదరాబాద్) 3-0 గోల్స్ తేడాతో చర్చిల్‌బ్రదర్స్ (గోవా) ఎఫ్‌సీ జట్టును ఓడించింది. 15 మ్యాచ్‌లు పూర్తి చేసుకున్న శ్రీనిధి జట్టు 31 పాయింట్లతో అగ్రస్థానానికి దూసుకొచ్చింది. చర్చిల్ బ్రదర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో శ్రీనిధి డెక్కన్ జట్టు తరఫున డేవిడ్ కాస్టనెడా (55వ ని.లో), రాముల్ ఉన్‌చుంగా (71వ ని.లో), లూయిస్ ఒగాన (90+2వ ని.లో) ఒక్కో గోల్ సాధించారు.

రంజీ ట్రోఫీ సెమీస్‌లో సౌరాష్ట్ర

- క్వార్టర్ ఫైనల్లో పంజాబ్‌పై గెలుపు
- పార్థ్ ఆల్‌రౌండ్ ప్రదర్శన



రాజ్‌కోట్: మాజీ చాంపియన్ సౌరాష్ట్ర రంజీ ట్రోఫీ దేశవాళీ క్రికెట్ టోర్నీలో సెమీఫైనల్లోకి అడుగుపెట్టింది. పంజాబ్ జట్టుతో ముగిసిన ఐదు రోజుల క్వార్టర్ ఫైనల్లో జైదేవ్ ఉనాద్కట్ నాయకత్వంలోని సౌరాష్ట్ర 71 పరుగుల తేడాతో గెలుపొందింది. 252 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడానికి ఓవర్‌నైట్ స్కోరు 52/2తో రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన పంజాబ్ 89.1 ఓవర్లలో 180 పరుగుల వద్ద ఆలౌటై ఓడిపోయింది. కెప్టెన్ మన్‌దీప్ సింగ్ (45; 4 ఫోర్లు) టాప్ స్కోరర్. సౌరాష్ట్ర స్పిన్నర్లు పార్థ్ భుత్ (5/89), ధర్మేంద్ర సింగ్ జడేజా (3/56), యువరాజ్ డోడియా (2/35) పంజాబ్ జట్టును దెబ్బ తీశారు. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' పార్థ్ భుత్ (162 పరుగులు; 8 వికెట్లు) ఆల్‌రౌండ్ ప్రదర్శనతో సౌరాష్ట్ర విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈనెల 8 నుంచి జరిగే సెమీఫైనల్స్‌లో మధ్యప్రదేశ్‌తో బెంగాల్ (ఇండోర్‌లో); కర్ణాటకతో సౌరాష్ట్ర (బెంగళూరులో) ఆడతాయి.

'నా అకాడమీని ఆక్రమిస్తున్నారు'

భారత దిగ్గజ అథ్లెట్ పీటీ ఉష ఆవేదన



తిరువనంతపురం: అథ్లెటిక్ దిగ్గజం, భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) అధ్యక్షురాలు, రాజ్యసభ సభ్యురాలు పీటీ ఉష కన్నీళ్ల పర్యంతమైంది. కోజికోడ్‌లోని తన అకాడమీలో ప్రైవేట్ వ్యక్తుల నుంచి ఎదుర్కొంటున్న సమస్యలపై ఆవేదన వ్యక్తం చేసింది. అక్కడి భద్రతపై కూడా ఉష తన బాధను వెల్లడించింది. 'నా అకాడమీ మధ్యలోనే అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు. మేం బౌండరీ నిర్మించుకునేందుకు కూడా అడ్డు పడుతున్నారు. అదేమని అడిగితే దురుసుగా మాట్లాడుతూ బెదిరిస్తున్నారు. దీనిపై కేరళ ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేశాను. ఆయన చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా. నా అకాడమీలోని 25 మంది మహిళా అథ్లెట్లలో 11 మంది ఉత్తరాదికి చెందినవారు. వారి భద్రత మాకు ముఖ్యం' అని ఉష పేర్కొంది. సుమారు 30 ఎకరాల ఈ అకాడమీ స్థలాన్ని కేరళలోని గత కాంగ్రెస్ ప్రభుత్వం ఉషకు 30 సంవత్సరాల కాలానికి లీజుకు ఇచ్చింది. గత జూలైలో రాజ్యసభకు నామినేట్ అయిన తర్వాత తనపై ఇలాంటి వేధింపులు పెరిగాయని ఉష చెబుతోంది. దురదృష్టవశాత్తూ ప్రతీ రాజకీయ పార్టీ తనను మరో పార్టీ సానుభూతిపరురాలిగా చూస్తోందని, అయితే తనకు ఎలాంటి రాజకీయాలు తెలియవని ఉష తన బాధను ప్రకటించింది.

కోల్‌కతా శుభారంభం



బెంగళూరు: ప్రైమ్ వాలీబాల్ లీగ్ (పీవీఎల్) రెండో సీజన్‌లో డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కతా థండర్‌బోల్ట్స్ శుభారంభం చేసింది. శనివారం జరిగిన తొలి మ్యాచ్‌లో కోల్‌కతా 15-11, 15-11, 15-14, 10-15, 14-15తో బెంగళూరు టోర్పెడోస్ జట్టును ఓడించింది. కోల్‌కతా వరుసగా మూడు సెట్‌లు గెలిచి విజయాన్ని ఖాయం చేసుకుంది. ఈ లీగ్ నిబంధనల ప్రకారం ఫలితంతో సంబంధం లేకుండా రెండు జట్లు నిర్ణీత ఐదు సెట్‌లు ఆడాల్సి ఉంటుంది. ఈ గెలుపుతో కోల్‌కతా ఖాతాలో రెండు పాయింట్లు చేరాయి. నేడు జరిగే మ్యాచ్‌లో కాలికట్ హీరోస్‌తో ముంబై మిటియోస్ తలపడతాయి.

మామూలు ఆరోగ్య సమస్యలుగా పొరబడే క్యాన్సర్లు

జబ్బులో కాలేయకండి!

ఎక్కడైనా పొరబడితే 'పప్పులో కాలేశార'ని అంటుంటారు. ఇలా పప్పులో కాలేసినా ఫర్లేదు కానీ జబ్బుల్లో కాలేయకూడదు. ఎందుకంటే ఒక్కోసారి ఆ జబ్బు క్యాన్సర్ కూడా కావచ్చు. తలనొప్పి వస్తుంది. పెయిన్ కిల్లర్ కొనుక్కుంటాం. మలవిసర్జనలో కాస్త రక్తం కనిపించవచ్చు. పైల్స్ అనుకుంటాం. ఇంటర్‌నెట్లో ఏదో చూస్తాం. ఇంకేదో అనుకుంటాం. ఈ 'ఇంకేదో' అనేది వేడి చేయడం వల్లనో, ఎక్కువగా ప్రయాణాలు చేయడం వల్ల వచ్చిన అలసట, నీరసం, నిస్సత్తువగానో పొరబడి మెడికల్ షాపుకు వెళ్లి 'ఓవర్ ద కౌంటర్' మెడిసిన్స్ కొనుక్కుంటాం. కానీ జబ్బును కొనుక్కుంటున్నామేమో, జబ్బులో కాలేస్తున్నామేమో, ఆ జబ్బు క్యాన్సర్ కావచ్చేమో అని కూడా ఒకసారి ఆలోచించాలి. ఆ ఆలోచన, మనం పెంపొందించుకునే అవగాహన మన ప్రాణాలు రక్షించవచ్చు.

మనం 'చాలా మామూలే' అనుకునే కొన్ని సమస్యలున్నాయి. వాస్తవంగా చూసినా అవి చాలా సాధారణ ఆరోగ్య సమస్యలే. కానీ ఒకవేళ అవి కాస్తంత ఎక్కువ కాలమో లేదా కనిపించాల్సిన దానికంటే ఎక్కువ తరచుగానో కనిపిస్తే.. నిర్లక్ష్యం చేయకూడదు. కొద్దిగా ఎక్కువగా దృష్టి పెట్టాలి. మామూలు సమస్యలుగా పొరబడే కొన్ని క్యాన్సర్ల గురించి తెలుసుకుందాం.



తలనొప్పి : తరచుగా అందరికీ వచ్చేదే. చికాకు, పనుల ఒత్తిడి, ఎండ, కొన్ని రకాల వాసనలవంటి కారణాలతో మైగ్రేన్ లేదా తలనొప్పి అప్పుడప్పుడు రావడం చాలా సాధారణమే. కానీ తలనొప్పి వచ్చినప్పుడల్లా మందులు వేసుకుంటూపోతే కాలేయం, కిడ్నీల మీద తీవ్ర ప్రభావం పడవచ్చు. అప్పటికీ తలనొప్పి తరచూ వస్తుంటే కారణం తెలుసుకోవడం అవసరం. మైగ్రేన్ వచ్చినప్పుడు తక్షణం వాడాల్సిన మందులు, మరోసారి రాకుండా తీసుకోవాల్సిన దీర్ఘకాలిక మందులు తీసుకుంటే మైగ్రేన్ తగ్గుతుంది. అయితే ఉదయం లేవగానే తల భారంగా అనిపించడం, నొప్పి తీవ్రంగా ఉండటం, వాంతులు, వికారం లాంటి లక్షణాలు కనిపిస్తుంటే మాత్రం అది బ్రెయిన్ ట్యూమర్‌కు సంకేతం కావచ్చు.

గొంతునొప్పి : చల్లటి పదార్థాలు తీసుకున్నా, కొత్తప్రదేశంలో తాగేనీరు మారినా గొంతునొప్పి, గొంతు బొంగురుపోవడం వంటి సమస్యలు కనిపిస్తాయి. రెండుమూడు రోజుల్లో తగ్గితే సరి. కానీ ఓ కోర్సుగా మందులు వాడాక కూడా అదే సమస్య మళ్లీ మళ్లీ కనిపిస్తుంటే మాత్రం డాక్టర్‌ను సంప్రదించడం తప్పనిసరి. థైరాయిడ్ క్యాన్సర్, గొంతు సంబంధిత క్యాన్సర్, లంగ్ క్యాన్సర్‌లోని కొన్ని లక్షణాలు తొలిదశలో ఇలాగే ఉంటాయి.

దగ్గు, ఆయాసం : ముఖ్యంగా సిగరెట్టు తాగే వాళ్లలో ఇలాంటి లక్షణాలు మామూలే. అందుకే వాళ్లు కాస్త నిర్లక్ష్యం చేసే అవకాశమూ ఉంది. కానీ స్మోకింగ్ అలవాటు క్యాన్సర్‌కు దారితీయవచ్చనీ, అప్పుడు ఆగకుండా దగ్గు రావడం, కళ్లె/తెమడ పడటం, ఆయాసం వంటి లక్షణాలు కనిపించవచ్చు. అలా కనిపిస్తే లంగ్ క్యాన్సర్ కావచ్చేమో అని పరీక్షలు చేయించుకుని, లేదని తెలిస్తే హాయిగా ఉండవచ్చు. కాకపోతే పొగతాగే అలవాటు మానేయాలి.

కడుపు ఉబ్బరం, మంట : వేళకు ఆహారం తీసుకోకపోవడం, నోరూరించే అనారోగ్య పదార్థాలు, నిద్రలేమి, ఒత్తిడి వంటి కారణాలతో కడుపులో మంట, తేన్పులు, ఉబ్బరం, ఆకలి తగ్గడం, వికారం వంటి లక్షణాలు తరచూ కనిపిస్తుంటాయి. వెంటనే ఓ యాంటాసిడ్స్ మాత్ర వాడేస్తాం. ఇలాంటివారు ఆరోగ్యకరమైన జీవనశైలి అలవరచుకోవాలి. ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు తీసుకుంటూ, నీళ్లు ఎక్కువగా తాగుతూ ఉన్నప్పటికీ ఇదే సమస్య మాటిమాటికీ వస్తూ ఉంటే ఒకసారి ఎందుకైనా మంచిది ఎండోస్కోపీ, స్కానింగ్ లాంటి పరీక్షలు చేయించాలి. ఎందుకంటే జీర్ణవ్యవస్థకు సంబంధించిన క్యాన్సర్లు, కాలేయం, పాంక్రియాస్, గాల్‌బ్లాడర్ క్యాన్సర్లు తొలి దశలోనే బయటపడతాయి.

మూత్రవ్యవస్థలో తేడాలు : తరచూ మూత్రంలో రక్తం కనిపించడం, ఆగిఆగిరావడం, మంట వంటి లక్షణాలు కనిపించినప్పుడు వేడి చేసిందని చాలామంది అంటుంటారు. మూత్రంలో ఇన్ఫెక్షన్లు, కిడ్నీల్లో రాళ్లు వంటి కారణాలతో ఈ లక్షణాలు కనిపించవచ్చు. ఇవి మరీ తీవ్రంగా ఉండి చికిత్సలకు లొంగకపోతే యూరినరీ బ్లాడర్‌కు సంబంధించిన క్యాన్సర్ కావచ్చేమోనని అనుమానించాలి. 50 ఏళ్లపైబడిన పురుషుల్లో ప్రోస్టేట్ క్యాన్సర్ లక్షణాలూ ఇలాగే ఉండవచ్చు.

మహిళల విషయంలో... నెలసరిమధ్య రక్తస్రావం, పొట్టభారంగా ఉండటం, ఆకలి మందగించడం, స్త్రీలలో నెలసరి ముందు ఉండే సమస్యలుగా (పీఎమ్‌ఎస్)గా పొరబడవచ్చు. కానీ ఒవేరియన్, యుటెరైన్ క్యాన్సర్లు ఇలాగే వ్యక్తం కావచ్చు.

మలవిసర్జనలో తేడాలు : అజీర్తి, విరేచనాలు, మలవిసర్జనలో రక్తం పడటం వంటి లక్షణాలు.... ఆహారపు అలవాట్లు మారినప్పుడు పైల్స్, ఫిషర్, ఫిస్టులా సమస్యల్లో కనిపించవచ్చు. కానీ మలవిసర్జన సమయంలో ఎప్పుడూ రక్తం పడుతుంటే మాత్రం దాన్ని పైల్స్ అనుకోకూడదు. కొలోన్ క్యాన్సర్ కూడా కావచ్చు. అందుకే ఒకసారి సిగ్మాయిడోస్కోపీ, కొలనోస్కోపీ వంటి పరీక్షలు చేయించుకుని సమస్య ఏమిటో తెలుసుకుని, అది క్యాన్సర్ కాకపోతే నిశ్చింతగా ఉండవచ్చు.

డా. సీహెచ్. మోహన వంశీ
చీఫ్ సర్జికల్ ఆంకాలజిస్ట్,
ఒమెగా హాస్పిటల్స్, హైదరాబాద్
ఫోన్ నంబరు: 9849022121



హెల్త్

● మోడ్రన్ అడ్వాన్స్‌డ్ యాప్స్ ఫర్ హార్ట్ అండ్ హెల్త్

గుండె గుబులు... ముందే పసిగట్టు!



నడక కోసం మొబైల్‌లోనో లేదా మీ వాచ్‌లోనో 'యాప్'లు ఉండి... రోజుకు ఎన్ని అడుగులు వేస్తున్నారు, ఎన్ని క్యాలరీలు బర్న్ చేస్తున్నారు, ఎంత నిద్రపోతున్నారు... ఇంకెంత అవసరం లాంటి విషయాలు తెలుపుతుండటం అందరికీ తెలిసిందే. కానీ కొన్ని అడ్వాన్స్‌డ్ యాప్స్ ఉన్నాయి. అవి ఇంకా చాలా విషయాలు చెబుతాయి. ఈ యాప్స్ గురించి తెలుసుకుంటే... అకస్మాత్తు ప్రమాదాల్ని, చాలా మరణాల్ని, నివారించుకోవచ్చు. మన ఆత్మీయులను రక్షించుకోవచ్చు. పైగా ఇవన్నీ ఫ్రీ యాప్స్. అలాంటి కొన్ని 'అడ్వాన్స్‌డ్ యాప్స్' గురించి తెలుసుకుందాం.

అంతా ఆరోగ్యంగా కనిపిస్తుంటారు. వ్యాయామాలు చేస్తూ ఫిట్‌గా ఉన్నట్టూ ఉంటారు. కానీ.. ఉన్నట్టుండి గుండెపట్టుకుని కూలబడిపోతుంటారు. ఇలాంటి సంఘటనలు మనకు తెలిసిన వాళ్లలోనే ఎన్నెన్నో చూస్తుంటాం. ఈ కింది యాప్స్‌తో వీటిలో చాలావరకు నివారించడానికి వీలవుతుంది. అవేమిటంటే...



'హార్ట్ ఫెయిల్యూర్ అండ్ స్ట్రోక్ హెల్పర్' : ఇది 'అమెరికన్ హార్ట్ అసోసియేషన్' (ఏహెచ్‌ఏ) అండ్ 'అమెరికన్ స్ట్రోక్ అసోసియేషన్'ల సాంకేతికతతో సహాయంతో రూపొందిన యాప్. గుండెపోటు, గుండెజబ్బులు, పక్షవాతాల గురించి ఎంతో విలువైన సమాచారాన్ని అనునిత్యం ఇస్తుంటుంది. గుండె లక్షణాలను గమనిస్తుంటుంది. వాటిని బట్టి మందుల వాడకాన్ని గమనిస్తూ... మనం డాక్టర్‌తో ఏయే అంశాల గురించి చర్చించాల్సిన అవసరముందో ముందునుంచే హెచ్చరిస్తుంటుంది.

ఏ విషయాలు చెబుతుందంటే/ఫీచర్స్ ఏమిటంటే...

● మన అలవాట్లు, జీవనశైలిని గమనిస్తూ... వాటి వల్ల గుండెకు ఏం జరుగుతుందో ఓ కన్నేసి ఉంచి, డాక్టర్‌ను కలిసినప్పుడు ఏయే అంశాల గురించి మాట్లాడాలో వివరిస్తుంది. ● ముందే 'హార్ట్ ఫెయిల్యూర్' కండిషన్‌తో బాధపడే రోగులకు ఇంకా ఎక్కువ మార్గదర్శకంగా ఉంటుంది. ● మీరు ఇదే యాప్‌తో డాక్టర్‌తో అనుసంధానితమై ఉంటే... మీ లక్షణాల్ని డాక్టర్‌కూ చేరవేస్తూ ఉంటుంది. దాంతో ఏదైనా విషయం మీరు డాక్టర్‌తో చర్చించడం మరచినా... ఆ విషయాలన్నీ డాక్టర్‌కు తెలిసి ఉండటంతో ఫాలో అప్ సులువవుతుంది. ● మందుల వాడకం (మెడికేషన్ మేనేజ్‌మెంట్) గురించి కూడా హెచ్చరికలిస్తుంది. ● ఆరోగ్య ప్రస్థానంలో నమ్మకమైన సమాచారాన్ని సమకూరుస్తుంది.



రెడ్ క్రాస్ ఫస్ట్ ఎయిడ్ : దీన్నే సంక్షిప్తంగా 'ఐఆర్‌సీఎస్' ఆప్‌గా చెబుతుంటారు. ఇది మెడికల్ ఎమర్జెన్సీ సమయాల్లో ఎలాంటి మార్గదర్శకాలు పాటించాలో వివరిస్తుంది. ఆ అత్యవసరాల్లో చేయాల్సినవి చెబుతుండటం వల్ల ప్రాణరక్షణకు ఆస్కారం ఎక్కువగా ఉంటుంది.

ఏయే విషయాలు చెబుతుందంటే/ఫీచర్స్ ఏమిటంటే...

● మెడికల్ ఎమర్జెన్సీ సమయంలో ముందుగా ఏం చేయాలో చెబుతుంది కదా... ఆ తర్వాత నుంచి ఒకదాని తర్వాత మరొకటిగా (స్టెప్ బై స్టెప్) ఏయే ప్రక్రియలు చేస్తూ పోవాలో చెబుతుంది. చేయాల్సిందల్లా... ఓ ప్రక్రియ ముగియగానే స్క్రీన్ టచ్ చేయాలి. ఆ తర్వాతి ప్రక్రియ తెలుస్తుంది. ఇలా మెడికల్ ఎమర్జెన్సీలో డాక్టర్‌ను లేదా హాస్పిటల్‌ను చేరే లోపు చేయాల్సిన పనులన్నీ చేస్తూనే... పేషెంట్‌ను హాస్పిటల్‌కు తరలించవచ్చు. దాంతో ప్రాణరక్షణకు అవకాశాలు చాలా మెరుగవుతాయి. ● అవి చేయాల్సిన అవసరం వచ్చిన వారు... దగ్గరి మిత్రులు లేదా బంధువుల వంటి వారికి అదే సమయంలో మెసేజ్ పంపుతుంది. ● మనం ఆ సమయంలో చదవడానికి వీలుగా కీలకమైనవి 'పెద్ద పెద్ద' అక్షరాల్లో, అంతగా ముఖ్యం కానివి చిన్న అక్షరాల్లో కనిపిస్తుంటాయి. మనకు మనంగా చేసుకోలేనివి... అవి చూస్తూ చేయాలంటూ సహాయం కల్పించేవారిని కోరవచ్చు.



గూగుల్ ఫిట్ : 'ప్రపంచ ఆరోగ్య సంస్థ' (డబ్ల్యూహెచ్‌ఓ)తో మాత్రమే కాదు... మరో పక్క 'అమెరికన్ హార్ట్ అసోసియేషన్'తోనూ అనుసంధానితమై ఉంటుందీ గూగుల్ ఫిట్ యాప్.

ఏయే విషయాలు చెబుతుందంటే/ ఫీచర్స్ ఏమిటంటే...

గుండె ఆరోగ్యంగా ఉంచుకునేందుకు మీరు సాధించాల్సిన లక్ష్యాలను, అందుకు ఓ స్కోర్‌ను సూచిస్తుంది. మీరెన్ని పాయింట్‌లు సాధించాలో గుర్తుచేస్తుంటుంది. ఉదాహరణకు గుండె ఆరోగ్యం బాగుండాలంటే వారానికి కనీసం '150 హార్ట్ పాయింట్స్' సంపాదించేలా వ్యాయామం ఉండాలి. మనం హాయిగా లేదా తాపీగా నడుస్తూ పదివేల అడుగులు వేసినా దాంతో పెద్దగా ప్రయోజనం లేదు. నిమిషంలో 100 అడుగులు పడేలా నడిస్తే హార్ట్ స్కోర్‌లో 'ఒక పాయింట్' సాధించినట్టు అవుతుంది. అలా వారంలో 150 హార్ట్ పాయింట్స్ గనక సంపాదిస్తే అది గుండె ఆరోగ్యానికి ఎంతగానో మేలు. ఈ విధంగా గుండె ఆరోగ్యానికి కావాల్సిన పాయింట్లు మనం సాధిస్తున్నామా, మనం లక్ష్యానికి ఎంత దూరంలో ఉన్నాం... ఇలా ఎప్పటికప్పుడు చెబుతూ... గుండె ఆరోగ్యంగా ఉంచుకోవడంలో సహాయం చేస్తుంది.



పీజీ సీపీఆర్ : పీజీ సీపీఆర్ అనే యాప్‌తో ఎన్నో ఉపయోగాలుంటాయి. 'కార్డియాక్ అరెస్ట్' అయినప్పుడు అత్యవసరంగా 'కార్డియో పల్మునరీ రిససిటేషన్' (సీపీఆర్) అనే ప్రక్రియ చేయాలి. ఇందులో ఒక చేతి వేళ్లలో మరో చేతి వేళ్లు దూర్చినట్లుగా ఉంచి, సరిగ్గా ఎదు రొమ్ముపై మధ్యన ఉండే (స్టెర్నమ్) ఎముకపై ఒత్తిడి పడేలా లయబద్ధంగా నొక్కుతుంటారు. ఇందులో నిమిషానికి 100 - 120 సార్లు... ఇలా వేగంగా నొక్కుతుండాలి. ఇలా 5 సెం.మీ. నుంచి 6 సెం.మీ. మేరకు ఒత్తిడి పడేలా నొక్కాలి. ఇందులో ప్రతి 30 సార్లకు (కంప్రెషన్లకు) రెండుసార్లు నోటి దగ్గర శ్వాస ఇవ్వాల్సి ఉంటుంది. ఇది పేషెంట్‌ను బతికించే తక్షణ చికిత్స. అంటే 'బేసిక్ లైఫ్ సపోర్ట్' కోసం చేసేదన్నమాట. దాంతో ఆగిన గుండెను మళ్లీ స్పందించేలా చేయవచ్చు. ఈ సీపీఆర్ ప్రక్రియ అంతా పీజీ సీపీఆర్‌లో విపులంగా ఉంటుంది.

ఇవన్నీ పూర్తిగా ఉచితంగా లభ్యమయ్యే యాప్స్. గుండె రక్షణకు ఎంతో ఉపయోగపడతాయి. ఇవేగాక కొంత మొత్తం చెల్లించాల్సిన యాప్స్, కొంతవరకు ఉచిత సేవలు ఇచ్చి అటు తర్వాత డబ్బులు వసూలు చేసేవి చాలా ఉన్నాయి. కానీ మనకు ఉచితంగా సేవలందించే యాప్స్ గురించి తెలుసుకోవడం, అందుబాటులో ఉంచుకోవడం ఎంతైనా మేలు చేసే అంశం.




డాక్టర్ శరణ్ రెడ్డి,
సీనియర్ క్రిటికల్ కేర్ కన్సల్టెంట్

మెడి టిప్

తరచూ తలనొప్పా?

▮ చేతి గడియారాల రిపేర్ల వంటి అతి సూక్ష్మమైన పనిముట్లతో పనిచేసేవారు, ఎంబ్రాయిడరీ వంటివి చేతిపనులుగా చేసేవారు కంటిని ఒత్తిడికి గురికాకుండా చూస్తూ, కొద్దికొద్దిసేపు బ్రేక్ తీసుకోవడం అవసరం. ▮ పిల్లలు క్లాస్‌రూమ్‌లో బోర్డు కనిపించడం లేదన్నా, తలనొప్పి వస్తోందని చెప్పినా ఏమాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. తక్షణం ఐ సైట్ చెక్ చేయించాలి. కంటి చూపు బాగుందని తెలిశాక కూడా తలనొప్పి... దాంతో పాటు తల తిరగడం, వాంతుల వంటివి కనిపిస్తే తక్షణం న్యూరాలజిస్టును సంప్రదించాలి. ▮ రోజూ ప్రశాంతంగా కనీసం ఎనిమిది గంటల పాటు నిద్ర పోవాలి. ▮ తమకు సరిపడని ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి. కాఫీ, చాక్లెట్లు, కెఫిన్ ఎక్కువగా ఉండే శీతల పానియాలకు దూరంగా ఉండాలి. ▮ ఆల్కహాల్, పొగతాగడం వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలి. ఈ జాగ్రత్తలన్నీ తీసుకుంటున్నప్పటికీ రెండువారాలకు పైగా తలనొప్పి వస్తున్నా, తెల్లవారుజామున నిద్ర లేవగానే తలనొప్పి కనిపిస్తున్నా వెంటనే డాక్టర్‌ను తప్పక సంప్రదించాలి.





సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 15 సంచిక: 315

SUNDAY Special | ఆదివారం 5-2-2023

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | MUMBAI | BANGALORE | CHENNAI | DELHI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



చాట్‌జీపీటీ సరికొత్త చరిత్ర!

కృత్రిమ మేధ చాట్‌బోట్ అయిన చాట్‌జీపీటీకి నెలల వ్యవధిలోనే కోట్లాది మంది యూజర్లు వచ్చారు - 6లో



రాణి వెడలె.. బైబై బోయింగ్ 747

క్వీన్ ఆఫ్ స్కైస్‌కి ఘనమైన వీడ్కోలు చిట్టచివరి కార్గో విమానాన్ని కొనుగోలు చేసిన అట్లాస్ ఎయిర్‌లైన్స్ ఎక్కువ ఇంధనం వినియోగిస్తున్నందున ఈ విమానాల తయారీ బంద్ - 6లో



కేజ్రీవాల్ ఆఫీసు వద్ద బీజేపీ నిరసన

మద్యం స్కాంపై ఈడీ చార్జిషీట్‌లో పేరున్న ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ రాజీనామా కోరుతూ బీజేపీ ఆయన ఆఫీసు వద్ద నిరసన చేపట్టింది.
- వివరాలు 6లో▶




బృహస్పతి... ఉపగ్రహాల రాజు

సౌరకుటుంబంలోని గురుగ్రహం చుట్టూ మరో 12 ఉపగ్రహాలను సైంటిస్టులు కనిపెట్టారు. దాని ఉపగ్రహాల సంఖ్య 92కు పెరిగింది.
- వివరాలు 6లో▶



కర్ణాటక ఎన్నికల ఇన్‌చార్జిగా ప్రధాన్

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జిగా బీజేపీ అధిష్టానం కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను నియమించింది.
- వివరాలు 6లో▶



జార్ఖండ్‌లో ఆదివాసీలు తగ్గారు

జార్ఖండ్ ప్రభుత్వం చొరబాట్లను ప్రోత్సహిస్తుండటంతో ఆదివాసీల సంఖ్య తగ్గిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆరోపించారు.
- వివరాలు 6లో▶

న్యూస్‌రీల్

నేటి నుంచి పెద్దగట్టు జాతర



సమ్మక్క–సారలమ్మ జాతర తర్వాత రాష్ట్రంలో రెండో అతిపెద్దదైన శ్రీ లింగమంతుల స్వామి (పెద్దగట్టు) జాతర ఆదివారం గంపల ప్రదక్షిణతో ప్రారంభం కానుంది. సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం దురాజ్‌పల్లి గ్రామ శివారులో ఐదు రోజులపాటు ఈ జాతర కొనసాగనుంది.
- వివరాలు 12లో▶

ధరణి సమస్యలు ఎప్పట్లోగా పరిష్కరిస్తారు?



ధరణి పోర్టల్ ద్వారా రైతులకు ఎదురవుతున్న సమస్యలను ఎప్పటిలోగా ప్రభుత్వం పరిష్కరిస్తుందో సమాధానం చెప్పాలని బీజేపీ ఎమ్మెల్యే ఈటల డిమాండ్ చేశారు. ధరణిలో 25 లక్షల మంది రైతులు దరఖాస్తులు పెట్టుకొని, తమ సమస్యలను గురించి ఎక్కడ చెప్పాలో తెలీక ఇబ్బందులు పడ్డారన్నారు.
- వివరాలు 2లో▶

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడతాం




ప్రతి ఇంటికీ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సందేశాన్ని తీసుకెళ్లడమే లక్ష్యంగా రాష్ట్రంలో హాథ్ సే హాథ్ జోడో యాత్రలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే వెల్లడించారు. ఈ నెల 6న మేడారంలో యాత్రను ప్రారంభిస్తామన్నారు.
- వివరాలు 3లో▶

'హైటెక్ సెక్స్‌రాకెట్'లో అసిస్టెంట్ డైరెక్టర్

హైటెక్ సెక్స్‌రాకెట్ కేసులో అరెస్టుల పర్వం కొనసాగుతోంది. తాజాగా మరో ఇద్దరు నిందితులను ఏహెచ్‌టీయూ అరెస్టు చేసింది. ఈ కేసులో సురేశ్ బోయిన అనే టాలీవుడ్ అసిస్టెంట్ డైరెక్టర్ కూడా పోలీసులకు చిక్కాడు.
- వివరాలు 12లో▶

ఇదండీ సంగతి



4 కోట్ల మంది మా కుటుంబ సభ్యులే.. కేసీఆర్ మా పెద్ద..

మాది కుటుంబ పాలనే

శాసనసభలో మంత్రి కేటీఆర్

కేసీఆర్ అందరి సంక్షేమం కోసం పాటుపడుతున్నారు

పదేళ్లు నిండని పసిగుడ్డు తెలంగాణ.. ఇప్పుడు దేశానికే టార్చ్‌బేరర్

- ప్రధాని చెప్పే మాటలకు, వాస్తవాలకు పొంతనే లేదు.. కార్పొరేట్ శక్తుల మేలు కోసమే ఆయన పనిచేస్తున్నారు
- సీబీఐ, ఐటీ, ఈడీలను వేటకుక్కల్లా ప్రయోగిస్తున్నారని ఆరోపణ
- గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి సుదీర్ఘ సమాధానం
- సీఎం బదులుగా మాట్లాడిన కేటీఆర్.. బీజేపీ, మోదీ లక్ష్యంగా విమర్శలు
- లెక్కలు, క్లిప్పింగ్స్ చూపిస్తూ రెండున్నర గంటలపాటు సుదీర్ఘ ప్రసంగం



సాక్షి, హైదరాబాద్: ''తెలంగాణలో కుటుంబ పాలన సాగుతోందని విమర్శించే ప్రతిపక్షాలకు చెప్తున్నా.. ఔను తెలంగాణలో మాది కుటుంబ పాలనే. నూటికి నూరుపాళ్లు కుటుంబ పాలనే. రాష్ట్రంలోని 4 కోట్ల మంది మా కుటుంబ సభ్యులే. ఆ కుటుంబ పెద్ద కొడుకుగా కేసీఆర్ అందరి సంక్షేమం కోసం
మిగతా 2వ పేజీలో ▶

> దేశమంటే అదానీ, ప్రధాని మాత్రమే కాదు. 140 కోట్ల మంది ప్రజలు. ఒకరు అమ్మేవారు, మరొకరు కొనేవారు. సీబీఐ, ఐటీ, ఈడీలను వేటకుక్కల్లా వాడిన నీతి బాహ్య సర్కార్ బీజేపీది. తెలంగాణపై పగబట్టినట్టు సవతి తల్లి ప్రేమ చూపుతూ కేంద్రం ఆర్థిక పరమైన ఆంక్షలతో కుంగదీసే ప్రయత్నం చేస్తోంది. ఐటీఐఆర్‌ను రద్దు చేశాక కాకతీయ టెక్స్‌టైల్ పార్కు తదితరాలకు ఉత్తుత్తి మాటలే తప్ప ఇప్పటిదాకా ఇచ్చింది గుండుసున్నా. నా మాటలకు కట్టుబడి ఉన్నా - కేటీఆర్

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 50 సీట్లలో పోటీ చేస్తాం

అసెంబ్లీలో అక్బరుద్దీన్ ఒవైసీ ప్రకటన



కనీసం 15 మందితో సభలో అడుగుపెడతాం

కానీ రాజకీయంగా బీఆర్‌ఎస్‌తోనే ఉంటాం.

పాతబస్తీ అభివృద్ధిపై మంత్రులతో సమావేశం ఏర్పాటుకు సూచన

6న అసెంబ్లీ ఆవరణలోనే భేటీ ఏర్పాటు చేస్తాం: కేటీఆర్

సాక్షి, హైదరాబాద్: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 50 స్థానాల్లో పోటీ చేసి కనీసం 15 మంది ఎమ్మెల్యేలతో సభకు వస్తామని ఎంఐఎంపక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ స్పష్టం చేశారు. శనివారం అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా అక్బరుద్దీన్ మాట్లాడుతూ ప్రస్తుతం శాసనసభలో తాము ఏడుగురు ఎమ్మెల్యేలే ఉన్నామనే ప్రస్తావన, ఇతరులు ఎత్తిచూపడం కొంత బాధ కలిగిస్తోందన్నారు. ఏడుగురు సభ్యులున్న పార్టీకి సభలో గంట సమయం ఎందుకు కేటాయించాలంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఆయన పరోక్షంగా ప్రస్తావించారు. అందువల్ల ఈ విషయమై ఎంఐఎం అధ్యక్షుడితో చర్చిస్తామని, కనీసం 50 సీట్లలో పోటీచేసి 15 స్థానాల్లో తమ పార్టీ అభ్యర్థులు గెలుపొందే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. అయితే తాము రాజకీయంగా బీఆర్‌ఎస్‌తోనే ముందుకు సాగుతామని ప్రకటించారు. మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ప్రసంగంలో తనను ఉద్దేశించి ప్రతిపక్ష నేత అని సంబోధించడంపై సభాపతి స్పష్టత ఇవ్వాలని ఆయన కోరారు. ప్రతిపక్ష నేత
మిగతా 2వ పేజీలో ▶

చప్రాసీని పెట్టండి.. సమస్యలు చెప్పుకుంటాం

బీఏసీకి సభా నాయకుడు రారు	బీఏసీకే రాని అక్బర్‌కు సభా నాయకుడితో ఏం పని?
మంత్రులు అందుబాటులో ఉండరు	ఏడుగురు సభ్యులున్న పార్టీకి గంట టైమెందుకు?
ప్రభుత్వంపై అక్బరుద్దీన్ ఒవైసీ మండిపాటు	ఎంఐఎం పక్షనేతకు మంత్రి కేటీఆర్ కౌంటర్

గవర్నర్‌కు ధన్యవాద తీర్మానంపై చర్చలో సంవాదం

సాక్షి, హైదరాబాద్: 'ప్రభుత్వం ఇచ్చిన హామీలు, మంజూరైన పనులు పూర్తి కావడం లేదు. పాతబస్తీ అభివృద్ధి పనుల గురించి ప్రత్యేక సమావేశం పెడతానని పురపాలక శాఖ మంత్రి చెప్పి ఏడాది గడిచింది. అయినా ఇప్పటికీ సమావేశం జరగలేదు. హైదరాబాద్‌లోని పాత బస్తీలో తప్ప మిగతా అన్ని దిక్కులా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఈ విషయం ముఖ్యమంత్రికి, మంత్రులకు తెలుసు. కానీ వారెవరూ అందుబాటులో ఉండరు. బీఏసీ సమావేశానికి సభా నాయకుడు రారు. మరి మేం ఎవరిని అడగాలి? తెలంగాణ కోసం.. పాతబస్తీ అభివృద్ధి కోసం మీ చప్రాసిని కలవాలని చెబితే వారినైనా కలుస్తాం' అంటూ రాష్ట్ర ప్రభుత్వంపై ఏఐఎంఐఎం శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శనివారం ఉదయం శాసనసభ ప్రారంభం కాగానే గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని అధికారపక్ష సభ్యుడు సండ్ర వెంకటవీరయ్య ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడిన అక్బరుద్దీన్ ఒవైసీ... గవర్నర్ ప్రసంగంలో రాష్ట్రాభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి గవర్నర్ చెప్పిన తీరును మెచ్చుకుంటూనే... కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పునర్విభజన చట్టంలో ఇచ్చిన హామీల అమలు, రాష్ట్ర ప్రాజెక్టులకు జాతీయ హోదా, రాష్ట్రంలో రెండో అధికార భాషగా ఉర్దూ అమలు వంటి అంశాలతోపాటు పాతబస్తీ అభివృద్ధిపట్ల నిర్లక్ష్యంపై సర్కారుకు
మిగతా 2వ పేజీలో ▶



మూగబోయిన వాణి

ప్రముఖ గాయని వాణీ జయరామ్ కన్నుమూత

చెన్నైలోని నివాసంలో నెత్తుటి గాయాలతో మృతి

అనుమానాస్పద మరణంగా కేసు నమోదు

పలువురు సినీ, రాజకీయ ప్రముఖుల నివాళి

వివరాలు 11లో

లత–ఆశా–వాణి

భర్త ప్రోత్సాహంతో...

కొత్త నాయికలకు ఆ వాణీయే...

ఎస్సీ కమిషన్‌కు ఆ అధికారం లేదు

విద్యుత్ ఉద్యోగుల సీనియారిటీపై జారీచేసిన

ఉత్తర్వులను నిలిపివేసిన హైకోర్టు



సాక్షి, హైదరాబాద్: ఉద్యోగుల సర్వీస్ అంశాలపై విచారణ జరిపే అధికారం ఎస్సీ కమిషన్‌కు లేదని హైకోర్టు స్పష్టం చేసింది. విద్యుత్ శాఖ ఉద్యోగుల సీనియారిటీకి సంబంధించి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తూ, తదుపరి విచారణను ఈ నెల 27కు వాయిదా వేసింది. ట్రాన్స్‌కో, జెన్‌కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్‌లో ఉద్యోగుల సీనియారిటీని మెరిట్ ప్రాతిపదికన రూపొందించాలని 2001లో సర్కార్ జీవోలు జారీ చేసింది. అయితే ఈ జీవోలను నిలిపివేయాలని విద్యుత్ సంస్థల్లోని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం
మిగతా 10వ పేజీలో ▶

సుప్రీంకోర్టులో మరో తెలుగు న్యాయమూర్తి

జస్టిస్ పీవీ సంజయ్ కుమార్ నియామకానికి రాష్ట్రపతి ఆమోదం



సాక్షి, హైదరాబాద్: సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా మరో తెలుగు బిడ్డ జస్టిస్ పీవీ సంజయ్‌కుమార్ నియామకం అయ్యారు. ఈ మేరకు రాష్ట్రపతి శనివారం అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. 1963, ఆగస్టు 14న సంజయ్‌కుమార్ జన్మించారు. తల్లిదండ్రులు పద్మావతమ్మ, రామచంద్రారెడ్డి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1969 నుంచి 1982 వరకు అడ్వొకేట్ జనరల్‌గా రామచంద్రారెడ్డి విధులు నిర్వహించారు. వీరిది కడప జిల్లా అయినా సంజయ్‌కుమార్ పుట్టి పెరిగిందంతా హైదరాబాద్‌లోనే. నిజాం కాలేజీలో డిగ్రీ చదివిన తర్వాత.. ఢిల్లీ యూనివర్సిటీ నుంచి లా పూర్తి చేశారు. 1988లో న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు. 2000 నుంచి 2003 వరకు ప్రభుత్వ న్యాయవాదిగానూ సేవలందించారు. 2008, ఆగస్టు 8న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు అడిషనల్ జడ్జిగా బాధ్యతలు చేపట్టారు. 2010, జనవరి 20న శాశ్వత న్యాయమూర్తిగా నియామకం అయ్యారు. 2019, అక్టోబర్ 14న పంజాబ్–హరియాణా హైకోర్టుకు బదిలీపై వెళ్లారు. ఆపై మణిపూర్ హైకోర్టు సీజేగా పదోన్నతిపై వెళ్లారు.

సుప్రీంకోర్టుకు ఐదుగురు జడ్జీలు — కొలీజియం సిఫార్సులకు కేంద్రం ఓకే 6లో

బీఆర్‌ఎస్ చలో నాందేడ్!

మహారాష్ట్ర వైపు.. 'కారు' రూటు

- నేడు నాందేడ్‌లో కేసీఆర్ బహిరంగ సభ
- రాష్ట్రం బయట బీఆర్‌ఎస్ తొలి కార్యక్రమం
- గులాబీమయమైన మరాఠా పట్టణం
- కేబినెట్ భేటీ తర్వాత నేరుగా చేరుకోనున్న సీఎం కేసీఆర్

3లో



నాందేడ్‌లో ముస్తాబైన సభావేదిక

క్లుప్తంగా...

12 వరకు బడ్జెట్ సమావేశాలు

రేపు అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న హరీశ్



సాక్షి, హైదరాబాద్: ఈనెల 12న ద్రవ్య వినిమయ బిల్లుకు ఆమోద ముద్ర వేయడంతో ప్రస్తుత అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగియనున్నాయి. వచ్చే శని, ఆదివారాల్లోనూ (11,12 తేదీల్లో) సభ జరగనుంది. ఈ ఆదివారం అసెంబ్లీ సమావేశాలకు సెలవు కాగా, బడ్జెట్ ఆమోదానికి ఆదివారం ఉదయం (5న) 10.30 గంటలకు సీఎం కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. బడ్జెట్‌లో వివిధ రంగాలు, శాఖలకు చేసిన కేటాయింపులపై చర్చించాక దానికి ఆమోద ముద్ర తెలపనుంది. ఎన్నికల ముందు చివరి సాధారణ బడ్జెట్ కావడంతో ఇందులో జనాకర్షక అంశాలు, కొత్త పథకాలు, పాత పథకాలకు నిధుల కేటాయింపులు ఏ మేరకు పెంచుతారన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ కేబినెట్ భేటీ ప్రధానంగా బడ్జెట్ ఆమోదానికే పరిమితం కానున్నట్లు అధికార వర్గాల సమాచారం. సోమవారం ఉదయం 10.30 గంటలకు అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. కౌన్సిల్‌లో శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి బడ్జెట్ ప్రవేశపెడతారు. మంగళవారం సెలవు ఉంటుంది. బుధవారం 2023–24 వార్షిక బడ్జెట్‌పై సాధారణ చర్చ మొదలై, అదేరోజు ఆర్థికమంత్రి హరీశ్‌రావు సమాధానం చెప్పనున్నారు.

మరి మీ మేనిఫెస్టో సంగతేంటి?: రఘునందన్

సాక్షి, హైదరాబాద్: అసెంబ్లీ నిండు సభలో దుబ్బాక ఉప ఎన్నికల హామీల పేరుతో కరపత్రం ప్రదర్శిస్తూ మంత్రి కేటీఆర్ తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం సరైంది కాదని, మరి 2014 ఎన్నికల్లో మీ మేనిఫెస్టో సంగతేంటని బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు ప్రశ్నించారు. శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ, తనపై వ్యక్తిగత ఆరోపణలు చేసి సభలో వివరణ ఇచ్చేందుకు కనీసం రెండు నిమిషాలు సమయం ఇవ్వక పోవడం విచారకరమన్నారు. దుబ్బాక ఉప ఎన్నికల్లో 103 మంది అధికార పార్టీ ఎమ్మెల్యేలు రంగంలోకి దిగినా.. వారిని కాదని ప్రజలు తనను గెలిపించారని పేర్కొన్నారు. దుబ్బాక అభివృద్ధి కోసం తాను ప్రతిపాదనలు చేస్తే ప్రభుత్వం పక్కన పెట్టేసిందన్నారు. అంతకు ముందు అసెంబ్లీలో రఘునందన్‌రావు మాట్లాడుతూ.. నిధుల విషయంలో విపక్ష ఎమ్మెల్యేలపట్ల వివక్ష కొనసాగుతుందని ఆరోపించారు. గజ్వేల్‌కు రూ. 890 కోట్లు, సిద్దిపేటకు రూ. 790 కోట్లు కేటాయించిన ప్రభుత్వం తన నియోజకవర్గానికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని పేర్కొన్నారు. కేటీఆర్ నిరుద్యోగ భృతి హామీని నిలబెట్టుకోవాలని సూచించారు.

..50 సీట్లలో పోటీ చేస్తాం

▶ మొదటి పేజీ తరువాయి

అనేది లేదని ఆ తర్వాత స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి వివరణ ఇచ్చారు.

12% రిజర్వేషన్ల హామీ అమలు చేయాలి..

గతంలో హామీ ఇచ్చిన విధంగా ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అక్బరుద్దీన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న కొత్త రిక్రూట్‌మెంట్‌లో 4 శాతం రిజర్వేషన్లు పాటించడం లేదని, రోస్టర్ ప్రకారం 3 శాతమే వర్తింపజేస్తున్నట్లు వస్తున్న వార్తలపై వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాతబస్తీలో రోడ్ల విస్తరణ, మెట్రో రైలు, ఫ్లైఓవర్ల నిర్మాణం వంటి అంశాలపై మంత్రులతో చర్చించేందుకు సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్యోగులకు డీఏ 6.8 శాతం చెల్లింపుతోపాటు కొత్త పీఆర్‌సీని ఏర్పాటు చేసి 3 నెలల్లో నివేదిక ఇచ్చేలా చూడాలన్నారు. రాష్ట్రంలో ద్రవ్యోల్బణం నియంత్రణకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. అక్బరుద్దీన్ సూచనలపై మంత్రి కేటీఆర్ స్పందిస్తూ ప్రతిపక్ష నేత అని ప్రస్తావించానే తప్ప తనకు అంత కచ్చితంగా తెలియదన్నారు. పాతబస్తీలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చకు సోమవారం (6న) అసెంబ్లీ ఆవరణలోనే సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. ప్రభుత్వం ఉద్యోగులకు ఒక డీఏను ఇటీవల ప్రకటించిందని, పీఆర్‌సీ ఏర్పాటు విషయం ఆర్థిక మంత్రి దృష్టికి తీసుకెళతామన్నారు. ద్రవ్యోల్బణం కట్టడికి దిద్దుబాటు చర్యలు చేపడతామని కేటీఆర్ హామీ ఇచ్చారు.

ఎంఐఎం పోటీ.. లాభనష్టాలెవరికి?

- అక్బరుద్దీన్ వ్యాఖ్యలపై రాజకీయ వర్గాల్లో చర్చ
- ఇది బీజేపీకే ప్రయోజనమనే అభిప్రాయాలు

సాక్షి, హైదరాబాద్: తెలంగాణవ్యాప్తంగా 50 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తామని ఎంఐఎం శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ అసెంబ్లీలో చేసిన ప్రకటన ఆసక్తికర చర్చకు దారితీసింది. ఎంఐఎం ముస్లిం సామాజిక వర్గ ఓటర్లను ఆకర్షించే అవకాశాలు ఎక్కువగా ఉండటం వల్ల పలు నియోజకవర్గాల్లో ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం ఉంటుందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. ఏ ప్రాంతంలో, ఏ నియోజకవర్గంలో ఇది ఎలా ఉంటుందనేది స్థానిక పరిస్థితులపై ఆధారపడి ఉంటుందని చెప్తున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఓట్లకు గండిపడి.. బీజేపీ కొంత సానుకూలత చేకూర వచ్చని, పోటీ తీవ్రంగా ఉండే చోట ఫలితాలు తారుమారు కావొచ్చని పేర్కొంటున్నారు.

..కుటుంబ పాలనే

▶ మొదటి పేజీ తరువాయి

పాటుపడుతున్నారు. ఇది వసుధైక కుటుంబం...'' అని మంత్రి కె.తారకరామారావు పేర్కొన్నారు. కేసీఆర్ జై తెలంగాణ అనడం లేదంటూ ఇటీవల కొందరు మాట్లాడుతున్నారని.. అసలు కేసీఆర్ జైతెలంగాణ అనకుంటే తెలంగాణ వచ్చేదా? అని ప్రశ్నించారు. తెలంగాణతో కేసీఆర్‌కు ఉన్న పేగు బంధాన్ని తెంపే దమ్ము ధైర్యం ఎవరికీ లేవని స్పష్టం చేశారు. గవర్నర్ తమిళిసై ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంపై శనివారం శాసనసభలో వాడివేడీగా చర్చ జరిగింది. దీనికి సీఎం కేసీఆర్ తరఫున కేటీఆర్ సమాధానమిచ్చారు. చర్చలో బీజేపీ సభ్యుడు రఘునందన్‌రావు చేసిన విమర్శలను ప్రస్తావిస్తూ.. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీ, ఇతర బీజేపీ నేతలపై విమర్శలు చేశారు. ఇదే సమయంలో రాష్ట్ర ప్రగతిని వివరించారు. కేటీఆర్ ప్రసంగం వివరాలు ఆయన మాటల్లోనే..

''పదేళ్లు కూడా దాటని పసిగుడ్డు తెలంగాణ.. ఇప్పుడు దేశానికే టార్చ్‌బేరర్. సమీకృత, సమ్మిళిత, సమగ్ర అభివృద్ధి సూచిక. దేశానికి కాంతిరేఖ. పల్లె కన్నీరు పెడుతోందంటూ పాడుకున్న తెలంగాణ పల్లెలు ఇప్పుడు నవ చరిత్రకు నాంది పలుకుతున్నాయని కీర్తించుకునేలా పరిస్థితులు ఉన్నాయి. దేశంలో ఉత్తమ పంచాయతీలుగా 20 గ్రామాలు నిలిస్తే అందులో 19 తెలంగాణవి కావడమే దీనికి నిదర్శనం. వ్యవసాయ ఉత్పత్తుల్లో 26వ స్థానం నుంచి ఇప్పుడు పంజాబ్, హరియాణా తర్వాత దేశంలోనే మూడో స్థానానికి తెలంగాణ ఎగబాకిందని నాబార్డు నివేదికే చెప్తోంది. 2015లో 68.17 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తయితే.. ఇప్పుడు 2.02 కోట్ల టన్నులు వస్తోంది. ప్రభుత్వంపై విమర్శలు చేసే ప్రతిపక్షాలకు ఈ గణాంకాలు కనిపించటం లేదా?



కొందరివి పసలేని విమర్శలు

ప్రభుత్వ పథకాలు గొప్పగా ఉన్నా కొందరు వాటిపై పసలేని విమర్శలు చేస్తున్నారు. రైతుబంధును ఐక్యరాజ్యసమితి కూడా కీర్తిస్తే.. బడా వ్యక్తులకు దోచిపెడుతున్నారంటూ ప్రతిపక్ష నేతలు విమర్శలు చేస్తున్నారు. రాష్ట్రంలో పదెకరాలకు మించి భూమి ఉన్న వారి సంఖ్య కేవలం 3.1 శాతమే. రైతు బీమా కూడా పేద రైతు కుటుంబాలకు అండగా నిలుస్తోంది. రాష్ట్రంలో రైతు సంక్షేమం ఇలా ఉంటే మూడు వ్యవసాయ నల్ల చట్టాలు తెచ్చి రైతాంగం నడ్డి విరిచేందుకు కేంద్రం ప్రయత్నించింది. వాటిని వ్యతిరేకిస్తూ రోడ్డెక్కిన 700 మంది రైతుల ప్రాణాలు తీశారు. ఇలాంటి ప్రధాని ప్రపంచంలో ఎక్కడా ఉండరు. ఎల్ఐసీ వంటి సంస్థను దోస్తుకు దోచిపెట్టి క్రోనీ క్యాపిటలిజంను పెంచి పోషించారు. ప్రధాని కొందరు కార్పొరేట్ వ్యక్తుల మేలు కోసం ప్రయత్నిస్తున్నారు. కానీ సీఎం కేసీఆర్ ప్రతి నిర్ణయం వెనుక మానవీయ కోణం ఉంది.

కాళేశ్వరానికి ఖర్చు తప్పా..?

కాళేశ్వరం ప్రాజెక్టును ప్రపంచం పొగుడుతోంది. డిస్కవరీ చానల్ ప్రత్యేక ప్రోగ్రామ్ రూపొందించి ప్రపంచం ముందుంచటం మనకు గర్వకారణం. కానీ అందులో అవినీతి అంటూ ప్రతిపక్షాలు పసలేని విమర్శలు చేస్తున్నాయి. ముంబై–అహ్మదాబాద్ మధ్య బుల్లెట్ రైలుకు లక్ష కోట్లను ప్రధాని ఖర్చు పెట్టొచ్చు. కానీ 45 లక్షల ఎకరాలకు సాగునీరిచ్చే గొప్ప ప్రాజెక్టుకు లక్ష కోట్లు ఖర్చు పెడితే తప్పా? రివర్స్ పంపింగ్‌కు కాళేశ్వరం కేరాఫ్‌గా నిలిస్తే.. పచ్చటి పంటలతో కళకళలాడుతూ ఇప్పుడు పాలమూరు రివర్స్ మైగ్రేషన్‌కు చిరునామాగా నిలుస్తోంది'' అని కేటీఆర్ పేర్కొన్నారు.

'జోడో' అంటూ పక్క నుంచి వెళ్లిపోం

మునుగోడు ఎన్నికప్పుడు వంద మంది ఎమ్మెల్యేలను బరిలో దింపారన్న విమర్శలకు కేటీఆర్ స్పందిస్తూ.. ''అవి ఎన్నికలు.. కచ్చితంగా పోరాడుతాం. ఎంత మందితోనైనా ప్రచారం చేయిస్తాం. జోడో యాత్ర అని నడుస్తూ ఎన్నిక జరిగే ప్రాంతం పక్క నుంచి వెళ్లిపోయే రకం కాదు..'' అని పరోక్షంగా రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్రపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. దీనిపై భట్టి విక్రమార్క అభ్యంతరం వ్యక్తం చేశారు. రాహుల్‌ది రాజకీయ యాత్ర కాదని.. వైషమ్యాలు పెంచి దేశాన్ని ముక్కలు చేసే ప్రయత్నం జరుగుతున్న సమయంలో.. దేశాన్ని ఒక్కటి చేసే భారత్‌జోడో యాత్ర అని స్పష్టం చేశారు. దీనిపై కేటీఆర్ వివరణ ఇస్తూ.. తాను మునుగోడు ఎన్నికను దృష్టిలో పెట్టుకుని మాట్లాడలేదని, ఎన్నికలు జరుగుతున్నప్పుడు గుజరాత్‌లో జోడోయాత్ర చేయకుండా పక్క నుంచి వెళ్లిపోవటాన్ని ప్రస్తావించానని చెప్పారు. ఇక ఈటల రాజేందర్ టీఆర్ఎస్‌లో బాగానే ఉండేవారని, బీజేపీలో చేరాక అసంబద్ధ విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు.

రెండున్నర గంటలు.. లెక్కలు, విమర్శలు..

మంత్రి కేటీఆర్ అసెంబ్లీలో దాదాపు రెండున్నర గంటల పాటు మాట్లాడారు. పలు గణాంకాలను వివరిస్తూ, ఆయా అంశాలకు సంబంధించిన పత్రికల క్లిప్పింగ్‌లు, ఇతర పత్రాలను చూపిస్తూ ప్రసంగించారు. శుక్రవారం నాటి గవర్నర్ ప్రసంగంలో ఎక్కడా కేంద్రంపై విమర్శలు లేకపోగా.. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై కేటీఆర్ సమాధానం మాత్రం కేంద్రం తీరును విమర్శిస్తూనే సాగింది. కేటీఆర్ గత ఎనిమిదిన్నరేళ్లలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ.. తెలంగాణ రాక ముందు ఉన్న పరిస్థితులతో బేరీజు వేసి విశ్లేషించారు. కాంగ్రెస్ పాలనను ఉటంకిస్తూ కొన్ని విమర్శలు చేసినా.. కేటీఆర్ ప్రసంగం ఆసాంతం బీజేపీ, మోదీ ప్రభుత్వమే లక్ష్యంగా సాగింది. దేశానికి గుజరాత్ మోడల్ అంటూ చేసిన ప్రచారం పూర్తి డొల్లేనని విమర్శిస్తూ.. బీజేపీ పాలిత గుజరాత్, మధ్యప్రదేశ్‌లలో కరెంటు, రైతుల సమస్యలపై అక్కడి బీజేపీ ఎమ్మెల్యేల స్టేట్‌మెంట్లు, అక్కడి పత్రికల క్లిప్పింగులను ప్రదర్శించారు. మోటార్లకు మీటర్ల బిగింపు గురించి ప్రస్తావిస్తూ.. ఈ అంశంలో కేంద్రం రాసిన లేఖ ప్రతిని చూపారు.

ప్రధాని మాటలన్నీ డొల్లే..

ప్రధాని మోదీ ఊదరగొట్టే మాటల్లో డొల్లతనమే తప్ప ఫలితాలు అంతంతే. కేసీఆర్ నేతృత్వంలో సాగుతున్నది 'డబుల్ ఇంపాక్ట్ సర్కార్'. మోదీ డబుల్ ఇంజన్‌తో ఏమాత్రం పొంతన ఉండదు. సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్ అని గొప్పలు చెప్తున్నవారు చెప్పేవన్నీ 'సబ్ బక్వాస్'. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమంలా సాగుతున్న కంటి వెలుగు కార్యక్రమంలో అందించే కళ్లద్దాలు మేడిన్ తెలంగాణ. ఈ నిజాలు ప్రతిపక్షాల కళ్లకు కనిపించడం లేదు. వారి కోసం అసెంబ్లీలో కంటి వెలుగు శిబిరం పెట్టించాలి. ప్రజాసంక్షేమం విషయంలో కేసీఆర్‌కు కులమతాలతో సంబంధం లేదు. ఆయనకు పేదరికమే గీటురాయి.

నోట్ల రద్దుకు మద్దతు తప్పే!

గతంలో పెద్దనోట్ల రద్దుకు మేం మద్దతునివ్వడం సరికాదు. అలా చేసి ఉండాల్సింది కాదు. ఈ విషయంలో గతంలో ఎంఐఎం, ఇతర విపక్షాలు చెప్పిందే నిజమైంది.

దళిత బంధు లబ్ధిదారులతో సభ

రాష్ట్రంలో దళిత బంధు పథకంతో ఎంత సంపద ఒనగూరిందో లెక్కలు తీసే బాధ్యతను సెస్‌కు అప్పగించాం. త్వరలో ఆ వివరాలు వస్తాయి. పథకం ప్రారంభించి త్వరలో రెండేళ్లు అవనున్న సందర్భంగా.. దాన్ని ప్రారంభించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో దళిత బంధు లబ్ధిదారులతో భారీ సభ నిర్వహిస్తాం. జాతీయ స్థాయి ప్రముఖులు దీనికి హాజరవుతారు.

రియల్ లీడర్‌గా తెలంగాణ

చాక్లెట్ నుంచి రాకెట్ వరకు, ట్రాక్టర్ నుంచి హెలికాప్టర్ వరకు, యాప్స్ నుంచి మ్యాప్స్ వరకు ఉత్పత్తి, అభివృద్ధి చేస్తూ తెలంగాణ రాష్ట్రం రియల్ లీడర్‌గా ఎదిగింది. వరల్డ్ గ్రీన్ సిటీగా, హరితహారం ద్వారా ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ప్రయత్నం చేయడంవంటి తెలంగాణ విజయాలను 'మన్‌కీబాత్'లో ప్రస్తావించేందుకు కూడా ప్రధాని మోదీకి నోరు రాలేదు



కేటీఆర్ ప్రసంగం మతలబేంటి?

గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై శాసనసభ నాయకుడిగా సీఎం సమాధానం ఇవ్వడం ఆనవాయితీ. కానీ శనివారం మంత్రి కేటీఆర్ సమాధానమిచ్చారు. ఉమ్మడి ఏపీగా ఉన్నప్పటి నుంచి చూసినా ఇలా జరగడం ఇదే తొలిసారి కూడా. ప్రస్తుతం ఇది రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. కేసీఆర్‌కు బదులు కేటీఆర్ సమాధానమివ్వడం ద్వారా భవిష్యత్ బీఆర్ఎస్ రాజకీయ వ్యూహానికి అసెంబ్లీ వేదికగా నాంది పలికారని కొందరు అంటుండగా.. గవర్నర్‌తో విభేదాల క్రమంలోనే ఆమె ప్రసంగానికి సమాధానం ఇవ్వకుండా కేసీఆర్ సభకు గైర్హాజరయ్యారని మరికొందరు పేర్కొంటున్నారు.

ధన్యవాద తీర్మానం ప్రవేశపెట్టిన సండ్ర



సాక్షి, హైదరాబాద్: శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ప్రవేశపెట్టి మాట్లాడారు. దేశానికి తెలంగాణ రోల్ మోడల్‌గా మారిందని, గవర్నర్ తన ప్రసంగంలో చెప్పిన విషయాలన్నీ అక్షర సత్యాలన్నారు. సీఎం కేసీఆర్ నిరంతర కృషితోనే ఇది సాధ్యమైందన్నారు. 10 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహిస్తున్నామని చెప్పారు.నూతన పార్లమెంటు భవనానికి అంబేడ్కర్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు.

ఉద్దేశపూర్వకంగానే దాడులు: వివేకానంద

హైదరాబాద్‌లో అభివృద్ధిని అడ్డుకొనేలా కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ఐటీ దాడులు జరుపుతోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆరోపించారు. ఐటీ దాడులతో రాష్ట్రంలో అలజడి సృష్టించే ప్రయత్నం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కేసీఆర్ నిర్ణయాలన్నీ సత్ఫలితాలిస్తున్నాయన్నారు.

జర్నలిస్టులకు సాయం చేయండి: జగ్గారెడ్డి



గవర్నర్ ప్రసంగంలో జర్నలిస్టుల ప్రస్తావన లేకపోవడంపై సంగారెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. తెలంగాణలోని జర్నలిస్టులంతా పేదవారేనని... ఉద్యమంలో వారు ఎన్నో త్యాగాలు చేశారని గుర్తుచేశారు. జర్నలిస్టులందరికీ 200 గజాల చొప్పున స్థలాలు ఇస్తామంటూ ఇచ్చిన హామీని ప్రభుత్వం నెరవేర్చాలని కోరా రు. అలాగే ఉమ్మడి రాష్ట్రంలో పేదలకు 100 గజాల చొప్పున ఇళ్ల స్థలాలను కలెక్టర్ ద్వారా ఇచ్చే జీవో ఉండగా, తెలంగాణ ప్రభుత్వం దాన్ని ఎత్తేసిందని... దాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కేన్సర్‌తో చనిపోతున్న కుటుంబాలకు ఆర్థిక సాయం చేయాలని, ఐకేపీ ఉద్యోగుల జీతాలు పెంచాలని, వీఆర్ఏల డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు.

'బీసీ రిజర్వేషన్లపై తీర్మానం చేసి దిక్సూచిగా నిలవాలి'



సాక్షి, న్యూఢిల్లీ: చట్టసభల్లో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు సాధ్యమయ్యే విధంగా తెలంగాణ, ఏపీ రాష్ట్రాల ప్రభుత్వాలు కేబినెట్ తీర్మానాలు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దాసు సురేశ్ డిమాండ్ చేశారు. తద్వారా ఇతర రాష్ట్రాలకు రెండు తెలుగు రాష్ట్రాలు దిక్సూచిగా నిలవాలని కోరారు. శనివారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో సురేశ్ మీడియాతో మాట్లాడుతూ, ప్రధానమంత్రి మోదీ హయాంలోనే చట్టసభల్లో బీసీలకు మొదటి దశలో 27 శాతం రాజకీయ రిజర్వేషన్లు సాధ్యం కావాలని అన్నారు. అందుకు కావాల్సిన మంత్రివర్గ తీర్మానాన్ని తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆమోదించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని అభ్యర్థించారు. బీసీలకు సంపూర్ణ సాధికారత సిద్ధించాలంటే అసెంబ్లీ, పార్లమెంటులో వారికి తొలి దశగా 27 శాతం రాజకీయ రిజర్వేషన్లను చట్టబద్ధం చేయవలసిన ఆవశ్యకత తెలంగాణకు ఉందని అన్నారు.

చప్రాసీని పెట్టండి.. సమస్యలు చెప్పుకుంటాం

▶ మొదటి పేజీ తరువాయి

వరుస ప్రశ్నలు సంధించారు. నాలుగున్నరేళ్లలో అసెంబ్లీ 64 రోజులే నడిచిందని, అధికార పార్టీ సభ్యులంతా అసెంబ్లీలోకన్నా టీవీ చర్చల్లో ఎక్కువ సేపు కూర్చుంటారని విమర్శించారు.

గొంతు చించుకుంటే గొప్పోళ్లు కారు: కేటీఆర్

అక్బరుద్దీన్ ప్రసంగం మధ్యలోనే జోక్యం చేసుకున్న మంత్రి కె. తారక రామారావు ఆయన విమర్శలను తిప్పికొట్టారు. 'సభలో 105 మంది సభ్యులున్న బీఆర్ఎస్ నుంచి ఇద్దరు సభ్యులు గంట సేపు మాట్లాడితే ఏడుగురు సభ్యులున్న పార్టీకి గంట సమయం ఇస్తే ఎలా ? ఆయన (అక్బరుద్దీన్‌ను ఉద్దేశించి) బీఏసీకే రారు. వచ్చి ఏదైనా చెప్పినా, విజ్ఞప్తి చేసినా మంత్రులు వింటారు. అక్కడికి రాకపోగా ఈ టర్మ్‌లో అసెంబ్లీనే జరగలేదన్నట్లు మాట్లాడుతున్నారు. ఈ టర్మ్‌లో రెండేళ్లు కోవిడ్‌కే పోయింది. ఆవేశంగా గొంతు చించుకున్నంత మాత్రాన ఏం రాదు. గొప్పవాళ్లు అయిపోరు. సభా నాయకుడు సభకు రారని మాట్లాడుతున్నారు. సభా నాయకుడితో ఏం సంబంధం? బీఏసీలో నలుగురు మంత్రులు ఉన్నారు. గవర్నర్ ప్రసంగంపై స్పందించకుండా ఏది పడితే అది మాట్లాడితే ఎలా? సమయ పాలన పాటించాలి' అని చురకలంటించారు.

కేంద్రం చేస్తున్న అన్యాయాన్ని గవర్నర్ ప్రసంగంలో చేర్చలేదేం?

గవర్నర్ ప్రసంగంలో కేంద్రం అనుసరిస్తున్న తీరును కూడా వివరించి ఉంటే బాగుండేదని అంతకుముందు అక్బరుద్దీన్ అభిప్రాయపడ్డారు. 'కేంద్రం 157 మెడికల్ కాలేజీలు, నర్సింగ్ కాలేజీలు మంజూరు చేస్తే తెలంగాణకు ఒక్కటి కూడా రాలేదని గవర్నర్ ప్రసంగంలో ఎందుకు ప్రస్తావించలేదు. గవర్నర్ ప్రసంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం హడావిడిగా ముద్రించడం వల్ల కేంద్రం రాష్ట్రానికి చేసే అన్యాయాన్ని ప్రస్తావించడం మర్చిపోయారు. తెలంగాణ నుంచి కేంద్రానికి పన్నుల రూపంలో పోతున్నదెంత? అక్కడి నుంచి వస్తున్నదెంత? వంటి వివరాలు గవర్నర్ ప్రసంగంలో లేవు. గవర్నర్ ప్రసంగంపై మంత్రివర్గ సమావేశంలో చర్చించారా' అని ప్రశ్నించారు. మంత్రి ప్రశాంత్‌రెడ్డి జోక్యం చేసుకుంటూ కేబినెట్ మీటింగ్‌లో ఏం మాట్లాడామనేది మీకు చెప్పాల్సిన అవసరం లేదని, ప్రజలకు చెబుతామని వ్యాఖ్యానించారు.

చార్మినార్, లాడ్‌బజార్ అభివృద్ధి ఊసేదీ?

అనంతరం అక్బరుద్దీన్ మాట్లాడుతూ కేంద్రం నుంచి రాష్ట్రాభివృద్ధికి సహకారం లభించడంలేదని, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు గురించి కేంద్ర బడ్జెట్‌లో ఊసేలేదని విమర్శించారు. గిరిజన యూనివర్సిటీ ఏర్పాటును కేంద్రం పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చార్మినార్ పాదచారుల ప్రాజెక్టు, లాడ్‌బజార్ అభివృద్ధి, ఉస్మానియా ఆసుపత్రి పునర్నిర్మాణం, సచివాలయంలో మసీదు నిర్మాణం, పాతబస్తీలో మెట్రోరైలు ప్రాజెక్టు, ఎస్ఆర్‌డీపీ ప్రాజెక్టు, రోడ్ల విస్తరణ వంటి అంశాల్లో ప్రభుత్వ తీరును విమర్శించారు.

కొత్త సభ్యుడిని కాను: అక్బరుద్దీన్

కేటీఆర్ వ్యాఖ్యలపై అక్బరుద్దీన్ స్పందిస్తూ 'నేను కొత్త సభ్యుడిని కాదు. చాలాసార్లు ఎమ్మెల్యే అయ్యా. సమయాన్ని ఎలా ఉపయోగించుకోవాలో తెలుసు.. రాజ్యాంగబద్ధంగా చర్చ జరగాలి. గతంలో ఏపీ శాసనసభలో కూడా గంటలసేపు మాట్లాడాను. రోశయ్య వంటి వారు ప్రశంసించారు. ఎవరూ, ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదు. 105 మంది సభ్యులు ఉంటే ఎంతసేపైనా టైం తీసుకోండి. వినడానికి కూడా ఓపిక ఉండాలి. వారికి ఓపిక నశించింది' అని వ్యాఖ్యానించారు. ఆ వెంటనే కల్పించుకున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి.. గవర్నర్ ప్రసంగంపైనే అక్బరుద్దీన్ మాట్లాడితే బాగుంటుందని సూచించారు. గతంలో బాగానే మాట్లాడారని, ఇప్పుడే అక్బర్‌కు సహనం తగ్గి, కోపం వస్తోందని వ్యాఖ్యానించారు. అనంతరం అక్బరుద్దీన్ మాట్లాడుతూ తాను బీఏసీ సమావేశానికి వెళ్లకపోయినా, ఎంఐఎం తరఫున తమ ప్రతిపాదనలను పంపించినట్లు చెప్పారు.

తెలంగాణ మోడల్ దేశానికి అత్యవసరం

- మండలిలో ప్రభుత్వ విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- మోదీ సర్కార్ సహకరించకపోయినా రాష్ట్రంలో ఆగని అభివృద్ధి: కవిత
- రాష్ట్రం కోసం ఢిల్లీలో ధర్నా చేయండి: టి.జీవన్‌రెడ్డి



సాక్షి, హైదరాబాద్: ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు లక్ష్యాలు దేశమంతటా విస్తరించాలని, తెలంగాణ మోడల్ ఇప్పుడు దేశానికి అత్యవసరమని మండలిలో ప్రభుత్వ విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా శనివారం శాసనమండలిలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానాన్ని పల్లా ప్రవేశపెట్టగా ఎమ్మెల్సీ గంగాధర్ బలపర్చారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా సంపదను సృష్టించాలన్న నినాదంతో పనిచేస్తున్నారని, కానీ కేంద్రంలో ప్రధాని మోదీ మాత్రం ప్రజల సంపదను ప్రైవేటుకు అమ్మేస్తున్నారని విమర్శించారు. ఉపాధి రంగంలో తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందని, ఐటీ రంగంలో రూ.2.55 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. దాదాపు 7 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పించామని, రాష్ట్రంలో తలసరి ఆదాయం రూ.3.17 లక్షలుగా ఉందని తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ఎలాంటి కేటాయింపులు చేయలేదని విమర్శించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు అధిక వేతనాలు అందిస్తున్నామన్నారు.

ఒకటో తేదీన జీతాలివ్వాలి: కాటేపల్లి, అలుగుబెల్లి

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలు ఇవ్వాలని ఎమ్మెల్సీలు కాటేపల్లి జనార్దన్‌రెడ్డి, అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగులకు క్యాష్‌లెస్ ట్రీట్మెంట్ ఇవ్వాలని, వేతనం నుంచి ఒకశాతాన్ని ప్రీమియం కింద చెల్లించేందుకు ఉద్యోగులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనంగా రూ.25వేలు చెల్లించాలన్నారు.

ఢిల్లీలో ధర్నా చేయండి: టి.జీవన్‌రెడ్డి

విభజన చట్టం ప్రయోజనాల కోసం కేంద్రంపై ఒత్తిడి పెంచాలని, ఢిల్లీలో ధర్నా చేయాలని ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి అన్నారు. ధర్నా చేస్తే కాంగ్రెస్ తరఫున మద్దతు ఇస్తామన్నారు. రాష్ట్రంలో 24 గంటల పాటు వ్యవసాయానికి కరెంటు ఇస్తున్నట్లు గవర్నర్ ప్రసంగించారని, కానీ ఎక్కడా నిరంతర విద్యుత్ రావడం లేదని, చాలాచోట్ల కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియక రైతులు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. వీరితోపాటు టీఆర్ఎస్ ఎమ్మెల్సీలు రవీందర్, వాణీదేవీ, కౌశిక్‌రెడ్డి, ఎగ్గె మల్లేశంలు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదం తెలిపే తీర్మానంపై మాట్లాడారు.

అభివృద్ధిలో ముందంజ: కవిత



ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి కేంద్రంలోని మోదీ ప్రభుత్వం సహకరించక పోయినా.. ప్రతిపక్షాలు ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా తెలంగాణ అభివృద్ధి ఆగలేదన్నారు. దేశంలో తెలంగాణ సాధించిన ప్రగతిని గవర్నర్ తన ప్రసంగంలో అద్భుతంగా వివరించారన్నారు. పలు రాష్ట్రాలు తెలంగాణకు వచ్చి అనేక అభివృద్ధి కార్యక్రమాలను అధ్యయనం చేశాయని పేర్కొన్నారు. ఇటీవల ఖమ్మంలో జరిగిన భారీ సభకు హాజరైన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, పంజాబ్ సీఎం భగవంత్ సింగ్ మాన్ కంటివెలుగు పథకాన్ని తమ రాష్ట్రాల్లో అమలు చేస్తామని ప్రకటించడం తెలంగాణకు దక్కిన గౌరవమన్నారు. రాష్ట్రంలో మాతాశిశు మరణాలు గణనీయంగా తగ్గాయని తెలిపారు. కేంద్రం సహకరించకున్నా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జిల్లాలో ఒక వైద్య కళాశాలను ఏర్పాటు చేసిందన్నారు. ఆర్టీసీ, సింగరేణి, జెన్‌కో, ట్రాన్స్‌కో వంటి ప్రభుత్వరంగ సంస్థలను కాపాడుకోడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందని కవిత స్పష్టం చేశారు.

'ధరణి'కి ఎప్పట్లోగా పరిష్కారం?

- సభలో ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఎమ్మెల్యే ఈటల



సాక్షి, హైదరాబాద్: ధరణి పోర్టల్ ద్వారా రైతులకు ఎదురవుతున్న సమస్యలను ఎప్పటిలోగా ప్రభుత్వం పరిష్కరిస్తుందో సమాధానం చెప్పాలని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. ధరణిలో 25 లక్షల మంది రైతులు దరఖాస్తులు పెట్టుకొని, తమ సమస్యలను గురించి ఎక్కడ చెప్పాలో తెలీక ఇబ్బందులు పడ్డారన్నారు. ధరణితో తలెత్తిన సాంకేతిక సమస్యలతో తమ భూములకు రైతుబంధు రాక పలువురు ఆత్మహత్యలకు పాల్పడితే, బీఆర్ఎస్ నేతలు సమస్యలను తేలిక చేసి మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. మంత్రివర్గ ఉప సంఘం రిపోర్టు ఇచ్చినా కూడా భూముల సమస్యకు పరిష్కారం దొరకక రైతులు ఇబ్బంది పడుతున్న విషయం వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. శనివారం అసెంబ్లీలో కేటీఆర్ సమాధానం తరువాత ఈటల మాట్లాడుతూ, రింగ్ రోడ్డు చుట్టుపక్కల దాదాపు 60 ఏళ్ల క్రితం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చిన అసైన్‌మెంట్ భూములను లబ్ధిదారులకు కేవలం 300 గజాలు ఇచ్చి లాక్కుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వం అసైన్డ్ భూములను ఇవ్వాలి కానీ గుంజుకునే ప్రయత్నం చేయొద్దని, ఈ విధంగా దళితుల కళ్లలో మట్టికొడుతున్న మాట వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. స్వయంగా ముఖ్యమంత్రే అసైన్డ్ భూములను అమ్ముకునే అవకాశం కల్పిస్తామని చెప్పిన విషయాన్ని ఈటల గుర్తుచేశారు. మంత్రి కేటీఆర్ తన వాగ్ధాటితో ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చి, వాటిని ఇతరులపైకి విజయవంతంగా నెట్టివేశారని వ్యాఖ్యానించారు. ప్రధాని, కేంద్రాన్ని లక్ష్యంగా విమర్శలు చేసిన కేటీఆర్.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల పన్నులతో మాత్రమే నడుస్తాయని గుర్తుంచుకోవాలన్నారు. దేశంలో పెట్రో ధరలు పెరిగాయని చెబుతున్నారే తప్ప రాష్ట్ర ప్రభుత్వం కూడా పెట్రోల్‌పై 35.2 శాతం పన్ను వేయడం లేదా అని ఈటల ప్రశ్నించారు. అన్ని రాష్ట్రాల్లో పెట్రో ధరలు తగ్గిస్తున్నా ఇక్కడెందుకు తగ్గించలేదో చెప్పాలన్నారు.

అసెంబ్లీ సాక్షిగా అబద్ధాలు

పదవులు శాశ్వతం కాదని, ప్రజల గొంతునొక్కిన వారు కాలగర్భంలో కలిసిపోతారని ఈటల ధ్వజమెత్తారు. శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ, స్పీకర్‌ను అడ్డంపెట్టుకొని ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నారని, ఇది మంచి పద్ధతి కాదని హితవు పలికారు. మంత్రి కేటీఆర్ తన వాగ్ధాటితో ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకొనే ప్రయత్నం చేశారని, ఇవన్నీ నమ్మడానికి ప్రజలు అమాయకులు కాదన్నారు. దమ్ముంటే ప్రతిపక్ష పార్టీలను కూడా మాట్లాడించే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 24 గంటల కరెంట్ ఇస్తున్నామని అసెంబ్లీ సాక్షిగా అబద్ధాలు చెబుతున్నారన్నారు. కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని విమర్శించారు.

అసత్యాలను వినసొంపుగా చెప్పారు

- కేటీఆర్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు విమర్శలు
- తనతోపాటు వస్తే కరెంటు కోతలు నిరూపిస్తానని వెల్లడి
- 'కాళేశ్వరం'తో ఎంత ప్రయోజనం కలిగిందో చెప్పాలని డిమాండ్



సాక్షి, హైదరాబాద్: మంత్రి కేటీఆర్ అసత్యాలను వినసొంపుగా చెప్పారని కాంగ్రెస్ ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు. ప్రస్తుతం రాష్ట్రంలో తాజాగా చోటుచేసుకుంటున్న పరిణామాలను గమనిస్తే బీజేపీకి బీఆర్ఎస్, రాష్ట్ర ప్రభుత్వం మద్దతు తెలుపుతున్నట్టు కనిపిస్తోందన్నారు. తమ పార్టీ నేత భారత్ జోడో ప్రస్తావనను సభలో తేవడంతో పాటు దానిపై కేటీఆర్ ఇష్టంవచ్చినట్టు వ్యాఖ్యలు చేయడం దీనికి బలం చేకూరుస్తోందని, గతంలో రాష్ట్ర సర్కార్‌ను విమర్శించిన గవర్నర్ సైతం ప్రశంసల్లో ముంచెత్తడాన్ని బట్టి ఈ విషయం స్పష్టమవుతోందని పేర్కొన్నారు. శనివారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై శ్రీధర్‌బాబు మాట్లాడుతూ, ప్రతిపక్ష సభ్యులుగా తమకు ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు ఉందని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీపై మంత్రి కేటీఆర్ ఇష్టారీతిన కామెంట్స్ చేయడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రగతి గురించి గొప్పగా చెబుతూ రాష్ట్రానికి రూ.5 లక్షల కోట్లకుపైగా అప్పులు, కన్సూమర్ ప్రైస్ ఇండెక్స్‌లో అత్యధిక ధరలున్న రాష్ట్రంగా నిలవడం, నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉండడం, వ్యవసాయ రంగ సమస్యలు, కరెంట్‌కోతలు వంటి వాటిని పూర్తిగా విస్మరించారని విమర్శించారు. తనతో పాటు వస్తే భూపాలపల్లి, పెద్దపల్లిలలో కరెంట్ కోతలున్న విషయాన్ని నిరూపిస్తామని, అసెంబ్లీలో ఆన్ రికార్డ్ ఈ అంశం చెబుతున్నామన్నారు. కాళేశ్వరంను అతిపెద్ద ప్రాజెక్ట్‌గా ప్రచారం చేస్తున్నారని, దానివల్ల ఎంతమందికి ప్రయోజనం కలిగింది, అదనంగా ఎన్ని ఎకరాలకు నీళ్లు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో ఈ లిఫ్ట్‌స్కీంలకు, విద్య, వైద్యం తదితర కీలకరంగాలకు కేటాయింపులు చేయాలని డిమాండ్ చేశారు. పత్రికల్లో వచ్చిన వార్తలను బట్టి గతేడాది 107 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని చెప్పారు. గత ఎన్నికల సందర్భంగా నిరుద్యోగులకు రూ.3,016 భృతి ఇస్తామన్న హామీ అమలు ఏమైందని ప్రశ్నించారు. టీఎస్‌పీఎస్సీలో నమోదు చేసుకున్న నిరుద్యోగులే 26 లక్షల మంది ఉంటారన్నారు.

భట్టి, వేముల మధ్య సరదా సంభాషణ

సాక్షి, హైదరాబాద్: అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా శనివారం బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నేతల మధ్య సరదా సంభాషణ జరిగింది. మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే శ్రీధర్‌బాబులు అసెంబ్లీ ప్రాంగణంలో కాసేపు మాట్లాడుకున్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రతిపక్షాలకు మాట్లాడేందుకు సరైన సమయం ఇవ్వాలని కోరారు. దీనికి మంత్రి ప్రశాంత్‌రెడ్డి స్పందిస్తూ.. ఊకదంపుడు ఉపన్యాసాలంటూ తమను హేళన చేస్తే ఎలా మాట్లాడనిస్తామని సరదాగా అన్నారు. దీంతో భట్టి మాట్లాడుతూ నిజంగానే కేటీఆర్ ఊకదంపుడు ఉపన్యాసం చేశారన్నారు. ఈ సమయంలో శ్రీధర్‌బాబు కలుగజేసుకుని.. తాను మాట్లాడుతుంటే పదే పదే ఎందుకు అడ్డు తగులుతారని మంత్రి ప్రశాంత్ రెడ్డిని ప్రశ్నించారు. అధికారపక్షంగా తామేం చేయాలో అదే చేస్తామని.. మంత్రి ప్రశాంత్‌రెడ్డి బదులివ్వడంతో ఈ సంభాషణ ముగిసింది.

క్లుప్తంగా...

నా కొడుకును ఏం చేశారు?

- అర్ధరాత్రి ఇంటికొచ్చి పోలీసుల దౌర్జన్యం
- సీఎం కేసీఆర్ అన్న కూతురు రమ్యారావు ఆరోపణ



సాక్షి, హైదరాబాద్: తన కుమారుడు, ఎన్ఎస్‌యూఐ (నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా) తెలంగాణ జనరల్ సెక్రటరీ రేగులపాటి రితేశ్‌రావు ఆచూకీ చెప్పాలని సీఎం కేసీఆర్ అన్న కూతురు రేగులపాటి రమ్యారావు డిమాండ్ చేశారు. ఈమేరకు ఆమె శనివారం శాంతిభద్రతల అడిషనల్ డీజీ సంజయ్‌కుమార్ జైన్‌ను డీజీపీ కార్యాలయంలో కలిశారు. ప్రివెంటివ్ అరెస్టు చేసిన పోలీసులు రితేశ్‌రావు ఎక్కడ ఉన్నాడన్న జాడ చెప్పడం లేదని ఆమె ఆరోపించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ పోలీసులు అర్ధరాత్రి తన ఇంటికి వచ్చి దౌర్జన్యం చేశారని చెప్పారు. ఫ్రెండ్లీ పోలీస్.. అంటున్న తెలంగాణ పోలీసులు తన కొడుకును పోలీసులు రక్షిస్తారా.. భక్షిస్తారా..? చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వాళ్లు ఉద్యమం ముసుగులో ఎన్నో దౌర్జన్యాలు చేశారని, అలాంటి వాళ్లకు ఇప్పుడు అసెంబ్లీలో రక్షణ కల్పిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అసలు హోంమంత్రి ఉన్నారా..? లేరా..? అని ప్రశ్నించారు. పోలీసులు వెంటనే తన కొడుకు రితేశ్‌రావు ఆచూకీ చెప్పడంతోపాటు.. క్షమాపణ చెప్పాలని రమ్యారావు డిమాండ్ చేశారు.

జర్నలిస్టులు, ప్రజలే బీఆర్ఎస్‌కు టార్గెట్

వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిల



పర్వతగిరి: బీఆర్ఎస్ పార్టీకి ప్రస్తుతం జర్నలిస్టులు, ప్రజలే టార్గెట్‌గా ఉన్నారని, ప్రతిపక్ష పార్టీలు, పోలీసులు, ఇతర వర్గాలకు చెందిన వారు ఆ పార్టీకి అమ్ముడుపోయారని వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిల అన్నారు. ప్రజా ప్రస్థానం పాదయాత్ర సందర్భంగా వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం చౌటపల్లి క్రాస్ రోడ్డు వద్ద శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చని సమయంలో వాటిని ఎత్తిచూపుతున్న ఏకైక వ్యక్తిగా తానే ఉన్నానన్నారు. తనను అడ్డు తొలగించుకునేందుకు పర్వతగిరిలో దాడులు నిర్వహించినా.. వారిపై పోలీసులు ఇప్పటివరకు ఎలాంటి కేసులు నమోదు చేయలేదని ఆరోపించారు. పోలీసులు పూర్తిగా బీఆర్ఎస్ పార్టీకి అమ్ముడుపోయారని, దీనిపై ప్రతిపక్ష పార్టీలు ఇప్పటివరకు నోరు మెదపడం లేదన్నారు. వారు అన్ని రంగాల్లో వాటా తీసుకుంటున్నారని, కమీషన్లకు కక్కుర్తిపడి ప్రతిపక్ష హోదాను మర్చిపోయారన్నారు. వాటిని ఎత్తిచూపుతున్న మీడియా, సామాన్య ప్రజలపై దాడులు చేస్తున్నారన్నారు. అలాంటి దాడులకు భయపడేది లేదని, దాడులు చేస్తే ప్రతిదాడులు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆమె పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో వైఎస్సార్ టీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చల్లా అమరేందర్‌రెడ్డి, వరంగల్, హనుమకొండ జిల్లాల అధ్యక్షుడు నాడెం శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

భూదాన భూములు పేదలకు పంచాలి



సాక్షి, హైదరాబాద్: అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, కుంట్లూరు రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 216 నుండి 224లో సుమారు 100 ఎకరాల భూదాన భూములను పేదలకు పంచాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన శనివారం సీఎం కేసీఆర్‌కు లేఖ రాశారు. ఈ భూములపై తక్షణమే సోషల్, ఎకనామిక్ సర్వే చేయించాలని కోరారు. భూకబ్జాదారులు బోగస్ పత్రాలు చూపి భూమి ఆక్రమించుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని, రికార్డులను మార్చి ప్రైవేటు భూములుగా చిత్రీకరించి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ భూములపై కోర్టు వివాదాలు సృష్టిస్తున్నారని తెలిపారు. తక్షణమే ఆ భూముల్లో నివసిస్తున్న నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఆదుకోవాలని లేఖలో చాడ విజ్ఞప్తి చేశారు.

శ్రీ చైతన్య స్కూల్స్‌కు ఎన్‌డీసీఏ పురస్కారాలు

సాక్షి, హైదరాబాద్: శ్రీచైతన్య విద్యాసంస్థలకు ప్రతిష్టాత్మక 'నార్త్ ఢిల్లీ కల్చరల్ అకాడమి'(ఎన్‌డీసీఏ) సంస్థ పురస్కారాలు ప్రకటించింది. భారతదేశంలో విద్యావేత్తలు, వివిధ రంగాల్లో నిపుణులైన వారిని గుర్తించి గౌరవించే ఈ సంస్థ.. శ్రీ చైతన్య స్కూల్స్‌కు 'బెస్ట్ స్కూల్ ఆఫ్ ఇండియా', శ్రీ చైతన్య డైరెక్టర్ సీమకు 'బెస్ట్ అకడమిక్ డైరెక్టర్'పురస్కారాలను ప్రకటించింది. బంజారాహిల్స్‌లోని తాజ్ డెక్కన్ హోటల్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ సముద్రాల వేణుగోపాలాచారి, తెలంగాణ టూరిజం డిపార్ట్‌మెంట్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, నార్త్ ఢిల్లీ కల్చరల్ అకాడమి ప్రతినిధులు బింగి నరేంద్ర గౌడ్, డాక్టర్ విజయకుమార్ తదితరుల నుంచి శ్రీ చైతన్య స్కూల్ డైరెక్టర్ సీమ ఈ పురస్కారాలను అందుకున్నారు.

మా ఇంటికి వెళ్లేదెప్పుడు?

- గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 62వేల ఇళ్లు పూర్తయినా లబ్ధిదారులకు అందని తీరు
- ఏళ్లుగా ఎదురుచూస్తున్నామంటున్న లబ్ధిదారులు
- వెంటనే ఇళ్లు కేటాయించాలని వేడుకోలు
- పూర్తయిన ఇళ్లు పంచక, కాపలా సరిగా లేక సామగ్రి మాయం
- పలుచోట్ల ఏడాదిన్నరగా నిలిచిపోయిన పనులు

గ్రేటర్ హైదరాబాద్, శివారు ప్రాంతాల్లోని జనం డబుల్ బెడ్రూం ఇళ్ల కోసం కళ్లుకాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. వేల ఇళ్లు నిర్మాణం పూర్తయినా పేదల చేతికి రావడం లేదు. మరెన్నో ఇళ్లు వివిధ దశల్లో పనులు ఆగిపోయి బోసిపోయి కనిపిస్తున్నాయి. గ్రేటర్‌లో కలిసి ఉన్న హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లోని ప్రాంతాల్లో 62 వేలకుపైగా ఇళ్ల నిర్మాణం పూర్తయింది. వీటిని వెంటనే పంపిణీ చేయాలని, తమ సొంతింటి కలను తీర్చాలని లబ్ధిదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.



సాక్షి, హైదరాబాద్: 2016 జీహెచ్‌ఎంసీ ఎన్నికలకు ముందు 2015లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పెద్ద సంఖ్యలో డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు, ఆ తర్వాత జరిగిన జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లోనూ.. త్వరలో డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీ ఉంటుందని ప్రకటించింది. కానీ ఇది అమల్లోకి రాలేదు. ఇప్పటివరకు 62 వేల ఇళ్ల నిర్మాణం పూర్తయినా లబ్ధిదారుల ఎంపిక జరగకపోవడంతో పంపిణీ కాలేదు.

దరఖాస్తుల అప్‌లోడింగ్ సగమే..

మొత్తంగా జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో లక్ష ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టగా.. 50 వేల ఇళ్లను పంపిణీ చేయనున్నట్టు మంత్రి కేటీఆర్ దాదాపు రెండేళ్ల క్రితం పేర్కొన్నారు. పంపిణీకి అర్హులైన పేదలను గుర్తించేందుకు ఆరు నెలల కింద క్షేత్రస్థాయిలో దరఖాస్తుల పరిశీలన చేపట్టారు. 7 లక్షల మందికిపైగా 'డబుల్' ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోగా.. ఇప్పటివరకు మూడున్నర లక్షల మంది వివరాలనే సంబంధిత యాప్‌లో అప్‌లోడ్ చేశారు. కరోనా సమయంలో చాలా మంది ఇతర ప్రాంతాలకు వెళ్లిపోవడం, ఫోన్ నంబర్లు మారడం తదితర కారణాలతో వారికి సమాచారం అందలేదు. అర్హుల ఎంపిక ఇప్పటికీ పూర్తికాలేదు. ఈ ఏడాది సంక్రాంతి సమయంలో లబ్ధిదారులను ఎంపిక చేస్తారనే ప్రచారంతో చాలా మంది ఆశపడినా నిరాశే మిగిలింది.

నిలిచిన పనులు.. సామగ్రి దొంగల పాలు

పలుచోట్ల డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణాలు తుది దశలో ఉన్నాయి. కానీ కాంట్రాక్టర్లకు బిల్లులు అందకపోవడంతో ఏడాదిన్నరగా పనులు నిలిచిపోయాయి. నిర్మాణ సామాగ్రి ధరలు పెరిగాయని, పాత ధరలతో ఇప్పుడు పనులు చేయలేమని కాంట్రాక్టర్లు అంటున్నారు. మరోవైపు నిర్మాణం పూర్తయిన ప్రాంతాల్లో ఇళ్లకు కాపలా సమస్యగా మారింది. కొన్ని ప్రాంతాల్లో ఇళ్ల తలుపులు, కిటికీలు, శానిటేషన్ సామగ్రితోపాటు వివిధ అవసరాల కోసం ఏర్పాటు చేసిన కేబుళ్లు, ట్రాన్స్‌ఫార్మర్ల వంటివి చోరీకి గురయ్యాయి. చివరికి ఇళ్ల గోడలు తొలిచి ఇటుకలనూ దొంగిలించినట్టు అధికారుల దృష్టికి వచ్చింది. ఇప్పటికే దాదాపు రూ.3కోట్ల విలువైన సామగ్రి దొంగలపాలు అయిందని.. లబ్ధిదారులకు కేటాయింపులు, గృహ ప్రవేశాలు జరిగితేగానీ మొత్తం ఏయే సామగ్రి పోయిందో, ఎంత విలువో తెలుస్తుందని అధికారులు చెప్తున్నారు.

జిల్లాల వారీగా చూస్తే 'డబుల్' లెక్కలు

జిల్లా పరిధి	ఇళ్ల సంఖ్య
హైదరాబాద్	9,453
రంగారెడ్డి	23,908
మేడ్చల్	38,419
సంగారెడ్డి	28,220
మొత్తం	1,00,000

అపార్ట్‌మెంట్ల తరహాలో నిర్మాణం

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో డబుల్ బెడ్రూం ఇళ్లను భారీ అపార్ట్‌మెంట్ల తరహాలో నిర్మిస్తున్నారు. వీటిలో మూడు రకాలున్నాయి.

- సెల్లార్+ స్టిల్ట్+ 9 అంతస్తులు, లిఫ్టులు, ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలతో భవన సముదాయం. ఒక్కో ఇంటి వ్యయం రూ.8.65 లక్షలు
- స్టిల్ట్+ 5అంతస్తులు, లిఫ్టులు, మౌలిక సదుపాయాలతో భవనాలు. ఒక్కో ఇంటి వ్యయం రూ.8.50 లక్షలు.
- లిఫ్టులు లేకుండా గ్రౌండ్+3 అంతస్తులు, మౌలిక సదుపాయాలతో భవనాలు. ఒక్కో ఇంటి వ్యయం రూ.7.75 లక్షలు.
- అన్ని రకాల్లోనూ 569 చదరపు అడుగుల విస్తీర్ణంతో.. ఒక హాల్, 2 బెడ్రూంలు, ఒక కిచెన్, రెండు టాయిలెట్లు ఉండేలా నిర్మిస్తున్నారు.

మరో రూ. 2847 కోట్లు అవసరం

- గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో డబుల్ బెడ్రూం ఇళ్లకు మౌలిక సదుపాయాలతో కలిపి మొత్తం అంచనా వ్యయం: రూ.9,715 కోట్లు
- ఇందులో హౌసింగ్ విభాగం నుంచి అందిన నిధులు: రూ.6,868 కోట్లు
- పెండింగ్‌లో ఉన్న బిల్లులు: రూ. 150 కోట్లు
- ఇళ్లు పూర్తయ్యేందుకు ఇంకా కావాల్సిన నిధులు: రూ. 2,847 కోట్లు
- కేంద్రం నుంచి పీఎంఏవై ద్వారా రూ. 1,500 కోట్లు మంజూరైనా.. లబ్ధిదారుల ఎంపిక జరగనందున మొత్తం నిధులు రాలేదు. ఇప్పటివరకు దాదాపు రూ. 750 కోట్లు అందాయి.

లక్ష ఇళ్లు ఇలా..

- మొత్తం లక్ష ఇళ్లకుగాను కోర్టు కేసులు, వివాదాలతో 2,659 ఇళ్ల పనులు పెండింగ్‌లో ఉన్నాయి.
- మిగతా వాటిలో 88,443 ఇళ్లను 27 ఖాళీ ప్రదేశాల్లో చేపట్టారు. వీటిలో 62,516 ఇళ్ల నిర్మాణం పూర్తయింది. మిగతావాటి పనులు 70–80 శాతం వరకు పూర్తయ్యాయి.
- నగరంలోని మురికివాడలు, ఇతర ప్రాంతాల్లో పేదల పాత ఇళ్లను కూల్చివేసి వాటి స్థానంలో డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం చేపట్టారు. ఇలా 40 ప్రాంతాల్లో 8,898 ఇళ్లు నిర్మిస్తున్నారు. వీటిని డిగ్నిటీ హౌసింగ్ కాలనీలుగా పిలుస్తున్నారు. ఇప్పటివరకు 26 డిగ్నిటీ హౌసింగ్ కాలనీల్లో 5,266 ఇళ్ల నిర్మాణం పూర్తయింది. వీటిని మాత్రం పంపిణీ చేశారు.

పంపిణీ యోచనలో ప్రభుత్వం ఉంది



"కోవిడ్ కారణంగా అన్నిరంగాలు దెబ్బతినడం, ఆర్థిక ఇబ్బందులతో కొంతకాలం పనులు నెమ్మదించాయి. 62 వేల ఇళ్లు పూర్తికాగా మిగతావి వివిధ దశల్లో ఉన్నాయి. స్థానికత గుర్తింపు కోసం నియోజకవర్గ ఓటరు, ఆధార్ జిరాక్సులను జీహెచ్‌ఎంసీ సర్కిల్ స్థాయిలో అధికారులు సేకరిస్తున్నారు. దీనికోసం ప్రత్యేక యాప్ రూపొందించారు. ఇళ్ల కోసం ఏడు లక్షల మందికిపైగా దరఖాస్తు చేసుకోగా.. 3.50 లక్షల మంది డేటా అప్‌లోడ్ అయింది. ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారికి సమాచారం నిమిత్తం పత్రికా ప్రకటనలు జారీ చేయడంతోపాటు జీహెచ్‌ఎంసీ కార్యాలయాల్లో హెల్ప్‌డెస్కులు ఏర్పాటు చేశారు. మూడు నెలలకోమారు 30 వేల కుటుంబాలకు చొప్పున ఇళ్లను పంపిణీ చేయాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్టు తెలిసింది. ఉత్తర్వులు రాగానే ఇళ్ల పంపిణీ ప్రక్రియ ప్రారంభమవుతుంది.

– కె.సురేశ్‌కుమార్, ఓఎస్డీ (హౌసింగ్), జీహెచ్‌ఎంసీ

ఐదేళ్ల నుంచి ఎదురు చూస్తూనే ఉన్నాం



డబుల్ బెడ్రూం ఇంటి కోసం ఐదేండ్ల నుంచి ఎదురు చూస్తున్నాం. ఆరు నెలల కింద ఫోన్‌కు ఎస్ఎంఎస్ వస్తే ఓటరు ఐడీకార్డు, ఆధార్‌కార్డు వివరాలిచ్చాం. ఇప్పటికైనా సీఎం కేసీఆర్, ఎమ్మెల్యేలు డబుల్ బెడ్రూం ఇళ్లను పంపిణీ చేస్తారని ఆశిస్తున్నాం.

– పద్మ, బాపునగర్, చిక్కడపల్లి

కళ్లు కాయలు కాస్తున్నాయ్..



అదిగో ఇదిగో డబుల్ బెడ్రూం ఇళ్లొస్తున్నాయ్ అంటూ ఏళ్లు గడుస్తున్నా అతీగతీ లేదు. నాలుగేళ్ల కింద దరఖాస్తులిచ్చినం. ఇప్పటివరకు ఏమీలేదు. మాకు ఇద్దరు ఆడపిల్లలు. మా ఆయన కూలి పనికి వెళతాడు. కరోనా వచ్చినప్పటి నుంచి మరిన్ని ఇబ్బందులు పడుతున్నాం. ఇంటికోసం ఎదురు చూసీ చూసీ కళ్లు కాయలు కాస్తున్నాయ్.

– ప్రశాంతి, ఉప్పల్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడతాం

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే
- రాహుల్ సందేశాన్ని గడపగడపకూ తీసుకెళ్లడమే హాథ్ సే హాథ్‌జోడో లక్ష్యం
- రాష్ట్రంలో వ్యవసాయ, విద్యుత్ సంక్షోభాలు: రేవంత్‌రెడ్డి



సీనియర్ నేతలతో సమావేశం అయిన మాణిక్ రావ్ ఠాక్రే, చిత్రంలో రేవంత్, ఉత్తమ్ కుమార్

సాక్షి, హైదరాబాద్: తెలంగాణలోని ప్రతి ఇంటికీ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సందేశాన్ని తీసుకెళ్లడమే లక్ష్యంగా రాష్ట్రంలో హాథ్ సే హాథ్ జోడో యాత్రలు నిర్వహించనున్నట్టు కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే వెల్లడించారు. భారత్‌జోడో యాత్రకు కొనసాగింపుగా ఈ నెల ఆరో తేదీన మేడారంలో జోడో యాత్రలను ప్రారంభిస్తామని, రెండు నెలలపాటు ఈ పాదయాత్రలు కొనసాగుతాయని చెప్పారు. శనివారం గాంధీభవన్‌లో పార్టీ సీనియర్లతో సమావేశమైన అనంతరం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, పార్టీ సీనియర్ నేతలు మధుయాష్కీగౌడ్, ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, షబ్బీర్‌అలీ తదితరులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. యాత్రల్లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగడతామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఈ యాత్రలు ఒకేసారి ప్రారంభమవుతాయని, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌తో పాటు నల్లగొండ ఎంపీ ఉత్తమ్ తదితర ముఖ్యనేతల ఆధ్వర్యంలో ఈ యాత్రలు నిర్వహిస్తామని చెప్పారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ మాట్లాడుతూ ఏఐసీసీ ప్లీనరీ సమావేశాలకు పీసీసీ అధ్యక్షుడు, సీఎల్పీ నేతసహా ఇతర ముఖ్య నేతలు హాజరు కావాల్సి ఉన్నందున ఈ నెల 24, 25, 26 తేదీల్లో యాత్రకు విరామం ఉంటుందని చెప్పారు. 1999–2004 మధ్య కాలంలో ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వ హయాంలో వ్యవసాయం, విద్యుత్‌రంగాల్లో సంక్షోభం ఏర్పడిందని, ఇప్పుడు అవే పరిస్థితులు రాష్ట్రంలో ఉన్నాయని రేవంత్ చెప్పారు. రైతుల రుణమాఫీ కాలేదని, 2014–17 మధ్య కాలంలో రైతు ఆత్మహత్యల్లో తెలంగాణ రెండో స్థానంలో, 2017 నుంచి మూడో స్థానంలో ఉందన్నారు.

కాంగ్రెస్ నుంచి దృష్టి మరల్చేందుకే

రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం కాంగ్రెస్ పార్టీనేనని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు రెండూ ఒకే తానులోని ముక్కలని అభివర్ణించారు. ఎనిమిదేళ్లపాటు అన్ని అంశాల్లో కలిసి పనిచేసిన ఆ రెండు పార్టీలపై ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడి కాంగ్రెస్ వైపు చూస్తున్న తరుణంలో ప్రజల దృష్టిని మరల్చేందుకే ఇరుపార్టీలు నాటకాలకు తెర లేపాయని విమర్శించారు. పచ్చిఅబద్ధాలు ఆడిన గవర్నర్ కేసీఆర్‌ను కాపాడేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. బీజేపీ భ్రమల నుంచి తెలంగాణ సమాజం బయటపడాలని కోరారు. రాహుల్‌గాంధీని విమర్శించేస్థాయి కేటీఆర్‌కు లేదని, ఆయనకు క్యాట్ వాక్, డిస్కో డ్యాన్స్, పబ్‌ల గురించి మాత్రమే తెలుసని విమర్శించారు.

జోడో యాత్రలపై చర్చ జోరు

రేవంత్, ఉత్తమ్, మధుయాష్కీ తదితరులతో ఠాక్రే భేటీ

సాక్షి, హైదరాబాద్: కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే శనివారం గాంధీభవన్‌లో పార్టీ ముఖ్యనేతలతో సమావేశమయ్యారు. భేటీలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్, ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, సీనియర్ నేతలు షబ్బీర్‌అలీ, మల్లు రవి పాల్గొన్నారు. ములుగు జిల్లా మేడారంలో హాథ్ సే హాథ్ జోడో యాత్రల ప్రారంభ కార్యక్రమ నిర్వహణపై చర్చించారు. జోడో యాత్రలను అట్టహాసంగా ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ నెల ఆరు నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో రెండు నెలలపాటు యాత్రలను కొనసాగించాలని తీర్మానించారు. ఈ నెల 24, 25, 26 తేదీల్లో ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లో ఏఐసీసీ ప్లీనరీ సమావేశం జరుగుతున్నందున ఆ మూడు రోజులు యాత్రలకు విరామం ఇవ్వాలని నిర్ణయించారు. మేడారంలో ప్రారంభకానున్న జోడో యాత్ర మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గంలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కొనసాగనుంది. అన్ని నియోజకవర్గాల్లోనూ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పాదయాత్ర నిర్వహించనున్నారు. ఉత్తమ్, భట్టి, మధుయాష్కీ, మహేశ్వర్‌రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో అన్ని చోట్ల యాత్రలు ఏకకాలంలో ప్రారంభమవుతాయని గాంధీభవన్ వర్గాలు తెలిపాయి.

బీఆర్ఎస్ చలో నాందేడ్!

మహారాష్ట్ర వైపు.. 'కారు'రూటు

- నేడు మహారాష్ట్రలో సీఎం కేసీఆర్ బహిరంగ సభ
- రాష్ట్రం బయట బీఆర్ఎస్ తొలి కార్యక్రమం
- గులాబీమయమైన మరాఠా పట్టణం
- కేబినెట్ భేటీ తర్వాత నేరుగా చేరుకోనున్న సీఎం కేసీఆర్



మరాఠీలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు

నిర్మల్: జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసేందుకు తహతహలాడుతున్న బీఆర్ఎస్ తొలిసారి రాష్ట్రం బయట భారీ కార్యక్రమం నిర్వహిస్తోంది. ఆదివారం మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తోంది. గతనెల 18న ఖమ్మంలో బీఆర్ఎస్ తొలి భారీ బహిరంగ సభ నిర్వహించగా.. ఇప్పుడు ఇతర రాష్ట్రాల్లో సత్తా చాటేలా సభ జరిపి, దేశ రాజకీయాలను ఆకర్షించే పనిలో పడింది. పక్షం రోజులుగా నాందేడ్‌లో మకాం వేసిన బీఆర్ఎస్ నేతలు.. సీఎం కేసీఆర్ హాజరయ్యే సభ కోసం ఏర్పాట్లన్నీ సిద్ధం చేశారు. ఈ సందర్భంగా మరాఠా ప్రజలకు బీఆర్ఎస్‌ను పరిచయం చేయడంతోపాటు పార్టీలో పలువురి చేరికలు ఉంటాయని గులాబీ నేతలు చెప్తున్నారు. సీఎం కేసీఆర్ ఆదివారం ఉదయం హైదరాబాద్‌లో రాష్ట్ర కేబినెట్ భేటీ నిర్వహిస్తారు. ఆ తర్వాత నాందేడ్‌కు బయలుదేరుతారని, ఒంటి గంటకు అక్కడికి చేరుకునే అవకాశం ఉందని అధికార వర్గాలు తెలిపాయి.

నాందేడ్ గులాబీమయం

నాందేడ్‌లో రైల్వేస్టేషన్ సమీపంలోని గురుద్వారా సచ్‌ఖండ్ బోర్డు మైదాన్‌లో బీఆర్ఎస్ సభను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పట్టణంతోపాటు సభాస్థలికి నలుదిక్కులా కిలోమీటర్ల మేర ప్రచార ఫ్లెక్సీలతో గులాబీమయంగా మార్చారు. భారీ హోర్డింగులు, స్వాగత తోరణాలు, బెలూన్లు, స్టిక్కర్లు ఏర్పాటు చేశారు. మహారాష్ట్రవాసులను ఆకట్టుకునేలా చాలా వరకు మరాఠీలో రాయించారు. సీఎం కేసీఆర్, రాష్ట్ర మంత్రులు, సరిహద్దు నియోజకవర్గాల ఎమ్మెల్యేలతోపాటు స్థానికంగా బీఆర్ఎస్‌లో చేరిన, చేరుతున్న నాయకుల ఫొటోలను వాటిపై ముద్రించారు.

అక్కడే మకాం వేసి..

తెలంగాణ వెలుపల తొలిసభ కావడంతో బీఆర్ఎస్ నేతలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బాల్క సుమన్, ఎంపీ బీబీపాటిల్, బోధన్, జుక్కల్, ముధోల్, ఆదిలాబాద్ ఎమ్మెల్యేలు షకీల్, హన్మంత్‌షిండే, విఠల్‌రెడ్డి, జోగు రామన్న, టీఎస్ఐఐసీ చైర్మన్ గ్యాదరి బాలమల్లు, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ రవీందర్‌సింగ్, మాజీ మంత్రి గెడం నగేశ్ తదితర నేతలు పక్షం రోజులుగా నాందేడ్‌లోనే మకాం వేశారు. సభ ఏర్పాట్లు, ప్రచార కార్యక్రమాలను పర్యవేక్షించారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మరాఠీ గ్రామాల్లో పర్యటించి ప్రజలతో మాట్లాడారు. తనతో అనుబంధం ఉన్న నాందేడ్ మాజీ ఎంపీ డీబీ.పాటిల్ ఇతర నేతల సహకారం తీసుకున్నారు. ఇప్పటికే పలువురు సరిహద్దు గ్రామాల సర్పంచులు, నాయకులకు గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు.

సరిహద్దు దారులన్నీ అటే..

నాందేడ్ సభకు మహారాష్ట్రలోని స్థానికులతోపాటు తెలంగాణలోని సరిహద్దు నియోజకవర్గాల నుంచి జన సమీకరణ చేస్తున్నారు. కామారెడ్డి జిల్లాలోని జుక్కల్, బాన్సువాడ, నిజామాబాద్ జిల్లా బోధన్, నిర్మల్ జిల్లా ముధోల్, ఆదిలాబాద్ జిల్లాలోని బోథ్, ఆదిలాబాద్ నియోజకవర్గాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలతోపాటు జన సమీకరణకు గులాబీనేతలు ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర సరిహద్దుకు దగ్గరగా ఉన్న గ్రామాల నుంచి పార్టీ శ్రేణులు, అభిమానులు హాజరవుతారని.. నాందేడ్ జిల్లాలోని నాందేడ్ సౌత్, నార్త్, భోకర్, నాయిగాం, ముఖేడ్, దెగ్లూర్, లోహ నియోజకవర్గాలు, కిన్వట్, ధర్మాబాద్ పట్టణాల నుంచి ప్రజలు స్వయంగా వస్తారని అంచనా వేస్తున్నారు.

ఎలాంటి ఇబ్బందులు లేకుండా సభ: ఇంద్రకరణ్‌రెడ్డి

నాందేడ్ బీఆర్ఎస్ సభకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి తెలిపారు. సీఎం కేసీఆర్ హాజరయ్యే ఈ సభను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని, వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశామని చెప్పారు. శనివారం ఇతర నేతలతో కలసి సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. వేదిక అలంకరణ, అతిథులు, ముఖ్య నేతల సీటింగ్ తదితర అంశాలపై సూచనలు చేశారు.

సీఎం కేసీఆర్ షెడ్యూల్ ఇదీ..

- సీఎం కేసీఆర్ హైదరాబాద్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో ఆదివారం మధ్యాహ్నం 12.30గంటలకు నాందేడ్ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు.
- ప్రత్యేక కాన్వాయ్‌లో సభావేదిక సమీపంలోని ఛత్రపతి శివాజీ విగ్రహం వద్దకు చేరుకుంటారు. విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తారు.
- అనంతరం చారిత్రక గురుద్వారాను సందర్శించి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు.
- 1.30 గంటలకు సభాస్థలికి చేరుకుంటారు. మహారాష్ట్రకు చెందిన పలువురు నేతలకు బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తారు. తర్వాత ప్రసంగిస్తారు.
- 2.30 గంటలకు సభాస్థలి నుంచి స్థానిక సిటీప్రైడ్ హోటల్‌కు చేరుకుని భోజనం చేస్తారు.
- సాయంత్రం 4 గంటల సమయంలో జాతీయ, స్థానిక మీడియా ప్రతినిధులతో ప్రత్యేకంగా భేటీ అవుతారు.
- సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం అవుతారు.

'రీజనల్'కు రాష్ట్ర వాటా నిధులివ్వండి

- సీఎం కేసీఆర్‌కు కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి లేఖ
- భూసేకరణ వ్యయంలో 50% త్వరగా విడుదల చేయండి
- బడ్జెట్‌లో కేటాయించిన రూ.500 కోట్లనూ విడుదల చేయకపోవడం దురదృష్టకరం
- రాష్ట్ర ప్రభుత్వ తీరుతో రోడ్డు నిర్మాణం జాప్యమవుతుందని వ్యాఖ్య



సాక్షి, న్యూఢిల్లీ: రీజనల్ రింగ్ రోడ్డు భూసేకరణకు సంబంధించి గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 50% నిధులను వెంటనే విడుదల చేయాలని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖల మంత్రి జి.కిషన్‌రెడ్డి కోరారు. ఈ మేరకు శనివారం సీఎం కె.చంద్రశేఖర్‌రావుకు లేఖ రాశారు. నిధులను భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థకు త్వరగా డిపాజిట్ చేయాలని సూచించారు. హైదరాబాద్ నగరానికి తలమానికంగా రూ.26 వేల కోట్లకుపైగా అంచనా వ్యయంతో దాదాపు 350 కిలోమీటర్ల పొడవున నిర్మించనున్న రీజనల్ రింగు రోడ్డు పూర్తి నిర్మాణ వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వమే భరిస్తోందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. భూసేకరణ వ్యయంలో మాత్రం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో సగాన్ని భరించేలా అంగీకరించిన విషయాన్ని గుర్తుచేశారు.

కేటాయించిన నిధులూ విడుదల చేయరా?

భారత్ మాల పరియోజనలో భాగంగా కేంద్రం రీజనల్ రింగు రోడ్డును మంజూరు చేసిందని.. ప్రాజెక్టు నిర్మాణ కార్యాచరణనూ వేగిరం చేసిందని కిషన్‌రెడ్డి వివరించారు. భూసేకరణ కోసం గెజిట్ నోటిఫి కేషన్ కూడా విడుదల చేసిందన్నారు. "భూసేకరణ వ్యయంలో 50శాతం మేర నిధులను డిపాజిట్ చేయాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వ రవాణా, రోడ్లు–భవనాల శాఖ కార్యదర్శికి జాతీయ రహదారుల శాఖ ప్రాంతీయ కార్యాలయం అధికారి ఇప్పటికే 5 సార్లు లేఖలు రాశారు. ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వ కార్యదర్శి లేవనెత్తిన సందేహాలను కూడా నివృత్తి చేశారు. అయి నా తెలంగాణ ప్రభుత్వం ఇంకా నిధులు ఇవ్వలేదు. 2022–23 తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో రీజనల్ రింగు రోడ్డు భూసేకరణ పేరుతో రూ.500 కోట్లు కేటాయించినా వాటిని ఇంతవరకు విడుదల చేయకపోవడం దురదృష్టకరం.."అని కిషన్‌రెడ్డి విమర్శించారు.

సకాలంలో స్పందించండి

రీజనల్ రింగు రోడ్డు వల్ల హైదరాబాద్ నగరానికి రాకపోకలు సాగించే వాహనాల రద్దీని నియంత్రించటంతోపాటు తెలంగాణ ప్రాంత ప్రజలు సామాజికంగా, ఆర్థికంగా గణనీయమైన అభివృద్ధి సాధిస్తారని, మెజారిటీ ప్రజలకు మేలు జరుగుతుందని కిషన్‌రెడ్డి తన లేఖలో పేర్కొన్నారు. భూసేకరణ నిమిత్తమై తదుపరి 3డీ గెజిట్ నోటిఫికేషన్ ప్రచురించడానికి సర్వే కూడా ముగిసిందన్నారు. ఈ ఏడాది మార్చిలోపు రాష్ట్ర ప్రభుత్వం వాటా నిధులు ఇవ్వడానికి ముందుకు రానట్లయితే.. ఈ 3డీ గెజిట్ నోటిఫికేషన్ వృథా అయిపోతుందన్న విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. ఇదే జరిగితే ప్రాజెక్టు ప్రారంభం అనవసరంగా మరింతగా ఆలస్యమయ్యే అవకాశం ఉంటుందని, సకాలంలో నిధులు జమ చేయాలని స్పష్టం చేశారు.



ఆయన భూమ్యంతముల వరకు చూచుచున్నాడు.
ఆకాశము క్రింది దానినంతటిని తెలిసికొనుచున్నాడు.
– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు, మాఘ మాసం, **తిథి:** పౌర్ణమి రా.11.12 వరకు తదుపరి బ.పాడ్యమి, **నక్షత్రం:** పుష్యమి ఉ.11.56 వరకు, తదుపరి ఆశ్లేష, **వర్జ్యం:** రా.2.08 నుండి 3.55 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.23 నుండి 5.06 వరకు, **అమృతఘడియలు:** రా.12.44 నుండి 2.30 వరకు, మాఘ పౌర్ణమి.

సూర్యోదయం : 6.35
సూర్యాస్తమయం : 5.53
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

కారుణ్య బడ్జెట్

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2023–24 బడ్జెట్ సకల జనుల బడ్జెట్‌గా ప్రశంసలందుకుంది. ఆర్థిక ఉత్పాతాలకు లోనయ్యే ఆదివాసీ బృందాలు, మహిళలు, యువత కోసం అనేక చర్యలను ప్రతిపాదించింది. కళాకారులకూ, హస్తకళాకారులకూ నిపుణతలు నేర్పించే పీఎం – వికాస్ వంటి పలు పథకాలను పేర్కొని తీరాలి. ఇవి 2047 నాటికి వికాస్ భారత్ లక్ష్యసాధనకు పునాది వేస్తాయి.

అభిప్రాయం



సుమన్ బెరీ

2023–24 కేంద్ర బడ్జెట్ దాని ఆదర్శాలకు సంబంధించి సాహసోపేతమైనదే, కానీ దాని గణన విధానంలో సాంప్రదాయికమైనది. దాని వ్యూహాల్లో ఆశావహమైనది, అయినప్పటికీ అది వాస్తవంలో బలమైన పునాదిని కలిగి ఉంది. ఇది ప్రపంచ సూక్ష్మ ఆర్థిక ముఖ చిత్రం చుట్టూ ఉన్న అనిశ్చితత్వాలను విజయవంతంగా సంగ్రహించింది. భారత ఆర్థిక వ్యవస్థ అమృత్ కాల్ వైపు గమనం సాగిస్తున్నందున దానికి అవసరమైన దృఢత్వాన్ని పెంపొందించి, వృద్ధిని వేగవంతం చేయడానికి రోడ్ మ్యాప్‌ని అందించింది.

సబ్ కా సాథ్, సబ్ కా వికాస్ (ప్రతి ఒక్కరితో, అందరి అభివృద్ధి కోసం) అనే పంక్తులను అనుసరించిన ఈ బడ్జెట్ సకల జనుల బడ్జెట్‌గా ప్రశంసలందుకుంది. సమాజంలోని అన్ని వర్గాలకూ ఇది ఏదో ఒక అవకాశాన్ని ప్రతిపాదించింది. బడ్జెట్ అనే ఈ డాక్యుమెంట్ 2047లో భారత్ ఆకాంక్షిస్తున్న తరహా సమాజం గురించి ప్రధాని మోదీ ఇచ్చిన స్పష్టమైన దార్శనికతను వ్యక్తపరుస్తోంది. ఇండియా ఎట్ 100 (వందేళ్ల భారత్) సమగ్రత, సంపద్వంతం అనే స్తంభాలపై నిలబడుతుంది. అప్పుడు అభివృద్ధి ఫలాలు అన్ని ప్రాంతాలకు ప్రత్యేకించి మన యువత, మహిళలు, రైతులు, ఓబీసీలు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలతో పాటు దేశంలోని పౌరులందరికీ చెందుతాయి. సమీకృత అభివృద్ధి, చివరి మైలురాయిని కూడా చేరుకోవడం అనే రెండు తొలి ప్రాధాన్యాల ద్వారా ఈ దార్శనికత ప్రతిఫలిస్తుంది. ఆర్థిక ఉత్పాతాలకు సులభంగా లోనయ్యే దుర్బలమైన ఆదివాసీ బృందాలు, మహిళలు, యువత కోసం; సూక్ష్మ, చిన్న తరహా, మధ్య తరహా వ్యాపారసంస్థల సాధికారత కోసం తాజా బడ్జెట్ చర్యలను ప్రతిపాదించింది.

సాంకేతికతను, ఆర్థికాన్ని సమ్మిళితం చేయడం ద్వారా వ్యక్తులకు, స్థానిక పరిశ్రమలకు సాధికారత కల్పించడంపై తాజా బడ్జెట్ గట్టిగా దృష్టి పెట్టింది. మన యువతకు సాధికారత కల్పిస్తూ, అమృత్ పీఢీ (బంగారు తరం) తన శక్తిసామర్థ్యాలను వెలికితీయడంలో సహాయం చేసేందుకు తగిన విధానాలను అది రూపొందించింది. యువతకు, మహిళలకు, హస్తకళాకారులకు, స్వయం సహాయక బృందాలకు విస్తృతంగా ఉద్యోగాల కల్పన కోసం తగిన నైపుణ్యాల ప్రాధాన్యతపై అది దృష్టి పెట్టింది. సాంప్రదాయిక కళాకారులకు, హస్తకళా కారులకు నిపుణతలు నేర్పించడం కోసం ప్రధాన మంత్రి విశ్వ కర్మ కౌశల్ సమ్మాన్ (పీఎమ్–వికాస్) వంటి పథకాలను ప్రత్యేకంగా పేర్కొనాల్సి ఉంది. గ్రామీణ ప్రాంతాల్లోని యువ పారిశ్రామికవేత్తల ద్వారా వ్యవసాయాధారిత అగ్రిస్టార్టప్‌లను ప్రోత్స హించడానికి అగ్రికల్చర్ ఆక్సిలేటర్ ఫండ్ కల్పన, 'దేఖో అప్నా దేశ్ ఇనిషియేటివ్' కింద పర్యాటక రంగం కోసం ప్రత్యేక నైపుణ్యాలు, పారిశ్రామిక తత్వాన్ని పెంపొందించడానికీ బడ్జెట్ ప్రాధాన్యం ఇచ్చింది.

2023–24 ఆర్థిక సంవత్సర బడ్జెట్ ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన 4.0 ద్వారా, అమృత్ పీఢీ కార్యక్రమం ద్వారా యువశక్తికి, ఆధునిక నైపుణ్య అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోంది. ఈ పథకం కోడింగ్, కృత్రిమ మేధ, రోబోటిక్స్ వంటి అంశాల్లో యువతకు నైపుణ్యాలను కల్పిస్తుంది. అంతేకాకుండా నేషనల్ అప్రెంటిస్‌షిప్ ప్రమోషన్ స్కీమ్ ద్వారా ఉపకార వేతనాలు కూడా అందిస్తోంది. ఇలా రూపొందిన నిపుణ కార్మిక శక్తి నుండి పర్యాటక రంగం ప్రయోజనం పొందుతుంది. ఇక యువ పారిశ్రామికవేత్తలయితే ఒక జిల్లా, ఒక ఉత్పత్తి కార్యక్రమం ద్వారా ప్రతిపాదిత 'యూనిటీ మాల్స్' గుండా మార్కెటింగ్ మద్దతు కూడా పొందుతారు. బాహ్య ఎదురుగాలులను తట్టుకునేందుకుగాను బడ్జెట్ ఆశిస్తున్న శక్తి గుణకాల్లో ఇవి ఓ భాగం.

అనిశ్చితమైన బాహ్య వాతావరణం ద్వారా ఎదురయ్యే సవాళ్లను బడ్జెట్ గుర్తించడమే కాదు, వృద్ధి పెంపుదలలో దేశీయ చోదకశక్తులు ఎంత కీలకమో ఎత్తి చూపుతోంది. ప్రపంచ వ్యాప్తంగా ఎదురుగాలులు వీస్తున్నప్పటికీ భారత్ ఆర్థిక ప్రమాదాల నుంచి బయటపడటమే కాకుండా, 2023లో 7 శాతం, 2024 ఆర్థిక సంవత్సరంలో 6.6 లేదా 6.8 శాతం వృద్ధి రేటు అంచనాను నిలబెట్టుకునేలా ఆర్థిక వ్యవస్థను నడిపించింది.


అంతర్జాతీయ ఉపద్రవాల నేపథ్యంలో కూడా, ఇప్పటికీ దృఢంగా ఉంటూ, దూసుకెళుతున్న దేశీయ చోదక శక్తుల ద్వారా ఆర్థిక వృద్ధి సాగుతోంది. కోవిడ్ అనంతర కాలంలో ప్రైవేట్ వినియోగం పెరగడం కూడా దీనికి తోడయింది. బహుముఖంగా సాగిన వ్యాక్సినేషన్ ప్రక్రియ వల్ల కాంట్రాక్ట్ ఇన్సెంటివ్ సర్వీసులపై వ్యక్తులు ఖర్చుపెట్టడం సాధ్యమైంది. ఇళ్లకు వెళ్లిపోయిన వలస కార్మికులు నగరాలకు తిరిగి రావడం, అధిక స్థాయిలో మూలధన వ్యయం (33 శాతం పెరుగుదలతో 10 లక్షల కోట్లకు పెరిగింది) పెరగడం, కార్పొరేట్ల ఆదాయ, వ్యయ సమాచార నివేదికలు బలపడటం వంటివి వీటిలో కొన్ని. దీనికి అనుగుణంగా వ్యవసాయం, టూరిజం, మౌలిక వ్యవస్థాపన వంటి వాణిజ్యేతర రంగాలపై బడ్జెట్ ప్రత్యేక దృష్టి పెట్టింది. పైగా పర్యావరణం, గ్రీన్ ఎకానమీ వంటి క్రాస్ కటింగ్ థీమ్‌లు (ప్రధాన లక్ష్యంపై గురి తప్పకుండానే అనుబంధ అంశాలపై దృష్టి పెట్టడం) కూడా బడ్జెట్ లోకి వచ్చాయి. ప్రభుత్వ విధాన రోడ్ మ్యాప్‌లో సుస్థిరాభివృద్ధికి కేంద్ర స్థానం.

అదేవిధంగా 'పంచామృత్' (అయిదు ప్రతిజ్ఞలు), 'మిషన్ లైఫ్' (పర్యావరణ అనుకూల జీవన శైలి), నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్, (రూ.19,700 కోట్ల బడ్జెట్ కేటాయింపులు), కాలం చెల్లిన వాహనాల తొలగింపు విధానం, చెత్త నుంచి సంపదను సృష్టించే 500 వందలకు పైగా నూతన ప్లాంట్‌లను నెలకొల్పే గోవర్ధన్ స్కీమ్ (10,000 కోట్ల బడ్జెట్ కేటాయింపులు), తీరప్రాంత నివాసాల రక్షణ కోసం మడ అడవుల పెంపకం, ప్రత్యక్ష ఆదాయ పథకం వంటి వాటి గురించి 2023–24 బడ్జెట్‌లో నొక్కి చెప్పడమైనది.

సొంత చొరవ, కార్యకలాపాల ద్వారా నీతి ఆయోగ్ లక్ష్యాల సాధన కోసం ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్ గణనీయ స్థాయిలో మార్గదర్శకత్వాన్ని అందజేస్తుంది. స్టేట్ సపోర్ట్ మిషన్ ద్వారా నీతి ఆయోగ్ మరింత నిర్మాణాత్మక, సంస్థాగత పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వాలతో తాను వ్యవహరించే తీరును మరింత మెరుగుపర్చుకోవడాన్ని కొనసాగిస్తుంది. మరోవైపున నీతి ఆయోగ్ నేతృత్వంలోని ఆస్పిరేషనల్ డిస్ట్రిక్స్ (ఆకాంక్ష జిల్లాలు) ప్రోగ్రామ్ విజయం గురించి, ఇటీవలే ప్రారంభించిన ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్‌లలోని సామర్థ్యం గురించి కూడా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నొక్కి చెప్పారు. ఈ పరివర్తనా కార్యక్రమం ద్వారా నీతి ఆయోగ్ దేశవ్యాప్తంగా 500 బ్లాక్‌లలోని(సమితులలోని) పౌరుల జీవన నాణ్యతను పెంపొందించడానికి పాలనను మెరుగుపర్చ డంపై కూడా దృష్టి పెడుతుంది.

ఇవి, మరికొన్ని కార్యకలాపాలు... 2047 నాటికి వికాస్ భారత్ (అభివృద్ధి చెందిన భారత్) లక్ష్యసాధన వైపుగా... మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు, విశ్వవిద్యాలయాలతో సహకా రాత్మక చర్యకు పునాది వేస్తాయి.

వ్యాసకర్త నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్



దయలేని బడ్జెట్

కేంద్ర బడ్జెట్‌లో పేదలకు, రైతులకు ఒరగబెట్టింది ఏమీ లేదు. గత బడ్జెట్‌లో దేశంలోని రైతుల ఆదాయాన్ని 2022 నాటికి రెట్టింపు చేస్తామని బీరాలు పలికింది. ఆ వాగ్దానాల్లో ఎన్ని నెరవేరాయో ఆర్థిక మంత్రి తెలపాల్సి ఉంది. ఇక, ఈసారి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 33 శాతం కోత విధించారు. యువతకు, రైతులకు, నిరుపేదలకు ప్రయోజనాలు కలిగించని క్రూరమైన బడ్జెట్ ఇది.

బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి ఇది చివరి సంపూర్ణ బడ్జెట్. దీనిపై ప్రజలు చాలా ఎక్కువగానే ఆశలు పెట్టుకున్నారు. కానీ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వారి ఆశలపై నీళ్లు చల్లారు. ఒక్కమాటలో చెప్పాలంటే 2023–24 కేంద్ర బడ్జెట్... వంచనాత్మక బడ్జెట్‌గా మారిపోయింది. మన దేశ యువతకు, రైతులకు, కార్మికులకు, మహిళలకు, షెడ్యూల్డ్ తెగలకు, నిరుపేదలకు ఎలాంటి ప్రయోజనాలను కలిగించని, ప్రకటించని క్రూరమైన బడ్జెట్‌గా దీన్ని చెప్పాల్సి ఉంటుంది.

ద్రవ్యోల్బణం తనిఖీ, ఉపాధి కల్పన వంటి చర్యల గురించి ప్రస్తావించడంలో బడ్జెట్ విఫలమైంది. పైగా ఇవి ఇప్పుడు చాలా ప్రధానమైనవి. అయితే 2024 లోక్‌సభ ఎన్నికలపై ఒక కన్ను వేసి ఈ బడ్జెట్‌ని సిద్ధం చేసినట్లు అర్థమౌతోంది. కానీ మధ్యతరగతిపై పడుతున్న ఒత్తిడిని అర్థం చేసుకున్నానని ఆర్థిక మంత్రి చేసిన ప్రకటన రాజకీయ గిమ్మిక్కుగా మారిపోయింది. ఎందుకంటే మధ్యతరగతికి భారంగా పరిణమించిన ధరల పెరుగుదల నుంచి ఉపశమన చర్యలకు సంబంధించి ఎలాంటి తక్షణ, నిర్దిష్ట చర్యలను బడ్జెట్ ప్రకటించలేదు మరి.


అత్యవసర వస్తువులపై జీఎస్టీని తగ్గించడం ద్వారా తమ చేతుల్లో కాసింత నగదు ఉండటానికి ఈ బడ్జెట్లో చర్యలు తీసుకుంటారని ధరల పెరుగుదల భారాన్ని మోస్తున్న సాధారణ పౌరులు ఆశలు పెట్టుకున్నారు. అలాగే కొన్ని అవసరమైన రాయితీలు కూడా ప్రకటిస్తారనుకున్నారు. కానీ అసలైన సమస్యను ఎవరూ ముట్టలేదు.

ప్రభుత్వం పెద్ద పెద్ద గణాంకాలు వల్లె వేస్తూ, పథకాలకు ఆకర్షణీయమైన పేర్లను పెట్టి ప్రజలను బుజ్జగించడానికి ప్రయత్నించింది. ఆర్థిక వృద్ధిపై అంతర్జాతీయ షట్‌డౌన్ ప్రభావం, ఆరోగ్య, విద్యా ఫలితాలను మెరుగుపర్చడం వంటి సమస్యలపై బడ్జెట్ ఎలాంటి దృష్టీ పెట్టలేకపోయింది.

పైగా నూతన పన్ను విధానం ప్రకారం ఆదాయ పన్ను రాయితీని ఏడు లక్షల రూపాయలకు పెంచామనీ, పన్ను శ్లాబ్‌లు మార్చామనీ ప్రభుత్వం గొప్పగా చేసిన ప్రకటన కూడా వేతన జీవులకు పిడుగుపాటులా తగిలింది. ఎందుకంటే ఈ రాయితీకి 80–సి కింద ఎలాంటి మినహాయింపూ ఇవ్వలేదు. దీర్ఘకాలంలో వ్యక్తుల సామాజిక భద్రత కోసం అవసరమైన పొదుపులను ఇది నిరుత్సాహపరుస్తోంది.

ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం బీమా రంగాన్ని చావు దెబ్బ తీస్తుంది. అంతే కాకుండా బీమా ఏజెంట్ల ఉద్యోగాలను దెబ్బ తీస్తుంది. రాజకీయంగా ప్రభావితం చేసే అతి కొద్దిమందికి ప్రత్యక్ష ప్రయోజనాలు ఇస్తూ, అత్యధిక ట్యాక్స్ శ్లాబ్ మాత్రం తగ్గించారు.

అభిప్రాయం



భూపేశ్ బఘేల్

వేగంగా పెరుగుతున్న నిరుద్యోగాన్ని తాజా బడ్జెట్ ప్రస్తావించలేదు. రాష్ట్రాల, దేశ ఆర్థిక వ్యవస్థను ఉద్దీపింపజేసే అతి ముఖ్యమైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూడా 33 శాతం కోత విధించారు. ఈ ఒక్క అంశాన్ని చూసినా చాలు ఈ బడ్జెట్ పేదల వ్యతిరేకమైనదని రుజువవుతుంది.

రాష్ట్ర ప్రభుత్వాల ఆందోళనలు, డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోలేదు. జీఎస్టీ పరిహారాన్ని విడుదల చేయాలని ఛత్తీస్‌గఢ్ చేసిన డిమాండ్, కేంద్ర పన్నుల బకాయిలు, బొగ్గు రాయల్టీల బదిలీ వంటి అంశాలను గాలికి వదిలేశారు. బొగ్గు రాయల్టీల రేటును ఈ సంవత్సరం అసలు పెంచలేదు. దీన్ని చివరిసారి 2014లో మాత్రమే పెంచారు. ఛత్తీస్‌గఢ్‌లోని అంబికాపూర్, జగదల్‌పూర్, సర్‌గుజా వంటి ప్రాంతాలు డిమాండ్ చేసిన కొత్త రైళ్లను అసలు ప్రకటించలేదు.

2022 చివరికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని కేంద్ర ప్రభుత్వం గత బడ్జెట్ సమయంలో హామీ ఇచ్చింది. ప్రతి పేదవాడికీ ఇల్లు నిర్మించి ఇస్తామనీ, 60 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామనీ కూడా వాగ్దానం చేసింది. కానీ గత బడ్జెట్‌లో ఇచ్చిన వాగ్దానాలు ఏ మేరకు నెరవేరాయో ఆర్థిక మంత్రి మనకు చెప్పాల్సిన అవసరం ఉంది.

దేశ జీడీపీకి వ్యవసాయం 14–15 శాతం మేరకు దోహదం చేస్తోంది. కానీ కనీస మద్దతు ధరను చట్టబద్ధం చేయడం లేదా రైతులకు గ్యారంటీ ఆదాయాన్ని కల్పిస్తామనే మాట కూడా తాజా బడ్జెట్లో కనిపించలేదు.

కేంద్ర ప్రభుత్వం ఆవు పేడను ఉపయోగించుకునేందుకు ఇప్పుడు గోవర్ధన్ పథకాన్ని ప్రారంభించింది. ఇది ఛత్తీస్‌గఢ్ నమూనాకు వట్టి అనుకరణ మాత్రమే. రెండు రూపాయలకు కిలో ఆవు పేడను కొనడం ద్వారా గత రెండేళ్లుగా 'గోదాన్ న్యాయ్ యోజన'ను ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తూ వస్తోంది. దశలవారీగా ఈ పథకాన్ని అమలు చేయడం ద్వారా ఛత్తీస్‌గఢ్ గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో నిలకడైన పురోగతిని రాష్ట్రం ప్రభుత్వం సాధించింది. ఇప్పుడు ఛత్తీస్‌గఢ్ రైతులు వానపాము ఎరువును తయారు చేస్తున్నారు. రసాయనిక ఎరువులపై ఆధారపడటం తగ్గించుకున్నారు. పైగా ఈ పథకంతో ముడిపడి ఉన్న మహిళల ఆదాయం కూడా పెరిగింది.

కట్టుదప్పిన పశువుల ద్వారా పంటలకు కలుగుతున్న నష్టం సమస్య గురించి తాజా బడ్జెట్ అసలు ప్రస్తావించలేదు. అలాగే సీఎన్జీ, పెట్రోల్, డీజిల్ వంటి ఇంధనాల ధరలు చుక్కలనంటుతున్నప్పటికీ ప్రత్యామ్నాయ ఇంధన వనరుల గురించి బడ్జెట్ నిర్దిష్టంగా ఏమీ పేర్కొనలేదు.

2023–24 ఆర్థిక సంవత్సరంలో బయోగ్యాస్, గ్రీన్ గ్రోత్ (మన సంక్షేమానికి అతి కీలకమైన సహజ వనరులు, పర్యావరణానికి నష్టం కలిగించని అభివృద్ధి)పై దృష్టి పెడతామని బడ్జెట్ పేర్కొంది. కానీ వరి నుంచి ఇథనాల్ ఉత్పత్తికి అనుమతి కోరుతూ ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం వరుసగా ప్రయత్నిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం దానికి అనుమతులు ఇవ్వకుండా ఇప్పటికీ పెండింగులో ఉంచుతోంది.

ఈ సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించారు. కానీ ఈ బడ్జెట్‌లో చిరుధాన్యాల కనీస మద్దతు ధర గురించి అసలు ప్రస్తావించలేదు. కానీ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మేము 52 రకాల పంటలకు కనీస మద్దతు ధరను ప్రకటించాము.

వ్యాసకర్త ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి

సాక్షి ఎడిటోరియల్ పేజీకి వ్యాసాలను, అభిప్రాయాలను యూనికోడ్‌లో పంపాలి. ఎక్కడా పరిశీలనలో లేనట్టు హామీపత్రం జతచేయాలి. ఈ–మెయిల్: editpage@sakshi.com

జో రోత్ (డిజాస్టర్ గర్ల్)
రాయని డైరీ

మాధవ్ శింగరాజు

నన్నంతా 'దెయ్యప్పిల్ల' అంటారు. మంచమ్మాయినే, పేరు అలా వచ్చేసింది. పేరైనా ఊరికే అలా వచ్చేయదు కదా! మా నాన్న చేసిన పని.

ఇప్పుడు నా వయసు 22. ఓసారి 2005లోకి వెళ్దాం. వెళ్దాం కాదు. వెళ్లాలి. దెయ్యప్పిల్ల అని నాకా పేరు ఎందుకు వచ్చిందో మీకు తెలియాలి. అప్పుడు నేను చాలా చిన్నదాన్ని. నార్త్ కరోలినాలో ఉండేవాళ్లం. ఓరోజు నేను, నాన్న ఇంట్లో ఉన్నాం. బయటేవో భగభగమని మంటలు రాజుకుంటుంటే చుట్టుపక్కల వాళ్లంతా ఇళ్లలోంచి బయటికి వచ్చి చూస్తున్నారు. ఎవరిదో ఇల్లు కాలిపోతోంది!

నేను, నాన్న.. వాళ్లకంటే ముందే బయటికి వచ్చేశాం. నాన్న పేరు డేవ్. ఆయన ఫొటోగ్రాఫర్. నిద్ర పోతున్నప్పుడు కూడా ఆయన మెడలో కెమెరా ఉండాల్సిందే. మంటలు ఆర్పేవాళ్లొచ్చి ఆ మంటలపై పైపులతో నీళ్లు చిమ్ముతున్నారు. మంటలు ఎగిసి పడుతున్నాయే కానీ, తగ్గుముఖం పట్టడం లేదు. అప్పుడు నాన్నకేదో ఆలోచన వచ్చినట్లుంది. వెంటనే కెమెరాను



సెట్ చేసుకున్నారు. "తల్లీ.. ఫొటోకు పోజ్ ఇవ్వరా.." అన్నారు. బ్యాక్‌డ్రాప్‌లో ఇల్లు కాలిపోతున్న మంటలు, వాటి ముందు నేను. ఇదీ యాంగిల్. నాన్న చెప్పినట్లే పోజ్ ఇచ్చాను. "కాస్త నవ్వు ముఖం పెట్టు" అన్నారు నాన్న. ఇప్పుడైతే ఆ మాటకు ఆశ్చర్యపోయేదాన్ని. ఆ సమయంలో నవ్వు ఎలా వస్తుంది నాన్నా అని! అప్పుడు మాత్రం నాన్న చెప్పినట్లే నవ్వు ముఖం పెట్టాను.

"గుడ్" అన్నారు నాన్న.

నాన్న 'గుడ్' అని ఎందుకు అన్నారంటే.. నా నవ్వు డెవిలిష్‌గా ఉందట! అంటే దెయ్యప్పిల్ల నవ్వుతున్నట్లుగా!

తర్వాత రెండేళ్లకు ఆ ఫొటోను ఏదో పోటీకి పంపుతూ 'డిజాస్టర్ గర్ల్' అనే కాప్షన్ పెట్టారు నాన్న. ఆ ఫొటోకి ప్రైజ్ వచ్చింది. అలా ఫొటో ప్రపంచమంతటా పాపులర్ అయింది. దాన్ని పాపులర్ అనకూడదేమో. ఎక్కడైనా ఏదైనా ఘోరం జరిగితే నా ఫొటో వాడటం మొదలుపెట్టారు! స్టాక్ మార్కెట్ కుప్పకూలిపోతే 'డిజాస్టర్ గర్ల్' అంటూ నా ఫొటో. సునామీలొస్తే 'డిజాస్టర్ గర్ల్' అంటూ నా ఫొటో. భూకంపాలు, ఘోర దుర్ఘటనలు సంభవిస్తే 'డిజాస్టర్ గర్ల్' అంటూ నా ఫొటో. ఇప్పుడు ఉక్రెయిన్‌పై రష్యా దాడులకు కూడా!

చరిత్రలో జరిగిపోయిన వాటికి కూడా 'డిజాస్టర్ గర్ల్'గా నేనొక మీమ్ అయ్యాను. టైటానిక్ మునక, ప్రపంచ యుద్ధాలు; ప్లేగు, కలరా వ్యాధులు అన్నిటికీ నా ఫొటోనే వాడేస్తున్నారు. ఇలా నా ఫొటోను పత్రికల్లో, ఇంటర్నెట్‌లో చూస్తూ పెరిగాను నేను. ఈమధ్యే ఆ 'విపత్తు ఫొటో' ఒరిజినల్ ఐదు లక్షల డాలర్లకు వేలంలో అమ్ముడయింది!

ఓరోజు నాన్నను అడిగాను. "ఎందుకు నాన్నా అప్పుడు నా ఫొటోను అలా తీశావు?" అని. నాన్న నవ్వారు.

"వెనుక మంటలు, ముందు నీ కూతురి చిరునవ్వులు కలిపి ఫొటో తీస్తే ఇప్పుడిలా భారీ ధరకు అమ్ముడు పోతుందని ముందే ఊహించావా?" అని అడిగాను.

"లేదు లేదు. ఊరికే ఓ ఆలోచన వచ్చింది. ఆ ఆలోచన కూడా ఎందుకొచ్చిందంటే.. మంటల్ని చూసి హడావిడిగా బయటికి వచ్చామా మనిద్దరం.. అయితే అది అగ్ని ప్రమాదం కాదనీ, అగ్ని మాపకదళం వారే ట్రైనింగ్‌లో భాగంగా ఒక సెట్టింగ్‌ను తగలబెట్టి మంటల్ని ఆర్పుతున్నారని తెలిసి ఆశ్చర్యపోయి, హమ్మయ్య అని ఊపిరి పీల్చుకుని, ఆ సంతోషంలో నీ ముఖంలో నవ్వుల్ని పూయించాను. ఆ ఫొటోని చూస్తే ఎవరికైనా వెంటనే వచ్చే ఆలోచన.. 'ఏంటీ పిల్ల.. ఇల్లు తగలబడిపోతుంటే నవ్వుతూ చూస్తోంది..' అనే కదా. అలాంటి ఆలోచన రప్పించడం కోసమే ఆరోజు నేను అలా ఫొటో తీశాను" అన్నారు నాన్న. అనుకోకుండా ఫొటోగ్రాఫర్‌గా ఆయనకు పేరు. ఫొటోలో ఉన్న చిన్నారిగా ఇప్పుడు నాకు గుర్తింపు వచ్చాయి.

కానీ నా అసలు పేరు జో రోత్ అని నేను కూడా మర్చిపోయాను. దెయ్యప్పిల్ల. అంతే!

యాదవ సంస్కృతీ ప్రతీక... పెద్దగట్టు జాతర

మన తెలంగాణలోని సూర్యాపేట జిల్లా కేంద్రానికి అతి సమీపంలో దురాజ్ పల్లి గ్రామం సరిహద్దున గల పాల శేర్లయ్య గుట్ట లేదా గొల్లగట్టుపై వెలసిన యాదవుల ఆరాధ్య దైవం పెద్దగట్టు లింగమంతులస్వామి. ఈ దేవుడినే యాదవులు 'లింగన్న' అని పిలుచుకుంటూ, శివాంశ సంభూతునిగా భావిస్తూ, తమ జాతికోసం ప్రాణాలు అర్పించిన వీరునిగా, తమ ప్రధాన సంపదయైన పశువుల, పాడి పంటల సంరక్షకునిగా భావిస్తూ పూజిస్తారు. ఇక్కడనే ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జాతర హక్కుదారులైన కేసారం గ్రామంలోని గొల్ల కులానికి చెందిన మెంతబోయిన వంశస్థులు... గుంపుల, తిరుమలగిరి, చివ్వెంల, కాంపాడు గ్రామాలలోని గొల్లకులానికి చెందిన మున్న వంశస్థులూ; కేసారం గ్రామంలోని కాపు కులానికి చెందిన గొర్ల వంశస్థులూ; చీకటాయపాలెం, మిర్యాల, వెంపటి గ్రామాలకు చెందిన బైకాని పూజారులైన తండు, మట్ట వంశస్థులతో కలిసి ఘనంగా జాతర జరుపుకొంటారు. ఈ జాతరను 'శ్రీ లింగమంతుల స్వామి, చౌడమ్మ తల్లి జాతర', 'పెద్దగట్టు జాతర', 'గొల్లగట్టు జాతర' అనే పేర్లతో పిలుస్తారు.

గొల్లలు ఈ ఏడాది జాతర ప్రారంభానికి 15 రోజుల ముందే ఆదివారం అర్ధరాత్రి ఘనంగా దిష్టి పూజ నిర్వహించారు. వీరు ఈ నెల ఫిబ్రవరి 5వ తేదీ ఆదివారం నుండి 9వ తేదీ గురువారం వరకు ఐదు రోజులు తమ కుల సంస్కృతీ సంప్రదాయ అరాధన పద్ధతుల్లో జాతరను కన్నుల పండువలా జరుపుకుంటారు.

మొదటి రోజున జాతర హక్కుదారులైన గొల్లలు తమ సంప్రదాయ బైకాని పూజారులతో కలిసి కేసారం గ్రామం నుండి గొల్లగట్టుకు 'దేవరపెట్టె'ను సంప్రదాయ పద్ధతిలో ఊరేగింపు చేసుకుంటూ తీసుకునివస్తారు. ఈ దేవర పెట్టెలో గొల్లల ఆరాధ్య దైవం లింగమంతుల స్వామితో



పాటు 33 మంది దేవతాగణం ఉంటారు. ఈ ఊరేగింపులో బైకాని పూజారులు సంప్రదాయ వాయిద్యాలైన వీరణం, తాశాలను వాయిస్తూ కథా గానం చేస్తారు, గొల్లలు భేరీలను మోగిస్తూ, జానపద గేయాలు పాడుతూ... తలకు ఎర్రని కుల్లాలు పెట్టుకొని, చేతులలో త్రిశూలాలు, కటార్లు పట్టు కొని 'ఓ లింగా... ఓ లింగా...' అంటూ సంప్రదాయ రీతిలో నృత్యాలు చేసుకుంటూ గొల్లగట్టుకు వస్తారు. అలాగే జాతర హక్కుదారులైన స్త్రీలతోపాటు మిగతా కులాల స్త్రీలు 'మందగంపలు' నెత్తిన పెట్టుకొని జాతరకు వస్తారు.

రెండవ రోజు జాతర హక్కుదారులైన గొల్లలు తమ బైకాని పూజారులతో ఆలయంలోని దేవరపెట్టె ముందు పొడి పసుపుతో ఒకటీ, తడి పసుపుతో మరొకటీ ప్రత్యేక ముగ్గులు వేస్తారు. ఈ పోలునే 'ముద్దర పోలు, ముత్యాల పోలు, లగ్గం పోలు' అని పిలుస్తారు. దీనిపై దేవరపెట్టెను ఉంచుతారు. అనంతరం 'రాశి బోనం, సందవసర బోనం సమర్పణ' చేస్తారు. తర్వాత బైకాని పూజారులు బొట్టు పెట్టి, కంకణం కట్టే తమ విధిని నిర్వర్తిస్తారు. మున్నా, మెంతబోయిన వారు కటార్లు ఎత్తి ఓ లింగా... ఓ లింగా... అని అరుస్తూ ఆ కటార్లను తమ ఛాతీకి ఆనించుకుంటారు. బైకాని పూజారులు ఆ కటారులు ఆనించుకున్న చోట పసుపును పూస్తారు. తరువాత లింగమంతుల స్వామి, చౌడమ్మ తల్లికి ఎదురుగా ఉన్న పోతరాజు వద్ద 'జడత పట్టి' మూడు యాటలను బలిస్తారు.


మూడవ రోజు జాతర హక్కుదారులైన గొల్లలు తమ బైకాని పూజారులతో పంచరంగులతో చంద్రపట్నం వేయించి లింగమంతుల స్వామి, మాణిక్యమ్మల కల్యాణం వైభవంగా నిర్వహిస్తారు. నాలుగవ రోజు జాతర హక్కుదారులైన గొల్లలు తమ పశువుల మంద నుండి తెచ్చిన పాలను పొంగిస్తారు. రెండు బోనాలను వండి పసుపు, కుంకుమ, బంతి పూలతో అలంకరిస్తారు. బైకాని పూజారుల వాయిద్యాల చప్పుళ్ల మధ్య మున్నా, మెంతబోయినవారు ఆ రెండు బోనాలు ఎత్తుకొని వచ్చి చంద్రపట్నంపై ఉన్న లింగమంతులస్వామి, చౌడమ్మ తల్లికి నైవేద్యంగా పెట్టి మొక్కుతారు. తరువాత తమ మంద నుండి తెచ్చిన గొర్రెను లింగమంతుల స్వామి, చౌడమ్మ తల్లికి ఎదురుగా ఉన్న పోతరాజు వద్ద బలిస్తారు.

ఇక చివరిదైన 5వ రోజు జాతర హక్కుదారులైన గొల్ల లతో పాటు మిగతా కులాలకు చెందిన లక్షలాది మంది భక్తులు లింగమంతుల స్వామి, చౌడమ్మతల్లికి కడ సారిగా మొక్కులు చెల్లించి ఇంటి ముఖం పడతారు. మొత్తంగా ఈ జాతర యాదవుల సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోంది. ఈ జాతరను రాష్ట్ర జాతరగా ప్రభుత్వం గుర్తించాలని యాదవుల కోరిక.

– డా॥ తిరుపతి పొతరవేణి
కాకతీయ వర్సిటీ, వరంగల్
మొబైల్: 99631 17456
(నేటి నుంచి 9వ తేదీ వరకు పెద్ద గట్టు జాతర జరుగుతున్న సందర్భంగా)

ప్రజా కళాకారుడు

అవకాశాలు లేకపోయినా... పేదరికం పెనవేసుకుని జీవితం కష్టాలు, కన్నీళ్లమయమైనా; స్వయంకృషితో ఎదిగి బుర్రకథకు విశ్వ సన్మానం అందించిన తెలుగుతేజం 'బుర్రకథ పితామహ' పద్మశ్రీ షేక్ నాజర్. ప్రాచీన జానపద కళా రూపమైన బుర్రకథకు తనదైన బాణీతో నూతన జీవంపోసి విస్తృత ప్రచారం కావించారు. ఒక పక్క తెలుగు సినిమా స్వర్ణయుగంగా భాసిల్లే రోజులు... మరో పక్క సిద్ధహస్తులైన రంగస్థల నటీ నటులతో పద్య నాటకం దేదీప్యమానంగా వెలుగొందుతున్నది. అయినా నాజర్ ప్రదర్శించే బుర్ర కథను చూసేందుకు మైళ్ల కొద్దీ దూరం నుంచీ బండ్లుకట్టుకుని జనం వచ్చేవారు. అదీ ఆయన జనాకర్షక ప్రతిభ.



1920 ఫిబ్రవరి 5వ తేదీన గుంటూరు జిల్లా పొన్నెకల్లు గ్రామంలో నిరుపేద కుటుంబంలో నాజర్ వలీ జన్మించారు. చదువుకునే స్తోమత లేక పోయినా నర్సరావుపేట చేరి దాతల సహకారంతో వారాల బ్బాయిగా కడుపు నింపుకుని కర్ణాటక సంగీతాన్ని అభ్యసించారు. ప్రజా నాట్య మండలి సభ్యుడైన డా॥ గరికపాటి రాజారావు వద్ద అనేకానేక జానపద కళారూపాల మెళకువలు తెలుసుకున్నారు. నిరంతర అధ్యయనంతో నటుడిగా, గాయకునిగా, రచయితగా ఎదిగారు. అనేక ప్రజాచైతన్య గీతాలు, బుర్ర కథలు రచించారు. తాను రాసిన 'ఆసామి' నాటకం ఆనాటి ఆంధ్ర నాటక కళా పరిషత్ పోటీలలో ప్రథమ బహుమతి పొందటమే కాకుండా ఒకనాటి సంచలనాత్మక సినిమా 'రోజులు మారాయి'కి మాతృక అయ్యింది. 'పుట్టిల్లు, అగ్గి రాముడు' సినిమాల్లో ఆయన బుర్రకథలు చెప్పారు. అలాగే 'నిలువు దోపిడీ, పెత్తందార్లు' వంటి సినిమాలకు పని చేశారు.

ఆంధ్రదేశమే కాదు భారత దేశంలో లెక్కలేనన్ని ప్రదర్శనలిచ్చి సన్మానాలు, పురస్కారాలందుకున్నారు. కేంద్ర సంగీత నాటక అకాడమీ... విశిష్ట సభ్యత్వాన్ని ఇచ్చి సన్మానించింది.

కేంద్ర ప్రభుత్వం 1986లో పద్మశ్రీ ఇచ్చి గౌరవించింది. ప్రేక్షకుడు వేసే ఒక్క ఈల ఈ అవార్డులు, రివార్డుల కన్నా గొప్పదని ఆయన అంటూ ఉండేవారు. చివరి దాకా కళాకారులకు బుర్రకథ శిక్షణ ఇస్తూనే 1997 ఫిబ్రవరి 22న నటరాజులో ఐక్యమైన ధన్యజీవి షేక్ నాజర్.

– బబ్బెళ్లపాటి శ్రీగోపాలకృష్ణ సాయి; బబ్బెళ్లపాడు, ఎన్టీఆర్ జిల్లా
(నేడు పద్మశ్రీ షేక్ నాజర్ జయంతి)

సాక్షి పెళ్ళిచూపులు

ఆదివారం 5-2-2023

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



వైశ్యాస్/ M.Tech / C.Govt.సైంటిస్ట్/ DRDO/1 Lakh PM/"6"ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9963410191 [HA-10085]

ముదిరాజ్/కట్నం ప్రసక్తి లేదు. M.Com/ C.Govt.మేనేజర్/కెనరా బ్యాంక్/80,000/- PM/5'11" ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9618008271 [HA-10085]

క్రిస్టియన్ మాదిగ/M.Tech/IIT/C.Govt. Asst ఇంజనీర్/IOCL/ 1,25,000/-PM/ 5'11"ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9966760501 [HA-10085]

గౌడ/ M.Tech/ C.Govt.Asst.ఇంజనీర్ /BHEL/80,000/-PM/ 5'11"ఎత్తు/28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9908222406 [HA-10085]

క్రిస్టియన్ మాల/కట్నం ప్రసక్తి లేదు/ B.Tech/ C.Govt.ఇన్‌స్పెక్టర్/కస్టమ్స్ Dept/ 75,000/-PM/"6"ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9618007652 [HA-10085]

యాదవ: M.Tech / C.Govt. Asst Engineer/ (HPCL)/ 80,000/ PM/ 5'8"/ ఎత్తు/ 28 సం॥ల అందమైన వరుడుకు తగిన వధువు కావలెను. Ph: 8008965895 [H-10086]

మాల క్రిస్టియన్: M.Tech / C.Govt. Income Tax Inspector / 1 Lakh / PM/ 5'9"/ ఎత్తు/28 సం॥ల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9866034870 [H-10086]

మాల హిందూ: M.Tech / C.Govt. Officer (IOCL)/ 80,000/ PM/ 5'8"/ ఎత్తు / 28 సం॥ల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9866034870 [H-10086]

SC మాదిగ 29 సం॥/5'10"/B.Tech IIT/ S/W/E Job/ 25 L P/A Well Settled Family వరుడికి వధువు కావలెను. (కట్నం ప్రసక్తి లేదు) ఫోన్: 6281925716 [HA-10087]

మాల 1992 సం॥/5'9"/B.Tech IIT MBA MS in USA/ SWE Job/ 140 (US$)/ బాగా స్థిరపడిన వరుడికి వధువు కావలెను. ఫోన్: 7702195227 [HA-10087]

ఆస్తి, కుల పట్టింపులేని వధువుకు వరుడు కావలెను. Govt పెన్షనర్/ 58Y/ విడో/ సొంత ఇల్లు/ పిల్లలు లేరు/ అమ్మ ఉంది. ఫోన్: 9515939479 [H-792971]

Reddy రెండవ పెళ్ళి- 33/5'10"/MS-USA 20Cr & 40/5'8"/MS-USA Citizen, Cont: Prabhakar Reddy, 9391198332. [H-792919]

యాదవ/B.Tech(EEE) / Govt.AEE/ ట్రాన్స్‌కో/14 Lakhs PA/5'8"ఎత్తు/ 28 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 9515755529 [H-13845]

క్రిస్టియన్ మాల/M.Tech, NIT/C.Govt. డిప్యూటీ జనరల్ మేనేజర్/రైల్వే/16 Lakhs PA/5'9"ఎత్తు/28 సం॥ల అందమైన వరునికి తగిన వధువు కావలెను. Ph: 7396369922 [H-13845]

పద్మశాలి/M.Tech/NIT/Govt.ఎక్సైజ్ & కస్టమ్స్ ఆఫీసర్/13 Lakhs PA/ 5'8"ఎత్తు/28 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 9908209244 [H-13845]

యాదవ/కట్నం ప్రసక్తి లేదు/M.Tech/ Govt. ఎంప్లాయి/70,000/-PM/5'10"ఎత్తు/28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 7842467951, 7075953400 [H-13845]

బ్రాహ్మణ/లేట్/40y/5'5"/ఫెయిర్/MSc Maths. MSC IT, Govt జాబ్/1 Lac (pm)/ 2 సొంత ఇల్లులు /సొంత ప్రాపర్టీ సికింద్రాబాద్‌లో ఉన్న, చాలా అందమైన వరునికి వధువు కావలెను. సంప్ర: 9348658636, 8247576081 [H-793362]

క్రిస్టియన్ మాల/కట్నం ప్రసక్తి లేదు/ B.Tech/Govt.A.E.E/ట్రాన్స్‌కో/1 Lakh PM/ 5'10"ఎత్తు/28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 6309258463 [HA-13825]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: kcreddy43@gmail.com, Facebook.com/kcreddymarriagebureau

వధువు కావలెను

Reddy/BS/MS/H1/USA/1997/6'/Handsome Boy/400Cr. *USA-Citizen/Now in Hyd/1991/5'10"/300K/40Cr. *Cont: K.C. Reddy -Hyd-Ph: 9849321309

Reddy/Business (Exports) B.Tech/ MBA/ 1995/ 6'/ 100Cr. *1992/5'10"/ 300 Cr. *Cont : K.C. Reddy-Mar-Bur-Hyd. Ph: 9849321309 /9347807015

Reddy/Business/B.Tech/1990/6'/1000 Cr. *1989/5'11"/500Cr. *1993/5'7"/50Cr. *Cont: K.C. Reddy - Mar-Bur-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/MBBS/PG/Sup.Spl.*1994/5'10"CARD/75Cr.*(Gastro)/1993/5'10"/50Cr.*Mch/1989/ 5'9"/ 30Cr. *MD/1995/ 5'10" / 300Cr. *Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/MBBS/USA/Res.Doc.*1989/ 5'10" *1992/5'11". *1994/5'9". *1990/5'10". *1991 /5'10". *1990/6'. *1975/6' * Cont: K.C. Reddy -Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/Business/B.Tech/MBA/1993/ 5'10"/300Cr. *1997/100Cr. * Cont: K.C. Reddy-Mar-Bur-Road No.3-B. Hills-Hyd. Ph:9849321309/ 9347807015

Reddy/Business/B.Tech/1988/5'11"/ 300Cr. *1995/5'9"/250Cr. * Cont: K.C. Reddy -Mar-Bur-Road No.3-B.Hills-Hyd. Ph: 9347807015/9849321309

Reddy/B.Tech/MS/Job/Hyd/1994/5'8"/ 200Cr. *1988/Business/Hyd/ 5'8"/200Cr. * Cont : K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph:9849321309/9347807015

Reddy/B.Tech/NIT/MS/MBA/USA/230 K/1995/6'/200Cr. *1991/5'11"/130K/200 Cr. * Cont:K.C. Reddy-Mar-Bur- Hyd. Ph:9849321309/9347807015

Reddy/Business/B.Tech/MBA/UK/ 1994/5'11"/250Cr. *1994/5'9"/350Cr. *Cont: K.C. Reddy-Mar-Bur- Hyd. Ph: 9849321309/9347807015

వరుడు కావలెను

Reddy/B.Tech(CBIT)/SWE/HydMost beautiful/29/5'7"/20 Cr. *MBA/1995/5'5"/ 70 Cr. *1996/5'4"/(NIT)/10 Cr. *Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/BBA/MBA/1998/5'4"/25Cr.*B.Tech/ 1991/5'7"/10 Cr. *1994/5'6"/SWE/10 Cr. *1997/ 5'5"/15 Cr. *1995/5'4"/25 Cr. *Cont: K.K. Reddy- Hyd- Ph: 9347807015

Reddy/B.Tech/MBA/1991/5'4"/1Cr/Yr/ 10 Cr. *1999/5'8"/15 Cr *1997/5'4"/SWE/4 Cr. *1994/5'3"/10Cr. *MBA/1993/5'3"/20Cr. *Cont: K.C. Reddy- Hyd- Ph: 9849321309

Reddy/M.Tech/1996/5'6"/6 Cr. *1995/5'7"/ 10 Cr. *MS/1998/20 Cr + 10 Cr cash *MS/ USA/1996/5'5"/15 Cr. *1995/5'3"/40 Cr. *Cont: K.C. Reddy-Hyd- Ph: 9347807015

Reddy/B.Tech/MS/1992/5'3"/40 Cr. *1990/ 5'3"/50Cr. *1996/5'7"/40 Cr *1994/5'8"/4 Cr. *1994/5'5"/20 CR. *Cont: K.C. Reddy- Hyd- Ph: 9849321309/ 9347807015

Reddy/B.Tech/ BBA/ MBA/ 100 Cr + *1993/5'3" *1995/5'3" *1996/5'9" *1997/5'4" *1994/5'6" * 1995/5'8" *1994/5'3" * Cont: K.C. Reddy- Hyd- Ph: 9849321309

Reddy/B.Tech/ MS/ H1/ USA *1996/5'9"/ 100 Cr. *1996/5'8"/15 Cr. *1995/5'7"/15 Cr. *1990/5'8"/100 Cr. * 1996/5'7"/50 Cr. *Cont: K.C. Reddy - Hyd- Ph:9347807015

Reddy/MBBS/PG *1995/5'5"/100 Cr. *1995/ 5'3"/50 Cr. *1993/5'3"/50 Cr. * 1996/5'6"/60 Cr. *1993/5'7"/100 Cr. *1994/5'4"/50 Cr. *Cont: K.C. Reddy- Hyd- Ph: 9849321309

Reddy/MBBS/PG/1994/5'10"/50 Cr. *1996/ 5'4"/50 Cr. *USA-Doc→1996/5'8"/40 Cr. *1992/ 5'5" *1992/5'4"/50 Cr/ 1992/5'7"/50 Cr. *Cont: K.C. Reddy- Hyd- Ph: 9849321309

Reddy/Divorcee *MBBS/MD/1994/5'5"/50 Cr. *USA-Doc/1992/5'3"/9 Cr. *CA/1995/5'7"/5 Cr. *B.Tech/1995/5'5"/400 Cr. *MBBS/1993/5'8"/40 Cr. *Cont: K.C. Reddy- Hyd- Ph: 9849321309

[D-501]

పద్మశాలి/ B.Tech/C.Govt.J.E/రైల్వే /72000/-PM/5'10"ఎత్తు/28 సం॥ల వరునికి తగిన వధువు కావలెను. Ph: 7288048678 [HA-13825]

ముదిరాజ్/Age: 35/5'8"/S.S.C/Pvt. Job డ్రైవర్ వరుడికి Any BC, Inter, డిగ్రీ Fair వధువు కావలెను. Ph: 8247795058 [H-13826]

SC మాదిగ/B.Tech/Govt. కస్టమ్స్ ఆఫీసర్/ 1 Lakh Pm/ 5'10" ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 7032058965 [H-13826]

2వ పెళ్లి /M.Tech, (IIT)/Govt.Asst. ఇంజనీర్/ జెన్‌కో/ 1,50,000/- PM/ 5'8" ఎత్తు/ 35 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9963757612 [H-13826]

Retired Government Officer 65 Plus/ 60 వేల Pension సొంత ఇల్లు గల వరునికి వధువు కావలెను Direct Contact: 7981235733/ 9440857973 [H-776398]

36 సం॥ల బిజినెస్ మ్యాన్ సెకండ్ మ్యారేజ్ కుల ప్రసక్తి లేని వరుడికి సెకండ్ మ్యారేజ్/విడో, పిల్లలు ఉన్నవారు అయిన సంప్ర: No దౌరి. Hyd/ Ph: 7396730091 [H-776398]

పద్మశాలి/31 yrs 5'8"/B.Tech /కలర్: fair /సీనియర్ ఇంజనీర్ జాబ్ / 85k per Month. Any Cast అయిన Ok వెల్ సెటిల్డ్ వరుడికి వధువు కావలెను ఫోన్: 8500427582. [H-792591]

CNB/ 45 / 5'5"/ డిగ్రీ/80,000/- PM in Hyd కల్గిన వరునికి తగిన వధువు కావలెను. Contact : 9502958478 [H-792926]

Reddy Groom-29/5'10"/M.Tech/ C. Govt, Agm, 2,30,000/-PM & 27/5'8"/BDM-Business, 3Cr P/A, Cont: Prabhakar Reddy, 9391198332. [H-792919]

2nd Marriage Sunni Muslim Boy39, 5'8"/ Andhra (Vijayawada) 93K PM/ working in Hyd/ No Children, Looking for Marriage Proposal. Send Bio-Data & Photos to marriage_heaven@hotmail.com [H-792971]

Vice President & MD Software Company USA MS $220K Khamma 27 Years. 5'10" Needs Suitable Bride. Cont:9444817468 [NA-21595]

★

అమ్మాయి కావలెను అన్ని కులాలు 1వ కోమట్ల అబ్బాయి 34, M.Sc., B.Ed., D.Ed ప్రైవేట్ లెక్చరర్, వ్యవసాయం 15 వేలు, ఆస్తి 35 లక్షలు నల్లగొండ. డైరెక్ట్ : 9121325068 [Y-772525]

హైదరాబాద్‌కు/చెందిన 38 ఏళ్ల అబ్బాయి ఎంబీబీఎస్ ఎండి చదువు కున్నారు. విడాకులు తీసుకున్నారు చాలా సంపన్న కుటుంబం తగిన జోడి కోసం వెతుకుతున్నారు (080-69072068) [HA-6923]

45 సం॥లు /BC/ ప్రభుత్వ టీచర్‌కు BC లేదా OC కి చెందిన ప్రభుత్వ ఉద్యోగం చేయు విడో / డైవర్సీ కావలెను. (నో బ్రోకర్స్) సెల్: 9966311904, 9441272470 [W-6473]

గౌడ్/30/5'8"/BE MS/OPT/33/5'7"/B.Tech MS/ H1B/32/5'9"/B.Tech MS/H1B/ 31/5'7"/ B.Tech/ MS/H1B/29/5'10"/US Citizen. 27/ 5'8"/M.Tech MS/H1B అబ్బాయిలకు తగిన అమ్మాయిలు కావలెను. సం॥ "శుభమస్తు" DSNR, Hyd. S. రాములు గౌడ్ Ph: 8790690309 [H-793270]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి Citizen, BS, 28, 6', SWE, 200 K, USA, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA, 29, 6', Manager, 18 L P/A, 20 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5' 11", Sr Analyst, 115 K, 50 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MTech (BITS), 28, 5' 9", SWE, 24 L P/A, 6 Cr, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి BE, MS, 28, 5' 7", H1, USA, Rich, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA, 25, 5'4", SWE, 50 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 24, 5' 4", 3 Crores, Hyderabad, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BArch, MArch, 27, 5'5", Architect, Rich, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి Bengaluru, BE (IIIT), 29, 5' 8", SWE, 40 L P/A, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5' 8", SWE, 100 K, 7 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Residency Doctor, 32, 5' 11", USA, Rich, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, BE, MS, 34, 5' 10", SWE, 130 K, 12 Cr, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 23, 5' 4", 100 Crores, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Guntur, BE, MS, 25, 5' 3", Rich, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి UK, MBBS, MHA, 28, 5' 4", Doctor, 5 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, BE, 36, 5' 3", Manager, 31 L P/A, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER

★★

Direct: కోనసీమ కాపు/ 36, 5'6" వరుడికి రాజకీయ వృత్తి ఇష్టం ఉన్న గొప్ప వధువు కావలెను. Ph: 9113679022 [WB-50953]

వైశ్య/ప్రొఫెసర్, సంవత్సరానికి 30 లక్షలు, బాగా స్థిరపడిన 42 సంవత్సరాల మ్యారీడ్‌కు ఎవరైనా అప్పర్ క్యాస్ట్ కావలెను.clients201516@gmail.com [WB-52017]

క్రిస్టియన్ మాల/MCA/ 32Y, IT ఉద్యోగి, 2లక్షలు-pm, హైట్:5.7/వరుడుకి వధువు కావాలి / నెల్లూరు ఫ్యామిలీ ప్రిఫర్డ్ / నో బ్రోకర్లు, డైరెక్ట్ : 90663 66214. [N-5320]


రిటైర్డ్ ప్రా॥ Now Govt. సర్వీస్ 1L PM, 65Y ఏ బాధ్యతలు లేని వ్యక్తి కి 55సం॥పైబడి ఏబాధ్యతలు లేని O.C వధువు కావలెను. డైరెక్ట్ సంప్ర॥ © 80746 96179, 79950 45904. [O-786978]

మాల, హిందు, వయస్సు 37 సం॥లు H: 5'9", M.Tech. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, నెలకు 1.50 వేలు జీతం వరుడికి వధువు సాఫ్ట్‌వేర్ ఎంప్లాయ్ కావలెను. డైరెక్ట్: © 96769 82230 [R-410]

కుల పట్టింపు లేదు. BC, 50 yr, 42,000/- వరునకు ఏలాంటి బాదరాబంది లేని, తల్లితో పాటు ఉంటున్న పెన్షనదారు గాని, విడో, డైవర్సీ గాని వధువు అర్జెంటుగా కావలెను. డైరెక్ట్ © 7207655142 [T-763708]

కుల ప్రసక్తి లేదు. GOVT VRS, Height 5.5, Age : 56, ఏ బాధర బంది లేని వధువు కావలెను. ఇల్లరికం అయిన OK. డైరెక్ట్ సంప్రదించండి. ఫోన్: 99480 47818 [V- 778230]

వరుడు కావలెను



No Caste bar/1,2వ కోటి నుండి 100 కోట్ల ప్రాపర్టీ గల వధువులు కలరు, వారికి తగిన వరులు కావలెను. ఇల్లరికం OK త్వరగా చూసుకునే వారికోసం మాత్రమే. Ph:w:7794960803 [HA-13161]

రెడ్డి/35yr/5'5"/కుల పట్టింపు లేదు/MA English/Govt. ఎంప్లాయ్/ 65K (PM) వెల్ సెటిల్డ్, & సొంత ఇల్లు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం OK) సంప్ర: 8008474869 [H-793362]

లంబాడి/MSC/Agri /Govt.AEO /అగ్రికల్చర్ Dept / 45,000/-PM / 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9963410191 [HA-10085]

వడ్డెర/50 లక్షల ఆస్తి/B.Tech/Govt. ల్యాండ్ సర్వేయర్/రెవెన్యూ Dept/ 38,000/-PM/ 5'5" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9966760501 [HA-10085]

బెస్త, గంగపుత్ర, అగ్నికుల క్షత్రియ/ B.Tech/C.Govt.డిప్యూటీ మేనేజర్/HAL/ 50,000/-PM/5'5"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9908222406 [HA-10085]

SC హిందు మాల / ఏకైక కుమార్తె / B.Tech /Govt.సబ్ ఇంజనీర్/ఎలక్ట్రికల్ Dept/ 50,000/-PM/5'5" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618007652 [HA-10085]

యాదవ/80 లక్షల ఆస్తి/B.Tech/Govt. Jr. Asst/RWS/45,000/-PM/5'5"ఎత్తు/24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618008271 [HA-10085]

యాదవ/B.Tech / C.Govt.Scientist (DRDO)/ 55,000/ PM/ 5'4"/ ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకి తగిన వరుడు కావలెను. Ph: 8008965895 [H-10086]

మాల క్రిస్టియన్: /B.Tech/ C.Govt. Asst. Manager (Canara Bank)/ 60,000/ PM/ 5'4"/ ఎత్తు/26 సం॥ల అందమైన వధువుకి తగిన వరుడు కావలెను. Ph: 9866034870 [H-10086]

FC/విడో/60y/తెల్లని చాయ/ప్రభుత్వ రిటైర్డ్/ సొంత ఇల్లు/కొద్దిగా వ్యవసాయం గల సాంప్రదాయ ఒంటరి వధువుకు కుల ప్రసక్తి లేని మంచి మనస్సు గల వరుడు కావలెను. Ph: 9177883844 [H-793271]

FC/విడో/58y/తక్కువ చదువు/సొంత బిజినెస్/2 చిన్న ఇళ్ళు గల ఒంటరి వధువుకు స్నేహ స్వభావం గల వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు/పిల్లలు లేరు. Ph: 9063346856 [H-793271]

నాయుడు/విడో/56y/చామన చాయ/సెంట్రల్ గవర్నమెంట్ జాబ్/3 ఎకరాల వరి పొలం/సొంత ఇల్లు/80,000/-PM/ ఏ బాదరబందీలేని సాంప్రదాయ వధువుకు వరుడు కావలెను. CNB. Ph: 9059150892 [H-793271]

రెడ్డి/55y/డైవర్స్/పెన్షనర్/సొంత ఇల్లు & రెంట్స్/కొంచెం పొలం పంట భూమి గల వెల్ సెటిల్డ్ వధువుకు వరుడు కావలెను. Ph: 8185043391 [H-793271]

పద్మశాలి 25 సం॥/5'4"/B.Tech MBA/ Job Govt DRDO/ Sal: 12 L PA/ Well Settled Family అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 8897091964 [HA-10087]

మాల 27 సం॥/6'4"/B.Tech IIT Kanpur/ S/W/E Job/ 20 L PA/ Settled in Hyd. అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 7702195227 [HA-10087]

వైశ్య 2వ పెళ్ళి/ 32 Y/ 5'4"/ M.Sc, 33/ 5'4"/ SWE, 32/5'4"/ SWE & 32/ 5'1"/ డిగ్రీ; రెడ్డి: 38/5'5"/ డిగ్రీ వధువులకై సం॥ యం.సునీత ఫోన్: 9247783541, 9346019313 [H-792971]

పద్మశాలి విడో/ 54 Y/ 10th Class/ Own House/ ప్రైవేట్ జాబ్/ 35000/- PM/ గల వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9121433952 [H-792971]

రెడ్డి/విడో/50 సం॥లు/ 5'6"ఎత్తు/ గవర్నమెంట్ పెన్షనర్/కోట్ల ఆస్తి గల అందమైన రెడ్డి ఒంటరి వధువుకు వరుడు కావలెను. వాట్సాప్ నెం. 9030129988 [H-13845]

2వ పెళ్లి/కుల ప్రసక్తి లేదు/B.Tech/ C.Govt. బ్యాంక్ మేనేజర్/SBI/70,000/-PM/5'4"ఎత్తు/36 సం॥ల పిల్లలు లేని అందమైన వధువుకు వరుడు కావలెను. పిల్లలున్నా OK. Ph: 9550650024 [H-13845]

రజక/CA/Govt.అకౌంటెంట్/40,000/- PM/5'4"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 7075953400, 7842467951 [H-13845]

వడ్డెర/B.Tech/Govt.బ్యాంక్ క్లర్క్/ SBI/40,000/-PM/5'4"ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 7842467951, 7075953400 [H-13845]

SC మాదిగ &SC మాల/B.Tech/MBA/ C.Govt.డిప్యూటీ మేనేజర్/SBI/65000/- PM/5'4"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9676995093 [H-13845]

2వ పెళ్లి/34yrs/Govt.ఎంప్లాయ్/2,50,000/- (PM) కుల ప్రసక్తి లేదు/బాగా స్థిరపడిన అందమైన వధువుకి వరుడు కావలెను (పిల్లలు ఉన్నా OK) సంప్రదించండి : 9502046384 [H-793362]

2వ పెళ్లి/కుల ప్రసక్తి లేదు/40yrs/M.Sc, M.Ed/ Govt.లెక్చరర్/1 లక్ష 50 వేలు(PM)/ 5 కోట్ల ఆస్తి గల పిల్లలులేని తెల్లని అందమైన వధువుకి వరుడు కావలెను. (పిల్లలు ఉన్నా OK) సంప్రదించండి: 7396213324 [H-793362]

యాదవ/ B.Tech(EEE) / Govt. Asst. మేనేజర్/ కెనరా బ్యాంక్/65000/-PM/5'4" ఎత్తు / 28 సం॥ల అందమైన వధువుకు SWE/ Govt. ఎంప్లాయి వరుడు కావలెను. Ph: 9515755529 [HA-13825]

రజక/ఏకైక కుమార్తె/B.Tech/C.Govt.బ్యాంక్ క్యాషియర్/యూనియన్ బ్యాంక్/28000/- PM/5'4"ఎత్తు/24 సం॥ల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9581317506 [HA-13825]

వడ్డెర/B.Tech/C.Govt.బ్యాంక్ Asst. మేనేజర్/SBI/55000/-PM/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8341650195 [HA-13825]

రెడ్డి: 53Y/ రెండవ పెళ్ళి/విడో/Govt. Job/పిల్లలు లేరు/సొంత ఇల్లులు/రెంట్స్ మంచి ఆస్తి గల వధువుకి వరుడు కావలెను (అర్జెంట్) (ఇల్లరికం OK) (నో బ్రోకర్స్). Ph: 7799083500/ 7386660643 [H-776398]

రెడ్డి: విడో 38సం॥ /5'3"/ఎత్తు సొంత ఇల్లు 20 ఎకరాల పొలం స్థిరాస్తి కలిగి పిల్లలు లేని ఒంటరి వధువుకు వరుడు కావలెను (ఆస్తి కుల పట్టింపు లేదు) Whatsapp Ph: 9441145961 [H-776398]

బ్రాహ్మణ: విడో/60yrs/Govt Pensioner/ సొంత ఇల్లు గల సంప్రదాయ వెల్‌సెటిల్డ్ ఒంటరి వధువుకు మధ్యతరగతి వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. Ph: 7995704687 [H-776398]

రెడ్డి:/ 2nd మ్యారేజ్/కుల, ఆస్తి ప్రసక్తి లేదు A:30, Q: డిగ్రీ గల అందమైన వధువుకు మంచి వరుడు కావలెను. (ఇల్లరికం OK) సంప్ర: Ph: 9100717575 [H-13826]

లేట్ మ్యారేజ్, కాపు, CNB/35/5'5"/MBA/జాబ్/20 Lakhs. PA/ Own House. బెంగుళూరు/ 10 Lakhs Rents. P.A* వరుడు కావలెను 1st2nd Ok. వెరీ అర్జెంట్. Ph: 6303293337, WhatsApp: 8187053655 [H-13826]

బ్రాహ్మణ: 25/5'3" ఇంటర్ *28/5'2"/B.SC *30/5'3" ఇంటర్ *27/5'3"/MBA వధువులకు వరులు కావలెను. జాబ్, బిజినెస్ OK. పురోహితులకు సంబంధాలు కలవు. Ph: 7815999246 [H-13826]

క్రిస్టియన్ మాల: 24/ 5'5"/ B.Tech/ Govt.AE/ పంచాయితీ రాజ్ Dept/ 60,000/- pm అందమైన వధువుకి వరుడు కావలెను. Ph: 6309258463 [H-13826]

వడ్డెర/ ఏకైక కుమార్తె/B.Tech/Govt. Asst. ఇంజనీర్/ ఇరిగేషన్ Dept/50,000/- pm/ 5'3" ఎత్తు/ 26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618579861 [H-13826]

రజక/B.Tech/ C.Govt. బ్యాంక్ క్యాషియర్/ SBI/40,000/- pm/ 5'4" ఎత్తు/ 26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8897389698 [H-13826]

SC మాల /ఏకైక కుమార్తె/ B.Tech/ C.Govt. UPSC ఆఫీసర్/ 70,000/- pm/ 5'3" ఎత్తు/ 27 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8897389698 [H-13826]

కులపట్టింపు లేదు /విడో/50 Y /Fair / ఆంధ్ర/Govt Rtd 40k PM పెన్షన్/R/E, Lands/Own House పిల్లలులేని ఏ బాదర బందీలేని ఏకైక వధువుకు FC / BC వరుడు కావలెను (ఇల్లరికం Ok) ఫోన్: 8519803428. [H-792591]

వైశ్య/విడో/49 Y /5'4"/Govt Job /VRS/Own House Rents, Business/1k PM/25 ఎకరాల్యాండ్/ఆంధ్ర, తెలంగాణలో ప్రాపర్టీస్ గల వధువుకు వరుడు కావలెను (పిల్లలున్నా Ok) ఫోన్: 9177691661. [H-792591]

రెడ్డి/50 Y /విడో/5'5"/వెరీ ఫెయిర్/Govt HM సొంత ఇళ్ళు, ఆంధ్ర లో పొలాలు 5cr ప్రాపర్టీ వెల్ సెటిల్డ్ వధువుకు వరుడు కావలెను. కుల ఆస్తి ప్రసక్తి లేదు. ఫోన్: 7093717220. [H-792591]

Reddy రెండవ పెళ్ళి-32/ 5'3"/V.Fair/Rich, B.Tech-SWE & 32/5'6"/B.Tech SWE/V.Fair, Cont: Prabhakar Reddy, 9391198332. [H-792919]

Reddy Br, 27/5'7"/B.Tech, MS-USA/Rich & 25/5'5"/MD (Radiology) II yr/Rich & 22/5'6"/B.Com. Cont: Prabhakar Reddy, 9391198332 [H-792919]

Reddy Br, 26/5'7"/B.Tech, MS-Australia & 26/5'4"/B.Tech SWE/ Fair/ Rich & 30/5'5"/MBBS-MD (Pediatrician) Cont: Prabhakar Reddy, 9391198332 [H-792919]

★

హైదరాబాద్‌కు/చెందిన 23 ఏళ్ల బ్రాహ్మణ అమ్మాయి చాలా సంపన్న కుటుంబం తగిన జోడి కోసం వెతుకుతున్నారు. (080-69070619) [HA-6921]

హైదరాబాద్‌కు/చెందిన 28 ఏళ్ల డాక్టర్ చాలా సంపన్న కుటుంబానికి చెందిన అందమైన అమ్మాయి తగిన జోడి కోసం వెతుకుతోంది. (080-69072073) [HA-6922]

SC మాల హిందు/డైవర్సీ/37 సం.లు, సెంట్రల్ గవర్నమెంట్ టీచర్ సెటిల్డ్ వధువుకు తగిన గవర్నమెంట్ టీచర్ గవర్నమెంట్ ఆఫీసర్ గల వరుడు కావలెను. డైరెక్ట్. 7013362957 [HA-13817]


★★

యాదవ /కురుమ 24/MBBS/ 5.52Cr.property GNT, 29/B.Tech/5.4/ Govt Group-2 Officer in Vijayawada. 26/B.Tech/5.2/S.W 18 Lats 5Cr Property, Hyd. Cont: 9849306274 శ్రీ కృష్ణ [G-776063]

క్రైస్తవ/మాల/ప్రభుత్వ టీచర్/B.Sc.,B.E.d/41/ 5'2"Fair/ డైవర్సీ వధువుకు క్రైస్తవ వరుడు కావలెను. తూ॥గో॥/ప॥గో॥ వారికి ప్రాముఖ్యత/ వారి బయోడేటా/ఫోటోతో వాట్సాప్ 99897 70090 నకు పంపగలరు. నో ఫోన్ కాల్స్. [R-388]

Direct. Konaseema Kapu, 32, 5'4", BA seeks tall educated rich husband below 50. Ph: 9113679022 [WB-50521]

వేదికలు



1వ/2వ/లేట్/పెన్షనర్స్ స్త్రీలకు మరియు పురుషులకు కులపట్టింపు లేని అన్ని కులాల వారికి వ॥ 21-80 సం॥ పెళ్లి సంబంధాలు చూడబడును. సంప్ర: 8886577413 [H-793362]

క్రైస్తవ వివాహ పరిచయ వేదిక www.indiachristianmatrimony.com 10,000 మంది ప్రొఫైల్స్‌తో ప్రతీ శనివారం వివాహ వేదిక @ అమృత వాణి, Secbad. Ph: 8885073555, 8885428555 [H-793271]

IInd Maths విడో, డైవర్సీ CNB 25 సం॥ నుండి 65 సం॥ వరకు SWE/ Pvt/ Govt/ మెడికోస్ మొదలగు వారికి సంబంధములు చూడబడును. ఫోన్: 9391646037 [HA-10087]

ఫ్రీ రిజిస్ట్రేషన్, కమ్మ, రెడ్డి, కాపు, గౌడ్స్, వైశ్య, 1వ, 2వ, NRI, Govt. డాక్టర్ & రిచ్ సంబంధాలు ఫాస్ట్ సెటిల్‌మెంట్ కొరకు సంప్ర: 9247217621 [H-13845]

1st, 2nd, లేట్ అన్ని కులాల పెళ్లి సంబంధాలు ఫాస్ట్ గా చూడబడును. డాక్టర్స్, సాఫ్ట్ వేర్, బిజినెస్, Govt & బ్యాంక్ ఆఫీసర్స్ సంబంధాలకై సంప్ర॥ Verified ప్రొఫైల్స్, శ్రీ నిత్య మ్యారేజ్ బ్యూరో ఫోన్: 7995825318. [H-792591]

అబ్రాడ్&ఇండియాలో ఉన్నవారికి డాక్టర్స్, సాఫ్ట్‌వేర్స్, బిజినెస్, గ్రూప్ 1,2 ఆఫీసర్లు వ్యక్తిగత శ్రద్ధ తో తొందరగా పెళ్లి సంబంధాలు కుదర్చబడును. పూర్ణమాత్రిమోని, తిరుపతి, 7093722724. [T-424]

15 రో॥ అన్ని కులముల వారికి మీకు తగిన సంబంధాలు చూపించగల అతి పెద్ద సంస్థ రోహిణి. www.rohinimarriages.com © 94920 33897, 94904 16355, 94407 85888 W [B-937]

Registration Free. మీకు తగిన సంబంధాలు ఉంటేనే Subscription తీసుకోండి. 25 సంబంధాలు కేవలం రూ. 500/- మాత్రమే. www.jeelakarrabellam.com, 98497 44707 [G-955]

ఫ్రీ రిజిస్ట్రేషన్ అన్ని కులములవారికి Govt./ సాఫ్ట్‌వేర్/ గెజిటెడ్/ MBBS/ PG/ NRI/ PVT/ బిజినెస్/1వ/2వ/లేట్ AP/TS 15 సం॥ Exp. Ph: 8712384555 [HA-28721]

శుభమస్తు మ్యారేజ్ బ్యూరో TM/ Est : 1995, గౌడ, ఈడిగ, శెట్టి బలిజ, 1st/ 2nd లేట్/విదేశ సంబంధాలకై సం॥ S.రాములు గౌడ్, లింగాల కాంప్లెక్స్, DSNR, Hyd. వ్యవస్థాపకురాలు: స్వర్గీయ S.శారదాగౌడ్, Ph: 8790690309 [H-793251]

మాల, మాదిగ : IAS, IPS, IRS, IRTS, IES, Group-I, II, Bank P.O, USA, UK, SWE, B.Tech (IIT), MBA (IIM), Govt. Officer, MBBS, MD. Cont. Cell : 73969 15712. [M-8470]

వడ్డెర వరుడు వివాహ సంబంధాలు కుదుర్చబడును. దేశ, విదేశ తక్షణ సంబంధాల కొరకు సంప్రదించండి: 9381553423 [HA-13158]

40 సంవత్సరాలుగా వేలాది సంబంధాలు కుదిర్చిన సంస్థ కాకతీయ మ్యారేజెస్. kaakateeya.com. Ph: 9342939345, 9383 999 999. [HA-10053]

ఫ్రీ రిజిస్ట్రేషన్ అన్ని కులాల వారికీ 1వ/2వ/లేటు తగిన సంబంధాలు చూడబడును. స్త్రీలకు ప్రత్యేకం. ధృవ మ్యారేజెస్. 9949395407 [H-787368]

రజక వివాహ వేదిక (1994)/ డాక్టర్స్/ ఇంజనీర్స్/ Abroad/ USA/ UK/ B.Ed/ Govt Job సంబంధాలకై సంప్రదించండి ఫోన్: 8106303155/ 9391265304. [H-792971]

★

మాదిగ వివాహ పరిచయ వేదిక. 12-2-23, 12-6PM, ముందుగా రిజిస్టర్ చేసుకున్న వారి ప్రొఫైల్ హాల్‌లో డిస్ప్లే చేస్తాము. # సికింద్రాబాద్ స్టేషన్. 9347046175 [H-793265]

రెడ్డి పెళ్ళి సంబంధాలకై సంప్రదించండి U.S.A, కెనడా, లోకల్, నాన్‌లోకల్ Dubbaka Matrimony. Ph: 9059290726 [H-793261]

బ్రాహ్మణ వధూవరుల స్వయంవరం (Online) 2/04/23న Bhavanimatrimony, Hyd, Free Registration. Ph: 9704656103/ 9533608887 (Whatsp No.) [HA-863]

కేవలం డాక్టర్ వధూవరుల పరిచయ వేదిక అన్ని కులాలకు మరియు కేవలం ఆర్యావైశ్య పరిచయ వేదిక ఫోన్ నెంబర్లు, చిరునామా ఇవ్వబడును. 05-02-23 & 26-02-23, 1116/- భోజనం ఫ్రీ మొదటి 30 మందికి మాత్రమే 9705135074. [Z-0992955]

Free Registration/బ్రాహ్మణ మరియు అన్ని కులాల SWE, Govt, Doctors, MNC, Matches, Late & 2nd Matches కై సంప్రదించండి: 9704656103, 9533608887 (Whatsapp) [HA-830]

V.R.Reddy Marriage Bureau U.S.A & Local Matches Proposals For Rich Families Fast settlement. Ph: 9581725589 Email: ramana.Narsingi@gmail.com (Send Bio-data) [H-779943]

★★

Kalyani Matrimony : కాపు, కమ్మ, గౌడ, బ్రాహ్మణ, వెలమ, వైశ్య వారి ఉన్నతమైన సంబంధం కొరకు వెంటనే సంప్ర: 8500747535, 9533133969 రెండవ సంబంధములు కూడా చూడబడును. [H-793269]

క్రైస్తవ, హిందూ (మాలల) వివాహ పరిచయవేదిక 11-02-2023, శనివారము ఉ॥ 10.00 గం॥ల నుండి మ॥ 1-00 గం॥ వరకు రత్న భారత్ గ్యాస్ ఏజెన్సీపైన, గణేష్‌నగర్ రాజమండ్రి, కల్యాణమాల © 9440545949 [B-1226303]

1వ, 2వ, తోడు, ఒంటరి, రిటైర్డ్ సంబంధాలు కలవు. అన్ని కులాల వారికి ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్. సంప్ర : 83095 25477 [V- 795039]

• పాతగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారంరాత్రి శ్రీస్వామి, అమ్మవార్లు దివ్యవిమాన రథంపై తిరువీధుల్లో ఊరేగారు. అర్చకులు ఆగమశాస్త్ర పూజల నడుమ రథోత్సవం సాగింది. శుక్రవారం రాత్రి కల్యాణమూర్తులైన శ్రీలక్ష్మీనరసింహులను శనివారంరాత్రి పట్టువస్త్రాలతో అలంకరించి రథంపై అధిష్టించి పూజలు చేశారు ఉదయం నిత్యారాధనలు, పారాయణాల అనంతరం గరుడవాహన సేవలో శ్రీస్వామి, అమ్మవార్లను ఊరేగించారు.

ఉత్సవాలకు యాదాద్రి సిద్ధం

• 15 నుంచి మహాశివరాత్రి ఉత్సవాలు..

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ప్రధానాలయంతో పాటు కొండపైనే అనుబంధంగా ఉన్న శ్రీపర్వతవర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయాలు వరుస ఉత్సవాలకు సిద్ధమవుతున్నాయి. ఈ నెల 15వ తేదీ నుంచి 20వ తేదీ వరకు శివాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు జరగనున్నాయి. 15వ తేదీన స్వస్తివచనంతో ప్రారంభం కానున్న ఉత్సవాలలో 16న ధ్వజారోహణం, 17న శ్రీపర్వత వర్ధిని సమేత రామలింగేశ్వరస్వామి వారి కల్యాణం, 18న మహా శివరాత్రి, శత రుద్రాభిషేకం, 19న రథోత్సవం, లక్ష బిల్వార్చన, 20న పూర్ణాహుతి, త్రిశూలోత్సవం నిర్వహిస్తారు. యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను ఈ నెల 21వ తేదీ నుంచి వచ్చే నెల 3వ తేదీ వరకు నిర్వహించనున్నారు. 21న స్వస్తివచనం, 22న ధ్వజారోహణం, 23న వేదపారాయణం, అలంకార సేవలు, ధార్మిక సభ కార్యక్రమాలు జరుగుతాయి. ప్రధాన ఘట్టాలైన ఎదుర్కోలు ఉత్సవం 27న, తిరు కల్యాణం 28న, మార్చి 1వ తేదీన దివ్య విమాన రథోత్సవం నిర్వహిస్తారు. ఇక 2న పూర్ణాహుతి, చక్రతీర్థం, డోలోత్సవం, 3వ తేదీన శతఘటాభిషేకంతో వార్షిక బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. ప్రధానాలయం ఉద్ఘాటన తరువాత తొలిసారిగా నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆలయ అధికారులు, అర్చకులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు.

క్లుప్తంగా...

'చిరు'వంటలూ చేయండి

బిల్‌గేట్స్‌కు ప్రధాని సూచన

న్యూఢిల్లీ: రోటీ తయారు చేసిన ప్రపంచ కుబేరుడు బిల్ గేట్స్‌ను ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ప్రశంసించారు. చిరుధాన్యాలతో వంటకాలను ప్రయత్నించాలని సూచించారు. ''భారత్‌లో ఆరోగ్యకరమైన చిరుధాన్యాల ట్రెండ్ నడుస్తోంది. చిరుధాన్యాలతో చాలా వంటకాలున్నాయి. మీరు కూడా చేయడానికి ప్రయత్నించండి'' అంటూ నవ్వుతున్నట్లు ఇమోజీ పెట్టారు.

కర్ణాటక బీజేపీ ఎన్నికల ఇన్‌చార్జిగా ధర్మేంద్ర ప్రధాన్

న్యూఢిల్లీ: కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జిగా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను బీజేపీ అధిష్టానం నియమించింది. కేంద్ర ఆరోగ్య మంత్రి మన్‌సుఖ్ మాండవీయ, తమిళనాడు బీజేపీ ప్రెసిడెంట్ కె.అన్నామలైలను సహ ఇన్‌చార్జిలుగా నియమిస్తూ శనివారం ప్రకటన విడుదల చేసింది. కర్ణాటకలో ఏప్రిల్-మే నెలల్లో జరగాల్సిన అసెంబ్లీ ఎన్నికలకు అధికార బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్ ఇప్పటికే ప్రచారాన్ని ఉధృతం చేశాయి. బీజేపీ సీనియర్ నేత అయిన ప్రధాన్ గతంలోనూ పలు ఎన్నికల బాధ్యతలు నిర్వర్తించారు. అందరినీ కలుపుకుని, పార్టీకి గెలుపు తీరాలకు నడిపించే సామర్థ్యమున్న నేతగా ఆయనకు పేరుంది. కర్ణాటక పార్టీ అంతర్గత వ్యవహారాలను చక్కదిద్దే సత్తా ఆయనకు ఉందని పార్టీ విశ్వసిస్తోంది. గత ఏడాది జరిగిన యూపీ అసెంబ్లీ ఎన్నికలకు ప్రధాన్ పార్టీ ఇన్‌చార్జిగా ఉన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ అత్యధిక మెజారిటీతో మళ్లీ అధికారంలోకి వచ్చిన విషయం తెలిసిందే. 2013, 2015, 2018 సంవత్సరాల్లో వివిధ రాష్ట్రాల అసెంబ్లీలకు జరిగిన ఎన్నికల్లోనూ బీజేపీ ఇన్‌చార్జిగా ప్రధాన్ బాధ్యతలు నిర్వహించారు. కాగా, గుజరాత్‌కు చెందిన మంత్రి మాండవీయకు కూడా ఎన్నికల నిర్వహణలో మంచి అనుభవముంది.

జామియా నగర్ హింస కేసు..

11 మందికి విముక్తి

న్యూఢిల్లీ: పౌరసత్వ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా 2019లో ఢిల్లీలోని జామియా నగర్‌లో చెలరేగిన హింస కేసులో 11 మంది నిందితులను ఢిల్లీ అదనపు సెషన్స్ కోర్టు నిర్దోషులుగా తేల్చింది. వారిని వెంటనే విడుదల చేయాలని జడ్జి అరుల్ వర్మ ఆదేశించారు. నిజమైన దోషులను పట్టుకోలేక ఢిల్లీ పోలీసులు వీరిని బలిపశువులను చేశారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ''నిరసనల్లో నిందితులు శాంతియుతంగా పాల్గొన్నారు. అది వారి మౌలిక హక్కు. వారికి హింసతో సంబంధమున్నట్టు ఏ సాక్ష్యమూ లేదు. పోలీసులు అత్యంత యాంత్రికంగా వ్యవహరించారని, తమకు దొరికిన వారిని నిందితులుగా చిత్రించారని స్పష్టమవుతోంది'' అంటూ జడ్జి ఆక్షేపించారు.

తారల తాండవం!



న్యూయార్క్: ఫొటోలో చక్రంలా తిరుగుతూ కనువిందు చేస్తున్నది ఓ అందమైన తారా మండలం. దాని చుట్టూ ఆనంద తాండవం చేస్తున్నట్టు కన్పిస్తున్నవి భారీ నక్షత్రాలు! లెడా 2046648గా పిలుస్తున్న ఈ నక్షత్ర మండలం భూమికి ఏకంగా వంద కోట్ల కాంతి సంవత్సరాలకు పైగా దూరంలో హెర్క్యులస్ నక్షత్రరాశిలో ఉందట! దీన్ని జేమ్స్ వెబ్ టెలిస్కోప్ ఇటీవలే తన అత్యాధునిక నియర్-ఇన్‌ఫ్రా రెడ్ కెమెరా (ఎన్ఐఆర్ కామ్) సాయంతో బంధించింది. మరుగుజ్జు తారగా మారిన డబ్ల్యూడీ1657ను పరిశీలిస్తున్న క్రమంలో యాదృచ్ఛికంగా ఈ గెలాక్సీ కంటబడిందని నాసా పేర్కొంది. ''విశ్వావిర్భావపు తొలినాళ్లకు చెందిన సుదూర గెలాక్సీలను కనిపెట్టడం, పరిశోధించడమే ప్రధాన లక్ష్యంగా జేమ్స్ వెబ్‌ను తయారు చేయడం తెలిసిందే. ఆయా గెలాక్సీల రసాయనిక కూర్పు తదితరాలను కూడా విశ్లేషించగల సామర్థ్యం దాని సొంతం. తద్వారా వాటి ఆవిర్భావానికి కారణమైన భారీ మూలకాలు ఎలా పుట్టుకొచ్చిందీ తెలిసే ఆస్కారముంటుంది'' అని ఒక ప్రకటనలో వివరించింది.



వాసనలు పసిగట్టే రోబో

అభివృద్ధి చేసిన టెల్ అవీవ్ వర్సిటీ

టెల్ అవీవ్: మాదకద్రవ్యాలు, పేలుడు పదార్థాలు, అనుమతి లేని వస్తువులను వాసన ద్వారా క్షణాల్లో గుర్తించే శక్తిమంతమైన రోబోను ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్ యూనివర్సిటీ పరిశోధకులు అభివృద్ధి చేశారు. ప్రపంచంలో ఇలాంటి రోబో ఇదే మొదటిదట. సమీప భవిష్యత్తులో ఎయిర్‌పోర్టులు, రైల్వే స్టేషన్లలో ఇవి సేవలందిస్తాయని సైంటిస్టులు చెబుతున్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న వాసనను పసిగట్టే ఎలక్ట్రానిక్ పరికరాల కంటే ఈ రోబో 10,000 రెట్లు ఎక్కువ కచ్చితత్వంతో పనిచేస్తుంది. సున్నితమైన వాసనలను సులువుగా గుర్తించేలా ఇందులో బయో సెన్సార్ అమర్చారు. మెషీన్ లెర్నింగ్ అల్గరిథంతో ఈ సెన్సార్‌ను ఎలక్ట్రానిక్ వ్యవస్థగా మార్చారు. ప్రతి వాసనలోని ఎలక్ట్రిక్ చర్యను బట్టి అది ఏ రకం వాసనో చెప్పేస్తుంది. మనిషి ఎన్ని రకాల ఆధునిక టెక్నాలజీలను అభివృద్ధి చేసినా అవి ప్రకృతిలోని జీవులతో పోటీ పడలేవని వర్సిటీ ప్రతినిధులు డాక్టర్ బెన్ మావోజ్, ప్రొఫెసర్ అమీర్ అయాలీ చెప్పారు. ''కొన్ని రకాల కీటకాలు వాసనలను సరిగ్గా గుర్తిస్తాయి. గాలిలోని కార్బన్ డయాక్సైడ్ స్థాయిని దోమలు కేవలం 0.01 శాతం వ్యత్యాసంతో సరిగ్గా గుర్తిస్తాయి. కీటకాల తరహాలో వాసనలను పసిగట్టే సెన్సార్ల అభివృద్ధిలో మనమింకా వెనకబడే ఉన్నాం'' అని వివరించారు. పరిశోధన వివరాలు బయో సెన్సార్ అండ్ బయో ఎలక్ట్రానిక్స్ పత్రికలో ప్రచురితమయ్యాయి.

రాణి వెడలె..

బై బై బోయింగ్ 747

- క్వీన్ ఆఫ్ స్కైస్‌కి ఘనమైన వీడ్కోలు
- చిట్ట చివరి కార్గో విమానాన్ని కొనుగోలు చేసిన అట్లాస్



1968, సెప్టెంబర్ 30

అమెరికాలోని వాషింగ్టన్ ఎవెరెట్టెలో కంపెనీ ప్లాంట్

బోయింగ్ 747 మొట్టమొదటి విమానం రాచఠీవితో నిల్చొని ఉంది. భారీ రెక్కలతో ఇంద్రభవనంలా మెరిసిపోతున్న ఆ విమానాన్ని చూడానికి వేలాది మంది అక్కడికి తరలివచ్చారు. అంత పెద్ద విమానాన్ని అప్పటివరకు చూసి ఎరుగని జనం దానినో అద్భుతంలా చూడసాగారు. భవనం లాంటి విమానం అసలు గాల్లో ఎలా ఎగరగలదని చర్చించుకోవడం మొదలు పెట్టారు. అప్పట్నుంచి ఈ విమానం అంతర్జాతీయ ప్రయాణ రూపురేఖల్ని మార్చేసింది. అందుకే బోయింగ్ 747ని క్వీన్ ఆఫ్ స్కైస్ అని పిలుస్తారు.

విమానయాన చరిత్రలో మహరాణిగా వెలుగొందిన బోయింగ్ 747 విమానం కథ కంచికి చేరింది. 50 ఏళ్లకు పైగా అద్భుతమైన సేవలతో అలరించిన ఈ విమానాల తయారీని బోయింగ్ నిలిపేసింది. చిట్టచివరి విమానం డెలివరీ కూడా తాజాగా జరిగిపోయింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 500 పై చిలుకు బోయింగ్ 747లు సేవలందిస్తున్నాయి. అవన్నీ పూర్తిగా మూలకు పడ్డ అనంతరం ఈ ముచ్చటైన మోడల్ శాశ్వతంగా చరిత్ర పుటల్లోకి జారుకుంటుంది...

-సాక్షి, నేషనల్ డెస్క్



2023, ఫిబ్రవరి 1

55 సంవత్సరాల తర్వాత.. సరిగ్గా అదే స్థలం

ఆకాశానికి రాణిలాంటి బోయింగ్ 747కి సిబ్బంది ఘనమైన వీడ్కోలు పలికారు. చిట్టచివరి విమానాన్ని గురువారం అట్లాస్ ఎయిర్‌లైన్స్ సంస్థకు అందజేశారు. ప్రయాణికుల విమానంగా మొదలైన దాని ప్రస్థానం కార్గో విమానంగా ముగిసింది. వీటి తయారీ నిలిపివేస్తున్నట్టు 2020లోనే కంపెనీ ప్రకటించింది. వేలాది మంది ఉద్యోగులతో పాటు ఔత్సాహికులు ఈ వీడ్కోలు కార్యక్రమానికి తరలి వచ్చారు. అత్యంత శక్తి సామర్థ్యాలు కలిగిన విమానాన్ని మళ్లీ చూడలేమని బాధాతప్త హృదయంతో చర్చించుకున్నారు.

విమానమే ఒక ఇంద్రభవనం

విమాన ప్రయాణాల చరిత్రలో బోయింగ్‌కి ముందు, బోయింగ్ తర్వాత అని స్పష్టమైన విభజన రేఖ గీయొచ్చు. గంటల తరబడి కూర్చొని దేశ విదేశాలకు వెళ్లే విమాన ప్రయాణాలు బోయింగ్ రాకతో అత్యంత సౌకర్యవంతంగా మారాయి. సువిశాలంగా ఉండే బోయింగ్ 747 ఎదుట ఇతర విమానాలు ఒక మరుగుజ్జుగా మారాయి. ఒక్క మాటలో చెప్పాలంటే బోయింగ్ విమానం ప్రపంచాన్ని కుదించింది. కళ్లు చెదిరే సదుపాయాలతో వీవీఐపీ ప్రయాణికులు మోజు పడేలా 747 విమానాలు రూపుదిద్దుకున్నాయి. బార్లు, డైనింగ్ హాళ్లు, మూవీ స్క్రీన్లు, లగ్జరీ ఇంటీరియర్లు, లాంజ్‌లు, లివింగ్ రూమ్‌లు ఒకటేమిటి ఇదసలువిమానమా, గాల్లో ఎగిరే ఇంద్రభవనమా అని అందరూ అవాక్కయ్యారు.

తయారీ నిలిపివేత ఎందుకు?

అన్ని రంగాల్లోనూ సాంకేతిక పరిజ్ఞానం కొత్త పుంతలు తొక్కుతోంది. బోయింగ్ విమానానికయ్యే ఇంధనం ఖర్చు చాలా ఎక్కువ. 2007లో ఏ380 ఎయిర్ బస్ వచ్చిన దాకా బోయింగ్ 747 ప్రభ వెలిగిపోతూనే ఉంది. చమురు రేట్లు ఆకాశాన్నంటుతూ ఉండడంతో బోయింగ్ 747 కొనుగోలు చేసే ఎయిర్‌లైన్స్ సంస్థలు కరువయ్యాయి. యూరప్‌కి చెందిన ప్రత్యర్థి కంపెనీ ఎయిర్‌బస్ తక్కువ చమురు ఖర్చుతో విమానాలు రూపొందించడంతో బోయింగ్ డిమాండ్ పడిపోయింది. ఏ ఎయిర్‌లైన్స్ కూడా కొనుగోలుకు ముందుకు రావడం లేదు. దీంతో 2020లో బోయింగ్ 747 విమానాల తయారీ నిలిపివేస్తున్నట్టుగా ప్రకటించింది.

ప్రత్యామ్నాయం ఏంటి ?

జంబో జెట్లతో చమురు ధర భారం ఎక్కువగానే ఉన్నా అత్యంత పెద్ద విమానాన్ని రూపొందించడానికి బోయింగ్ ఎప్పట్నుంచో ప్రయత్నాలు చేస్తోంది. రెండు ఇంజిన్లు ఉండే 776ఎక్స్ అని పిలిచే ఈ సరికొత్త జంబో జెట్ 2020లోనే మార్కెట్లోకి రావాల్సి ఉండేది. కానీ కరోనా, రష్యా-ఉక్రెయిన్ యుద్ధ ప్రభావాలు పడడంతో విమానాల తయారీ ఆలస్యమవుతోంది. 2025 నాటికి ఈ సరికొత్త విమానాలు తేవాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది.

మొట్ట మొదటి విమానం ఇలా..!

బోయింగ్ 747 కంటే ముందు ప్రయాణికులకు అందుబాటులోకి వచ్చిన 707 బోయింగ్ విమానం చాలా ఇరుగ్గా ఉండేది. సీట్ల మధ్య రాకపోకలు సాగించడానికి ఒక్కటే మార్గం ఉండేది. దీంతో విమాన ప్రయాణాలపై ప్రజలకి ఒక రకమైన వ్యతిరేకత నెలకొంది. బోయింగ్ 747 రెండు అంతస్తులుతో, నడిచి వెళ్లడానికి రెండు మార్గాలతో అత్యంత సువిశాలంగా ఉండేది. బోయింగ్ 707 విమానం 200 మంది కంటే తక్కువ మంది ప్రయాణికులతో ఏకబిగిన 3 వేల నాటికల్ మైళ్లు ప్రయాణిస్తే, 400 మంది ప్రయాణికుల్ని మోసుకువెళుతూ బోయింగ్ 747 ఏకబిగిన 5వేల నాటికన్ మైళ్ల దూరం ప్రయాణించే సామర్థ్యం కలిగి ఉంది.

ఎన్నో ప్రత్యేకతలు

- మొట్ట మొదటి విమానాన్ని పాన్ యామ్ సంస్థ జనవరి 15, 1970లో కొనుగోలు చేసింది. తొలిసారి నిర్మించిన 747 విమానం 225 అడుగుల పొడవు ఉంది. దాని తోకభాగం ఆరు అంతస్తుల భవనం ఎంత పొడవు ఉంటుందో అంత ఉండేది.
- జంబో జెట్‌కి చమురు ఖర్చు ఎక్కువ కావడంతో డిజైన్ రూపొందించినప్పుడే కార్గో అవసరాలకు మార్చుకునే విధంగా రూపొందించారు. 3,400 బ్యాగేజ్‌లను తీసుకువెళ్లే సామర్థ్యం దీనికి ఉంది. అదే ఈ విమానాలను ఇన్నాళ్లూ కాపాడుతూ వచ్చింది.
- 1990లో తొలిసారిగా బోయింగ్ 747-200 విమానాన్ని అమెరికా అధ్యక్షుడు వాడే ఎయిర్ ఫోర్స్ వన్ విమానంగా మార్చారు.
- ఇప్పటివరకు 1,574 విమానాలను తయారు చేశారు. ఇప్పటికీ 500 విమానాలు వాడుకలో ఉన్నాయి.



- ప్రయాణికుల, రవాణాతో పాటు అవసరమైనప్పుడు అంతరిక్షం నుంచి రాకపోకలకి అనుగుణంగా ఈ విమానాన్ని ఆధునీకరించారు.
- ఎయిర్ ఇండియా కూడా ఈ విమానాలను కొనుగోలు చేసి విస్తృతంగా వినియోగించింది. 1971లో తొలి విమానాన్ని కొనుగోలు చేసింది.

సుప్రీంకోర్టుకు ఐదుగురు న్యాయమూర్తులు

కొలీజియం సిఫార్సులకు కేంద్రం ఆమోదం



జస్టిస్ పంకజ్ మిత్తల్ | జస్టిస్ సంజయ్ కరోల్ | జస్టిస్ అమానుల్లా | జస్టిస్ మనోజ్ మిశ్రా

న్యూఢిల్లీ: గత ఏడాది డిసెంబర్ 13వ తేదీన కొలీజియం పంపిన సిఫారసులకు కేంద్రం తాజాగా ఆమోదం తెలిపింది. దీంతో సుప్రీంకోర్టులో కొత్తగా శనివారం ఐదుగురు జడ్జీలు నియమితులయ్యారు. కొలీజియం సిఫారసు చేసిన విధంగా రాజస్తాన్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పంకజ్ మిత్తల్, పట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కరోల్, మణిపూర్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పీవీ సంజయ్‌కుమార్, పట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అహ్సనుద్దీన్ అమానుల్లా, అలహాబాద్ హైకోర్టు జడ్జి జస్టిస్ మనోజ్ మిశ్రాలను గౌరవ రాష్ట్రపతి సుప్రీంకోర్టులో న్యాయమూర్తులుగా నియమించారని కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరెన్ రిజిజు ట్వీట్ చేశారు. వారు సోమవారం ప్రమాణం చేయనున్నారు. అప్పుడు సుప్రీంకోర్టు జడ్జిల సంఖ్య సీజేఐతో కలిపి ప్రస్తుతమున్న 27 నుంచి 32కు చేరనుంది. అత్యున్నత న్యాయస్థానంలో వాస్తవంగా 34 మంది జడ్జీలు ఉండాల్సింది. న్యాయమూర్తుల నియామకం, బదిలీలకు సంబంధించి కొలీజియం సిఫారసులకు ఆమోదం తెలపడంలో ప్రభుత్వం జాప్యం చేస్తుండటంపై సుప్రీంకోర్టు శుక్రవారం తీవ్రంగా స్పందించిన నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. అయితే, సుప్రీం శుక్రవారం నాటి వ్యాఖ్యలకు తాజాగా ఆమోదం తెలపడానికి ఎటువంటి సంబంధం లేదని, కొలీజియం పంపిన పేర్లను పరిశీలించాకనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని సీనియర్ అధికారి ఒకరు చెప్పారు.

చాట్‌జీపీటీ సరికొత్త చరిత్ర!

నెలల వ్యవధిలోనే కోట్లాది యూజర్లు



వాషింగ్టన్: నిత్యం సామాజిక మాధ్యమాల్లో మునిగితేలే జనం వారి అవసరాలకు తగ్గ యాప్, చాట్‌బోట్ వస్తే వాటికి ఎంతగా కనెక్టవుతారనేందుకు ఇది మరో ఉదాహరణ. కృత్రిమ మేధ చాట్‌బోట్ అయిన చాట్‌జీపీటీకి జనవరిలో రెండు, మూడు రోజులు రోజుకు 1.3 కోట్ల మంది చొప్పున కొత్త యూజర్లు జత చేరారు! ఇన్‌స్టాగాం, టిక్‌టాక్ వంటివాటికి రెండేళ్లకు కూడా సాధ్యంకాని యూజర్ల సంఖ్యను రెండు నెలల్లోనే చాట్‌జీపీటీ సాధించి చూపించింది. అసలు గత నవంబర్‌లో లాంచైన ఐదు రోజుల్లోనే 10 లక్షల మంది యూజర్లను సాధించింది. ఇది కూడా మరే సోషల్ మీడియా మాధ్యమానికీ, యాప్‌కూ సాధ్యం కాని ఘనతే. లాంచైన రెండు నెలలకే చాట్‌జీపీటీ ఖాతాలో ఇప్పుడు 10 కోట్ల మంది యూజర్లు ఉండటం విశేషం. 10 కోట్ల యూజర్లు కావడానికే టిక్‌టాక్‌కు తొమ్మిది నెలలు, ఇన్‌స్టాగామ్‌కు 2.5 సంవత్సరాలు పట్టిందని సెన్సార్ టవర్ సంస్థ తన నివేదికలో పేర్కొంది.

ప్రేమలేఖలూ రాస్తుంది...

చాట్‌జీపీటీ పనితీరు అంతా ఇంతా కాదు. మన ఆదేశాలకనుగుణంగా అదే ఇ-మెయిల్ రాసిపెడుతుంది. మన భావాలు తెలిపితే చక్కటి ప్రేమలేఖనూ సిద్ధం చేస్తుంది. దాంతో యువతతోపాటు పలు రంగాల వృత్తినిపుణులు కూడా దీనికి ఫిదా అయిపోయారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల్లో ఎంట్రీ లెవల్ (ఎల్3) స్థాయిలో కోడింగ్ కూడా రాసిపెడుతుందని గూగుల్ వర్గాలు ధ్రువీకరించినట్టు సీఎన్‌బీసీ ఇటీవల ఒక కథనంలో పేర్కొంది. సెర్చ్ ఇంజన్ రంగంలో తన ఆధిపత్యానికి చాట్‌జీపీటీ ఎసరు తెస్తుందని ఊహించిన గూగుల్ వెంటనే తన సొంత కృత్రిమ మేధ చాట్‌బోట్ లాఎండీఏను సిద్ధంచేస్తోంది. మేలో దాన్ని ఆవిష్కరించే అవకాశముంది. దీనితోపాటే మరో 21 కృత్రిమ మేధ ఉత్పత్తుల అభివృద్ధిపైనా గూగుల్ దృష్టిపెట్టింది.

ఇక్కడ ఎవరూ ఎవరినీ... బెదిరించలేరు

ప్రజలే యజమానులు: రిజిజు

ప్రయాగ్‌రాజ్: కొలీజియం విషయంపై కేంద్రానికి, న్యాయవ్యవస్థకు మధ్య ఘర్షణ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో న్యాయ మంత్రి కిరెణ్ రిజిజు మరోసారి స్పందించారు. ప్రయాగ్‌రాజ్‌లో అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ 150వ వార్షికోత్సవంలో పాల్గొని రిజిజు ప్రసంగించారు. హైకోర్టు జడ్జీల బదిలీలు, నియామకాల్లో ఏదైనా ఆలస్యమైతే కఠిన నిర్ణయాలు తీసుకుంటామని కేంద్రప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం శుక్రవారం తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేయడం తెల్సిందే. దీనిపై శనివారం మంత్రి రిజిజు మాట్లాడారు. 'భారత్‌లో ప్రజలే అసలైన యజమానులు. మనమంతా సేవకులం. రాజ్యాంగం చూపిన మార్గనిర్దేశకత్వంలో ప్రజలకు సేవ చేసేందుకే మనం ఇక్కడ ఉన్నాం. ప్రజాభీష్టం మేరకు రాజ్యాంగానికి లోబడే దేశపాలన కొనసాగనుంది. ఇక్కడ ఎవరూ ఎవరినీ బెదిరించలేరు. కొన్ని సార్లు కొన్ని అంశాలపై చర్చలు జరుగుతాయి. ప్రజాస్వామ్యంలో వారి అభిప్రాయం చెప్పే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది. బాధ్యతాయుత పదవుల్లో ఆసీనులైన వారు ఏదైనా చెప్పేముందు ఆలోచించాలి' అంటూ సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యలనుద్దేశిస్తూ పరోక్షంగా వ్యాఖ్యానించారు. దేశంలోని వేర్వేరు కోర్టుల్లో 4.90 కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. 'చిన్న చిన్న కేసులు కోర్టుల బయటే పరిష్కారం పొందుతాయి. దీంతో కోర్టులకు కేసుల భారం చాలా తగ్గుతుంది' అని మంత్రి అన్నారు.

అత్యంత ప్రజాదరణ నేత మోదీనే

వాషింగ్టన్: ప్రపంచంలోనే అత్యధిక ప్రజాదరణ ఉన్న నేతగా ప్రధాని మోదీ మరోసారి ఘనత సాధించారు. ప్రపంచదేశాధినేతల్లో ఎవరికి అధిక మద్దతు ఉందని సర్వే చేసే అమెరికాకు చెందిన గ్లోబల్ లీడర్ అప్రూవల్ ట్రాకర్ సంస్థ 'మార్నింగ్ కన్సల్ట్' ఈ సంవత్సరం సైతం తాజాగా ఒక సర్వే చేసింది. ఈ సర్వేలో 78 శాతం మద్దతుతో మోదీ అగ్రస్థానంలో నిలిచారు. ఈ విషయంలో అమెరికా అధ్యక్షుడు బైడెన్, బ్రిటన్ ప్రధాని రిషి సునాక్‌లనూ మోదీ వెనక్కి నెట్టడం విశేషం. మార్నింగ్ కన్సల్ట్ గత ఏడాది చేసిన సర్వేలో మోదీనే టాపర్‌గా నిలవడం విశేషం. మోదీ తర్వాత రెండోస్థానంలో మెక్సికో అధ్యక్షుడు ఆంద్రీస్ మాన్యువల్ లోపేజ్(68 శాతం మద్దతు), మూడోస్థానంలో స్విట్జర్లాండ్ అధ్యక్షుడు అలేన్ బెర్‌సెట్(62 శాతం) ఉన్నారు. అమెరికా అధ్యక్షుడు బైడెన్, కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఏడో, తొమ్మిదో స్థానంతో సరిపెట్టుకున్నారు. బ్రిటన్ ప్రధాని రిషీ సునాక్ కేవలం 30 శాతం మద్దతుతో 13వ స్థానంలో ఆగిపోయారు.

న్యాయవ్యవస్థ సామర్థ్యం పెరుగుతుంది

రూ.7,000 కోట్ల బడ్జెట్ కేటాయింపులపై సీజేఐ

న్యూఢిల్లీ: ఇ-కోర్టుల ప్రాజెక్టు మూడో దశ కోసం 2023-24 కేంద్ర బడ్జెట్లో జరిపిన రూ.7,000 కోట్ల కేటాయింపులు న్యాయవ్యవస్థ సామర్థ్యం మరింత ఇనుమడిస్తుందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.వై.చంద్రచూడ్ అభిప్రాయపడ్డారు. శనివారం సుప్రీంకోర్టు 73వ వార్షికోత్సవ సభలో ఆయన మాట్లాడారు. కరోనా సమయంలో కోర్టు కార్యకలాపాలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజలకు చేర్చామన్నారు. 2020 మార్చి 23-2022 అక్టోబర్ 30 మధ్య సుప్రీంకోర్టు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏకంగా 3.37 లక్షల కేసులు విచారించిందని తెలిపారు. ''వీడియో కాన్ఫరెన్స్ వ్యవస్థను ఎంతగానో అభివృద్ధి చేశాం. దాన్ని మరింత ముందుకు తీసుకెళ్తున్నాం'' అని వివరించారు. కార్యక్రమంలో సింగపూర్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుందరేశ్ మీనన్ కూడా ప్రసంగించారు.

కేజ్రీవాల్ ఆఫీసు వద్ద బీజేపీ నిరసన

న్యూఢిల్లీ: మద్యం కుంభకోణం కేసు ఈడీ చార్జిషీటులో పేరున్న సీఎం కేజ్రీవాల్ వెంటనే పదవికి రాజీనామా చేయాలని బీజేపీ డిమాండ్ చేసింది. శనివారం బీజేపీ శ్రేణులు కేజ్రీవాల్ కార్యాలయం వద్ద నిరసనకు దిగాయి. ఆప్ ప్రభుత్వ అవినీతిని ఎప్పటికప్పుడు బయటపెడుతూనే ఉంటామని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ్ చెప్పారు. ఏమాత్రం నైతికత ఉన్నా కేజ్రీవాల్ వెంటనే రాజీనామా చేయాలన్నారు. కేజ్రీవాల్‌కు తెలిసే మద్యం కుంభకోణం జరిగిందన్న ఆరోపణలకు ఈడీ చార్జిషీటే సాక్ష్యమని బీజేపీ నేత రణ్‌వీర్‌సింగ్ చెప్పారు.

అందరితోనూ గొడవే: కేజ్రీవాల్

ఇతరుల విధుల్లో తలదూరుస్తూ బీజేపీ ప్రభుత్వం తగవులకు దిగుతోందని ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. కొలీజియం విషయంలో సర్వోన్నత న్యాయస్థానంతోనూ విభేదాలకు తెరలేపిందని, ఇతరుల పనుల్లో జోక్యం చేసుకుంటోందని ట్వీట్లు చేశారు. ''ప్రతీ ఒక్కరితో మోదీ సర్కార్ కొట్లాటకు సిద్ధమైంది. న్యాయమూర్తులు, సుప్రీంకోర్టు, బీజేపీయేతర పాలిత ప్రభుత్వాలు, రైతులు, వ్యాపారులు ఇలా అందరితో వాదనలకు దిగుతోంది. ఇలాగైతే దేశం పురోగమించదు. మీ పని మీరు చేయండి. వారి పని వారిని చేసుకోనివ్వండి'' అన్నారు.

సోరెన్ సర్కార్ విధానాలతో జార్ఖండ్‌లో...

బాగా తగ్గిపోయిన ఆదివాసీలు: అమిత్ షా

దేవ్‌ఘర్(జార్ఖండ్): జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్ ప్రభుత్వంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా విమర్శల వర్షం కురిపించారు. శనివారం రాష్ట్రంలోని దేవ్‌ఘర్‌లో విజయ్ సంకల్ప్ మహా ర్యాలీలో పాల్గొన్న సందర్భంగా షా మాట్లాడారు. 'బంగ్లాదేశ్ నుంచి వచ్చిన ఆక్రమణదారులు ఇక్కడి ఆదివాసీ అమ్మాయిల్ని పెళ్లాడి బలవంతంగా భూములు లాక్కుంటున్నారు. చొరబాట్ల కారణంగా రాష్ట్రంలో ఆదివాసీల జనాభా 35 శాతం నుంచి 24 శాతానికి తగ్గిపోయింది. హేమంత్ సోరెన్ సర్కార్ దేశంలోనే అత్యంత అవినీతిమయ ప్రభుత్వం''అన్నారు.

లాటిన్ అమెరికాపైనా చైనా బెలూన్

అది నిఘా బెలూనే: బ్లింకెన్

వాషింగ్టన్: చైనాకు చెందిన మరో నిఘా బెలూన్‌ను గుర్తించినట్లు అమెరికా రక్షణ శాఖ తెలిపింది. ఈ రెండో బెలూన్ లాటిన్ అమెరికా దేశాల గగనతలంపై సంచరిస్తోందని పేర్కొంది. చైనాకు చెందిన మూడు బస్సుల సైజంత బెలూన్ గురువారం తమ గగనతలంలో కనిపించిందని, ఇది గత కొద్ది రోజులుగా కదులుతోందని అమెరికా తెలిపింది. భారీ బెలూన్ ఒకటి అణు క్షిపణుల కేంద్రమైన మోంటానాకు సమీపంలో కనిపించినందుకు నిరసనగా అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్ చైనా పర్యటనను వాయిదా వేసుకున్న విషయం తెలిసిందే. ఇటీవలి సంవత్సరాల్లో రెండు దేశాల మధ్య సంబంధాలు భారీగా క్షీణించాయి. ఈ దశలో అమెరికా ఉన్నతాకారి ఒకరు చైనా పర్యటనకు తలపెట్టడం ఇదే మొదలు. 'లాటిన్ అమెరికా దేశాల మీదుగా ఒక బెలూన్ కదులుతున్నట్లు సమాచారం ఉంది. ఇది కూడా చైనా నిఘా బెలూన్ అనే అనుమానిస్తున్నాం'అని పెంటగాన్ ప్రతినిధి బ్రిగేడియర్ జనరల్ పాట్ రైడర్ శుక్రవారం చెప్పారు. ఈ రెండో బెలూన్ ఏ దేశం గగనతలంపై ఉంది? అమెరికా వైపుగా కదులుతోందా? అనే విషయాలు తెలియాల్సి ఉందని సీఎన్ఎన్ పేర్కొంది. మోంటానా సమీపంలో కనిపించిన బెలూన్ ప్రస్తుతం తూర్పు వైపుగా కదులుతోందని రైడర్ చెప్పారు. ఇందులో నిఘా పరికరాలతో కూడిన భారీ సామగ్రి ఉందన్నారు. బెలూన్ వ్యవహారంపై చైనాకు నిరసన తెలిపినట్లు వైట్‌హౌస్ తెలిపింది. ఇందుకు సంబంధించిన అనేక ప్రత్యామ్నాయాలు తమ ముందున్నాయని పేర్కొంది.

బెలూన్‌ను పంపించి వేయడమే మా లక్ష్యం: బ్లింకెన్

అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్ శుక్రవారం మీడియాతో మాట్లాడారు. చైనా పర్యటన వాయిదా వేయడాన్ని ఆయన సమర్థించుకున్నారు. వాతావరణ సంబంధ ప్రయోజనాల కోసం ప్రయోగించిన ఆ బెలూన్ గాలి తీవ్రతకు వచ్చి ఉంటుందన్న చైనా వివరణను ఖండించారు. అది నిఘా అవసరాలకు ఉద్దేశించి చైనా పంపిన బెలూన్ అని పునరుద్ఘాటించారు. 'యూఎస్‌ఏ గగనతలంలో భారీ సామగ్రితో ఉన్న ఆ బెలూన్‌ను పంపించి వేయడం పైనే ప్రస్తుతం మా దృష్టంతా ఉంది. ఈ విషయంలో అనేక మార్గాల ద్వారా చైనాతో సంప్రదింపులు సాగుతున్నాయి. పరిస్థితులు అనుకూలిస్తే ఆ తర్వాత చైనాకు వెళ్లే విషయం ఆలోచిస్తాం. నిఘా బెలూన్‌ను చైనా మా గగనతలంలోకి పంపడం మా సార్వభౌమత్వాన్ని, అంతర్జాతీయ చట్టాలను కచ్చితంగా ఉల్లంఘించడమే. ఇది ఏమాత్రం ఆమోదనీయం కాదు. రెండు దేశాల మధ్య సంబంధాలను సాధారణ స్థాయికి తీసుకొచ్చే లక్ష్యంతో తలపెట్టిన నా పర్యటన సమయంలో ఇటువంటి చర్యకు పాల్పడటం చైనా బాధ్యతా రాహిత్యం కూడా'అని బ్లింకెన్ తేల్చి చెప్పారు. 'అమెరికా, చైనాలు బాధ్యతతో తమ సంబంధాలను సాగించాలని అంతర్జాతీయ సమాజం ఆశిస్తోంది. అమెరికా విధానాలు అందుకు తగ్గట్టుగానే ఉన్నాయి. చైనా కూడా అలాగే ఉంటుందని అనుకుంటున్నాం' అన్నారు. 'ఇలాంటి చర్యలకు దీటుగా బదులిస్తామని చైనాకు స్పష్టం చేశాం. సమాధానం కోసం వేచి చూస్తున్నాం'అని అన్నారు.

బృహస్పతి... ఉపగ్రహాల రాజు

తాజాగా డజను చంద్రుల గుర్తింపు

92 ఉపగ్రహాలతో శనిని దాటి టాప్‌కు



కేప్ కెనవెరాల్ (యూఎస్): సౌర కుటుంబంలో అతి పెద్దదైన గురు గ్రహం (బృహస్పతి) చుట్టూ మరో 12 ఉపగ్రహాలను సైంటిస్టులు కనిపెట్టారు. దీంతో దాని ఉపగ్రహాల సంఖ్య ఏకంగా 92కు పెరిగింది. తద్వారా 83 ఉపగ్రహాలున్న శని గ్రహాన్ని వెనక్కు నెట్టి సౌరమండలంలో అత్యధిక ఉపగ్రహాలున్న గ్రహంగా నిలిచింది. హవాయి, చిలిల్లోని టెలిస్కోప్‌ల సాయంతో 2021, 2022ల్లోనే గురు గ్రహపు కొత్త ఉపగ్రహాలను గుర్తించినా ఇంతకాలం పాటు నిశితంగా గమనించిన వాటి ఉనికిని తాజాగా నిర్ధారించారు. ఏకంగా 92 ఉపగ్రహాలతో గురు గ్రహం ఓ మినీ సౌర కుటుంబంగా భాసిల్లుతోందని వీటిని కనిపెట్టిన సైంటిస్టు స్కాట్ షెపర్డ్ చమత్కరించారు. ''అయితే ఇవన్నీ బుల్లి ఉపగ్రహాలే. ఒక్కోటీ కేవలం కిలోమీటర్ నుంచి 3 కిలోమీటర్ల పరిమాణంలో మాత్రమే ఉన్నాయి'' అని వివరించారు. పూర్తి వాయుమయమైన గురు గ్రహాన్ని, మంచుతో కూడిన దాని అతి పెద్ద ఉపగ్రహాలను అధ్యయనం చేసేందుకు ఏప్రిల్లో ఒక అంతరిక్ష నౌకను యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ పంపనుంది. వీటిలో యూరోపా క్లిపర్ అనే ఉపగ్రహం ఉపరితలంపై పేరుకున్న అపారమైన మంచు కింద భారీ సముద్రం దాగుందని నాసా భావిస్తోంది. దాని అధ్యయనం కోసం 2024లో యూరోపా క్లిపర్ మిషన్‌ను ప్లాన్ చేస్తోంది. అది వాసయోగ్యమేనా అన్న అంశాన్ని పరిశోధించనుంది. బృహస్పతి, శని చుట్టూ ఉన్న భారీ ఉపగ్రహాలు బహుశా పరస్పరం ఢీకొని ఉంటాయని, ఇన్నేసి బుల్లి ఉపగ్రహాలుగా విడిపోయాయని షెపర్డ్ పేర్కొన్నారు. ''యురేనస్, నెప్ట్యూన్‌లదీ ఇదే పరిస్థితి. కానీ అవి మరీ సుదూరాల్లో ఉన్న కారణంగా వాటి ఉపగ్రహాలను గుర్తించడం చాలా కష్టం'' అని వివరించారు. యురేనస్‌కు 27, నెప్ట్యూన్‌కు 14, అంగారకునికి రెండు ఉపగ్రహాలున్నాయి. బుధ, శుక్ర గ్రహాలకు ఒక్కటి కూడా లేదు.

సాక్షి హైదరాబాద్

ఆదివారం । 5 । ఫిబ్రవరి । 2023

టెన్త్ విద్యార్థిని ఆత్మహత్య



మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కేవీఆర్ టవర్స్‌లో నివాసం ఉంటున్న సంజన(14) అనే టెన్త్ క్లాస్ విద్యార్థిని శనివారం ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. 'అమ్మా..నాన్నా.. చదువులో ఒత్తిడి తట్టుకోలేక పోతున్నా..అందుకే చనిపోతున్నాను' అని సూసైడ్ నోట్ రాసినట్లు పోలీసులు గుర్తించారు.

-8లో

8న నీళ్లు బంద్

సాక్షి, సిటీబ్యూరో: కోకాపేటలోని మై హోమ్ అవతార్ వద్ద ఏర్పడిన పైపులైన్ లీకేజీ మరమ్మతులు చేపడుతున్నారు. ఈ కారణంగా ఈ నెల 8న బుధవారం ఉ. 6 గంటల నుంచి గురువారం, ఉ. 6 గంటల వరకు మణికొండ, నార్సింగి మున్సిపాలిటీలు, షేక్‌పేట్, టోలీచౌకి, గోల్కొండ, చింతల్ బస్తీ, విజయనగర్, ఓల్డ్ మల్లేపల్లి, గండిపేట్, కోకాపేట్, నార్సింగి, మణికొండ, ఖానాపూర్, నెక్నంపూర్, మంచిరేవుల తదితర ప్రాంతాలకు నీటి సరఫరా నిలిచిపోనుంది.

ఓయూ డిగ్రీ పరీక్షలు 17కు వాయిదా

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలో ఈ నెల 11 నుంచి జరగాల్సిన వివిధ డిగ్రీ రెగ్యులర్ కోర్సుల మొదటి సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేశారు. బీఏ, బీకాం, బీఎస్సీ రెగ్యులర్ (సీబీసీఎస్) మొదటి సెమిస్టర్ పరీక్షలు ఈ నెల 17 నుంచి ప్రారంభం కానున్నాయి. మార్చి వరకు జరిగే సెమిస్టర్ పరీక్షలు మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు జరగనున్నాయి.

న్యూస్‌రీల్

రాబోయే ఎన్నికలకు ముందస్తు ప్రణాళికలు

జీహెచ్‌ఎంసీ కమిషనర్ లోకేశ్‌కుమార్



సాక్షి, సిటీబ్యూరో: నవంబర్ నుండి మొదలయ్యే అసెంబ్లీ, పార్లమెంటరీ, స్థానిక సంస్థల ఎన్నికలకు ముందస్తుగా ప్రణాళికలు రూపొందించుకోవాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్, హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి లోకేశ్‌కుమార్ సూచించారు. రాష్ట్రస్థాయి ఎన్నికల అధికారులకు (డిప్యూటీ తహసీల్దార్లకు) రెండు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎన్నికలకు సంబంధించిన ప్రవర్తన నియమావళి, మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ, స్ట్రాంగ్ రూమ్స్, విజిలెన్స్ టీమ్స్, స్వీప్ పనులు, కంట్రోల్ రూమ్ వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. రిసోర్స్ పర్సన్ జయచంద్రారెడ్డి మాట్లాడుతూ ఎన్నికలలో వచ్చే సమస్యల పరిష్కారానికి కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణకు కావాల్సిన పూర్తిస్థాయి రోడ్ మ్యాప్‌ను రూపొందించుకోవాలని సూచించారు.

డీడీ కేసుల్లో 365 మందికి జైలు

సాక్షి, సిటీబ్యూరో: మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై పోలీసులు కొరడా ఝుళిపిస్తున్నారు. హైదరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో జనవరి నెలలో 4,236 డ్రంకెన్ డ్రైవ్ (డీడీ) కేసులు నమోదయ్యాయి. ఆయా డ్రైవర్లపై చార్జిషీటు ఫైల్‌చేసి నాంపల్లిలోని 3వ, 4వ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచగా.. 365 మంది వాహనదారులకు న్యాయస్థానం జైలు శిక్షతో పాటు డ్రైవింగ్ లైసెన్స్‌లను రద్దు చేసింది. ఒక రోజు నుంచి 15 రోజుల వరకు ఆయా శిక్షలున్నాయి. అత్యధికంగా నలుగురికి 15రోజులు జైలు విధించగా.. ఒకరికి 12 రోజులు, ఏడుగురికి 10, ఆరుగురికి 8 రోజుల చొప్పున కారాగారం ఖరారు చేసింది. వీరందరినీ పోలీసులు చంచల్‌గూడ జైలుకు తరలించారు. మిగిలిన 3,315 మందికి రూ. 94,16,560 జరిమానా విధించారు. మిగిలిన 556 డ్రైవర్లను చార్జిషీటు దాఖలు చేసిన అనంతరం కోర్టులో హాజరుపర్చనున్నారు. డీడీ కేసులతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన వారు, మైనర్ డ్రైవింగ్, నంబర్ ప్లేట్ సరిగా లేని వాహనాలు, సౌండ్ పొల్యూషన్ వంటి ట్రాఫిక్ ఉల్లంఘనదారులపై కూడా చార్జీషీటు దాఖలు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. ఆయా వాహనదారులకు కోర్టు రూ.7,02,600 జరిమానా విధించింది.

ఆ నిందితులకు బెయిల్ మంజూరు



బెయిల్‌పై పోలీసుల ఎదుట హాజరైన ఆనంద్ కుమార్‌రెడ్డి, కొత్త బాబు

బంజారాహిల్స్: అనుమతి లేకుండా ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ ఇంట్లోకి ప్రవేశించిన మాజీ డిప్యూటీ తహశీల్దార్ చెరుకు ఆనంద్‌కుమార్ రెడ్డి, కొత్త బాబుకు కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. గత నెల జూబ్లీహిల్స్ ప్లజెంట్ వ్యాలీలో నివసించే స్మితా సబర్వాల్ ఇంటికి అర్ధరాత్రి సర్వీస్ మ్యాటర్ మాట్లాడడానికి ఆనంద్ అక్రమంగా వెళ్లారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఆనంద్, బాబులను అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. ప్రతి శనివారం జూబ్లీహిల్స్ పోలీసుల ఎదుట హాజరు కావాలని కోర్టు బెయిల్ ఇచ్చింది.

కీసర బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక బస్సులు

కీసర: కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 16 నుండి 21వ తేదీ వరకు జరుగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల సౌకర్యార్థం వివిధ ప్రాంతాల నుంచి ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ వెంకన్న తెలిపారు. శనివారం కీసరగుట్టలో కుషాయిగూడ డిపో ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక సదస్సుకు ఆయన హాజరయ్యారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లోని అన్ని డిపోల నుంచి కీసరగుట్టకు ప్రత్యేక బస్సులను నడిపించేందుకు చర్చించారు. ప్రయాణ ప్రాంగణంలో మరుగుదొడ్లు, మంచి నీటి కొరత లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో డిప్యూటీ ఆర్‌ఎం అపర్ణ కళ్యాణి, కుషాయిగూడ, ఉప్పల్, చెంగిచెర్ల, హకీంపేట డిపో మేనేజర్లు పాల్గొన్నారు.



కార్ రేస్ కోసం ఎన్టీఆర్ మార్గ్‌లో ఏర్పాట్లు..

రేస్‌కు రెడీ

అంతర్జాతీయ ప్రమాణాల మేరకు ఫార్ములా-ఈ ట్రాక్ సిద్ధం

- హెచ్‌ఎండీఏ అధికారులు, నిపుణుల పర్యవేక్షణ
- ఎలక్ట్రిక్ వాహనాలపై అవగాహన కార్యక్రమాలు
- ఇప్పటికే రెండు దఫాలుగా నగరానికి చేరుకున్న రేసింగ్ కార్లు

సాక్షి, సిటీబ్యూరో: భారతదేశంలోనే మొట్టమొదటిసారి జరుగనున్న అంతర్జాతీయ ఫార్ములా-ఈ పోటీలకు గ్రేటర్ హైదరాబాద్ సన్నద్ధమైంది. ఈ నెల 10, 11 తేదీల్లో రెండు రోజుల పాటు జరగనున్న పోటీల కోసం 2.8 కిలోమీటర్ల 'స్ట్రీట్ సర్క్యూట్' ట్రాక్‌ను సిద్ధం చేశారు. గతంలో నిర్వహించిన ఇండియన్ రేసింగ్ కార్ పోటీల్లోని లోపాలు పునరావృతం కాకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టారు. ఇందుకోసంలండన్ నుంచి వచ్చిన ప్రత్యేక నిపుణుల బృందం ఎప్పటికప్పుడు ట్రాక్ పనులను పర్యవేక్షిస్తోంది. మరోవైపు హెచ్‌ఎండీఏ కమిషనర్ అరవింద్‌కుమార్‌తో పాటు వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు సైతం ఎప్పటికప్పుడు పనులను స్వయంగా పరిశీలించారు. అంతర్జాతీయంగా హైదరాబాద్ ప్రతిష్టను పెంచే కార్యక్రమం కావడంతో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. 25 వేల మంది వరకు కూర్చొని వీక్షించేందుకు అనుగుణంగా గ్యాలరీలను ఏర్పాటు చేశారు. మరోవైపు ఈ పోటీలు ప్రపంచవ్యాప్తంగా వాహన కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణ ప్రమాణాలను పెంచేందుకు ఉద్దేశించిన ఎలక్ట్రిక్ వాహనాల రేసింగ్ కావడంతో ఆ స్ఫూర్తిని అందించేందుకు ట్యాంక్‌బండ్ రోడ్డును, నెక్లెస్‌రోడ్డు పరిసరాలను పచ్చదనం ఉట్టిపడేలా ఏర్పాట్లు చేశారు. ఆదివారం నుంచే నెక్లెస్‌రోడ్డు మార్గంలో వాహనాల రాకపోలపైన ఆంక్షలు అమల్లోకి రానున్నాయి.

నేటి నుంచి అవగాహన కార్యక్రమాలు

- ఎలక్ట్రిక్ వాహనాల ప్రత్యేకత, వేగం, నాణ్యత, భవిష్యత్తును పరిచయం చేసే లక్ష్యంతో ఆదివారం నుంచి వారం పాటు ఈ-మొబిలిటీ వారోత్సవాలు నిర్వహించనున్నారు.
- మొదటి రోజు ఈ-మొబిలిటీ వీక్ ర్యాలీ నిర్వహిస్తారు. రెండవ రోజు హెచ్ఐసీసీలో సస్టైనబుల్ మొబిలిటీ సమ్మిట్ జరుగుతుంది. వివిధ రంగాలకు చెందిన నిపుణులు పాల్గొంటారు.
- ఓలా సీఈవో భవిష్ అగర్వాల్, మహీంద్రా ఎలక్ట్రిక్ సీఈవో సుమన్ మిశ్రా, అథర్ సీఈవో తరుణ మెహతా, ఉబెర్ ఇండియా (సౌత్) అధ్యక్షుడు ప్రభుజీత్‌సింగ్, స్కోడా ఆటో ఫోక్స్ వ్యాగన్ ఈడీ క్రిస్టియన్ కాహ్నా వాన్ సీలేన్, వోల్వో గ్రూపు ఎండీ కమల్ బాలి, బ్రిటీష్ హైకమిషన్ వాతావరణ మార్పుల విభాగ అధిపతి అరినా కోసాక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉంది.
- మూడవ రోజు స్టార్టప్ ఛాలెంజ్ ఉంటుంది. ఫిబ్రవరి 8 నుంచి 10వ తేదీ వరకు ఈ-మోటార్ ఎక్స్‌పో-2023 ప్రదర్శనను హైటెక్‌సిటీ హెచ్ఐసీసీలో ఏర్పాటు చేయనున్నారు. 10, 11 తేదీల్లో హైదరాబాద్ ఈ ప్రిక్స్ పోటీలు జరుగనున్నాయి.



ట్రాక్ పరిశీలనకు వచ్చిన విదేశీ నిపుణులు

నగరానికి చేరుకున్న వాహనాలు...

ఈ పోటీల్లో పాల్గొననున్న అత్యంత వేగవంతమైన 11 కార్లు ఇప్పటికే నగరానికి చేరుకున్నాయి. 90 టన్నుల మేర రేసింగ్ కార్ల భాగాలను నగరానికి తరలించారు. ఈ విడి భాగాలను నెక్లెస్‌రోడ్డులోనే అమర్చి పోటీకి సిద్ధంగా ఎలక్ట్రిక్ సింగిల్ సీటర్ రేసింగ్ కార్లుగా రూపొందించనున్నారు. రెండు దఫాలుగా ఇవి నగరానికి వచ్చాయి. పోటీల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు ఎస్కార్ట్ కార్లను కూడా హైదరాబాద్‌కు రప్పించారు. ఫార్ములా-ఈ ఫెడరేషన్, ఇంటర్నేషనల్ డీఎల్ ఆటోమొబైల్ ఆధ్వర్యంలో ఈ ప్రీమియర్ సీరిస్ జరుగనున్న సంగతి తెలిసిందే. 22 మంది డ్రైవర్లు ఈ-ప్రిక్స్ పోటీల్లో పాల్గొంటారు.

పూడిక 'మేత'పై సీరియస్

- 28 డీసిల్టింగ్ పనుల్లో అవకతవకలు
- సంబంధిత ఇంజినీర్లపై చర్యలు
- షోకాజ్‌లు, మెమోలు జారీ చేసిన జీహెచ్‌ఎంసీ

సాక్షి, సిటీబ్యూరో: నాలాల్లో డీసిల్టింగ్ (పూడికతీత) పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలకు జీహెచ్‌ఎంసీ శ్రీకారం చుట్టింది. సిల్ట్ తొలగింపు, తరలింపు, మెజర్‌మెంట్స్ పుస్తకాల నిర్వహణ, తదితరమైన వాటిల్లో నిర్లక్ష్యం వహించినందుకు సంబంధిత ఇంజినీర్లకు షోకాజ్‌నోటీసులు, మెమోలు, వివరణలు కోరుతూ నోటీసులు జారీ చేశారు. 28 పనులకు సంబంధించిన అవకతవకలు గుర్తించి ప్రాథమికచర్యల్లో భాగంగా ఈ నోటీసులు జారీ చేశారు. మెజర్‌మెంట్స్ పుస్తకాల్లో వివరాలు సరిగ్గా లేకపోవడంతో ముగ్గురు డీఈఈలు, నలుగురు ఏఈలకు మెమోలు జారీ చేశారు. కాంట్రాక్టర్లు పనులు చేయకున్నా పట్టించుకోనందుకు ముగ్గురు డీఈఈలు, నలుగురు ఏఈలకు మెమోలు జారీ చేశారు. సోషల్ ఆడిట్ చేయకుండానే బిల్లులు సమర్పించినందుకు ఆరుగురు డీఈఈలు, 8మంది ఏఈలకు వివరణ కోరుతూ నోటీసులు జారీ చేశారు. నోటీసులకు సంబంధిత ఇంజినీర్లనుంచి వివరణలు అందాక తదుపరి చర్యలు తీసుకోనున్నారు. 2020-21 ఆర్థిక సంవత్సరంలో 321 డీసిల్టింగ్ పనులు చేశారు. పనుల్లో అవకతవకలు జరిగాయని అందిన ఫిర్యాదులతో విజిలెన్స్ విభాగం విచారణ జరిపి ఇంజినీరింగ్ విభాగానికి నివేదికనందజేసింది. పరిశీలించిన ఇంజినీరింగ్ ఉన్నతాధికారులు గుర్తించిన అవకతవకలకు సంబంధించి ఈ నోటీసులు జారీచేశారు.

మొక్కుబడి చర్యలేనా..?

నాలాల డీసిల్టింగ్ పనులకు సంబంధించి అవకతవకలు వెల్లడైనా మొక్కుబడి చర్యలు తప్ప తీవ్రమైన చర్యలు తీసుకోవడం లేదని ప్రజలతో పాటు కార్పొరేటర్లు ఆరోపిస్తున్నారు. చాలా ప్రాంతాల్లో సిల్ట్ తీయకపోవడం.. తీసిన ప్రాంతాల్లో సైతం పక్కనే వేయడం.. తిరిగి అది నాలాల్లోనే చేరుతుండటాన్ని ప్రజలే కాక కార్పొరేటర్లు సైతం పలు సందర్భాల్లో జీహెచ్‌ఎంసీ సర్వసభ్య సమావేశాల్లో ప్రస్తావించడం తెలిసిందే. అవకతవకల స్థాయినిబట్టి, అందుకు తగ్గ చర్యలుంటాయని ఉన్నతాధికారులు చెబుతున్నారు. సిల్ట్ తీసినప్పుడు ఏ రోజో తేదీ, సమయంతోపాటు ఫొటోలు, స్థానిక ఎమ్మెల్యే లేదా కార్పొరేటర్ ఇచ్చే లెటర్ ఆధారంగానే పనులు జరిగినట్లు గుర్తిస్తామని పేర్కొన్నారు. పనులు చేయకుండానే బిల్లులు సమర్పించిన కాంట్రాక్టర్లపైనా తగిన చర్యలు తీసుకుంటామన్నారు.



వే స్లిప్స్ లేవు..

పనుల్లో భాగంగా నాలాల్లో సిల్ట్‌ను తొలగించి జవహర్‌నగర్ డంపింగ్‌యార్డుకు తరలించాల్సి ఉండగా, విశ్వసనీయ సమాచారం మేరకు 118 పనులకు సంబంధించి సిల్ట్‌ను తరలించిన వే స్లిప్స్ లేకపోవడాన్ని గుర్తించారు. అంటే సిల్ట్‌ను తరలించకుండానే బిల్లులు పెట్టారన్న మాట. మొత్తం పనుల్లో బక్కెట్ క్లీనింగ్‌కు సంబంధించిన 30 పనులు మాత్రం సవ్యంగా జరిగినట్లు గుర్తించారు. మిగతా పనుల్లో సిల్ట్ తొలగింపులో, తొలగించిన సిల్ట్‌ను డంపింగ్ యార్డుకు తరలించడంలో, ఇతరత్రా అంశాల్లో లోపాలున్నట్లు గుర్తించారు. రెండు పనులకు సంబంధించి ఎలాంటి రికార్డులూ లేకపోవడాన్ని గుర్తించారు. తరలించిన సిల్ట్‌ను డంపింగ్‌యార్డుకు తరలించని పనుల్లో సిల్టింగ్‌లో సైతం చెల్లించాల్సిన బిల్లుల్లో 25 శాతం కోత విధించనున్నట్లు సమాచారం. చాలా పనుల్లో లోపాలున్నప్పటికీ, అవకతవకల స్థాయినిబట్టి 28 పనుల్లో మాత్రమే నోటీసులు జారీ చేశారు. అవకతవకలు గుర్తించిన పనుల్లో ఇప్పటికే నిధుల చెల్లింపు జరిగి ఉంటే కాంట్రాక్టర్ల నుంచి రికవరీ చేయనున్నారు.

ఇద్దర్ని మింగిన అతివేగం

- డివైడర్‌ను ఢీకొన్న డీసీఎం
- ఇద్దరు కార్మికుల దుర్మరణం

దుండిగల్: డ్రైవర్ నిర్లక్ష్యం..అతివేగం ఇద్దరు కార్మికుల ప్రాణాలను బలితీసుకుంది. మరో ఇద్దరూ చావు బతుకుల మధ్య ఆసుపత్రిలో కొట్టుమిట్టాడుతున్నారు.ఈ సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... చింతల్ ప్రాంతానికి చెందిన చంద్రమౌళి (58), కిరణ్(35) ఓ సంస్థలో పనిచేస్తున్నారు. కాగా శుక్రవారం అర్ధరాత్రి మేడ్చల్ జిల్లా బాసరగడి నుంచి నగరంలోని ఎన్టీఆర్ గార్డెన్స్ వద్ద రోడ్డు పనులు చేసేందుకు కార్మికులు డీసీఎం వాహనంలో బయలుదేరారు. డ్రైవర్‌తో సహా మొత్తం 16 మంది కార్మికులు ఉన్నారు. గండిమైసమ్మ చౌరస్తా సమీపంలోని శ్రీరామ్‌నగర్ గాయత్రి మిడోస్ వద్దకు రాగానే అతివేగంతో అదుపుతప్పి డీసీఎం డివైడర్‌ను ఢీకొట్టి ఎడమ వైపు పడిపోయింది. ఒక్కసారిగా కిందపడిన చంద్రమౌళి, కిరణ్ తలలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన వికాస్, సునీల్ కుమార్ రెడ్డిల పరిస్థితి విషమంగా ఉండటంతో సూరారంలోని నారాయణ మల్లారెడ్డి ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. వాహనాన్ని అతివేగంగా నడిపి ప్రమాదానికి కారకుడైన డీసీఎం డ్రైవర్ వీరేందర్ యాదవ్ పరారీలో ఉన్నాడు.





మృతి చెందిన చంద్రమౌళి, కిరణ్

బీసీల బడ్జెట్ రూ.2 లక్షల కోట్లకు పెంచాలి



చలో ఢిల్లీ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్.కృష్ణయ్య

ఆర్.కృష్ణయ్య

ముషీరాబాద్: కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో బీసీలకు రూ.2 లక్షల కోట్లు కేటాయించాలని, అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 8 తేదీన చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టి పార్లమెంటు వద్ద భారీ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య తెలిపారు. శనివారం చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆర్.కృష్ణయ్య ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో బీసీలకు అన్ని రాజకీయ పార్టీలు 50 శాతం టికెట్లు ఇవ్వాలని కోరారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీలను ఓటు బ్యాంకుకు వాడుకుంటున్నారని రాజ్యాధికారంలో వాటా ఇవ్వకుండా 75 సంవత్సరాలుగా అన్యాయం చేస్తున్నారన్నారు. బీసీల విద్య, ఉద్యోగ రిజర్వేషన్లను 25 శాతం నుంచి 50 శాతానికి పెంచాలని, త్వరలో చేపట్టబోయే జనాభా గణనలో కులాల వారి లెక్కలు తీయాలన్నారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్‌లలో రిజర్వేషన్లు కల్పించాలని అవసరమైతే రాజ్యాంగాన్ని సవరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, సురేష్, పండరీనాథ్, రామకృష్ణ, కె.రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'అడుగు' లోతులోనే అక్రమాలు!

- అడ్డగోలుగా విద్యుత్ యూజీ కేబుల్ పనులు
- ఒకటిన్నర మీటర్ల లోతులో వేయాల్సిన కేబుళ్లు..అర మీటరు లోతులోనే
- ట్రాన్స్‌కో, జీహెచ్‌ఎంసీల మధ్య సమన్వయ లేమి...
- పలుచోట్ల విద్యుత్ కేబుళ్లు ధ్వంసం
- తాజాగా ఐకియా వద్ద ట్రాన్స్‌కోకు రూ.1.50 కోట్లు నష్టం

సాక్షి, సిటీబ్యూరో: విద్యుత్ భూగర్భ కేబుల్ పనుల్లోని లోపాలు మరోసారి బట్టబయలయ్యాయి. భూమి లోపల ఒకటిన్నర మీటర్ల లోతులో ఉండాల్సిన భూగర్భ విద్యుత్ కేబుళ్లు చాలా చోట్ల అర మీటర్ లోతులోనే బయటపడుతున్నాయి. కొన్ని చోట్ల పగటి ఉష్ణోగ్రతలకు తోడు అధికలోడు కారణంగా వేసిన కొద్ది రోజులకే జాయింట్ల వద్ద కేబుళ్లు కాలిపోతుంటే..మరికొన్ని చోట్ల రెండు మూడు అడుగుల లోతులోనే కేబుళ్లు ఉండటం, రోడ్డు విస్తరణ, డ్రైనేజీ నిర్మాణం ఇతర పనుల కోసం చేపట్టిన తవ్వకాల్లో జేసీబీ ధాటికి ధ్వంసమవుతున్నాయి. భూగర్భ కేబుళ్ల ఏర్పాటు కోసం నగరంలో ప్రత్యేక డక్ సిస్టం లేకపోవడం...రోడ్ల పక్క నుంచి వీధుల మధ్య నుంచి కేబుల్ పనులు చేపట్టడం, ఆయా మార్గాల్లో హెచ్చరికల బోర్డులు లేకపోవడం ప్రమాదాలకు కారణమవుతుంది. ఫలితంగా ఆయా మార్గాల్లో కరెంట్ సరఫరాకు అంతరాయంతో పాటు కేబుల్ ధ్వంసం కారణంగా విద్యుత్ సంస్థలు రూ.కోట్లు నష్టపోవాల్సి వస్తోంది.





ఐకియా వద్ద ధ్వంసమైన కేబుళ్లు

అస్తవ్యస్థంగా పనులు

గ్రేటర్ జిల్లాల్లో విద్యుత్ వైర్లు తెగడం, అంతరాయాలను నివారించడం కోసం విద్యుత్ సంస్థలు ఎయిర్ బంచ్డ్ (ఏబీ), భూగర్భ కేబుల్(యూజీ) కేబుళ్లకు శ్రీకారం చుట్టాయి. తెలంగాణ ఏర్పడిన తర్వాత సబ్ స్టేషన్ టు సబ్ స్టేషన్ మధ్య పెద్ద ఎత్తున ఈ పనులు చేపట్టారు. ఈ మేరకు గ్రేటర్ జిల్లాల్లో సుమారు వేయి కిలోమీటర్లు భూగర్భ కేబుల్ పనులు చేపట్టారు.

వేసిన కొద్దిరోజులకే సాంకేతిక సమస్యలు..

నిబంధనల మేరకు యూజీ కేబుల్ వ్యవస్థలో ఒకటిన్నర మీటర్ లోతులో కేబుల్ అమర్చాల్సి ఉంది. కేబుల్ దెబ్బతినకుండా చుట్టూ ఇసుక నింపాలి. జేసీబీ తవ్వకాల్లో కేబుల్ ధ్వంసం కాకుండా ఉండేందుకు ఇసుక మధ్యలో ఉన్న కేబుల్‌పై నాపరాతి బండలను అమర్చాలి. అయితే నగరంలో మెజార్టీ ప్రాంతాల్లో రెండు మూడు అడుగుల లోతునే కేబుళ్లు కనిపిస్తున్నాయి. అంతే కాదు ఇసుక మచ్చుకు కూడా కన్పించడం లేదు. లైన్లపై బండలు అమర్చి మట్టితో పూడ్చేస్తున్నారు. ఎప్పటికప్పుడు ఆయా పనులను పర్యవేక్షించాల్సిన విద్యుత్ సంస్థల ఇంజనీర్లు ఆ విషయాన్ని పట్టించుకోవడం లేదు. పనులు తనిఖీ చేయకుండా, పనుల నాణ్యతను పరిశీలించకుండా కాంట్రాక్టర్లకు బిల్లులు మంజూరు చేస్తున్నారు. తీరా పనులు పూర్తయిన కొద్ది రోజులకే..షార్ట్‌సర్క్యూట్ కారణంగా కేబుళ్లు కాలిపోతున్నాయి. రోడ్డు విస్తరణ, డ్రైనేజీ పనుల కోసం జేసీబీతో తవ్వకాలు చేపడుతుండటంతో వాటి ధాటికి కేబుళ్లు ధ్వంసం అవుతున్నాయి. కేబుళ్లను సరిగా జాయింట్ చేయకపోవడంతో భారీ వర్షాలు, వరదలకు భూమిలోకి నీరు ఇంకి షార్ట్ సర్క్యూట్‌లకు కారణమవుతున్నాయి. జాయింట్ల వద్ద తరచూ కేబుళ్లు కాలిపోతుండటానికి ఇదే కారణం.

కీలక కేబుళ్లు ధ్వంసం.. తప్పిన ముప్పు

రాయదుర్గం 400 కేవీ సబ్‌స్టేషన్ నుంచి ఎర్రగడ్డ, గచ్చిబౌలి 220 కేవీ సబ్‌స్టేషన్లకు సరఫరా చేసే లైను ఐకియా స్టోర్ ముందు నుంచి వెళ్తుంది. జీహెచ్‌ఎంసీ ఫిబ్రవరి 2న ఇదే ప్రాంతంలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టింది. ఈ పనులను చేజిక్కించుకున్న కంపెనీ ఇటాచీతో రోడ్డు తవ్వకాలు చేపట్టింది. అక్కడి భూగర్భంలో విద్యుత్ యూజీ కేబుళ్లు ఉన్న విషయం ఇటు జీహెచ్‌ఎంసీ అధికారులు కానీ, అటు ట్రాన్స్‌కో అధికారులు కానీ చెప్పలేదు. ఈ మార్గంలో తవ్వకాలు చేపడుతున్నట్లు జీహెచ్‌ఎంసీ అధికారులెవరూ విద్యుత్ సంస్థ దృష్టికి తీసుకెళ్లలేదు. కాంట్రాక్టర్‌కు కూడా లోపల కేబుళ్లు ఉన్న అంశాన్ని పరిశీలించకుండా నిర్లక్ష్యంగా తవ్వకాలు చేపట్టారు. ఫలితంగా కీలక యూజీ కేబుళ్లు ధ్వంసమయ్యాయి. ఒకవేళ ఈ కేబుళ్లు తెగిపోతే...ఫైనాన్షియల్ డిస్ట్రిక్స్ సహా ఆ చుట్టు పక్కల ప్రాంతాలన్నింటికీ సరఫరా నిలిచిపోయే ప్రమాదం ఉంది. ఈ అంశాన్ని విద్యుత్ లైన్స్ అధికారులు ఆలస్యంగా గుర్తించి, అప్రమత్తమవడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లైంది. అంతేకాదు ఈ తవ్వకాల వల్ల విద్యుత్ సంస్థకు రూ.1.50 కోట్లు నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు. ఆ నష్టాన్ని సదరు కాంట్రాక్టర్ నుంచి వసూలు చేయించాలని కోరుతూ జీహెచ్‌ఎంసీకి లేఖరాయడం చర్చనీయాంశంగా మారింది.

సందడి చేసిన శ్రీలీల


సైక్లోథాన్‌లో పాల్గొన్న హీరోయిన్ శ్రీలీల, డాక్టర్ విజయ్ ఆనంద్‌రెడ్డి

బంజారాహిల్స్: వరల్డ్ కేన్సర్‌డే సందర్భంగా అపోలో క్యాన్సర్ సెంటర్స్, క్యూర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం యునైట్ అవర్ వాయిస్ అండ్ టేక్ యాక్షన్ అనే నినాదంతో సైక్లోథాన్‌ను నిర్వహించారు. హీరోయిన్ శ్రీలీల ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అపోలో క్యాన్సర్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ విజయ్ ఆనంద్‌రెడ్డితో కలిసి సైక్లోతాన్‌లో పాల్గొన్న రైడర్లను సత్కరించారు. అపోలో ఆస్పత్రి నుంచి విస్పర్‌వ్యాలీ వరకు ఈ సైకిల్ ర్యాలీ కొనసాగింది. కేన్సర్ నివారణ, దాన్ని ముందస్తుగా గుర్తించడంపై ప్రజలకు అవగాహన కలిగించారు. ప్రతి ఒక్కరు తమ శరీరాలను ఒక దేవాలయంగా చూసుకోవాలని తినే వాటి గురించి జాగ్రత్తగా తెలుసుకొని తీసుకోవాలని ఈ సందర్భంగా శ్రీలీల సూచించారు. కేన్సర్‌లాంటి మహమ్మారి గురించి సోషల్ మీడియా, వాట్సాప్‌లలో సానుకూల పోస్టులు చేయాలని కోరారు.



ఉత్సాహంగా 4కె వాకథాన్

శేరిలింగంపల్లి: కేన్సర్‌పై ప్రజల్లో అవగాహన పెరిగినపుడే నయం చేయవచ్చని మాదాపూర్ డీసీపీ శిల్పవల్లి పేర్కొన్నారు. వరల్డ్ కేన్సర్ డే ను పురస్కరించుకొని నల్లగండ్లలోని అమెరికన్ ఆంకాలజీ ఇనిస్టిట్యూట్, సిటిజన్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 4కె వాక్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా శిల్పవల్లి మాట్లాడుతూ.. వైద్య రంగంలో మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. కేన్సర్‌ను ముందస్తుగా గుర్తించి వైద్యం అందిస్తే రోగం నయం అవుతుందన్నారు. అవగాహన కల్పించాల్సిన భాధ్యత కార్పొరేట్ హాస్పిటల్స్‌పై ఉందన్నారు. హాస్పిటల్ ఆర్ సీఓఓ డాక్టర్ ప్రభాకర్ మాట్లాడుతూ రోగులకు మెరుగైన సేవలు అందించే విషయంలో అమెరికన్ అంకాలజీ ఇనిస్టిట్యూట్ ముందుంటుందన్నారు. నల్లగండ్ల నుంచి బీహెచ్ఈఎల్ చెక్ పోస్ట్ వరకు వాక్ కొనసాగింది. సిటిజన్ హాస్పిటల్ ఫెసిలిటీ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, అంకిత తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర కేలండర్ ఆవిష్కరణ



సాక్షి, సిటీబ్యూరో: తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ కేంద్ర సంఘం రూపొందించిన కేలెండర్‌ను టీఎన్‌జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మామిళ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి రామకంటి ప్రతాప్, వాణిజ్య పన్నుల ఎన్‌జీవోల కేంద్ర సంఘం అధ్యక్షులు రావుల ప్రదీప్ కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ రహమత్ అలీ నాంపల్లి లోని టీఎన్‌జీవో భవన్‌లో విడుదల చేశారు. కార్యక్రమంలో టీఎన్‌జీవో కేంద్ర సంఘం కోశాధికారి రామినేని శ్రీనివాసరావు, వాణిజ్య పనుల శాఖ ఎన్‌జీవోల కేంద్ర సంఘం కోశాధికారి దేవులపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సినీ హీరో నవీన్ రెడ్డి అరెస్టు

- సహ డైరెక్టర్లకు తెలియకుండా కంపెనీ ఆస్తులు తాకట్టు
- ఫోర్జరీ సంతకాలతో సంస్థ ఆస్తులు తన పేరు మీద రిజిస్ట్రేషన్

సాక్షి, సిటీబ్యూరో: సినీ హీరో నవీన్ రెడ్డి అట్లూరిని హైదరాబాద్ పోలీసులు శనివారం అరెస్టు చేసి, చర్లపల్లి జైలుకు తరలించారు. ఎన్ స్క్వేర్ కంపెనీలో డైరెక్టర్‌గా పని చేసిన ఇతడు సహ డైరెక్టర్లుగా తెలియకుండా కంపెనీ ఆస్తులు తాకట్టు పెట్టాడు. అంతేగాక ఫోర్జరీ సంతకాలతో కంపెనీ ఆస్తులను తన పేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు ఆరోపణలున్నాయి. దీంతో బాధితులు నవీన్ రూ.55 కోట్ల మేర మోసం చేశాడంటూ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు నవీన్ రెడ్డిని అరెస్టు చేసి చర్లపల్లి జైలుకు తరలించారు. కాగా నవీన్ రెడ్డి హీరోగా 'నో బడీ' అనే సినిమా తీసినట్లు తెలిసింది.

టెన్త్ విద్యార్థిని ఆత్మహత్య


సంజన

మియాపూర్ : ఒత్తిడి తట్టుకోలేక టెన్త్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన మియపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ రాఘవేందర్ తెలిపిన వివరాల ప్రకారం... ఈస్ట్ గోదావరి జిల్లాకు చెందిన రాయుడు శ్రీ వెంకటేశ్వర్లు కుటుంబం కేవీఆర్ టవర్స్‌లో నివాసముంటోంది. కుమార్తె సంజన(14) పటాన్‌చెరు బీరంగూడలోని అకడమిక్ పబ్లిక్ స్కూల్‌లో పదవ తరగతి చదువుతోంది. తండ్రి ప్రైవేటు ఉద్యోగం చేస్తుండగా తల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తోంది. శుక్రవారం సంజన పాఠశాలకు వెళ్లి సాయంత్రం 5 గంటలకు ఇంటికి వచ్చింది. అనంతరం తన బెడ్‌రూమ్‌లోకి వెళ్లి గడియ పెట్టుకుంది. చాలా సేపటి వరకు సంజన బయటికి రాకపోవడంతో తల్లి శిరీష, సోదరుడు మోహిత్‌లు తలుపులు తట్టగా ఎలాంటి ఉలుకు, పలుకు లేదు. తలుపులు బద్దలు కొట్టి లోపలికి వెళ్లి చూడగా సీలింగ్ ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించింది. స్థానిక ఆసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. ఓ పేపర్‌పై హాయ్ అమ్మా... నాన్న.., మోహిత్ నేను అసలు ఈ స్ట్రెస్ తీసుకోలేకపోతున్నాను దయచేసి నన్ను క్షమించండి... ఐ లవ్ యూ అని రాసి పెట్టి ఆత్మహత్యకు పాల్పడిందని గుర్తించారు. చదువులో ఒత్తిడి భరించలేకే ఆత్మహత్య చేసుకుందని పోలీసులు ప్రాథమిక అంచనలో తేలింది.

केनरा बैंक Canara Bank Syndicate

రికవరీ సెక్షన్ రీజనల్ ఆఫీస్ I హైదరాబాద్. మొబైల్: 9440905223 ల్యాండ్: 040 23311943 ఇమెయిల్: rohyd1rec@canarabank.com

అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కి నిబంధనతో చదవబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ చార్జ్ చేయబడిన దిగువ తెలిపిన స్థిరాస్తి, ఫాలోఅప్ కోసం కెనరా బ్యాంక్, చిక్కడపల్లి బ్రాంచ్ యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మకంగా/ భౌతికంగా స్వాధీనం చేసుకోబడిందని, అది M/s గురు సాయి హోస్టల్, M/s గురు సాయి టూర్స్ అండ్ ట్రావెల్స్, శ్రీ మాదంచెట్టి అనిల్ కుమార్ కెనరా బ్యాంక్, చిక్కడపల్లి బ్రాంచ్‌కు బకాయి పడిన రూ.1,02,72,706.19 (31-01-2023 నాటికి కాంట్రాక్చువల్ బకాయిలు) రాబట్టుకునేందుకు 13-03-2023న "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏముంటే అదే" ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు)కు మరియు గ్యారంటార్(లు)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

రిజర్వు ధర: రూ.93,66,300/- (తొంభై మూడు లక్షల అరవై ఆరు వేల మూడు వందల రూపాయలు మాత్రమే) మరియు బయానా: రూ.9,36,630/- (తొమ్మిది లక్షల ముప్పై ఆరు వేల ఆరు వందల ముప్పై రూపాయలు మాత్రమే). బయానాను 10-03-2023న సా.5.00 గం.లకు లేదా అలోగా డిపాజిట్ చేయవలెను.

స్థిరాస్తి వివరాలు మరియు పూర్తి వివరణ: సికింద్రాబాద్, ఉప్పరగూడ (మారుతి వీధి) వద్ద గల గ్రౌండ్ ఫ్లోర్ 1312 చ.అ.లు మరియు మొదటి అంతస్తు 1552.13 చ.అ.ల బిల్టప్ ఏరియాతో 195.97 చ.గజాల విస్తీర్ణం కలిగి ఉండి మున్సిపల్ నం.లు 7-1-173 మరియు 174 (పాత నం.4807 & 4808) గల ఇల్లు యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి ఇం.నం.7-1-172, దక్షిణం: పొరుగువారి ఇం.నం.7-1-175, 176, తూర్పు: లేన్, పశ్చిమం: పొరుగువారి ఇం.నం.7-1-259. డీడ్ నం.2087/2007 తేది: 05-12-2007 SRO సికింద్రాబాద్ CERSAI ID: 400023926638.

•బ్యాంక్ పరిజ్ఞానం మేరకు తెలిపిన తాకట్టు రుణ భారాలు లేవు.
•ఆస్తి బ్యాంక్ యొక్క లాంఛనప్రాయ స్వాధీనతలో ఉంది.

అమ్మకం యొక్క వివరమైన నియమ నిబంధనల కోసం కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com) లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా ఏదేని పని రోజున కార్యాలయ వేళలలో శ్రీ ఎస్. బిక్షపతి, సీనియర్ మేనేజర్, చిక్కడపల్లి, హైదరాబాద్ బ్రాంచ్, కెనరా బ్యాంక్, ఫోన్ నం.9440905002, 9000060201 వారిని సంప్రదించవచ్చును.

గమనిక: A) రిజర్వు ధరలో 10% బయానా మొత్తాన్ని అధీకృత అధికారి, కెనరా బ్యాంక్, చిక్కడపల్లి బ్రాంచ్ పేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా లేదా కెనరా బ్యాంక్, చిక్కడపల్లి బ్రాంచ్ అకౌంట్ మరియు A/c No.209272434 IFC కోడ్:CNRB0013003 జమ అయ్యేలా RTGS/NEFT/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా 10-03-2023న సా.5.00 గం.లకు లేదా అలోగా డిపాజిట్ చేయవలెను. B) ఆస్తిని 09-03-2023న ఉ.11.00 గం.లు మరియు మ.3.00 గం.ల మధ్య అధీకృత అధికారి ముందస్తు అపాయింట్‌మెంట్‌తో తనిఖీ చేయవచ్చును. C) వేలం పైన తెలిపిన విధంగా రిజర్వు ధర వద్ద ప్రారంభం అవుతుంది. బిడ్డర్లు తమ ఆఫర్లను రూ.1,00,000/- గుణకాలలో పెంచుకోవచ్చును. "ఆన్‌లైన్" వేలం ముగిసిన మీదట అత్యధిక బిడ్ (రిజర్వు ధరకు పైన) దాఖలు చేసిన బిడ్డరు గెలుపొందిన బిడ్డరుగా ప్రకటించబడతారు. అమ్మకం సెక్యూర్డ్ క్రెడిటార్‌చే దాని నిర్ధారణకు లోబడి గెలుపొందిన బిడ్డరు పేరున నిర్ధారించబడుతుంది. D) వేలం ప్రదేశం: ఆన్‌లైన్.

తేది: 03-02-2023, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

SOUTH INDIAN Bank — ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్
రీజినల్ ఆఫీస్, హైదరాబాద్

రీజినల్ ఆఫీస్, హైదరాబాద్ నం. 157/6, మొదటి అంతస్తు, CHAI కాంప్లెక్స్, స్టాఫ్ రోడ్, గన్‌రాక్ ఎన్‌క్లేవ్, సిఖ్‌విలేజ్, డైమండ్ పాయింట్, సికింద్రాబాద్-500009.
టెలిఫోన్: 040-27848404(Gen)/ 2784 8405 (ఫ్యాక్స్), 2784 8406 (DGM), Email:ro1014@sib.co.in

అనుబంధం-IV-A [రూల్ 8(6)కు నిబంధనలు చూడండి]
స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం అమ్మకం ప్రకటన.

ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, హైదరాబాద్, అబిడ్స్ బ్రాంచ్‌కు తనఖాపెట్టిన/చార్జ్ చేసిన దిగువ తెలిపిన స్థిరాస్తులను ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, రీజినల్ ఆఫీస్, హైదరాబాద్ యొక్క అధీకృత అధికారిచే 06-10-2021 మరియు 07-10-2021న స్వాధీనం చేసుకోబడినవని అవి రుణగ్రహీతలు/ గ్యారంటార్లు, 1) మెసర్స్ వారధి అడ్వర్టైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్, H.No. IV-4, ధృవతార అపార్ట్‌మెంట్స్, మెడినోవా కాంపౌండ్, సోమాజిగూడ, హైదరాబాద్, పిన్ 500082, 2) మెసర్స్ హరి హర టెలీఫిలిమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, H.No. IV-4, ధృవతార అపార్ట్‌మెంట్స్, మెడినోవా కాంపౌండ్, సోమాజిగూడ, హైదరాబాద్, తెలంగాణ, పిన్ 500082, 3) శ్రీ వెంకట చిలకలపూడి ప్రసాద రావు, తండ్రి సుబ్బారావు, మేనేజింగ్ డైరెక్టర్, మెసర్స్ వారధి అడ్వర్టైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్, మరియు డైరెక్టర్, మెసర్స్ హరి హర టెలీఫిలిమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, నివాసం ఫ్లాట్ నం.A-2, 1వ అంతస్తు, ప్రిమిసెస్ నం.6-3-1219/1/5, నిహారిక స్ప్లెండర్, స్ట్రీట్ నం.1, ఉమానగర్, బేగంపేట్, హైదరాబాద్, పిన్ 500016 ఇక్కడ కూడా నివాసం 245A, C/o. T ప్రభాకర్, DOYENS టౌన్‌షిప్, అలిండ్ ఫ్యాక్టరీ ఎదురుగా, శేరిలింగంపల్లి, పిన్ 500133 మరియు 4) శ్రీమతి చిలకలపూడి శాంత కుమారి, భర్త వెంకట చిలకలపూడి ప్రసాద రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, మెసర్స్ వారధి అడ్వర్టైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్, మరియు డైరెక్టర్, మెసర్స్ హరి హర టెలీఫిలిమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, నివాసం ఫ్లాట్ నం.A-2, 1వ అంతస్తు, ప్రిమిసెస్ నం. 6-3-1219/1/5, నిహారిక స్ప్లెండర్, స్ట్రీట్ నం.1, ఉమానగర్, బేగంపేట్, హైదరాబాద్, పిన్ 500016 ఇక్కడ కూడా నివాసం C/o. T ప్రభాకర్, 245A, DOYENS టౌన్‌షిప్, శేరిలింగంపల్లి, హైదరాబాద్ పిన్ 500133 వారి నుండి ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, హైదరాబాద్, అబిడ్స్ బ్రాంచ్ కు బకాయి ఉన్న మొత్తం 02-02-2023 నాటికి రూ. 14,35,68,315.37 (పద్నాలుగు కోట్ల ముప్పైఐదు లక్షల అరవైఎనిమిది వేల మూడువందల పదిహేను రూపాయల ముప్పైఏడు పైసలు మాత్రమే)లను రాబట్టుకునేందుకు "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే" "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏముంటో అదే" ప్రాతిపదికన 28-02-2023 న విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(ల)కు మరియు గ్యారంటార్(ల)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. అమ్మకానికి ఉంచిన ఆస్తుల కోసం రిజర్వు ధర మరియు బయానా దిగువ తెలియజేయబడినవి:

క్ర. నం.	ఆస్తి వివరణ/ ఆస్తి యజమాని పేరు	రిజర్వు ధర/ బయానా (EMD)
1.	SR నగర్ సబ్ రిజిస్ట్రార్ వారి సేల్ డీడ్ నం.2346/2010 తేది: 01-12-2010లో మరింత పూర్తిగా వివరించబడి ఉండి శ్రీమతి చిలకలపూడి శాంత కుమారి పేరున ఉండి హైదరాబాద్ జిల్లా, హైదరాబాద్ తాలుకా, బేగంపేట్, ఉమానగర్, స్ట్రీట్ నం.1 వద్ద గల సర్వే నం.199/1, ప్లాట్ నం.9, ప్రిమిసెస్ నం.6-3-1219/1/5లో కలిగి ఉన్న 544.68 చ.గజాల భూమిలో 50 చ.గజాల అవిభాజ్య హక్కుతోపాటు "నిహారిక స్ప్లెండర్" పేరు గల బిల్డింగ్‌లోని 1వ అంతస్తులో 1950 చ.అడుగులు విస్తీర్ణం గల నం.A-2 కలిగిన నివాస ఫ్లాట్. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ, దక్షిణం, ఖాళీ, తూర్పు: ఖాళీ, పశ్చిమం: కామన్ కారిడార్.	రిజర్వు ధర: రూ.1,14,80,000/- (ఒక కోటి పద్నాలుగు లక్షల ఎనభై వేల రూపాయలు మాత్రమే) బయానా: రూ.11,48,000/- (పదకొండు లక్షల నలభై ఎనిమిది వేల రూపాయలు మాత్రమే)
2.	SR నగర్ సబ్ రిజిస్ట్రార్ వారి సేల్ డీడ్ నం.2014/2005 తేది: 23-06-2005లో మరింత పూర్తిగా వివరించబడి ఉండి శ్రీమతి చిలకలపూడి శాంత కుమారి పేరున ఉండి హైదరాబాద్ జిల్లా, SR నగర్ సబ్ రిజిస్ట్రార్, హైదరాబాద్ తాలుకా, సోమాజిగూడ గ్రామంలోని GHMC నం.6-3-652లో ఉన్న 76 చ.గజాల అవిభాజ్య హక్కుతో పాటు "ధృవతార అపార్ట్‌మెంట్స్" పేరు గల బిల్డింగ్‌లోని కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో సహా 2472 చ.అడుగుల విస్తీర్ణం కలిగి ఉండి నాలుగవ మరియు ఐదవ అంతస్తులో నం.4-4 కలిగిన నివాస ఫ్లాట్. సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నం.4-3, దక్షిణం: పొరుగువారి భూమి, తూర్పు: తారు రోడ్డు, పశ్చిమం: ఫ్లాట్ నం.4-E.	రిజర్వు ధర: రూ.1,08,77,000/- (ఒక కోటి ఎనిమిది లక్షల డెబ్బై ఏడు వేల రూపాయలు మాత్రమే) బయానా: రూ.10,87,700/- (పది లక్షల ఎనభై ఏడు వేల ఏడు వందల రూపాయలు మాత్రమే)
3.	SR నగర్ సబ్ రిజిస్ట్రార్ వారి సేల్ డీడ్ నం.1047/2011 తేది: 27-06-2011లో మరింత పూర్తిగా వివరించబడి ఉండి మెసర్స్ వారధి అడ్వర్టైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున కలిగి ఉండి హైదరాబాద్ జిల్లా, హైదరాబాద్ తాలుకా, సోమాజిగూడ గ్రామంలోని GHMC నం. 6-3-652లో ఉన్న 37.32 చ.గజాల భూమిలో అవిభాజ్య హక్కుతో పాటు "ధృవతార అపార్ట్‌మెంట్స్" పేరు గల బిల్డింగ్‌లోని 5వ అంతస్తులో GHMC నం.6-3-652/D/44, 1196 చ.అడుగుల విస్తీర్ణం కలిగి నం.5C కలిగిన నివాస ఫ్లాట్. సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నం.5B, దక్షిణం: ఫ్లాట్ నం.5D, తూర్పు: కారిడార్, పశ్చిమం: ఖైరతాబాద్ నుండి పంజాగుట్ట మెయిన్ రోడ్.	రిజర్వు ధర: రూ.58,22,000/- (యాభై ఎనిమిది లక్షల ఇరవై రెండు వేల రూపాయలు మాత్రమే) బయానా: రూ.5,82,200/- (ఐదు లక్షల ఎనభై రెండు వేల రెండు వందల రూపాయలు మాత్రమే)
అమ్మకం తేది మరియు ప్రదేశం	28-02-2023, సా.4.00 గం., ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, రీజినల్ ఆఫీస్, హైదరాబాద్, 1వ అంతస్తు, CHAI కాంప్లెక్స్, 157/6, స్టాఫ్ రోడ్, గన్‌రాక్ ఎన్‌క్లేవ్, సిఖ్‌విలేజ్, డైమండ్ పాయింట్-500009, సికింద్రాబాద్. టెలిఫోన్: 040-27848404,09349724214, 09000297130, 08500223939	

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ వెబ్‌సైట్ అంటే www.southindianbank.comలో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి.

ప్రదేశం: హైదరాబాద్ చీఫ్ మేనేజర్, అధీకృత అధికారి
తేది:03.02.2023 ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Automobiles

VEHICLES WANTED

■ Vehicle Required for (Lease) F N Travels Engage Fortuner, Innova, Crysta, Endeavour, Baleno, Swift, Brezza, Ertiga, Kia Carnival, i20 urban cruiser and Premium Luxury Cars also Bentley too Mercedes. Ph: 8367777861. [HA-10071]

Education

FREE TRAINING

■ పేద అమ్మాయిలకు హైదరాబాద్ కూకట్‌పల్లి లో ఫ్రీ వసతితో 120డేస్ ఫ్రీ-ట్రైనింగ్, HR+ కమ్యూనికేషన్ + కంప్యూటర్ లర్నింగ్, ప్రాక్టీస్ తర్వాత వర్క్‌ఫ్రమ్ హోమ్, ఆదాయం+మంచి భవిష్యత్తు. స్మార్ట్ ఫోన్ మస్ట్: 9082944447. [HA-5585]

Real Estate

■ లిటిగేషన్ ప్లాట్లు & భూముల కోసం మమ్మల్ని సంప్రదించండి. మేము MRO, RDO, కలెక్టర్ కార్యాలయం సేవలను కూడా చేస్తాము. పెట్టుబడిదారులు, మధ్యవర్తులకు స్వాగతం. ఫోన్: 76718 86278, హైదరాబాద్ [V-5627]

■ Chance To Get Monthly income* Invest 10L-36L in commercial property&get 6k-54k monthly life long 4 details sms monthly to 7013732055 [H-792918]

BUILDING CONSTRUCTION

■ SVS Building & Construction 1500 For Sft. కస్టమర్ చాయిస్‌తో, 100% వాస్తుతో హౌస్ కన్స్ట్రక్షన్ చేసి ఇవ్వబడును. సంప్ర.: 7032495920. [H-792823]

■ ఇల్లు కట్టి ఇవ్వబడును. 100% వాస్తు క్వాలిటీ మెటీరియల్‌తో 20 సం॥ అనుభవం గల ఇంజనీర్లు, మేస్త్రీలు మీ బడ్జెట్‌లో కట్టి ఇవ్వబడును. Ph: 7386082969 [H-792648]

FARM LAND

■ త్వరలో పూర్తి కానున్నా చర్లపల్లి శాటిలైట్ రైల్వేస్టేషన్‌కు దగ్గరలో 250 గ॥ With G+3 650 గ॥ with Running water Plant పండ్ల చెట్లు, గంధంచెట్లు 500 గ॥ 2 Sheds తో పిడిపిడిగా మొత్తంగా అమ్మకమునకు /Development, Lease, సంప్ర: 9110563631, 9490404564 [H-776396]

FLAT FOR SALE

■ 2BHK Flats 841 Sft. 27 Lakhs, 955 Sft. 30 Lakhs, 1100 Sft. 35 Lakhs, 100% Bank Loan Near ORR @ Indresham Call: 8341276103 [H-793601]

■ 2BHK, 3 Floors 1162 Sft. Car Parking Incl. Saidatta Residency Saleem Nagar, Malakpet, Near Metro & Bus Station Call: 9849506599. [H-786800]

■ 3BHK East Facing Flat Sale with Balcony & 3 Side Road and Ventilation 100% Ready to Occupy with all Amenities, Intercom, GYM, Kids Play Area, Car Parking. Nr. Golden Temple, Manikonda, Hyd. Ph: 6301361026, 9700009910. [HA-1607]

■ Sainathpuram, Opp: Dmart, Deendayal Nagar Colony, 2 BHK flat, 1100 Sft, 2nd floor, 100% Vastu, 26 lakh Genuine Buyers Only. Ph: 9989133427 [H-787378]

■ 2BHK Flat for Sale 3rd Floor 1175 Sft. W/F Mithila Nagar, Pragathi Nagar, Hyderabad. Cell: 7036037660 [H-787434]

■ KPHB Near Temple Bus Stop beside Bhuvana Vijayam Ground, MIG-739, 3BHK, 1500 Sft. E/F, 2 Flr, JSK Towers, All Amenities. Ph:9908983787, 8686247950. [H-787371]

■ Alwal Rukmini Enclave Gated Community 5 Independent Floors Each Floor 1 Flat 2705 Sft. @ 5500 Per Sft. Near by Kompally. Ph: 9949077488. [H-786779]

■ Manikonda-Panchavati Colony Road No. 10, 0.5Km to Darga Road, 3BHK Flat, E/F, 1st Floor, 1650 Sft. HMDA Approved Ready to Move. 100% Vastu, 24 Hrs. Water. Ph: 9848456899, 9848964499. [HA-915]

■ Near ECIL Cross Road 2, 3BHK Flats for Resale: Gated Community Club House, Swimmingpool. No GST: Brand New Call: 9502277099. [H-793315]

■ 1900 Sft, 3BHK, E/F, W/F, Luxury, Flats for Sale, Ready to Occupy, Near A.S. Rao Nagar, ECIL Contact. 9866053685, 9949437555, 9392400065. [HA-89860]

■ Jeedimetla TSIIC Colony, Shapur Elite County, 2 & 3 BHK, 1000sft.-1550Sft. GYM, Function Hall, Play Area, Ready to Occupy. Ph: 8790738313, 8008813256 [H-792792]

HOUSE FOR SALE

■ Kamalapuri Colony Phase-2, 300Sq. Yds. Independent House G+2 1400 Sft. Each Floor Genuine buyers only Contact: 9701328462. [HA-8970]

■ 48.5 L (Fix) 30Yrs Old, 95 Sq.yd. Registered, G+1 wall slab, 2 side Rd., Beside Hanuman Temple, DRDL, only net Cash. 9490110284 [H-10051]

■ HB Colony Moula-Ali, Tirumal Nagar New House G+2, West Face 7 BHK 5800 Sft. 232Sq.yds 3.3Cr (Negotiable) Contact: 9347990844 [H-793358]

■ Munaganoor Hayathnagar 404 Sq. Yds, P.No. 63 & 64 Sy.No. 64, Indp. House E/F & P.No. 68, 196 Sq.yds. S/F Plot For Sale 100% Vastu. Ph: 9010219658, 9059071317 [H-787491]

■ A.S.Rao Nagar, Sai Nath Puram, Indp. Duplex G+1 House 111 Sq.yds. 1800 Sft. 2 BHK, Bore & Manjeera Water, Car Parking. Ph: 8897999908, 7901430444. [H-793502]

■ Chappal Bazar, Kutbiguda, 600Sq. Yds. Old House for Sale Nr. Sultan Bazar Road. Ph: 6303963789, 7997989398. [H-787369]

■ Chandanagar RTC Colony, 4BHK 2400 Sft. G+2 Duplex House E/F Ready to Occupy 3Km to Miyapur, BHEL. Ph: 7993829777. [H-787370]

■ ALWAL-Independent house for Sale 138.8sq.yds(G+1), West Face, 30-Feet Road, 3-Years Old, Road No-6, Near hitention Road. 1.35 Cr. 9492059710 [G-5942]

■ 2BHK Flats & INDP Houses with Furniture HMDA, Near Hayathnagar, Gated Community, Loans, B. Bheem Reddy, Ph: 8885060741, 9700974808. [HA-10077]

LAND FOR SALE

■ 200చ॥ గజాల ఈస్ట్ ఫేసింగ్ ప్లాటు అమ్మబడును, మహేశ్వరం మండల హెడ్ క్వార్టర్ కు ఆనుకొని ఉన్నది. గజం : 7999/-. ఫోన్ : 9966521191. [H-792822]

■ విశాఖలో పరవాడ దీపాంజలినగర్ ఎదురుగా VUDA వెంచర్స్ ఆనుకొని 17 ఎకరాలు భూమి అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 96761 96983 [V-1761]

LEASE / RENT

■ కమర్షియల్ స్పేస్ లీజ్/రెంట్‌కు కలదు. 1st & 3rd Floor, 2424 Sft. B.N. Reddy Enclave, లింగోజిగూడలో బ్యాంక్స్, సూపర్‌మార్కెట్స్, లాబ్స్, ఆఫీస్‌లకు అనుకూలం. ఫోన్: 6304967519, 9980099886. [H-792965]

■ Commercial Space For Lease/Rent 2200 Sft. and 1600 Sft. With Lift Standby Power & Car Parking @ Paradise Circle. Sec'bad. 9000077499, 9849941189 [H-792593]

PLOT FOR SALE

■ ఇబ్రహీంపట్నం మెయిన్ రోడ్, రిజిస్ట్రేషన్ ఆఫీస్ దగ్గర, పోలీస్‌స్టేషన్ ఎదురుగా, MM Function Hall 2000Sq. Yds. Commercial Trible Road Plot Sale. ఫోన్ : 9000054786. [HA-1608]

■ షాద్‌నగర్ మున్సిపాలిటీ RRR లోపల DTCP, RERA ప్లాట్లు, 9,999/- గజం 30 నెలల EMI కలదు స్పాట్ రిజిస్ట్రేషన్ పై డిస్కౌంట్ కలదు. ఫోన్: 7842408719 [HA-9947]

■ విశాఖలో పరవాడ ఉడా అప్రూవ్డ్ లే అవుట్‌లో 40ft BT రోడ్లు, డ్రైనేజ్, పార్క్ & విద్యుత్ సౌకర్యాలతో 267, 200, 167 చ॥గ॥ ప్లాట్లు రిజిస్ట్రేషన్‌తో చ॥గ॥ రూ.6300/-లకే అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 96761 96983 [V-1760]

■ 400 చదరపు గజాల కార్నర్ ప్లాట్, రెండు వైపులా రోడ్లు, హనుమాన్, శివాలయం ప్రక్కన, ఈదులపల్లి (గ్రామ పంచాయతీ), కొత్తూరు. హైదరాబాద్ (Urgent Sale) సంప్ర: 9901622915 [H-792800]

■ వరంగల్ హైవే ఆలేరు - యాదగిరి గుట్ట DTCP ఫైనల్ అప్రూవ్డ్ లేఔట్‌లో గ॥ 7000/- రూ॥ 160, 200, 400 గ॥ ప్లాట్లు అన్నిడెవలప్ మెంట్స్‌తో స్పా॥ రి॥ హర్ష: Ph: 9441286029, 9618411387 [H-787472]

■ మల్లాపూర్ (నాచారంలోని) గ్రీన్‌హిల్స్ కాలనీలో 312 చ॥గ॥ (51X55) నార్త్ ఈస్ట్ కార్నర్ ప్లాట్ LRS Full Paid చ॥గ॥ 60,000 లకు అమ్మబడును. డైరెక్ట్ Owner ఫోన్ : 8897640784, 7993640784. [H-776393]

■ హైదరాబాద్ టు ముంబాయి హైవేలో వాక్సన్ యూనివర్సిటీ దగ్గరలో DTCP అప్రూవ్డ్ లేఅవుట్ వెంచర్ నందు రెసిడెన్షియల్ ప్లాట్లు అన్ని డెవలప్‌మెంట్స్ తో అవుట్ రేట్‌లో చ॥గ॥10,000కు అమ్మబడును. ఫోన్: 7032715283. [HA-947]

■ అతి తక్కువ ధరలో గేటెడ్ కమ్యూనిటీ Flats (Hyd- నారపల్లి) ఫామ్ ప్లాట్లు (ఆలేరు) స్విమ్మింగ్ పూల్, కాటేజ్, క్లబ్ హౌస్, పంక్షన్ హాల్, కాంపౌండ్ వాల్ తో కలవు. ఫోన్ : 9396910449. [HA-92016]

■ తూముకుంట, షామీర్‌పేట్, తుర్కపల్లి, HMDA, DTCP & GP లేఅవుట్ ప్లాట్స్ 150 నుండి 2000 చ॥గ॥ నియర్ కరీంనగర్ హైవే. HMDA 50వ. న్యూ లేఅవుట్ @ 30k, DTCP @ 10k, GP@5500/- to 12000/- ఫోన్ : 9505899055. [HA-919]

■ వరంగల్ హైవే యాదాద్రి-వంగపల్లి హైవే DTCP ఫైనల్ అప్రూవ్డ్ లేఔట్‌లో గ॥ 6999/-, రూ. 1,60,200, 400 గ॥ ప్లాట్లు అన్ని డెవలప్‌మెంట్స్‌తో, స్పా॥రి॥, 5 గ్రా॥ గోల్డ్ ఫ్రీ, ఫోన్: 8885505308 [HA-2414]

■ హైదరాబాద్ @ రామోజీఫిల్మ్‌సిటీ దగ్గర కొత్తగూడెం ఫ్రూట్ మార్కెట్ & HMDA లాజిస్టిక్ హబ్ పక్కనే ఉన్న మాన్యూ HMDA వెంచర్‌లో ఇల్లు కట్టుకునే ప్లాట్లు కలవు. ఫోన్ :9666645756. [HA-5582]

■ సాగర్ హైవే Nr. ఫార్మాసిటీ, యాచారం, ఇన్వెస్టర్ ప్రైస్ 4,999/- వీకెండ్ ఫాం ప్లాట్స్, గేటెడ్ కమ్యూనిటీ (12yrs మామిడి చెట్లు) గెస్ట్ హౌస్‌తో రెడీ టూ కన్‌స్ట్రక్షన్. Ph: 9121687916 [H-792578]

■ షాద్‌నగర్ @ రాజాపూర్ దగ్గర 0% ఇంట్రెస్ట్ తో 30 నెలల EMIతో అన్ని డెవలప్‌మెంట్స్‌తో 147 గజాల MUDA=(HMDA) లేఔట్లో ఓపెన్ PLOTS కలవు. ఫ్రీ సైట్ విజిట్‌కు సంప్ర.: 9949695027 [HA-950]

■ విజయవాడ హైవే @ రామోజీఫిల్మ్‌సిటీ, వరంగల్ హైవే @ వంగపల్లి నందు HMDA & DTCP అప్రూవల్ కలిగి ఇళ్ళ నిర్మాణం జరుగుతున్న వెంచర్‌లో డైరెక్ట్ కంపెనీ ప్లాట్లు కలవు. 9515438614 [G-3064]

■ సిద్దిపేట జిల్లా, కొమురవెల్లి టెంపుల్ దగ్గర లో కొత్త DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ఓపెన్ ప్లాట్స్ కలవు, క్లియర్ టైటిల్, LP No. 15/2022 DTCPO/SDPT. ఫోన్: 8886302029 [H-787375]

■ A.S. Rao Nagar Near Main Road 178 Sq. yds. W/F, 2 Plots 27'x6' 25 Ft Road, LRS Paid, 95k Per Sq.yd. (Negotiable) Contact: 9866629545, [H-793359]

■ 200 Sq.Yds Plot West Face 30x60, 33Ft. Road, Near Ameenpur to New Cocacola Road, Ph: 9704026511. [H-787379]

■ VRK Green Vally Mega Launching offer Hmda LP Aprvd for sq.yd 18000/- Offer 15,999/- per Sq.yd SPOT REG 15grms gold Near Masenpally Subanpur. Ph: 7780238388 [HA-28752]

■ Warangal Highway, Yadadri Temple & Sagar Highway, Open Plot TS & Independent House available. Ph: 9398495831, 6302551064 [HA-2405]

■ Jodimetla Pocharam 2nd Bit Warangal Highway 1500 sq.yds. Plot for sale @ Rs. 55000/- LRS Done, Suitable for Hospital, School, Apartments. Ph: 9391005628 [HA-89770]

■ Buy 605 Sq. Yrds @3.7Lac with Dates Farming, Resort Access & Long Lasting Rental Income of Rs. 1,67,000/- P.A., for details Call : 8309458513. [HA-13186]

■ MANIKONDA PANCHAVATI COLONY, 400 Sq.Yds, West Facing, Plot for Sale, LRS fully paid. Contact no. 9246546336. [HA-4206]

■ East Anandbagh, Safilguda, South Facing 346 Sq. Yds. Malkajgiri, Deendayal Nagar, South Facing 300 Sq. Yds. Contact: 8008596333. [H-787374]

■ Attapur - Rajendra Nagar (Buduel) 705Sq.yds West 40ft Road Contact: 8125615976 [H-787373]

Services

FOR SALE

■ రన్నింగ్ కండిషన్ లో ఉన్న హోటల్ సామానుతో సహా గుడ్ విల్ కు అమ్మబడును. నాగారం మెయిన్ రోడ్. ఫోన్ : 9246480102. [H-787372]

BUSINESS SERVICE

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739 [H-792810]

BUSINESS OFFER

■ బ్రాయిలర్ కోళ్ల & నాటు కోళ్ల పెంపకం మరియు వాటి ఉత్పత్తి (Production) మెషినరీ విభాగంలో 1 లక్ష నుండి ఆపైన పెట్టుబడులు కావలెను. ఫోన్ : 9441015276. [HA-13818]

■ 5 సంవత్సరాల నుండి నడుస్తున్నటువంటి విజయవంతమైన ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్ ద్వారా రోజువారి మంచి ఆదాయాన్ని సంపాదించే అవకాశం. No. MLM, No Joinings Ph: 8099111616. [WB-51696]

■ ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ కలిగిన వారు Agents గా కావలెను. ఫోన్ : 9034974058 [H-792913]

■ స్త్రీ/పు. మంచివారు పార్ట్‌నర్స్ కావలెను, మ్యారేజ్ బ్యూరో, ఆపోలో ఫిష్, బోన్‌లెస్ & ప్రాన్స్ (రొయ్యలు), కర్రీ పాయింట్ స్టాల్‌కి కావలెను. పెట్టుబడి 5 లక్షలు, ఆదాయం నెలకు 2-3 లక్షలు ఫోన్: 9505530124, వాట్సప్: 8187053655 [HA-13197]

■ మీ బంగారం మణప్పురం, ముత్తూట్ మరియు ఏ ఇతర ఫైనాన్స్ లో ఉన్నా మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. ఫోన్ : 9494995999 [H-787432]

■ ఒక సరైయిన రోజువారి ఆదాయ అవకాశం. కేవలం అతి తక్కువ పెట్టుబడితో ఒక మంచి ప్రయత్నం ఇప్పుడే ప్రారంభించండి. Dont Miss. సంప్ర॥ 7793987988 [G-776082]

■ LARGE SCALE FDI FUNDS Hits from 8CR & Above @ 4% P.A Against Property, Industries, Business, Shares, Mega Projects, Real Estates, Educational Groups Ph: 9733522923 [HA-28617]

■ Home / Mortgage Loans Plan Deviations Residence/ Commercial, CC & OD Facility DSA SBI & TATA Fin. Call: 9052123435. [H-786799]

■ We arrange all types of Loans. Private Finance, Third Party Collateral, Chits & Sureties with / without Income Basis. Ph: 6300084535. [H-787484]

■ Are you 18+ or 60+? Opportunity for all. Part/Full Time Earning, Opportunity? Free Training on Zoom (Online) & off-line too. Call: 9246881235. [HA-878]

INSURANCE

■ కోటి రూ॥లు మొత్తం మెచ్యూరిటీ కొరకు, కోటి రూ॥ల తక్షణమే ఇన్సూరెన్స్ కొరకు ప్రతిరోజు 300/- రూ॥లు చొప్పున పొదుపు చేయండి. పెన్షన్స్, పిల్లల మనీబ్యాక్ LIC పాలసీల కొరకు, కరోనా రక్షక్ హెల్త్ పాలసీ కొరకు, శ్రీరామ్ చిట్స్ & డిపాజిట్ కొరకు సంప్ర: 9246351657. WWW.LICSAMRAT.COM [HA-10083]

PERSONAL CARE

CHANGE OF NAME

■ I, Animol Zacharia D/o. Scaria, R/o. Flat no. 303, Nandapushpalatha Apts, Ram Nagar, Hyderabad-20, Changed my name as Ani Priyadarshan for all purposes. [H-796702]

OLD AGE HOME

■ మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులలో ఉన్నా వారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి. ECIL, Hyd సంప్ర: 9949520296/7981467036/9346129997. [H-793504]

■ లేపాక్షి హెల్త్‌కేర్ 24/7 గం॥లు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు కేర్‌టేకర్స్/నర్సులను మీ ఇంటికే పంపబడును. తెలంగాణ. Ph: 9640400073 [HA-940]

■ Dr. BR Home Care Services, 24/7, చిన్న పిల్లలను, వృద్ధులను, బెడ్‌పై వున్న పేషెంట్స్‌ను చూసుకొనుటకు మగ/ఆడ Exp. కేర్ టేకర్స్‌ను పంపబడును. 9704415166. [T-807]

TOURS & TRAVELS

■ సాయి టూర్స్ గుజరాత్ సోమనాథ్ ఉజ్జయిని MAR-6 Apr.5, రామేశ్వరం, కన్యాకుమారి Mar-26 కర్ణాటక, ఉడిపి గోకర్ణ, Apr-14 మహారాష్ట్ర టూర్ 6 May. 9848664831 [H-793272]

■ గంగాపుష్కరాలు-కాశీయాత్ర 24-4-23 రో-8, @12000/- A/C బస్సు, భో.వ. కర్ణాటక 24-2-23 హంపి, మైసూరు రో-8, భో.వ. బస్సు ముక్తినాథ్ 17-5 -23 భాగ్యలక్ష్మిటూర్స్. ఫోన్: 9397617094. [HA-92046]

■ 15/5, 16/5, బద్రీ, కేదార్, గంగోత్రి, యమునోత్రి, 14/6 అమర్‌నాథ్, వైష్ణవి. 22/3, 22/4, శ్రీలంక, శాంకరీదేవి ప్రతీ 10 టికెట్ల బుకింగ్‌పై గోల్డ్ కాయిన్ ఫ్రీ. సంప్ర॥ 8121682275/9849747093 [H-792649]

■ 1/3/23న రామేశ్వరం, కన్యాకుమారి 22 యా॥, 30రో॥ 29/5 కాశీలో 9 ని॥ మేలో కాశి, నేపాల్, ముక్తినాథ్ 29/3న 8జ్యోతిర్లింగాలు 4 ద్వారకలు, 18రో॥ 35 యా॥. సంప్ర: భాస్కర రావు 9848486847. [H-793503]

Wanted

■ డోర్ టు డోర్ సేల్స్ చేయుటకు SSC ఆపైన చదివిన వయస్సు: 18-35 సం॥లోపు గల స్త్రీ పురుషులు కావలెను. కమీషన్: 600 -3000/- వరకు. సంప్ర: 7075134577. [HA-5601]

■ అమీర్‌పేట్, బేగంపేట్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12గం. డ్యూటీ, జీ: 12500 & చర్లపల్లి 12గం. జీ: 12 వేలు. సంప్ర: 7032086797, 9949830907 [H-793318]

■ భార్యాభర్తలు ఇంట్లో పనిచేయడానికి కావలెను, ఓల్డ్ బోయిన్‌పల్లి రూమ్+జీతం. బాలానగర్ X రోడ్, స్టీల్ షాపులలో పని చేయుటకు లేబర్ కావలెను. 9440414786. [HA-92059]

■ 24 గంటలు ఇంట్లో ఉంటూ ఇంటిపని లేదా బేబీ కేర్ చేయుటకు మహిళలు కావలెను మరియు కారు డ్రైవర్ (భార్యాభర్తలు) భార్య ఇంటి, వంట పనికి, భర్త డ్రైవింగ్ కి కావలెను. ఫోన్ : 9059500749 [H-792592]

■ టిఫిన్ సెంటర్ లో పనిచేయుటకు స్టాల్ బాయ్స్, కూరగాయల కటింగ్ మాస్టర్, క్యాషియర్, టీ మాస్టర్ కావలెను. మంచి జీతం + భోజన వసతి కలదు. ఫోన్:9666934949, 7330608776 [H-793558]

■ రామకృష్ణారెడ్డి స్వీట్ (వినయ్ నగర్ కాలనీ సైదాబాద్) లో చాట్ సెక్షన్ లో సేల్స్ గర్ల్స్ కావలెను. 12,000/- సాలరీ, 9 గంటలు డ్యూటీ. ఫోన్ : 9989648379. [H-787493]

■ ప్రముఖ Infra కంపెనీకి HMDA DTCP, RERA అప్రూవ్డ్ ప్లాట్స్ మార్కెటింగ్‌కు ఇన్సూరెన్స్, చిట్స్, రిటైర్డ్ VRS టీచర్స్ అనుభవం కలిగిన టీమ్‌లీడర్స్ కావలెను. కమీషన్+సపోర్ట్. ఫోన్: 8978657319 [HA-2949]

■ విశ్వ టెంట్ హౌస్‌లో పనిచేయుటకు డ్రైవర్స్ కమ్ వర్కర్స్ కావలెను. భోజనం + ఉచిత గృహ వసతి+ మంచి జీతం. చక్రీపురం, కుషాయిగూడ. ECIL సం.ప్ర. 8074013200, 8686537692 [H-793361]

■ జూబ్లీహిల్స్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 8గం॥ 26 రోజులు, 15000/-, హౌస్ కీపింగ్ 8 గం॥ 15670/-, ITI ఎలక్ట్రీషియన్స్ 8గం॥ 17500/- ఫైర్ సేఫ్టీ ఇంఛార్జ్ 8గం॥ 20,000/- సంప్ర.: 9951082491, 9848812200 [H-792824]

■ విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, డోస్ట్ డ్రైవరు-3, హెల్పర్లు-5, జీతం: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90300 44646. [B-1226251]

■ CM హోమ్‌కేర్ సర్వీస్: బేబీకేర్, ఇంటి, వంట, పేషెంట్స్ చూసుకోవడానికి కేర్ టేకర్స్, ఇంటికి పంపబడును. 20-50y స్త్రీ/పు, 24/7 మా వద్దనే ఉండి లాంగ్ టైమ్ డైపర్ వర్కర్స్ కావలెను. జీ: 16-20K. 6309807798, 9121099519 [H-792819]

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్ లో పనిచేయుటకు లేడీ వార్డెన్స్, లేడీ సూపర్‌వైజర్స్, నర్సులు, ఆయాలు, భార్యాభర్తలు కావలెను. ఫోన్ : 9391036931, 9246585901. [HA-10072]

■ బిజినెస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ ప్రముఖ రియల్‌ఎస్టేట్ గేటెడ్ కమ్యూనిటీ వెంచర్స్‌కి మార్కెటింగ్ చేయుటకు పార్ట్/ఫుల్ టైం, స్త్రీ/పురుషులు ప్రభుత్వ/ప్రైవేట్ ఉద్యోగులకు ప్రతినెల అధిక ఆదాయం : 9866392305, 6302682146. [H-793267]

■ మాదాపూర్, ప్రముఖ INFRA కంపెనీలో పనిచేయుటకు Accountant, Reception (F), టీమ్ లీడర్స్ HR (F), ఫ్రీ లాన్సర్స్ కావలెను. జీతం+కమీషన్+సపోర్ట్ కలవు. ఫోన్: 8309489928. [HA-2943]

■ నాన్ వెజ్ మాస్టర్స్ మరియు అసిస్టెంట్లు కావలెను. హోటల్ యూత్‌మిల్, MIG బస్ స్టాప్, రమ్య గ్రౌండ్ రోడ్, KPHB కాలనీ, HYD ఫోన్ :9247478121. [H-792733]

■ అర్జెంటుగా డ్రైవర్స్ కావలెను సర్వే చేయుటకు మరియు టెలికాలర్స్ కావలెను. డైలీ 500/-. సికింద్రాబాద్ ప్రాంతాల వారికి ప్రాధాన్యత. ఫోన్: 9398726019, [HA-10040]

■ 24 గం. "ఇంట్లోనే ఉంటూ ఇంటి, వంట, బేబీ కేర్, పేషెంట్ కేర్, సపోర్టింగ్ చేయుటకు అర్జెంటుగా 18-45 సం॥ స్త్రీలు కావలెను. ఆకర్షణీయ జీతం: 16-18వేలు ఫ్రీ భోజనం+రూం, Ph: 9398165519 [H-787427]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376 [H-792806]

■ 20 సం॥లోపు, యువకులు హెల్పర్లు, (హౌస్ కీపింగ్, ఎలక్ట్రికల్, కార్పెంటరీ) గా కావలెను (SSC: 9000/-PM) దిల్‌సుక్ నగర్, Hyd ఫోన్ : 9000779933 [HA-2656K]

■ ఆడ వంట మనిషి కావలెను / ఒక కుటుంబానికి వంట చేయటానికి వెజ్ అండ్ నాన్ వెజ్ వండుటకు/నల్లకుంట హైదరాబాద్ నందు కావలెను. ఫోన్ : 7013922389. [H-792589]

■ స్కూలోనే ఉంటూ స్కూల్లో పని చేయుటకై భార్య (ఆయా), భర్త (వాచ్‌మన్) కావలెను, రూమ్ ఇవ్వబడును. S.R నగర్, ఫోన్: 9985187777. [H-793317]

■ అమీర్‌పేట్, మైత్రివనం దగ్గర ప్రముఖ రియల్ ఎస్టేట్ కం॥లో పనిచే॥ (F) టెలికాలర్స్, (M/F) మార్కెటింగ్ ఎగ్జి॥ జీతం+ఇన్సెంటివ్ VRS, LIC, Chits, Rtd Emp. హౌస్‌వైఫ్స్ సంప్ర: 7842161232 [H-793310]

■ జీడి మెట్ల మెస్‌లో పనిచేయుటకు వంట మాస్టర్ & సప్లయర్స్ కావలెను. సంప్రదించండి 9848454499, 8367679977 [H-796701]

■ డైరెక్ట్ జాబ్: షాబాద్, షాద్‌నగర్, బూర్గుల కంపెనీలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, సూపర్‌వైజర్స్, హెల్పర్స్ కావలెను. రూం ఫ్రీ, జీ: 13-18 వేలు, ఫోన్: 7207205071, 9959239357 [HA-10079]

■ జీవితాంతం ఎక్కువ సంపాదన ఏ పెట్టుబడి లేకుండా కావాలంటే LIC ఏజెంట్‌గా చేరండి. 10th పాస్ అయి ఆడ/మగ పార్ట్/ఫుల్ టైం పనిచేయుటకు సంప్ర: 9246351657 [HA-10084]

■ ఆడపనిమనిషి కావలెను ఒక కుటుంబానికి ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నల్లకుంట హైదరాబాద్ నందు పని చేయుటకు కావలెను. ఫోన్ : 7013922389. [H-792590]

■ అనుభవం గల హెవీ/లైట్ డ్రైవర్లు, గ్రాఫిక్, డిజైనర్, అకౌంటెంట్, హా॥కీ॥ బాయ్స్, లోడింగ్/అన్‌లోడింగ్ బాయ్స్ కావలెను. బ్యాచిలర్స్‌కు ఉచిత వసతి లక్డికాపూల్. Ph: 9100222333, 8885992363 [H-793554]

■ Part Time Job ఇంటి వద్దనే వుంటు లేడీస్ మొబైల్ ఫోన్ ద్వారా నెలకు 2,000 to 6,000 వరకు సంపాదన No. Fee, No. Target Call: 9949712349, 9395305921. [HA-10070]

■ Need News యాంకర్స్ & కంప్యూటర్ ఆపరేటర్స్, Prathibha News ఛానల్‌లో ఫిమేల్ యాంకర్స్ ఇద్దరు కావలెను. Age: 19-35yrs, Sal: 10k upto 20k Locations, Hayathnagar. Ph: 9550129486 [H-792967]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-779878]

■ తెలంగాణ వార్తలు TV ఛానెల్ లో 1-2సం॥ల అనుభవం గల టెలికాలర్స్ (F) కావలెను, జీ: 15వేలు, Q: ఇంటర్, సన్ సిటీ Hyd. ఫోన్: 9494980424, 9391431692 [H-793556]

■ ప్రముఖ కం॥కి రిటైర్డ్ ఎంప్లాయీస్, హౌస్ వైఫ్, బిజినెస్ పర్సన్స్ కావలెను నెలకి ఇన్ కమ్ 30k-50k, Q: 10th- ఇంటర్ (వర్క్ ఫ్రం హోం జాబ్స్ కలవు) సంప్ర: 9949960103, 9849647373 [H-793360]

క్లుప్తంగా

బీజేపీ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్‌గా భార్గవరామ్



బంజారాహిల్స్: బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్‌గా నీలం భార్గవరామ్ నియమితులయ్యారు. బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు ఎస్.గౌతంరావు శనివారం ఈ మేరకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భార్గవ రామ్ మాట్లాడుతూ, బీజేపీ సిద్ధాంతాలకు అనుగుణంగా పని చేస్తానని, అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొని పార్టీ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. తనకు బాధ్యతాయుతమైన పదవిని ఇచ్చిన గౌతంరావుకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లో పార్టీ కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొనడమే కాకుండా అవసరమైన న్యాయ సలహాలు ఇవ్వడమే కాకుండా పార్టీ కార్యకర్తల కోసం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానన్నారు.

రక్తదానానికి అందరూ ముందుకు రావాలి

రహమత్‌నగర్: శ్రీరాంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం శనివారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాలకు చెందిన యువకులు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు. శిబిరాన్ని సందర్శించిన కార్పొరేటర్ సీఎన్ రెడ్డి వైద్య బృందాన్ని, రక్తదానం చేసిన యువకులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రక్తదానం మనిషి ప్రాణాన్ని నిలబెడుతుందని, అపోహలు వీడి అందరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు. డాక్టర్ రమారాణి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తాగి బండి నడిపిన 22 మందికి జరిమానా

బంజారాహిల్స్: జూబ్లీహిల్స్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వేర్వేరు ప్రాంతాల్లో నిర్వహించిన డ్రంకన్ డ్రైవ్‌లో మోతాదుకు మించి మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ 22 మందిని పోలీసులు శనివారం నాంపల్లిలోని నాల్గవ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. న్యాయమూర్తి ఒక్కొక్కరికి రూ 2100 చొప్పున జరిమానా విధించారు. అందరి నుంచి కలిపి మొత్తం రూ.46,200 జరిమానా వసూలైంది.

కేన్సర్‌ను జయిద్దాం

నిమ్స్ ఇన్‌చార్జ్ డైరెక్టర్ డాక్టర్ నగరి బీరప్ప



ర్యాలీ నిర్వహిస్తున్న నిమ్స్ వైద్యులు

లక్డీకాపూల్ : కేన్సర్‌కు తొలి దశలోనే చికిత్స తీసుకుంటే ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చని, ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని కేన్సర్‌ను జయిద్దామని నిమ్స్ ఇన్‌చార్జ్ డైరెక్టర్ డాక్టర్ నగరి బీరప్ప స్పష్టం చేశారు.నిమ్స్‌లో శనివారం ప్రపంచ కేన్సర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లోజ్ ది కేర్ గ్యాప్ నినాదంతో నిర్వహించిన ర్యాలీలో డాక్టర్ బీరప్ప పాల్గొన్నారు. అనంతరం నిమ్స్ లెర్నింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. కేన్సర్ అనేది శరీరంలోని ఓ అవయవానికి కణజాలంలో మొదలయ్యే వ్యాధి అని చెప్పారు. ఈ వ్యాధిని జయించాలంటే కావాల్సింది మెరుగైన వైద్యమే కాకుండా మనోధైర్యం అత్యంత ముఖ్యమన్నారు. ఈ వ్యాధి నివారణ కోసం ప్రభుత్వం ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్‌ల ద్వారా పేద, మధ్య తరగతి ప్రజలకు ఉచిత వైద్య సదుపాయాన్ని అందిస్తోందన్నారు. మెడికల్ అంకాలజీ విభాగాధిపతి డాక్టర్ గుండేటి సదాశివుడు మాట్లాడుతూ, గతంతో పోలిస్తే అందుబాటులో ఉన్న ఆధునిక టెక్నాలజీ సాయంతో కేన్సర్‌ను మొదటి దశలోనే గుర్తించి బయటపడే మార్గాలున్నాయన్నారు. కార్యక్రమంలో నిమ్స్ మెడికల్ సూపరింటెండ్ ప్రొఫెసర్ నిమ్మ సత్యనారాయణ, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కేవీ కృష్ణారెడ్డి, సర్జికల్ అంకాలజీ విభాగాధిపతి డాక్టర్ రాజశేఖర్, రేడియేషన్ అంకాలజీ విభాగాధిపతి డాక్టర్ మోనిక, పెథాలజీ విభాగాధిపతి డాక్టర్ శాంతవీర్, డాక్టర్ చెన్నమనేని రచన, నిమ్స్, ప్రభుత్వ అనుసంధానకర్త డాక్టర్ మార్తా రమేష్ పాల్గొన్నారు.

కేన్సర్ రహిత రాష్ట్రమే ధ్యేయం

హిమాయత్‌నగర్: తెలంగాణను కేన్సర్ ఫ్రీ రాష్ట్రంగా చేసేందుకు ప్రతి ఒక్క వైద్యుడు, వైద్య సిబ్బంది పని చేయాలని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, ఎన్‌హెచ్‌ఎం అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ పుష్ప పిలుపునిచ్చారు. ప్రపంచ కేన్సర్ దినోత్సవం సందర్భంగా కింగ్‌కోఠిలోని కింగ్‌కోఠి జిల్లా ఆసుపత్రిలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేన్సర్‌కు సంబంధించిన అవగాహన పోస్టర్లను ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ జ్యోతి, ఆర్ఎంఓ డాక్టర్ సాధన, గైనిక్ సివిల్‌సర్జన్ స్పెషలిస్ట్ డాక్టర్ జ్యోతిర్మయితో కలిసి ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ పుష్ప మాట్లాడుతూ, ప్రతి రోజూ ఆసుపత్రికి వస్తున్న 30 ఏళ్ల పైబడిన వారికి తప్పకుండా స్క్రీనింగ్ చేయాలన్నారు. కేన్సర్‌ను మొదటి దశలో గుర్తించేందుకు వైద్యులు, సిబ్బంది సహకారం ఎంతో అవసరమన్నారు. డాక్టర్ వెంకటేశ్వర్లు, ఎన్‌సీఎం స్టేట్ కో-ఆర్డినేటర్ జగన్నాథరెడ్డి పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వైద్యబృందం

కేన్సర్ కారక ఉత్పత్తులను నిషేధించాలి

ఖైరతాబాద్: ప్రపంచ కేన్సర్ దినోత్సవం సందర్భంగా లక్డీకాపూల్‌లోని ఐఐఎంసీ కళాశాల ఎన్‌సీసీ యూనిట్, ఎకో క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఎంఎన్‌జే కేన్సర్ ఆసుపత్రిలో 200 మంది రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కూర రఘువీర్ మాట్లాడుతూ, కేన్సర్ పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, పొగాకు, పొగాకు ఉత్పత్తులు, కేన్సర్ కారక ఉత్పత్తులపై అందరికీ అవగాహన కల్పిస్తే కేన్సర్ సోకకుండా ఎంతో మందిని కాపాడవచ్చన్నారు. ప్రభుత్వం కేన్సర్ కారక ఉత్పత్తులను నిషేధించాలన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్లు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో అన్ని రంగాలకు ప్రాధాన్యం



ఖైరతాబాద్‌లో సీవరేజ్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దానం, కార్పొరేటర్ విజయారెడ్డి

ఖైరతాబాద్: ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అన్ని రంగాలకు బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇస్తున్నారని, ఈ నెల 6న ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టబోతుందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తెలిపారు. శనివారం ఖైరతాబాద్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు. చింతలబస్తీలో రూ.4.50 లక్షలతో నిర్మించనున్న మంచినీరు, డ్రైనేజీ పైప్‌లైన్ పనులను ప్రారంభించారు. పంజగుట్ట పోలీస్‌స్టేషన్ వెనుక వైపు వై టుకే కేఫ్ వద్ద 200 ఎంఎం డయా 180 మీటర్ల పొడవు సీవరేజ్ పైప్, ఖైరతాబాద్ డివిజన్ జీహెచ్ఎంసీ వార్డు కార్యాలయం గ్రౌండ్ వద్ద 11.50 లక్షల వ్యయంతో నూతన సీవరేజ్ పైప్‌లైన్ పనులను ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ విజయారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చింతలబస్తీ, తుమ్మలబస్తీ, బీస్తీవాడ ప్రాంతాల్లో వాటర్‌వర్క్స్ సమస్యలపై స్థానికులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మోహన్‌రెడ్డి, జలమండలి మేనేజర్ హరీ శంకర్, డీజీఎం శ్రీనివాస్, మేనేజర్లు, స్వామి, శివ, తదితరులు పాల్గొన్నారు.

నీటి కనెక్షన్లు లేకపోవడం బాధాకరం



అంబేడ్కర్‌నగర్ వాసులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నేత విజయారెడ్డి

ఫిలింనగర్: జూబ్లీహిల్స్ అంబేడ్కర్‌నగర్ బస్తీలో 15 ఏళ్ల క్రితం నిర్మించిన జేఎన్ఎన్‌యూఆర్ ఇళ్లలో ఉంటున్న వారికి ఇంత వరకు తాగునీటి కనెక్షన్ ఇవ్వకపోవడం బాధాకరమని ఖైరతాబాద్ నేత పి. విజయారెడ్డి అన్నారు. శనివారం ఆమె అంబేడ్కర్‌నగర్ బస్తీలోని జేఎన్ఎన్‌యూఆర్ ఇళ్లను పరిశీలించి స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్మించిన 64 నివాసాలకు ఇప్పటి వరకు సరైన పత్రాలు ఇవ్వలేదని, కరెంటు మీటర్లు కూడా తమ పేరు మీదకు మార్చుకునే అవకాశం లేకుండా చేశారని ఆరోపించారు. మంచినీటి కనెక్షన్లు ఇవ్వాలని తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బస్తీ వ్యవస్థాపక అధ్యక్షుడు వెంకన్న, కొమ్ము శేఖర్, మహేష్, రాజు, నవీన్, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

బూత్ కమిటీ నియామకాలపై బీఆర్ఎస్ నేతల కసరత్తు

రహమత్‌నగర్: బోరబండ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి పార్టీ శ్రేణులు శ్రమిస్తున్నాయి. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆదేశాల మేరకు అన్ని వర్గాలను కలుపుకుని బూత్ కమిటీ ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా బస్తీల్లో పర్యటిస్తూ కమిటీ సభ్యులను నియామకం చేస్తున్నారు. డివిజన్‌లో 40 బూత్ కమిటీల్లో కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నారు. పార్టీ కోసం శ్రమించే నాయకుల వివరాలను సేకరిస్తూ కమిటీలను నియమిస్తున్నారు. దానికి తోడు పార్టీ అనుబంధ సంఘాలను బలోపేతం చేసే దిశగా నాయకులు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే పార్టీ కోఆర్డినేటర్ విజయసింహ, సీనియర్ నాయకుడు విజయ్‌కుమార్, సైట్-3 అధ్యక్షుడు గౌస్ తదితరులు శనివారం బూత్ కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. రేపు జరిగే బూత్ కమిటీ సమావేశంలో కమిటీ వివరాలను అందజేస్తామన్నారు.

అన్ని దానాల్లో అన్నదానం గొప్పది

లిబర్టీ: ఆకలితో అల్లాడుతున్న పేదలకు అన్నదానం చేసి అండగా నిలవాల్సిన అవసరం ఉందని బీసీ దళ్ జాతీయ అధ్యక్షుడు డి.కుమారస్వామి పలు సంస్థలకు, సమాజంలోని పౌరులకు విజ్ఞప్తి చేశారు. ఆప్తుల అనురాగాన్ని నోచుకోలేని దీనస్థితిలో ఉన్న వారికి అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, అన్ని దానాల్లో అన్నదానం ఎంతో గొప్పదన్నారు. సమాజంలోని అనేక వర్గాలు పేదరికంలో తల్లడిల్లుతూ ఆకలి కేకలతో అలమటిస్తున్నారని అన్నారు. రక్తదానం ఎంత ముఖ్యమో.. అన్నదానం కూడా అంతే ముఖ్యమన్నారు. ఫౌండేషన్ అధినేత శంకర్‌గౌడ్ చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. ఆకలితో అలమటిస్తున్న పేదలకు, అనాథలకు రోగులకు. వికలాంగులకు అన్నదానం చేస్తే జీవితం ధన్యమవుతుందన్నారు.

ఆకట్టుకుంటున్న వస్త్రప్రదర్శన



వస్త్రాలను ఆసక్తిగా తిలకిస్తున్న మహిళలు

శ్రీనగర్‌కాలనీ: శ్రీనగర్‌కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో హ్యాండ్లూమ్ ఇండియా-2023 పేరిట ఏర్పాటు చేసిన వస్త్రప్రద్శన మహిళలను అమితంగా ఆకట్టుకుంటోంది. దేశంలోని ప్రముఖ నగరాలకు చెందిన చేనేత కళాకారులు వారి ఉత్పత్తులైన సిల్క్, కాటన్, డిజైనరీ ఆభరణాలు, పలు ఫ్యాన్సీ వస్తువులను సుమారు 70 స్టాల్స్‌లో అందుబాటులో ఉంచారు. చేనేత కళాకారుల ఉత్పత్తులు నేరుగా వినియోగదారులకు చేరాలనే సదుద్దేశంతో ఈ వస్త్ర ప్రదర్శనను ఏర్పాటు చేశామని నిర్వాహకుడు జయేష్ గుప్తా తెలిపారు. ఈనెల 7 వరకూ ఈ చేనేత వస్త్రప్రదర్శన కొనసాగుతుంది.

థీమాటిక్ ప్రదర్శన ప్రారంభం



నందగిరిహిల్స్‌లోని లేపాక్షి ఎంపోరియంలో హస్తకళల ప్రదర్శన

బంజారాహిల్స్: జూబ్లీహిల్స్ నందగిరిహిల్స్‌లోని ఏపీ లేపాక్షి హస్తకళల ఎంపోరియంలో కేంద్ర ప్రభుత్వ జౌళి మంత్రిత్వశాఖకు చెందిన హస్తకళా అభివృద్ధి సంస్థ (డీసీహెచ్) సౌజన్యంతో ఏర్పాటు చేసిన థీమాటిక్ ప్రదర్శనను డీసీహెచ్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్ఎం అలీ శనివారం ప్రారంభించారు. రాష్ట్ర, జాతీయ అవార్డులు పొందిన 20 మందికిపైగా హస్త కళాకారులు తాము తయారు చేసిన కళాకృతులను ఇక్కడ ప్రదర్శనలో పెట్టడంతో పాటు విక్రయిస్తున్నారు. హస్తకళల పరిరక్షణ, అభివృద్ధితో పాటు మార్కెటింగ్ సౌకర్యాలు పెంచి వాటి ఉన్నతికి, హస్త కళాకారుల జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు ఈ ప్రదర్శన ఏర్పాటు చేశామని ఎస్ఎం అలీ అన్నారు. కళంకారి ప్రింటింగ్, పెయింటింగ్‌లు, కొండపల్లి బొమ్మలు, ఏటికొప్పాక బొమ్మలు, లేస్ అల్లికలు, చెక్కతో తయారు చేసిన కళాకృతులు, టెర్రాకోట కేన్ వస్తువులు, మంగళగిరి డ్రెస్ మెటీరియల్స్, హైదరాబాద్ ముత్యాలు, లోహపు వస్తువులు, సిల్వర్ ఫిలిగ్రి, తంజావూర్, మైసూర్ పెయింటింగ్‌లు ఇక్కడ అమ్మకానికి ఉంచారు. ఈ ప్రదర్శన ఈనెల 12 వరకూ కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో లేపాక్షి మేనేజర్ దిల్లేశ్వర్‌రావు, డిప్యూటీ మేనేజర్ బి.శైలజ తదితరులు పాల్గొన్నారు.

'సర్వాయి పాపన్న' చిత్ర బృందానికి అభినందనలు



అభినందిస్తున్న ఘంటా చక్రపాణి తదితరులు

పంజగుట్ట: సుపథ క్రియేషన్స్ పతాకంపై చేతన్ కత్తి దర్శకత్వంలో నిర్మించిన సర్వాయి పాపన్న డాక్యుమెంటరీ గతనెల 29న నొయిడాలో జరిగిన 10వ నొయిడా ఇంటర్‌నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో బెస్ట్ సినిమాటోగ్రాఫీ అవార్డు దక్కించుకుంది. ఈ సందర్భంగా శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో చిత్ర బృందానికి అభినందన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ చైర్మన్ ఘంటా చక్రపాణి , సీనియర్ పాత్రికేయుడు పల్లె రవికుమార్, నిర్మాత పొన్నం రవిచంద్ర, డైరెక్టర్ చేతన్ కత్తి, సినిమాటోగ్రఫీ తిరుపతి, ఎడిటర్ ఉదయ్, లీడ్‌రోల్ చేసిన రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

'బడ్జెట్ కేటాయింపుల్లో మైనార్టీలకు అన్యాయం'

బంజారాహిల్స్: కేంద్ర బడ్జెట్ 2023-24లో మైనార్టీ వర్గాలకు గతేడాది కంటే 38 శాతం కోత విధించడంపై క్రైస్తవ ధర్మ ప్రచార పరిరక్షణ సమితి అధ్యక్షుడు జెరూసలేం మత్తయ్య తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఏడాది కేటాయింపుల్లో మైనార్టీ వర్గాలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. గతేడాది మైనార్టీలకు బడ్జెట్‌లో రూ.5020 కోట్లు కేటాయించగా ఈ ఏడాది రూ. 3097 మాత్రమే కేటాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ప్రధాన మంత్రి ఆవాస యోజనకు కేటాయింపు రూ. 79 వేల కోట్లు పెంచడంపై హర్షం వ్యక్తం చేశారు.

ఇంటర్ స్కూల్ గేమ్స్‌కు రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

వెంగళరావునగర్: యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఈనెల 8న జరగనున్న ఇంటర్ స్కూల్ గేమ్స్‌కు ముఖ్య అతిథిగా హాజరు కావాలని ప్రైవేట్ రికగ్నైజ్డ్ స్కూల్ కరస్పాండెంట్స్ అసోసియేషన్ నేతలు ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను కోరారు. ఈ మేరకు శనివారం జూబ్లీహిల్స్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లి ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సంగీత యాదవ్, అసోసియేషన్ అధ్యక్షుడు గిరిందర్, నాయకులు కృష్ణ, విజయ్‌కుమార్, ఆయూబ్‌ఖాన్, జితేందర్, కుమార్ తదితరులు ఉన్నారు.

'డబుల్' ఇళ్లు ఇవ్వాలని నిరాహార దీక్ష

ఫిలింనగర్: అర్హులైన వారందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ, ఐద్వా, డీవైఎఫ్ఐ తదితర తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో శనివారం షేక్‌పేట మండల కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేపట్టారు. ఐద్వా నగర కార్యదర్శి నాగలక్ష్మి ఈ దీక్షను ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలు ఈ దీక్షలో పెద్ద సంఖ్యలో పాల్గొని తమకు ఇళ్లు కేటాయించాలని నినాదాలు చేశారు.

'నేతకాని' కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

పంజగుట్ట: ఎస్సీ కులంలో ఎంతో వెనకబడి ఉన్న నేతకాని మహర్ కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని తెలంగాణ నేతగాని మహర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. గత నెల 22న రామగుండంలో ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సమక్షంలో వేలాదిమంది నేతకాని కులస్తుల మధ్య సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో కార్యవర్గాన్ని ప్రకటించారు.త్వరలోనే హైదరాబాద్ కేంద్రంలో ఐదు లక్షల మందితో భారీ సభ నిర్వహిస్తామన్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా దుర్గం రాజేష్, ప్రధాన కార్యదర్శిగా జనగాం నరేష్, సలహాదారుడిగా బోర్లకుంట దీపక్ కుమార్, ఉపాధ్యక్షులుగా అశోక్ మాళీకర్, తాళ్లపల్లి రాజేష్, కె.ప్రకాష్, టి.రాజాగంగన్న, మహిళా అధ్యక్షురాలిగా సర్పె సోంబాయి, స్టీరింగ్ కమిటీ చైర్మన్‌గా దుర్గం నర్సయ్య, పొలిట్‌బ్యూరో చైర్మన్‌గా శెగ్గెం రాజేష్, యూత్ అధ్యక్షుడిగా గజ్జె రాజ్‌కుమార్‌లను ఎన్నుకున్నారు.

విధుల్లో ఉండగానే 'విందు'

పోలీసు దుస్తుల్లోనే మద్యం తాగిన వైనం

పంజగుట్ట: పెట్రోకార్ పోలీసు సిబ్బంది విధుల్లో ఉండగానే మద్యం తాగుతున్న వీడియో శనివారం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యింది. పంజగుట్ట పెట్రోకార్ కానిస్టేబుల్, హోంగార్డు ఇద్దరూ కలిసి ఎర్రమంజిల్ రహదారులు, భవనాల శాఖ కార్యాలయానికి వెళ్లే మార్గంలో రాత్రి వేళలో పోలీస్ దుస్తుల్లోనే పోలీస్ వాహనాన్ని పక్కన ఆపి ఎదురెదురుగా కూర్చొని మద్యం తాగారు. వారి ముందు మందు గ్లాసులు, పేపర్ ప్లేట్‌లో చికెన్ ముక్కలు, పక్కనే బిర్యానీ ప్యాకెట్, వాటర్ బాటిల్, మధ్యలో వాకీటాకీ ఉన్నాయి. వీరి ఘనకార్యాన్ని హెడ్‌క్వార్టర్స్ నుంచి వచ్చిన సిబ్బంది తమ సెల్‌ఫోన్లతో వీడియో తీశారు. వీరిని చూడగానే కానిస్టేబుల్, హోంగార్డు మందు బాటిల్, మందు గ్లాసును కిందపెట్టారు. అన్నా.. ప్లీజ్ అంటూ వీడియో తీస్తున్న వ్యక్తిని బతిమిలాడారు. ఈ వీడియో వైరల్ కావడంతో కానిస్టేబుల్, హోంగార్డుపై చర్యలు తీసుకునేందుకు ఉన్నతాధికారులు సిద్ధమయ్యారు. ప్రస్తుతం వీరి వ్యవహారంపై కమిషనర్ కార్యాలయంలో విచారణ జరుగుతున్నట్లు తెలిసింది.

ఎమ్మెల్సీ కవితకు వినతి



బంజారాహిల్స్: తమకు పదోన్నతులు కల్పించాలని వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ బి.రాఘవరెడ్డి పి.కృష్ణమూర్తి గౌడ్ ఆధ్వర్యంలో ప్రతినిధులు శనివారం ఎమ్మెల్సీ కవితను కలిశారు. ఈ మేరకు ఆమెకు వినతిపత్రం అందచేశారు. తమకు స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌గా ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు.

ఉషారెడ్డికి అంతర్జాతీయ పురస్కారం



బంజారాహిల్స్: మెరీడియన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ సీఈఓ డాక్టర్ డి.ఉషారెడ్డికి ఇంటర్నేషనల్ అవార్డ్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ ఎడ్యుకేషన్ 2020 పురస్కారం లభించింది. విద్యారంగంలో ఉషారెడ్డి చేస్తున్న కృషికి గాను కొలంబోలో జరిగిన రెండవ ఇండో-లంక ఎడ్యుకేషన్ సదస్సులో శ్రీలంక ప్రధాన మంత్రి దినేష్ గుణవర్ధన ఆమెకు ఈ అవార్డును అందజేశారు. శ్రీలంక విద్యాశాఖ మంత్రి అరవింద్ దయగల సమక్షంలో ఉషారెడ్డి ఈ అవార్డును అందుకున్నారు. అవార్డు అందుకోవడంపై ఆమె ఆనందం వ్యక్తం చేశారు.

ఐటీశాఖ కమిషనర్‌నంటూ బెదిరింపులు

- పోలీసులతో దురుసు ప్రవర్తన
- నిందితుడిపై కేసు నమోదు



నిందితుడు రవీంద్రనాథ్

బంజారాహిల్స్: డిప్యూటీ ఇన్‌కమ్ ట్యాక్స్ కమిషనర్‌ను అని కొందరిని, మంత్రి కేటీఆర్ పీఏనని మరి కొందరిని, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సన్నిహితుడినని ఇంకొందరిని నమ్మించడం.. బెదిరించడం చేస్తున్నాడు..ఓ వైద్యురాలి ఇంటిని అద్దెకు తీసుకొని అద్దె చెల్లించకుండా, ఖాళీ చేయకుండా వేధిస్తున్నాడు.. ఆ ఇంటి పక్కనే ఉన్న ఖాళీ ప్లాట్‌ను దాని యజమానికి తెలియకుండా ఇతరులకు అద్దెకిచ్చాడు.. ఇలా రెచ్చిపోతున్న మొయ్య రవీంద్రనాథ్ అనే వ్యక్తిపై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. జూబ్లీహిల్స్ రోడ్ నం.7లోని ఉమెన్ కో-ఆపరేటివ్ సొసైటీలో అద్దెకుంటున్న రవీంద్రనాథ్ పక్కనే ఉన్న ఖాళీ ప్లాట్‌ను వెంకటేశ్ అనే వ్యక్తికి బస్సులు పార్కింగ్ చేసుకోవడానికి రూ. లక్ష అడ్వాన్స్ తీసుకొని అద్దెకు ఇచ్చాడు. విషయం తెలుసుకున్న ప్లాట్ అగ్రిమెంట్ హోల్డర్ రవి శంకర్ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేశాడు. పోలీసులు ప్లాట్‌లో బస్సులు పార్కింగ్ చేసిన వెంకటేశ్‌ను పిలిచి మాట్లాడుతుతుండగానే తనపై ఫిర్యాదు చేయడానికి వచ్చాడంటూ పోలీసుల అనుమతి లేకుండానే సీఐ గది లోకి దూసుకెళ్లాడు. నానా రభస చేస్తూ సీఐ విధులకు ఆటంకం కలిగించాడు. బల్లపై చరుస్తూ అంతు చూస్తానని బెదిరించాడు. పోలీసుల విధులకు ఆటంకం కలిగించడమే కాకుండా అసభ్యంగా మాట్లాడిన రవీంద్రనాథ్‌పై ఐపీసీ సెక్షన్ 353 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటికే ఇతనికి రోడ్ నెం 9లో జీహెచ్ఎంసీ పార్కు కబ్జా చేసిన కేసులో జైలుకు వెళ్లొచ్చిన చరిత్ర ఉంది.

వైభవంగా త్యాగరాయ ఆరాధనోత్సవాలు

బంజారాహిల్స్: జూబ్లీహిల్స్ రోడ్ నం.45లోని భారతీయ విద్యాభవన్స్ ఆత్మకూరి రామారావు స్కూల్‌లో త్యాగరాయ ఆరాధనోత్సవాలు అత్యంత వైభవంగా, వీనుల విందుగా నిర్వహించారు. కార్యక్రమానికి వీఎస్ఆర్ నేచర్ క్యూర్ సెంటర్ నేచురోపతి డాక్టర్ వినయ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు నగర సంకీర్తనలో భాగంగా త్యాగయ్య విగ్రహాలతో రామపరివారాన్ని తీసుకొని వేదికపైకి వచ్చారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు త్యాగరాయ కృతులను ఆలపించి ఆకట్టుకున్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ఏ. రాణి కూడా పాల్గొన్నారు.

6 నుంచి జోడో యాత్ర



బంజారాహిల్స్: కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర సందేశాన్ని ప్రతి గుండెకు చేరవేయడానికి ఈ నెల 6న నుంచి హాథ్ సే హాథ్ జోడో యాత్ర చేపడుతున్నట్లు ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు సి.రోహిణ్‌రెడ్డి వెల్లడించారు. శనివారం బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని తన నివాసంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖైరతాబాద్, అంబర్‌పేట, కార్వాన్, గోషామహల్, నాంపల్లి నియోజక వర్గాల పరిధిలో ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి యాత్ర చేపడతామన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినచర్య

- అవసరమైతే పీడీ చట్టం నమోదు
- విదేశీయుల కదలికలపైనా దృష్టి
- డీజీపీ అంజనీకుమార్ ఆదేశం



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠినంగా వ్యవహరించాలని పోలీస్ అధికారులను డీజీపీ అంజనీకుమార్ ఆదేశించారు. అవసరమైతే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో నేర పరిశోధన, ఫంక్షనల్ వర్టికల్స్ పనితీరు, పీడీ చట్టం కింద కేసుల నమోదు, రైతు ఆత్మహత్యలు, కోర్టు కేసులు తదితర అంశాలపై డీజీపీ అంజనీకుమార్ శనివారం తన కార్యాలయం నుంచి సమీక్షించారు. సీఐడీ అడిషనల్ డీజీ మహేశ్‌భగవత్, మహిళా భద్రత విభాగం అడిషనల్ డీజీ షికాగోయల్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి జోనల్ ఐజీలు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో డీజీపీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విజిటింగ్ వీసాలపై రాష్ట్రానికి వచ్చే విదేశీయుల కదలికలపైనా నిఘా పెట్టాలని డీజీపీ సూచించారు. విదేశీయులు రాష్ట్రంలో ఏ అనధికారిక సమావేశాల్లో పాల్గొనకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా డీజీపీ అంజనీ కుమార్ మాట్లాడుతూ, పీడీయాక్ట్ కేసుల నమోదులో నిబంధనలను అనుసరించాలని ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని కమిషనరేట్లు, ఎస్పీ కార్యాలయాల పరిధిలో పీడీ చట్టం కేసుల నమోదు ఏకరీతిన ఉండాలని సూచించారు. పీడీ చట్టం ప్రయోగంపై కోర్టు సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో రైతు ఆత్మహత్యల నమోదులో తగు జాగ్రత్తలు తీసుకోవాలని డీజీపీ పేర్కొన్నారు. వచ్చే వారంలో జరిగే శివరాత్రి పర్వదినం సందర్భంగా ఏ ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కోర్టు ధిక్కరణ (కంటెంప్ట్) లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. త్వరలో భారీ సంఖ్యలో పోలీస్ పోస్టుల భర్తీ ప్రక్రియ పూర్తవనున్న నేపథ్యంలో శిక్షణపై దృష్టి పెట్టాలన్నారు. పీడీ చట్టాల నమోదులో తీసుకోవలసిన జాగ్రత్తలపై హైకోర్టులో పోలీస్ శాఖ జీపీ ముజీబ్ వివరించారు.

సీనియర్ నిర్మాత గురుపాదం కన్నుమూత



సాక్షి, హైదరాబాద్: సీనియర్ నిర్మాత ఆర్.వి.గురుపాదం కన్నుమూశారు. శనివారం ఉదయం గుండెపోటు రావడంతో బెంగళూరులోని తన స్వగృహంలో ఆయన తుదిశ్వాస విడిచారు. గురుపాదం తెలుగు, తమిళ, కన్నడం, హిందీ భాషల్లో దాదాపు 25 సినిమాలను నిర్మించారు. ఎన్టీఆర్, కృష్ణతో 'వయ్యారి భామలు వగలమారి భర్తలు', కృష్ణంరాజు, చిరంజీవితో 'పులి బెబ్బులి' చిత్రాలు తీశారు. 'తిరుపతిక్షేత్ర మహత్యం', జితేంద్ర, శ్రీదేవి హీరోహీరోయిన్లుగా హిందీలో 'అకల్‌మంద్' (1984) చిత్రాలను నిర్మించారు.

సకాలంలో సత్యాన్ని వెలికితీయాలి

- దీనిలో ఫోరెన్సిక్ సైన్స్ పాత్ర కీలకం
- నల్సార్ వర్సిటీ సదస్సులో మాజీ సీజేఐ జస్టిస్ యు.యు. లలిత్

సాక్షి, హైదరాబాద్: నేరాలు జరిగినప్పుడు సకాలంలో సత్యాన్ని వెలికితీయడం కత్తిమీద సాము లాంటిదని, దీనిలో ఫోరెన్సిక్ సైన్స్ ప్రధాన భూమిక పోషిస్తుందని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యు.యు. లలిత్ అన్నారు. ట్రూత్ ల్యాబ్ 15వ వార్షికోత్సవం సందర్భంగా ఫోరెన్సిక్ సైన్స్ వినియోగంపై నల్సార్ యూనివర్సిటీ శనివారం ఇక్కడ నిర్వహించిన జాతీయ సదస్సులో ఆయన మాట్లాడారు. క్రిమినల్ కేసుల్లోనే కాదు, సివిల్ కేసుల్లోనూ ఫోరెన్సిక్ సైన్స్ సేవలు అందించాలని సూచించారు. పరిశోధనకు కొత్త మార్గాలను అనుసరించడంతోపాటు సైన్స్ అండ్ టెక్నాలజీని ఏకీకృతం చేయాల్సిన అవసరం ఉందని మరో మాజీ సీజేఐ జస్టిస్ ఎంఎన్ వెంకటాచలయ్య అభిప్రాయపడ్డారు. శాస్త్రీయంగా సాక్ష్యాన్ని సమర్థవంతంగా రూపొందించడంలో ఫోరెన్సిక్ పాత్ర కీలకమైనదని అన్నారు.



సదస్సులో పాల్గొన్న జస్టిస్ యు.యు. లలిత్, జస్టిస్ ఉజ్జల్ భూయాన్, వీసీ కృష్ణదేవరావు తదితరులు

ఆధారాలను వెలికితీయడంలో...

న్యాయ రంగంలో ఫోరెన్సిక్ సైన్స్ సహకారం అవసరమని, తద్వారా క్రిమినల్ కేసులను త్వరితగతిన పరిష్కరించే వీలు కలుగుతుందని తమిళనాడు మాజీ గవర్నర్ రాంమోహన్‌రావు అన్నారు. క్రిమినల్ కేసులు, మానవ అక్రమ రవాణా వంటి నేరాల్లో ఆధారాలను వెలికితీసేందుకు ఫోరెన్సిక్ సైన్స్ తోడ్పడుతుందని తెలంగాణ హైకోర్టు సీజే, నల్సార్ వర్సిటీ చాన్స్‌లర్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్ వ్యాఖ్యానించారు. ఫోరెన్సిక్ సైన్స్ రంగంలో ప్రభుత్వ పెట్టుబడులను పెంచాలని మాజీ ఐఏఎస్ అధికారి డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ సూచించారు. రాంమోహన్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ అరుణ్‌మిశ్రా, లా కమిషన్ ఆఫ్ ఇండియా మాజీ చైర్మన్ జస్టిస్ ఎం.జగన్నాథరావు, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీవీ రెడ్డి తదితరులు మాట్లాడారు. డీజీపీ అంజనీకుమార్, మాజీ న్యాయమూర్తులు జస్టిస్ భవానీ ప్రసాద్, జస్టిస్ రఘురామ్, వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కృష్ణదేవరావు, డా.గాంధీ పీసీ కాజా, పలువురు ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

యూకే కోర్సుకు 15 మంది తెలంగాణ విద్యార్థులు



- రాష్ట్రంతో బ్రిటిష్ కౌన్సిల్ భాగస్వామ్య ఒప్పందం
- రాష్ట్రాన్ని విజ్ఞాన కేంద్రంగా మార్చడమే లక్ష్యం: మిత్తల్

సాక్షి, హైదరాబాద్: యూకేలో స్వల్పకాలిక సర్టిఫికెట్ కోర్సు చేసేందుకు తెలంగాణ రాష్ట్రానికి చెందిన 15 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. రెండు వారాల కాలవ్యవధితో అందించే ఈ కోర్సుకు అయ్యే ఖర్చును బ్రిటిష్ కౌన్సిల్, రాష్ట్ర ప్రభుత్వం భరిస్తాయి. రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ కాలేజీల్లో చదివే విద్యార్థుల్లోంచి పూర్తిగా మెరిట్ ప్రాతిపదికగా 15 మందిని ఎంపిక చేశారు. హైదరాబాద్ విద్యాభవన్‌లో శనివారం కాలేజీ విద్య కమిషనర్ నవీన్ మిత్తల్, బ్రిటిష్ కౌన్సిల్ ప్రతినిధులు భాగస్వామ్య ఒప్పందం చేసుకున్నారు. ఈ సందర్భంగా 'స్కాలర్‌షిప్ ఫర్ ఔట్‌స్టాండింగ్ అండర్ గ్రాడ్యుయేట్ టాలెంట్ (స్కాట్)' ప్రోగ్రామ్ వివరాలను బ్రిటిష్ కౌన్సిల్ సౌత్ ఇండియా డైరెక్టర్ జనక పుష్పనాథన్ వెల్లడించారు. ఎంపికైన విద్యార్థులు యూనివర్సిటీ ఆఫ్ గ్లాస్గోలో 'హౌ టు బీ మోర్ రేషనల్ క్రియేటివ్ థింకింగ్, లాజిక్ అండ్ రీజనింగ్ (హేతుబద్ధంగా ఉండటం ఎలా? విమర్శనాత్మకత, తర్కం, హేతువాదన) అనే అంశాలపై మార్చి, ఏప్రిల్‌లలో రెండు వారాలపాటు కోర్సు చేస్తారని తెలిపారు. విద్యార్థులకు అవసరమయ్యే వీసా, ప్రయాణ ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని, యూకేలో కోర్సు ఫీజులు, వసతి, ఇతర ఖర్చులను బ్రిటిష్ కౌన్సిల్ భరిస్తుందని తెలిపారు. రాష్ట్రాన్ని ఆధునిక విజ్ఞాన కేంద్రంగా మార్చడమే తమ లక్ష్యమని కాలేజీ విద్య కమిషనర్ నవీన్ మిత్తల్ తెలిపారు.

చంద్రబాబునూ సీబీఐ విచారించాలి

- వివేకా హత్యలో ఆయన ప్రమేయం.. సమగ్ర దర్యాప్తు జరిపించాలి
- మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే కొడాలి నాని డిమాండ్
- తండ్రిపై ఆక్రోశంతో సీఎం జగన్‌పై లోకేశ్ పిచ్చి విమర్శలు
- టీడీపీలోకి ఎన్టీఆర్ వారసులు వస్తుంటే.. ప్రమాదాలు, గుండెపోట్లు
- ఆ ఘటనలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలి
- ఎన్టీఆర్ మృతిపై దర్యాప్తు చేయాలని మోదీ, అమిత్ షా, కేసీఆర్, జగన్‌ను కోరుతా



సాక్షి, అమరావతి: 'మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య జరిగిన రోజు సీఎంగా చంద్రబాబే ఉన్నారు.. ఈ కేసులో ఆయన ప్రమేయం ఉంది. అందువల్ల చంద్రబాబును కూడా సీబీఐ విచారించాలి' అని ఏపీ మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే కొడాలి వెంకటేశ్వరరావు (నాని) డిమాండ్ చేశారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'వివేకా హత్య జరిగిన రోజు వైఎస్సార్ జిల్లా నుంచి చంద్రబాబుతో ఎవరెవరు ఫోన్‌లో మాట్లాడారు? ఈ ఘటన జరిగాక మూడు నెలల వరకు చంద్రబాబే సీఎంగా ఉన్నారు. మరి అప్పుడు ఎందుకు దోషులను పట్టుకోలేకపోయారు? ఆ హత్యలో ఆయన కూడా భాగస్వామి కనుకే పట్టుకోలేదా' అనే విషయాలన్నింటిపై సీబీఐ దర్యాప్తు చేయాలని కోరుతున్నామన్నారు. ఇలాంటి హత్యా రాజకీయాలు బయట పడతాయనే అప్పట్లో సీబీఐ రాష్ట్రంలోకి రాకూడదని చంద్రబాబు బ్యాన్ చేశారని గుర్తు చేశారు. అందువల్లే చంద్రబాబు, లోకేశ్, ఏబీ వెంకటేశ్వరరావు, అప్పటి డీజీపీ, కడప ఎస్పీ, కడప జిల్లాలోని టీడీపీ నాయకుల ఫోన్ కాల్స్‌పై ఆరా తీసి, సీబీఐ దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. నాని ఇంకా ఏమన్నారంటే..

వివేకా కేసుపై తప్పుడు ప్రచారం

- అన్ని కోణాల్లో వివేకానందరెడ్డి కేసుపై సీబీఐ విచారిస్తుంటే, దానికీ ఈ ఫోర్ ట్వంటీలు, పచ్చ మీడియాలు వక్రభాష్యం చెబుతున్నాయి. వారికి తోచిన వారందరినీ ముద్దాయిలు చేసేస్తారు. సీఎం సతీమణి వైఎస్ భారతమ్మనూ చేరుస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారు.
- చంద్రబాబు భార్యను మేం ఏమీ అనకపోయినా వెక్కివెక్కి ఏడ్చాడు. భారతమ్మను మాత్రం నిందిస్తాడు. అవినాష్ రెడ్డి అయినా, నేనైనా, మంత్రులైనా, ఎమ్మెల్యేలైనా సీఎం జగన్‌తో మాట్లాడాలంటే ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డికో, లేదా నవీన్, లేదా కేఎన్ఆర్‌కో ఫోన్ చేసి మాట్లాడాల్సిందే కదా? ఈ విషయం అందరికీ తెలుసు. అయినా వక్రభాష్యాలా?
- వివేకానందరెడ్డి చనిపోయిన తర్వాత అవినాష్ రెడ్డి ఆ సమాచారం చెప్పడానికి వాళ్లకు ఫోన్ చేశారు. ఇందులో ఏం కొంపలు అంటుకుపోయాయని రామోజీరావు, చంద్రబాబు, బీఆర్ నాయుడు, రాధాకృష్ణ ఇష్టమొచ్చినట్లు దుష్ప్రచారం ఎందుకు చేస్తున్నట్లు?
- బలవంతంగా పాదయాత్ర చేయిస్తున్నాడని తండ్రి చంద్రబాబుపై లోకేశ్‌కు మంట. తిండికి తప్ప దేనికీ పనికి రాని లోకేశ్.. తండ్రిపై ఉన్న ఆక్రోశంతో సీఎం జగన్‌పై పిచ్చి విమర్శలు చేయడం మానుకోవాలి. పప్పు గుత్తి లోకేశ్ ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలి.
- లోకేశ్ పాదయాత్రలో జనం ఎవరూ లేరు. నడవలేక కాళ్లు రుద్దుకుపోతున్నాయట. నువ్వు నడిచే నడకకు రోజుకు 20 సార్లు ఆయిల్ రాయాలంట. ఇది చాలదన్నట్లు నోరు తిరగని మూతి.. ఆ నోటితో సీఎం జగన్‌ను తిట్టడం.. ఇది తప్ప నీకేం తెలుసు?

ఎన్టీఆర్ మరణంపై హరికృష్ణ దర్యాప్తు కోరలేదా?

నారా రామ్మూర్తి నాయుడి అదృశ్యానికీ కారకుడు బాబే. ఆనాడు ఎన్టీఆర్ మరణానికీ చంద్రబాబే కారకుడు. టీడీపీలోకి ఎన్టీఆర్ వారసులు వస్తుంటే.. గుండెపోట్లు, ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆ ఘటనలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలి. తన తండ్రి మరణంపై సీబీఐ దర్యాప్తు చేయాలని ఆనాడు హరికృష్ణ కోరారు. కావాలంటే పాత పేపర్లు తిరగేయండి. చంద్రబాబు చరిత్ర అందరికీ తెలుసు. మోదీ, అమిత్‌షా, కేసీఆర్, వైఎస్ జగన్‌ని ప్రత్యక్షంగా కలిసి ఎన్టీఆర్ మరణంపై దర్యాప్తు చేయాలని కోరతాను.

అందోల్ జోగిపేట చైర్మన్‌ను దింపేద్దాం

- 11 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్ల సంతకాలు
- కలెక్టరేట్‌లో అవిశ్వాస తీర్మానం నోటీసు అందజేత

జోగిపేట(అందోల్): సంగారెడ్డి జిల్లాలోని అందోల్–జోగిపేట మున్సిపాలిటీ రాజకీయాలు ఊహించని విధంగా రోజుకో మలుపు తిరుగుతున్నాయి. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లపై సొంత పార్టీ (బీఆర్ఎస్)కి చెందిన కౌన్సిలర్లు అవిశ్వాసం పెట్టేందుకు సిద్ధమయ్యారు. దీనిపై శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో నోటీసును అందజేయడం స్థానికంగా చర్చనీయాంశమైంది. శనివారం ఉదయం 11 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు తమ కుటుంబ సభ్యులతో కలసి చిట్కుల్‌లోని చాముండేశ్వరీ అమ్మవారి ఆలయం ఆవరణలో సమావేశమయ్యారు. చైర్మన్, వైస్‌చైర్మన్‌ల వ్యవహారశైలిపై అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, వారిని పదవిలో నుంచి దింపేయాలని తీర్మానించారు. అక్కడ నుంచి నేరుగా సంగారెడ్డి కలెక్టరేట్‌కు వెళ్లారు. అక్కడ కలెక్టర్ లేకపోవడంతో అదనపు కలెక్టర్ వీరారెడ్డిని కలిశారు. ఆయన సూచన మేరకు ఇన్‌వార్డులో అవిశ్వాస తీర్మానం నోటీసును అందించారు. అక్కడి ఉద్యోగులు సోమవారం వచ్చి కలెక్టర్‌ను కలవాలని సూచించడంతో నోటీసు అందించి వెనుదిరిగారు.

మెజారిటీ కౌన్సిలర్ల వ్యతిరేకత

అందోల్ – జోగిపేట మున్సిపాలిటీలో మొత్తం 20 వార్డులున్నాయి. ఇందులో 14 మంది బీఆర్ఎస్, ఆరుగురు కాంగ్రెస్ కౌన్సిలర్లు ఉన్నారు. ప్రస్తుతం వీరిలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన 11 మంది కౌన్సిలర్లు చైర్మన్‌ను వ్యతిరేకిస్తున్నారు. రోజూ చైర్మన్ వెంట ఉండే కౌన్సిలర్లు సైతం బహిరంగంగా చైర్మన్ తీరుపై విమర్శలు చేయడం విశేషం. కాగా, ఈ పరిణామంపై ఎమ్మెల్యే క్రాంతికిరణ్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు పార్టీ నాయకులు తెలిపారు.

ఎస్సీ కమిషన్‌కు ఆ అధికారం లేదు

▶ మొదటి పేజీ తరువాయి

జాతీయ ఎస్సీ కమిషన్‌ను ఆశ్రయించింది. స్పందించిన కమిషన్ 2022, నవంబర్ 29న జీవోలను నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కమిషన్ ఉత్తర్వుల కారణంగా బీసీ, ఓసీ ఉద్యోగులకు అన్యాయం జరుగుతుందని బీసీ, ఓసీ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ కొండెపాక కుమారస్వామి, మరికొందరు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై న్యాయమూర్తి జస్టిస్ కె.శరత్ విచారణ చేపట్టగా పిటిషనర్ తరఫున సుంకర చంద్రయ్య వాదనలు వినిపించారు. ఆయన వాదనలతో ఏకీభవించిన న్యాయమూర్తి జాతీయ ఎస్సీ కమిషన్ జారీ చేసిన ఉత్తర్వులను నిలిపివేశారు. ప్రభుత్వసంస్థల ఉద్యోగుల సర్వీసు అంశాలపై జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్లకు విచారణ జరిపే అధికారం లేదని గతంలో సుప్రీంకోర్టు పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు.

వివరాలను సమర్పించండి

విద్యుత్‌సంస్థల్లో పదోన్నతుల్లో ఎస్టీ, ఎస్సీ రిజర్వేషన్లకు సంబంధించి ఇచ్చిన ప్రమోషన్లు అన్నింటిని సమీక్షించాలని 2019లో హైకోర్టు విద్యుత్ సంస్థలను ఆదేశించింది. అయినా ఆదేశాలను అమలు చేయకపోవడంతో ఓసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీలపై కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన ఉన్నతన్యాయస్థానం ఫిబ్రవరి 8న వివరాలను సమర్పించాలని యాజమాన్యాలను ఆదేశించింది.

నగర వార్తలు

తెలంగాణ జర్నలిస్టుల అధ్యయన వేదిక డైరీ ఆవిష్కరణ



డైరీ ఆవిష్కరిస్తున్న ప్రొఫెసర్ కోదండరామ్, సీనియర్ జర్నలిస్టులు

పంజగుట్ట: తెలంగాణ జర్నలిస్టుల అధ్యయణ వేదిక ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర డైరీని శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కొదండరామ్, సీనియర్ సంపాదకులు శ్రీనివాసరెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి, టీయూడబ్ల్యు ప్రధానకార్యదర్శి విరాహత్ అలీ, సీనియర్ పాత్రికేయులు శ్రీగిరి విజయ్‌కుమార్ రెడ్డి, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు వేణుగోపాల్ నాయుడులు ఆవిష్కరించారు. వేదిక అధ్యక్షులు బి.వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రొఫెసర్ కొదండరామ్ మాట్లాడుతూ .. సత్యం రాజ్యమేలేచోట పనిచేస్తామనే జర్నలిస్టులు ఇప్పటికీ ఉన్నారని అందుకు ఉదాహరణ ఇటీవలే అదానీ ఎన్‌డీటీవీ కొనుగోలు చేస్తే అధికారం, పైసలు కాదని ముగ్గురు జర్నలిస్టులు బయటకు రావడమే అన్నారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ .. భావ ప్రకటన స్వేచ్ఛకు కేంద్రంగా జర్నలిస్టుల అధ్యయన వేదిక నిలిచిందని, ఇది అన్నివర్గాలకు అందుబాటులో ఉండాలన్నారు. శ్రీగిరి విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ .. జర్నలిస్టులు సామాజిక సమస్యల పరిష్కారవేదిక ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు జయసారధి రెడ్డి, వేదిక ప్రధాన కార్యదర్శి సాదిక్, మధు, సురేష్ పాల్గొన్నారు.

'తెలంగాణతోనే బీసీల ఆత్మగౌరవం'

ఉప్పల్: తెలంగాణతోనే బీసీల ఆత్మగౌరవం పెరిగిందని రాష్ట్ర మంత్రులు తలసాని శ్రీనివాస యాదవ్, గంగుల కమలాకర్, శ్రీనివాస్ గౌడ్‌లు అన్నారు. శనివారం ఉప్పల్‌లోని భగాయత్‌లో వంజరి సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా హాజరై భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాణలోని 41 బీసీ కులాలకు ఆత్మ గౌరవ భవనాలకు స్థలాలు కేటాయిస్తున్నట్లు తెలిపారు. కోకాపేటతో పాటు ఉప్పల్ భగాయత్‌లో అతి విలువైన స్థలాన్ని కేటాయించినందుకు కేసీఆర్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, వకులాభరణం కృష్ణ మోహన్, సంఘం అధ్యక్షులు కె. నరేందర్, ప్రధాన కార్యదర్శి కె. వెంకటేశం,, ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, పి. వెంకటేశం తదితరులు పాల్గన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి గంగుల కమలాకర్, మంత్రులు శ్రీనివాస్ గౌడ్, తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

'కోవిడ్‌తో పెరిగిన తుంటి సమస్యలు'

లక్డీకాపూల్ : కోవిడ్ తర్వాత దేశవ్యాప్తంగా తుంటి సంబంధిత కేసులు పెద్ద ఎత్తున పెరిగాయని పలువురు ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఆ టైం లో చాలా మంది కరోనా పాజిటివ్ బాధితులు మోతాదుకు మించి స్టెరాయిడ్స్ కలిసిన టాబ్లెట్లు వాడారని, ఫలితంగా ఇప్పుడు చాలా మందిలో తుంటిలో రక్త ప్రసరణ సమస్యలను పెంచాయన్నారు. శనివారం మాదాపూర్‌లోని హైటెక్స్‌లో ఆర్థోపెడిక్ సర్జన్ల జాతీయ స్థాయి సింపోజీయం ప్రారంభమైంది. రెండురోజుల ఈ సెమినార్ ప్రాముఖ్యతను ప్రోగ్రామ్ ఆర్గనైజింగ్ చైర్మన్, ప్రముఖ ఆర్థో సర్జన్ డాక్టర్ ఉదయ్ కృష్ణ మైనేని.. పలు ఆసక్తి కరమైన అంశాలు వెల్లడించారు. కారణాలు ఏమైనప్పటికీ.. కోవిడ్ తర్వాత తుంటిలో రక్త ప్రసరణ తగ్గిపోవడం, కొన్ని చోట్ల ఆగిపోవడం వంటి కేసులు విపరీతంగా పెరిగాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సినీయర్ సర్జన్లు డాక్టర్ విజయ్ బోస్, డాక్టర్ రమేష్ కుమార్ సేన్ తదితరులు.. యువతరం సర్జన్లకు మార్గ నిర్దేశం చేశారు. తుంటి సంబంధిత సమస్యలు, వాటి చికిత్స విధానాలు, ట్రీట్మెంట్ తీరు తెన్నులు, మెథడాలజీలను వివరించారు.

జీహెచ్‌ఎంసీ మహిళా సిబ్బందికి

ఉచిత కేన్సర్ పరీక్షలు

సాక్షి, సిటీబ్యూరో: కిమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో జీహెచ్‌ఎంసీ మహిళా సిబ్బందికి ఉచిత కేన్సర్ పరీక్షలు శనివారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా కిమ్స్ సీఎండీ భాస్కర్‌రావు, కిమ్స్ ఉషాలక్ష్మి సెంటర్ ఫర్ బ్రెస్ట్ కేన్సర్ డైరెక్టర్ డా.రఘురామ్‌లు మాట్లాడుతూ.. 50ఏళ్ల వయసు పైబడిన 400 మంది మహిళలకు ఉచిత రొమ్ము కేన్సర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రానున్న మహిళా దినోత్సవం (మార్చి 8) వరకు కొనసాగే ఈ ఉచిత పరీక్షల కోసం అత్యాధునిక పరికరాలు ఉపయోగిస్తున్నామన్నారు. దీనికి రూ.15లక్షలు వరకూ వ్యయం కానుందని తెలిపారు.



విశిష్ట సేవలందించిన మహిళలకు సత్కారం

సాక్షి, సిటీబ్యూరో/చార్మినార్: నగరానికి చెందిన లేడీస్ క్లబ్ సంస్కృతి క్లబ్ సెకండ్ స్కిన్ శారీస్‌తో కలిసి చౌమహల్లా ప్యాలెస్‌లో శనివారం సాయంత్రం డ్యాన్స్ బ్యాలెట్, ఫ్యాషన్ షోను నిర్వహించారు. స్త్రీ సత్రంగి పేరిట జరిగిన ఈ కార్యక్రమంలో ఇంద్రధనుస్సులోని ఏడు రంగుల్లా మహిళ వ్యక్తిత్వంలోని విభిన్న కోణాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తమ తమ రంగాల్లో విశిష్ట సేవలందించిన విజయవంతమైన మహిళల్ని సన్మానించారు. వీరిలో అతి పిన్న వయస్కురాలుగా ఏడు శిఖరాలను అధిరోహించిన పూర్ణా మాలావత్, న్యూ ఐ హెల్త్ అలయన్స్ నెట్‌వర్క్ డైరెక్టర్ కన్సల్టెంట్ ఆప్తాల్మాలజిస్ట్ డా. సుభద్ర జలాలి, క్రీడాకారిణి ఈషా సింగ్, స్త్రీ నిధి క్రెడిట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ అధ్యక్షురాలు జి. ఇందిర, సన్‌ఫ్లవర్ స్కూల్ నిర్వాహకురాలు డాక్టర్ సరిత కుమార్, సంగీతా రఘురామ్, ఫ్యాషన్ డిజైనర్ శిల్పా రెడ్డి, స్టోరీ ఆర్ట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు దీపా కిరణ్, హౌస్‌కాల్స్ వ్యవస్థాపకుడు– ఎడిటర్ రత్న శేఖర్‌రావు, ఎన్టీటీవి ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ ఉమా సుధీర్, డిజైనర్ స్వప్న అనోములు, ఎస్‌హెచ్‌జి తొలి నాయకురాలు, విలేజ్ ఆర్గనైజేషన్ తొలి ఐసి సభ్యురాలు స్వర్ణ కృష్ణవేణి, ఆక్యుప్రెషర్ థెరపిస్ట్, డైట్ కన్సల్టెంట్ డాక్టర్ మనీషా, సినీ నిర్మాతనీలిమ గుణలను సత్కరించారు.



ప్రముఖులను సన్మానిస్తున్న ప్రిన్సిపల్ సెక్రటరీ ఎ.కె.ఖాన్

న్యాయమూర్తుల నియామకం

రంగారెడ్డిజిల్లా కోర్టులు: జిల్లా కోర్టులో అదనపు జిల్లా న్యాయమూర్తుల ఖాళీలను భర్తీ చేస్తూ హైకోర్టు ఉతర్వులు జారీ చేసింది. కొంతకాలంగా ఖాళీగా ఉన్న నాల్గవ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తిగా ఎస్.సంతోష్ కుమార్, 12వ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తిగా సీఎచ్.పంచాక్షరి ఇటీవల రిటైర్ అయిన రెండవ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి స్థానంలో జి.భవాని చంద్రను నియమించింది. ఈ నెల 10వ తేదీలోగా కొత్త స్థానాల్లో రిపోర్ట్ చేయాలని హైకోర్టు ఆదేశాలు జారీచేసింది.

జీ స్క్వేర్ ప్రాజెక్టుకు అపూర్వ స్పందన

సాక్షి, సిటీబ్యూరో: దక్షిణాదిలో అతిపెద్ద ప్లాట్ ప్రమోటర్ జీస్క్వేర్ హౌజింగ్ గత 10 నెలల్లో 10 ప్రాజెక్టలను ఆవిష్కరించింది. వీటిలో హైదరాబాద్‌లోని ఈడెన్ గార్డెన్ ప్రాజెక్ట్ విలువ రూ.2,,500 కోట్ల వరకుంటుందని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. దీంతోపాటు తమిళనాడులో రూ.2 వేల కోట్లు, కర్నాటకలో రూ.వెయ్యి కోట్ల విలువైన ప్రాజెక్టులున్నాయని పేర్కొంది. గత ఆరు నెలల్లో కంపెనీ రూ.2 వేల కోట్ల విలువైన ప్లాట్లను విక్రయించిందని తెలిపింది. హైదరాబాద్‌లోని ప్రాజెక్టుకు కస్టమర్ల నుంచి అపూర్వ స్పందన ఉందని, నాలుగు రోజుల్లోనే 250కి పైగా ప్లాట్లు బుకింగ్ అయ్యాయని కంపెనీ సీఈఓ ఈశ్వర్ ఎన్ తెలిపారు. త్వరలోనే ఉత్తరాది రాష్ట్రాలలో ప్రాజెక్టలను ప్రారంభించనున్నామని, అధిక డిమాండ్ ఉన్న జైపూర్, పుణేలలో కార్యకలాపాలు ప్రారంభించనున్నట్లు వివరించారు.

గ్రూప్స్ కోసం ఉచిత శిక్షణ

సాక్షి రంగారెడ్డి జిల్లా: ఎస్సీ స్టడీసర్కిల్‌లో గ్రూప్స్–2, 3, 4, తదితర పోటీ పరీక్షలకు మూడు నెలలపాటు (నాన్ రెసిడెన్షియల్) ఉచిత శిక్షణ ఇస్తున్నారు. ఆసక్తి గల అభ్యర్థులు www. tsstucdycircle. co. in వెబ్‌సైట్‌లో సంప్రదించాలి. ఎంపికై న అభ్యర్థులకు ఈ నెల 4, 5 తేదీల్లో రంగారెడ్డి జిల్లా ఎస్సీస్టడీ సర్కిల్ కేంద్రంలో సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ జరుగుతుంది. వివరాలకు. 93903 51016, 84668 52217 నంబర్లను సంప్రదించాలి.

సుకన్య సమృద్ధి ఖాతాలపై స్పెషల్ డ్రైవ్

సాక్షి, సిటీబ్యూరో: సుకన్య సమృద్ధి ఖాతాలను ప్రారంభించడానికి ఈ నెల 10 వరకు ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ జీపీవో చీఫ్ పోస్ట్ మాస్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. 10 సంవత్సరాల కంటే తక్కువ వయస్సుగల బాలిక పేరిట కనీసం రూ.250 డిపాజిట్‌తో ఖాతాను తెరవచ్చొన్నారు.



మూగబోయిన వాణి

● ప్రముఖ గాయని వాణీ జయరామ్ కన్నుమూత ● అనుమానాస్పద మృతిగా కేసు నమోదు



వాణీ జయరామ్
(1945-2023)

'తెలి మంచు కరిగింది తలుపు తీయనా ప్రభూ'.. ఎంత కమ్మని గొంతు. ఉషోదయం వేళ మనసుని ఉల్లాసంగా తట్టిలేపే మృదు మధురమైన కంఠస్వరం వాణీ జయరామ్ సొంతం.. అలాంటి ఆ కంఠస్వరం మూగబోయింది. ప్రముఖ గాయని వాణీ జయరామ్ (78) కన్నుమూశారు. చెన్నైలోని నుంగంబాక్కమ్‌లో ఉన్న తన స్వగృహంలో అనుమానాస్పద స్థితిలో మరణించారామె. వాణి నుదురు, భుజంపై రక్తపు గాయాలు ఉండడంతో ఆమె మృతిపై అనుమానాలు నెలకొన్నాయి. పోలీసులు ఐపీసీ 174 సెక్షన్ కింద అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. ఆమె ఇంటిలోని సీసీ కెమెరాల్లో రికార్డు అయిన దృశ్యాలను కూడా పోలీసులు పరిశీలిస్తున్నారు. అలాగే ఫోరెన్సిక్ నిపుణులు ఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించారు. వాణి మృతదేహానికి ఓమందూరార్ మల్టీ సూపర్ స్పెషాలిటీ ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన అనంతరం కేసు విచారణ ముమ్మరం అయ్యే సూచనలున్నాయి.

తమిళనాడులోని వెల్లూరులో దురైస్వామి, పద్మావతిలకు 1945 నవంబరు 30న జన్మించారు వాణీ జయరామ్. ఆమె అసలు పేరు కలైవాణి. పదకొండు మంది పిల్లల్లో వాణి ఎనిమిదో సంతానం. ఆమె తల్లి పద్మావతి కర్నూలులో జన్మించడంతో వాణికి తెలుగులో పాడటం అలవాటైంది. రంగరామానుజ అయ్యంగార్ వారి వద్ద పద్మావతి సంగీత శిక్షణ పొందారు. తన కుమార్తె వాణిని కూడా ఆయన వద్దే కర్ణాటక సంగీత శిక్షణ కోసం చేర్పించారామె. వెల్లూరులో వాణి నాలుగో తరగతి పూర్తయ్యాక, ఆమెకు మరింత మంచి సంగీత శిక్షణ ఇప్పించేందుకు వారి కుటుంబం చెన్నైకి తరలి వెళ్లింది. ప్రఖ్యాత సంగీత విద్వాంసులు జీఎన్ బాలసుబ్రహ్మణ్యం శిష్యుడైన టీఆర్ బాలసుబ్రహ్మణ్యం వద్ద సంగీతం నేర్చుకున్నారు వాణి. తన ఎనిమిదవ ఏటనే మద్రాసులో ఆకాశవాణిలో పాడారు. పదేళ్ల నుంచే పూర్తి స్థాయి కర్ణాటక శాస్త్రీయ సంగీత కచేరీలు చేశారామె. స్కూలులో 22 వేర్వేరు కళలతో బహుముఖ ప్రజ్ఞ కలిగిన స్టూడెంట్‌గా అవార్డును పొందారు వాణి. బీఏ ఎకనామిక్స్ చదువుతున్న సమయంలో కళాశాలల స్థాయిలో డిబేట్ కార్యక్రమాల్లో బహుమతులు పొందారామె. చదువు పూర్తయ్యాక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చెన్నై బ్రాంచిలో ఉద్యోగంలో చేరారు వాణి. 1967లో ఉద్యోగ రీత్యా హైదరాబాద్‌కు బదిలీ అయ్యారు. ఆ తర్వాత 1969లో జయరామ్‌ని వివాహం చేసుకుని, ముంబయ్‌కి వెళ్లారు వాణి. భర్త జయరామ్ ప్రోత్సాహంతో ఉస్తాద్ అబ్దుల్ రెహ్మాన్ ఖాన్ వద్ద హిందుస్తానీ శాస్త్రీయ సంగీత శిక్షణను పొందారామె. ఆ సమయంలోనే బ్యాంకు ఉద్యోగానికి స్వస్తి చెప్పి పూర్తి స్థాయి సంగీత సాధనకు సమయాన్ని వెచ్చించారామె. కర్ణాటిక్, హిందుస్థానీ సంగీతాలను నేర్చుకున్న ఆమె 1969లో ముంబయ్‌లో తొలి కచేరి ఇచ్చారు. సంగీత దర్శకుడు వసంత్ దేశాయ్‌కి ఆమె గొంతు నచ్చడంతో 1971లో హృషికేశ్ ముఖర్జీ దర్శకత్వంలో వచ్చిన 'గుడ్డి' చిత్రంలో తొలిసారి పాట పాడే అవకాశమిచ్చారు. ఆ చిత్రం కోసం వాణీ జయరామ్ పాడిన 'బోలె రే పపీ హరా..' పాటకు మంచి స్పందన వచ్చింది. వాణికి 'తాన్సేన్ సమ్మాన్, బెస్ట్ ప్రామిసింగ్ సింగర్, ఆలిండియా సినీగోయర్స్' వంటి అవార్డులు దక్కాయి. ఇక 'అభిమానవంతుడు' (1973) చిత్రంలో 'ఎప్పటివలె కాదురా స్వామి' అనే పాటను వాణీ జయరామ్‌తో పాడించారు దర్శకుడు ఎస్.పి. కోదండపాణి. తెలుగులో ఆమెకు ఇదే తొలి చిత్రం. 1974లో ముంబయ్ నుండి చెన్నైకి వచ్చి స్థిరపడిన ఆమె తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ, భోజ్‌పురి, మరాఠీ, ఒరియా.. ఇలా 14 భాషల్లో పదివేలకుపైగా పాటలు పాడారు. కేవీ మహాదేవన్, ఎం.ఎస్. విశ్వనాథన్, ఇళయరాజా, పెండ్యాల, చక్రవర్తి, సాలూరి రాజేశ్వరరావు వంటి సంగీత దర్శకుల సినిమాల్లో ఎక్కువ పాటలు పాడారామె. బాలచందర్ దర్శకత్వంలో వచ్చిన 'అపూర్వ రాగంగళ్' చిత్రానికి తొలిసారి జాతీయ పురస్కారం అందుకున్నారామె. ఆ తర్వాత 'శంకరాభరణం' చిత్రంలోని 'మానస సంచరరే..' గీతానికి ఆమెకు రెండోసారి జాతీయ పురస్కారం దక్కింది. 'స్వాతికిరణం'లోని 'ఆనతి నీయరా హరా..' పాటకు ఉత్తమ గాయనిగా జాతీయ అవార్డు అందుకున్నారు వాణి. జాతీయ స్థాయిలోనే తెలుగు, గుజరాతీ, ఒడియా, తమిళ భాషల్లో ప్రాంతీయ స్థాయి ఉత్తమ గాయని అవార్డులు పొందారామె. 'కలైమామణి, సంగీత పీఠ్ సమ్మాన్, ఎంకే త్యాగరాజ భాగవతార్ జీవన సాఫల్య పురస్కారం, ఫిలింఫేర్ జీవన సాఫల్య పురస్కారం, కాముకర అవార్డు, సుబ్రహ్మణ్య భారతి అవార్డు, ఘంటసాల జాతీయ పురస్కారం, దక్షిణ భారత మీరా అవార్డు' వంటి ఎన్నో అవార్డులు సొంతం చేసుకున్నారు వాణీ జయరామ్.



● తొలి సినిమా పాట రికార్డింగ్‌లో వాణీ జయరామ్, వసంత దేశాయ్, హృషికేశ్ ముఖర్జీ, జయబాదురి

సినిమా పాటలే కాదు.. ఎన్నో భక్తి గీతాలను, లలిత గీతాలను ఆలపించారు వాణి. 'మొరటోడు' చిత్రంలోని 'హే కృష్ణా మళ్లీ నీవే జన్మిస్తే' పాటతో పాటు 'ప్రేమలేఖలు'లోని 'ఈరోజు మంచిరోజు' అంటూ సుశీలతో కలసి పాడిన పాట తనకెంతో ఇష్టం అని వాణి గతంలో పేర్కొన్నారు. తమకు పిల్లలు లేకున్నా ఆ లోటును సంగీతమే తీర్చిందని చెప్పేవారామె. వాణి భర్త జయరామ్ 2018లో మృతి చెందారు. కాగా సంగీత రంగానికి ఆమె చేసిన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 2022కిగాను ఇటీవల 'పద్మ భూషణ్' అవార్డు ప్రకటించింది. అయితే ఆ పురస్కారాన్ని స్వీకరించకుండానే వాణి ఈ లోకాన్ని వదిలి వెళ్లడం బాధాకరం. ఆమె మృతిపట్ల పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపారు. నేడు ఆమె భౌతిక కాయానికి అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

వాణి అని ఎందుకు పెట్టారంటే?

వాణీ జయరామ్ అసలు పేరు 'కలైవాణి'. పదకొండు మంది పిల్లల్లో ఎనిమిదో సంతానం అయిన వాణి నామకరణ వేడుక చేయడానికి ఆమె తల్లిదండ్రులకు ఆర్థిక కష్టాలొచ్చాయట. దీంతో వాణి పదిరోజుల పాపగా ఉన్నప్పుడు ఓ సిద్ధాంతి దగ్గరకు వెళ్లి మా పాపకు ఏదైనా పేరు సూచించమని అడిగితే 'పాపకు పూర్వజన్మ పుణ్యఫలం ఉంది. దేవుణ్ణి తేనెతో అభిషేకాలు చేసింది. అందుకే 'కలైవాణి' అని పేరు పెట్టండి' అని ఆ సిద్ధాంతి చెప్పారట. ఆ సమయంలో సిద్ధాంతి మాటలకు దురైస్వామి హాయిగా నవ్వుకున్నప్పటికీ, పాప భవిష్యత్తు గురించి ఇప్పుడే కలలు కనడం ఎందుకని అనుకున్నారట. కానీ పేరు మాత్రం కలైవాణి అని పెట్టారు. సిద్ధాంతి చెప్పినది నిజం అయింది. సినీ గాయనిగా, భక్తి గీతాల గాయనిగా వాణి ఎంతటి విశేష ప్రతిభ కనబరిచారో ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. ఇక తన తల్లి పద్మావతి తెలుగువారు కాబట్టి తెలుగులోనూ మంచి పాటలు పాడటం పట్ల వాణి పలు సందర్భాల్లో ఆనందం వ్యక్తం చేశారు.

స్కూల్ సెలబ్రిటీ

తమిళనాడులోని వెల్లూరులో జన్మించిన వాణీ జయరామ్ విద్యాభ్యాసం అక్కడే ప్రారంభమైంది. అయితే చెన్నై వెళితే తమ పిల్లలకు మరింత సంగీతం నేర్పవచ్చనే ఉద్దేశంతో చెన్నైకి మారారు దురైస్వామి, పద్మావతి. దీంతో ఐదో తరగతి నుంచి వాణి చదువు చెన్నైలో సాగింది. టీఆర్ బాలసుబ్రమణియన్, త్రివేండ్రం ఆర్.ఎస్ మణి వంటి సంగీత విద్వాంసుల దగ్గర శాస్త్రీయ సంగీతం నేర్చుకుంటూనే మరోవైపు చదువుల్లో కూడా విశేషంగా రాణించారు వాణి. క్లాస్‌లో టాపర్. కాగా పదేళ్ల వయసులో ఆల్ ఇండియా రేడియోలో స్కూల్ తరపున ఓ పాటల కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా వాణి గొంతు బయటి ప్రపంచానికి వినిపించింది. ఆమె గొంతు, సంగీతం సూపర్‌హిట్ కావడంతో తక్కువ సమయంలోనే ఎక్కువ అవకాశాలు వచ్చాయి. స్కూల్‌లోనే సెలబ్రిటీ అయిపోయారు. తోటి విద్యార్థులే వాణి దగ్గర ఆటోగ్రాఫ్‌లు తీసుకున్నారు. ఆ తర్వాత సినీ గాయనిగా ఎన్నో ఆటోగ్రాఫ్‌లు ఇచ్చారు.



ఇంట్లో ఒప్పించి సినీ గాయనిగా...

వాణీ జయరామ్ సంగీత ప్రియుల కుటుంబంలోనే జన్మించినప్పటికీ వారి కుటుంబ సభ్యులకు సినిమా సంగీతం పట్ల మంచి అభిప్రాయం ఉండేది కాదు. సినిమాలు, సినిమా పాటలు వారి ఇంట్లో నిషేధం. సంగీతం అంటే వారి దృష్టిలో శాస్త్రీయ సంగీతమే. అయితే వాణికి సినిమాల్లో నేపథ్య గాయనిగా పేరు తెచ్చుకోవాలని కల. కానీ ఆమె తల్లి పద్మావతి ఇష్టపడలేదు. ఇంట్లో ఒప్పించి, స్వయంకృషితో తన కలను నెరవేర్చుకున్నారు వాణి. కూతురి కీర్తి చూసి, తల్లి సంతోషించారు. అయితే వాణి విజయాలను ఆమె తండ్రి దురైస్వామి చూడలేకపోయారు. 1969లోనే ఆయన మరణించారు. తన సక్సెస్‌ను తండ్రి చూడలేకపోవడం కాస్త బాధ కలిగించిందని వాణి ఓ సందర్భంలో చెప్పుకొచ్చారు.

ఒకేరోజులో చెన్నై.. బెంగళూరు!

భర్త వృత్తిరీత్యా ముంబయ్‌లో స్థిరపడినప్పుడు హిందీ సినిమాలకు పాటలు పాడటం మొదలుపెట్టారు వాణి. అయితే అక్కడ పలు కారణాల వల్ల అవకాశాలు సరిగ్గా రాకపోవడంతో మద్రాస్‌కు మకాం మార్చారు. ఆ టైమ్‌లో ఎక్కడ విన్నా వాణి గొంతే. ఒకేరోజు ఇటు మద్రాస్ అటు బెంగళూరులో రికార్డింగ్ ఉంటే.. ఉదయం ఫ్లయిట్‌లో బెంగళూరు వెళ్లి, పాడి అదే రోజు మద్రాస్ చేరుకుని తమిళ సినిమాకి పాడారు. దాదాపు నాలుగేళ్ల పాటు ఇలానే సాగింది.

భర్త ప్రోత్సాహంతో...



● భర్త జయరామ్‌తో...

ప్రతి మగాడి విజయం వెనక మహిళ ఉంటుందంటారు. కానీ వాణీ జయరామ్ విజయం వెనక ఆమె భర్త జయరామ్ ఉన్నారు. పెళ్లి తర్వాత కూడా సంగీతంలో ఆమెను ఎంతగానో ప్రోత్సహించారు. ముంబయ్‌లోని ఇండో-బెల్జియం చాంబర్ ఆఫ్ కామర్స్‌లో ఎగ్జిక్యూటివ్ సెక్రటరీగా చేసిన జయరామ్ సంగీతప్రియులు. పండిట్ రవిశంకర్ దగ్గర ఆరేళ్లు ఆయన సితార్ నేర్చుకున్నారు. వాణీతో వివాహం తర్వాత తన భార్యలోని సంగీత ప్రావీణ్యతను గుర్తించారు జయరామ్. ఆల్రెడీ కర్ణాటిక్, శాస్త్రియ సంగీతాలను ఔపోసన పట్టిన ఆమెను హిందుస్తానీ సంగీతాన్ని కూడా నేర్చుకోవాలని కోరారు జయరామ్. కేవలం నేర్చుకోమని చెప్పడమే కాకుండా.. ఉస్తాద్ అబ్దుల్ రహమాన్ దగ్గర సంగీత పాఠాలు నేర్పించారు. ఉస్తాద్ అబ్దుల్ రహమాన్ శిష్యరికంలో ఆరు నెలల కఠోర శిక్షణ తర్వాత హిందుస్థానీ సంగీతంలో కూడా వాణి ప్రతిభ చూపారు. 18 గంటల పాటు ఏకధాటిగా శిక్షణ తీసుకున్న రోజులు కూడా ఉన్నాయి. ఇక బ్రహ్మాండంగా కచేరీలు చేసుకోవచ్చని వాణికి భరోసా ఇచ్చారు రహమాన్. ఆత్మవిశ్వాసం, గురువు రహమాన్ ఇచ్చిన భరోసాతో చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగానికి స్వస్తి పలికారు వాణి. 1969లో తొలి సారిగా ముంబయ్‌లో కచేరి ఇచ్చారామె. ఆ తర్వాత సినీ గాయనిగా ఎంతో బిజీ అయ్యారు.

సంగీతమే సంతానం... వాణీ జయరామ్ దంపతులకు సంతానం లేరు. సంగీతాన్నే సంతానంలా భావించారు. ''సంగీతంతో సంతానం లేని లోటు తీరిపోయిందనుకుంటాం'' అని పలు సందర్భాల్లో వాణి పేర్కొన్నారు.


➡ భారత మాజీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ ప్రసంశలు పొందారు వాణీ జయరామ్. ఓ కచేరీలో ఇందిరా గాంధీ తన ప్రతిభను ఎంతగానో మెచ్చుకున్నట్లు పలు సందర్భాల్లో వాణి స్వయంగా చెప్పారు.

➡ హేమమాలిని, వినోద్ ఖన్నా ప్రధాన తారాగణంగా గుల్జార్ దర్శకత్వంలో 1979లో హిందీలో 'మీరా' అనే చిత్రం వచ్చింది. ఈ సినిమాలో ఉన్న 13 పాటల్లో 12 పాటలను వాణీ జయరామ్ పాడటం విశేషం.

➡ గంగామహోత్సవ్, స్వామి హరిదాస్ ఫెస్టివల్, ఛండీఘడ్‌లోని పంచకుల, ఛిత్తోడ్‌ఘడ్‌లో మీరా ఫెస్టివల్స్.. ఇలా పలు పండగలకు ఆమె కచేరిలు చేశారు. బద్రినాథ్‌లో రెండుసార్లు పాడారు.



● 'మీరా'లో హేమమాలిని



● 'అందెల రవమిది'లో భానుప్రియ



● 'తెలిమంచు కరిగింది'లో... మంజునాథ్



● 'సాగర సంగమమే'లో ముచ్చెర్ల అరుణ



● డి.కె.పట్టమ్మాళ్, జయలక్ష్మి, ఎమ్.ఎస్. సుబ్బులక్ష్మి, రాధ, ఎస్.జానకి, ఎల్.ఆర్.ఈశ్వరి, వాణీ జయరామ్

కొత్త నాయికలకు ఆ వాణీయే...

ఓ కొత్త హీరోయిన్ వెండితెరకు పరిచయం అవుతుందంటే వెంటనే వాణీ జయరామ్‌కు కబురు వెళ్లేది. అలా పలువురు హీరోయిన్లు నటించిన తొలి సినిమాకు పాటలు పాడారు వాణీ జయరామ్. శ్రీదేవి హీరోయిన్‌గా పరిచయమైన తొలి తమిళ ('మూండ్రు ముడుచ్చు - 'ఆడి వెళ్లి'), హిందీ (సోల్వా సావన్ - గోరియా హో గోరియా) చిత్రాల్లో పాటలు పాడారు వాణీ జయరామ్. అలాగే షబానా ఆజ్మీ, జూహీ చావ్లా, పర్వీన్ బాబీ, జయ బాధురీ హీరోయిన్లుగా పరిచయం అయిన తొలి చిత్రాలకు వాణీ జయరామ్ పాటలు పాడారు.



● 'గోరియా హో గోరియా' పాటలో శ్రీదేవి

లత-ఆశా-వాణి



● ఆశా భోంస్లే, లతా మంగేష్కర్

ఏ వృత్తిలో అయినా పోటీ సహజం. అలా వాణీ జయరామ్ బాలీవుడ్‌కి తన వాణి వినిపించడానికి వెళ్లినప్పుడు అప్పటికే అక్కడ 'స్టార్ సింగర్స్'గా వెలుగుతున్న అక్కచెల్లెళ్లు లతా మంగేష్కర్, ఆశా భోంస్లేల నుంచి గట్టి పోటీ ఎదురైంది. హిందీ చిత్రం 'గుడ్డి' (1971)లో పాడిన 'బోలె రే పపీ హరా..' పాట ద్వారా బాలీవుడ్‌కి పరిచయమై 'మధురమైన కంఠం' అని శ్రోతల నుంచి కితాబులు అందుకున్నారు వాణీ జయరామ్. అయినప్పటికీ ఆ తర్వాత పెద్దగా అవకాశాలు రాలేదు. లత, ఆశాలు వాణీకి అవకాశాలు రాకుండా చేశారనే ఓ టాక్ ఇప్పటికీ ఆ నోటా ఈ నోటా వినిపిస్తుంటుంది. ఇదే విషయం గురించి ఓ ఇంటర్వ్యూలో వాణీ జయరామ్ మాట్లాడుతూ – ''కెరీర్ పరంగా నేను ఎవరి పేర్లూ ఉద్దేశించి మాట్లాడను. లతాజీ, ఆశాజీ గొప్ప గాయనీమణులు. వాళ్లు నాకేమైనా చేశారా? చేయలేదా? అనే విషయం గురించి నేను మాట్లాడను. ఒకరు ఏం చేశారనే విషయంపై నేను ఓ నిర్ణయానికి రాకూడదు. అయితే హిందీలో నేను విజయాలు సాధించినప్పటికీ నన్ను పెద్దగా పట్టించుకోలేదు. అది దురదృష్టం. అలా ఎవరికీ జరగకూడదు'' అని పేర్కొన్నారు. ఇదే సమయంలో ఆమె గాయనీమణులు శంషాద్ బేగం, సుమన్ కల్యాణ్‌పూర్‌ల పేర్లను ప్రస్తావించారు. ''శంషాద్, సుమన్‌లు మంచి సింగర్స్ అయినప్పటికీ అనుకున్నంతగా రీచ్ కాలేకపోయారు. ఇలా ఎందరికో జరిగి ఉండి ఉంటుంది. వారిలో నేను ఒకదాన్ని... అంతే. అయితే ఇలా జరగడానికి ఏదో ఒక కారణం ఉండే ఉంటుంది'' అని కూడా వాణి అన్నారు.

ప్రముఖుల నివాళి

తన మధురమైన గాత్రంతో సినీ సంగీతానికి విశేష సేవలందించి ఎంతోమంది హృదయాలను గెలిచారు వాణీ జయరామ్ గారు. పాన్ ఇండియా స్థాయిలో బలమైన శాస్త్రీయ పునాదిని నిర్మించారామె. వాణీగారి మృతి భారత సినీ పరిశ్రమకు, సంగీత ప్రపంచానికి తీరని లోటు. ఆమె ఆత్మకు శాంతి కలగాలి.. ఆమె కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి. **- వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి**

* * *

వాణీ జయరామ్‌గారి మృతి బాధాకరం. 14 భాషల్లో 10 వేలకుపైగా పాటలు పాడిన ఆమె సినీ రంగానికి అందించిన సేవలు మరువలేనివి. ఆమె మృతి భారత సినీ పరిశ్రమకు, సంగీత ప్రపంచానికి తీరని లోటు.. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి. **- కేసీఆర్, తెలంగాణ ముఖ్యమంత్రి**

* * *

ప్రఖ్యాత భారతీయ సినీ సంగీత గాయనీమణిగా ఖ్యాతి సంపాదించుకున్న 'కలైమామణి' వాణీ జయరామ్ మరణ వార్త చాలా బాధించింది. ఆమె లేని లోటును భారతీయ సినిమాలో ఎవరూ భర్తీ చేయలేరు. వాణీ జయరామ్ కుటుంబ సభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. **- ఎంకే స్టాలిన్, తమిళనాడు ముఖ్యమంత్రి**

* * *

పదాలకు పదోన్నతి చేకూరేలా ఒక వినూత్నమైన బాణీతో ప్రపంచానికి ఎన్నో పాటలను బహుమతిగా ఇచ్చిన కోకిలలా జీవించిన వాణీ జయరామ్‌గారు ఇప్పుడు ప్రశాంతించారు. ఆవిడ పాటలు మనతోనే ఉంటాయి. **- కమల్‌హాసన్**

మీరు (వాణీని) నాకు పాడిన తొలి పాటనే మీకు నివాళిగా అర్పిస్తున్నాను. 'మేఘమే మేఘమే.. పాల్ నిలా తేయందదే. దేగమే తేయినుమ్ తేనొళీ వీసుదే.. ఎనక్కొరు మలర్ మాలై నీ వాంగ వేండుమ్' (తమిళ చిత్రం 'పాలవన్న చోలై'లోని పాట.. ఈ చిత్రం తెలుగులో 'మంచు పల్లకి'గా రీమేక్ అయింది. తెలుగులో 'మేఘమా..' పాటని ఎస్. జానకి పాడారు). పాటలో 'ఎనక్కొరు మలర్ మాలై నీ వాంగ వేండుమ్' అంటే నాకోసం నువ్వొక పూలదండ కొనాలని అర్థం. ఈ సాహిత్యాన్ని 'ఉనక్కొరు మలర్ మాలై నాన్ వాంగ వేండుమ్'.. (నీకోసం నేనో పూలదండ కొనాలని అర్థం) అని మార్చి... 'ఆ పూల దండ దీనికోసమేనా?' (వాణి మరణాన్ని ఉద్దేశించి) అంటూ ముగించారు **తమిళ ప్రముఖ రచయిత వైరముత్తు.**

* * *

చాలా షాక్‌కి గురి చేసే వార్త ఇది. నమ్మశక్యంగా లేదు. జస్ట్ రెండు రోజుల క్రితమే వాణీ అమ్మతో మాట్లాడాను. నిజమైన లెజెండ్. బలమైన శాస్త్రీయ పునాదితో బహుముఖ ప్రతిభ గల బహు భాషా గాయనిని కోల్పోయాం. **- చిత్ర**

* * *

నిన్న (శుక్రవారం) రాత్రే కె. విశ్వనాథ్ సార్ సినిమాల్లో వాణీ గారి పాటలు వింటూ, 'ఎంత అద్భుతంగా పాడారో వినండి.. అని మా ఆయన (నటుడు శరత్‌కుమార్)తో అన్నాను. ఆ మర్నాడే ఆమె మరణ వార్త విని షాకయ్యాను. **- రాధికా శరత్‌కుమార్**

* * *

ఎంత గొప్ప గాత్రం. చివరిసారిగా ఆమెను కలిసినప్పుడూ ఆ గాత్రంలో అదే స్పష్టత. 'ఏళు స్వరంగళ్, మల్లిగై, నానే నానా వంటి పాటలతో పాటు నాకు పాడిన 'మేఘమే మేఘమే'... ఇలా ఆమె పాడిన ఎన్నో పాటలు హృదయాల్లో నిలిచిపోతాయి. **- సుహాసినీ మణిరత్నం**

అలా తన వాణిని కాపాడుకున్నారు



ఎన్నో వేల వైవిధ్యమైన పాటలు పాడినప్పటికీ వాణీ జయరామ్ స్వరంలో మార్పు రాలేదు. వాణి తన వాణి (గాత్రం)ని జాగ్రత్తగా కాపాడుకున్నారు. ఎలా అంటే.. ఆమె ఏది పడితే అది తినేవారు కాదు. బయట ఆహారాన్ని తీసుకునేవారు కాదు.. స్వయంగా వండుకునేవారు. రికార్డింగ్, సింగింగ్ తప్ప ఇతర విషయాల గురించి ఎక్కువగా ఆలోచించేవారు కాదు. బుక్స్ బాగా చదివేవారు. ముఖ్యంగా గొప్ప వ్యక్తుల ఆత్మకథలను చదివేవారు. చాలామందికి తెలియని విషయం ఏంటంటే... వాణీ జయరామ్‌లో ఓ రచయిత్రి కూడా ఉన్నారు. తీరిక సమయాల్లో ఆమె పద్యాలు రాసేవారు. పెయింటింగ్ వేసేవారు. ఎంబ్రాయిడరీ కూడా చేసేవారు.

వాణి తెలుగు హిట్ సాంగ్స్ కొన్ని...

అభిమానవంతులు - 'ఎప్పటివలె కాదురా నా సామి...'
'స్వాతి కిరణం' - తెలి మంచు కరిగింది తలుపు తీయనా ప్రభూ, ఆనతినీయరా హరా..., శివానీ భవానీ..
'శంకరాభరణం' - దొరకునా ఇటువంటి సేవ.., ఏ తీరుగ నను.., పలుకే బంగారమాయెనా..
'పూజ' - పూజలు చేయ పూలు తెచ్చాను...
'సీతామాలక్ష్మి' - ఏ పాట నే పాడను...
శ్రుతిలయలు - ఆలోకయే శ్రీ బాలకృష్ణమ్...
'తిరుపతి' - తప్పెట్లోయి తాళాలోయి
'సీతాకోక చిలుక' - సాగర సంగమమే..., అలలు కలలు ఎగసి ఎగసి అలసి సొలసి
'స్వర్ణకమలం' - అందెల రవమిది పదములదా...
'మంగమ్మగారి మనవడు' - శ్రీ సూర్యనారాయణ మేలుకో...
'గుప్పెడు మనసు' - నేనా పాడనా పాట.. మీరా అన్నదీ మాట..
'ఘర్షణ'- ఒక బృందావనం సోయగం...

అది దైవ సంకల్పం



1970 నుంచి 1990 వరకూ బిజీ గాయనిగా సాగిన వాణీ జయరామ్ ఆ తర్వాత కాస్త స్లో అయ్యారు. కాగా పలు భాషల సినిమాలకు పాడుతూనే మరోవైపు ఎన్నో భజన పాటలు కూడా పాడారు వాణి. 'అది పూర్తిగా దైవ సంకల్పం. ఆ దేవుడికి ధన్యవాదాలు. భజనలు పాడినప్పుడు నా మనసెంతో ఆనందంగా ఉంటుంది' అని పలు సందర్భాల్లో ఆమె పేర్కొన్నారు. హిందీలో తొలి చిత్రం 'గుడ్డి'కి తొలుత ఆమె పాడినది భజన పాటే. అయితే సినిమా విడుదల తర్వాత చూస్తే సిల్వర్ స్క్రీన్‌పై ఆ పాట వినబడలేదు. అలా ఎందుకు జరిగిందో ఎప్పటికీ అర్థం కాలేదని ఓ సందర్భంలో వాణి పేర్కొన్నారు. ఈ ఒక్క పాటే కాదు.. వాణి పాడిన పాటల్లో తెరపై వినిపించనవి ఎన్నో ఉన్నాయి. 'ఇలాంటివాటి గురించి తలచుకుంటే బాధ రెట్టింపు అవుతుందే కానీ, తగ్గదు. అందుకే వాటి గురించి ఆలోచించను' అని ఓ సందర్భంలో వాణి పేర్కొన్నారు. వాణీ జయరామ్ అంత పాజిటివ్ పర్సన్.

క్లుప్తంగా...

కొత్త మెడికల్ కళాశాలలకు 313 పోస్టులు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న తొమ్మిది మెడికల్ కళాశాలల్లో 313 పోస్టుల మంజూరుకు ఆర్థిక శాఖ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. క్లినికల్, నాన్ క్లినికల్ విభాగాల్లో ఈ మేరకు అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయనున్నారు. దీనికి సంబంధించిన ప్రక్రియ చేపట్టేందుకు మెడికల్ హెల్త్ రిక్రూట్‌మెంట్ బోర్డుకు అనుమతినిస్తూ ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

నేటినుంచి వైద్యవిద్య సీట్లకు వెబ్ కౌన్సెలింగ్

సాక్షి, హైదరాబాద్: యూజీ ఆయుష్ వైద్య విద్య సీట్ల భర్తీకి ఆదివారం నుంచి వెబ్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయం తెలిపింది. యూనివర్సిటీ పరిధిలోని ఆయుష్ కళాశాలల్లో హోమియోపతి (బీహెచ్ఎంఎస్), ఆయుర్వేద (బీఏఎంఎస్), యునాని (బీయూఎంఎస్), నేచురోపతి–యోగా (బీఎన్‌వైఎస్) కోర్సుల్లో కన్వీనర్ కోటా సీట్లను ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేస్తారని వెల్లడించింది. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 6వ తేదీ సాయంత్రం 6గంటల వరకు అభ్యర్థులు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవాలని సూచించింది. తుది మెరిట్ జాబితాలోని అర్హులైన అభ్యర్థులు కళాశాలల వారీగా ఆప్షన్లు నమోదు చేసుకోవాలని, ఆలిండియా కోటాలో, కాళోజీ, ఎన్టీఆర్ యూనివర్సిటీలలో ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సులలో సీటు పొందిన అభ్యర్థులు వెబ్ కౌన్సెలింగ్‌కు అనర్హులని స్పష్టం చేసింది. మరింత సమాచారం కోసం www.knruhs. telangana.gov.inను చూడాలని కోరింది.

టెన్త్ తత్కాల్ గడువు 15 వరకు

సాక్షి, హైదరాబాద్: ఎస్సెస్సీ, ఒకేషనల్, ఓఎస్సెస్సీ వార్షిక పరీక్ష ఫీజు గడువును పెంచినట్టు పరీక్షల విభాగం డైరెక్టర్ కృష్ణారావు తెలిపారు. తత్కాల్ స్కీం కింద ఆలస్య రుసుం రూ. వెయ్యి చెల్లించి ఈ నెల 15లోపు సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు దరఖాస్తులు పంపుకోవాలని సూచించారు. టెన్త్, ఒకేషనల్ పరీక్షలు ఏప్రిల్ 3వ తేదీ నుంచి మొదలుకానున్నాయి.

'మధ్యాహ్న భోజనం' వేతనాలు పెంపు

సాక్షి, హైదరాబాద్: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నభోజన పథకం (పీఎం పోషక్) కింద పనిచేస్తున్న వంట మనుషులు, సహాయకుల గౌరవ వేతనాలను రాష్ట్ర ప్రభుత్వం పెంచింది. ఇప్పుడిస్తున్న వెయ్యి రూపాయలను రూ.3 వేలకు పెంచుతూ పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. 25 మంది విద్యార్థులుండే పాఠశాలల్లో ఒక వంటమనిషి (రెండు విధులు ఒక్కరే), 25 మందికిపైబడి విద్యార్థులుంటే, ప్రతీ వంద మంది విద్యార్థులకు హెల్పర్, కుక్ ఉంటారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా 54,201 మంది కుక్‌లు, హెల్పర్లు ఉన్నారు. వీరికి ఇచ్చే గౌరవ వేతనంలో 60 శాతం కేంద్రం, 40 శాతం రాష్ట్రం భరిస్తుంది.

పేద విద్యార్థులకు జీఆర్టీ జ్యువెలర్స్ అండ

సాక్షి, హైదరాబాద్: దక్షిణ భారతదేశంలో అత్యుత్తమ ఆభరణాల బ్రాండ్లలో ఒకటైన జీఆర్టీ జ్యువెలర్స్.. ఎంతో కాలంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఆర్థికంగా వెనుకబడిన డిగ్రీ విద్యార్థులకు ఉపకార వేతనాలను అందిస్తోంది. ఇందుకోసం అందిన వెయ్యి దరఖాస్తులను పరిశీలించి 71 మంది అర్హులైన విద్యార్థులను ఎంపిక చేసింది. ఒకటో సెమిస్టర్‌కు అర్హులైన విద్యార్థులకు రూ.25 లక్షలు అందజేసింది. రెండో సెమిస్టర్‌కు కూడా ఉపకార వేతనాలను అందిస్తామని.. డిగ్రీ పూర్తయ్యే వరకు ఈ సాయం కొనసాగుతుందని సంస్థ ఎండీ జీఆర్ 'ఆనంద్'అనంతపద్మనాభన్ స్పష్టం చేశారు.

పులి జోన్.. పరేషాన్!


మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం దొరవారి తిమ్మాపురం గ్రామం

రాష్ట్రంలో టైగర్ జోన్ల ఏర్పాటుకు ప్రభుత్వం కసరత్తు

- పులుల సంరక్షణ, అడవుల రక్షణ కోసం గూడేలు ఖాళీ చేయించే యత్నాలు!
- గోదావరి లోయ, నల్లమల అడవుల్లో పులుల సంరక్షణ కేంద్రాలు
- సర్వే చేసిన అధికారులు, అడవిలోని గూడేల ఖాళీకి ప్రయత్నాలు
- పునరావాసం కల్పిస్తామని హామీలు..
- దొరవారి తిమ్మాపురం ఆదివాసీ కుటుంబాల్లో ఆందోళన

సాక్షి, మహబూబాబాద్: మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని దట్టమైన అటవీ ప్రాంతంలో ఉన్న కుగ్రామం దొరవారి తిమ్మాపురం. ఈ గ్రామంలో 25 ఆదివాసీ గిరిజన కుటుంబాలు రెండు శతాబ్దాలుగా నివాసం ఉంటున్నాయి. వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. పచ్చటి అడవిలో ప్రశాంతమైన జీవనం సాగిస్తున్న ఈ ఆదివాసీ బిడ్డల్లో అలజడి మొదలైంది. 'ఈ గ్రామానికి వసతులు కల్పించలేం.. మీరు ఖాళీ చేయండి.. మైదాన ప్రాంతంలో మీకు పునరావాసం కల్పిస్తాం..'అంటూ అధికారులు ఒత్తిడి చేయడమే ఇందుకు కారణం. అడవిలో జీవించే తాము ఎక్కడికీ రాలేమని గిరిజనులు తేల్చి చెప్పడంతో ఒత్తిడి పెంచేందుకు అధికారులు త్రీఫేజ్ విద్యుత్‌ను తొలగించారు. అయితే ఇదంతా ఆ గ్రామానికి వసతులు కల్పించలేక అధికారులు చేస్తున్న పని కాదని, అడవి మధ్యలో ఉన్న ఈ గ్రామాన్ని ఖాళీ చేస్తే ఇక్కడ టైగర్ జోన్ ఏర్పాటు చేయవచ్చని, తద్వారా అటు వన్యప్రాణుల సంరక్షణ, ఇటు అడవుల పరిరక్షణ చేయవచ్చనేది ప్రభుత్వ ఆలోచన అని తెలుస్తోంది. విషయం తెలుసుకున్న ఆదివాసీ సంఘాలు, ఇతర సంఘాలు తిమ్మాపురం గిరిజనులకు మద్దతు పలికాయి. అయినా వారిలో ఆందోళన.. అడవి విడిచిపెట్టాల్సి వస్తుందేమో అని ఆవేదన. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఈ విధమైన తరలింపు కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టినట్లు సమాచారం.

ఒక్క దెబ్బకు రెండు పిట్టలు

ప్రభుత్వం ఒక్క దెబ్బకు రెండు పిట్టలు అన్నట్లు పులుల సంరక్షణ.. అడవుల రక్షణ కోసం ఆదివాసీ గూడేలపై కన్నువేసిందనే ప్రచారం జరుగుతోంది. నల్లమల డీప్ ఫారెస్టుతో పాటు తెలంగాణలోని గోదావరి లోయ ప్రాంతాలైన ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో టైగర్ జోన్లు ఏర్పాటు చేస్తే గోదావరి లోయ బెల్ట్ అంతా అడవితో నిండి ఉంటుంది. అడవి మధ్యలో గ్రామాలు ఖాళీ చేస్తే పోడు భూములు అడవిలో కలిసిపోతాయి. ఇక ముందు పోడు చేసుకునే అవకాశం కూడా ఉండదు. అందుకోసమే ప్రభుత్వం ఈ ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్లు సమాచారం.

రాష్ట్రవ్యాప్తంగా..: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కవ్వాల్ రిజర్వ్ ఏరియాలోని గ్రామాలైన మైసంపేట, రాంపూర్ ప్రాంతాల గిరిజనులను పులుల అభయారణ్యం నుంచి తరలించే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. మొత్తం కోర్ ఏరియాలో 39 గూడేలు ఉండగా.. ఇందులో 15 గూడేలను మొదటి ప్రాధాన్యత కింద తీసుకున్నారు. నిర్మల్ జిల్లా కడెం మండలం కొత్త మద్దిపడగ పరిధిలోని మైసంపేట, రాంపూర్ పునరావాస గ్రామాల్లోని 142 కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.15 లక్షల చొప్పున మొత్తం రూ.21.30 కోట్లు పరిహారం ఇచ్చారు.

- నల్లమల అడవిలోని అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలో కోర్ ఏరియాలో ఉన్న చెంచుల పెంటలను అడవి నుంచి బయటకుపంపించే ప్రయత్నాలకు అధికారులు సిద్ధమయ్యారు. సారంపల్లి, కుడిచింతలబైల్ గ్రామస్తులతో సమావేశమయ్యారు. నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ (ఎన్‌టీసీఏ) ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.15 లక్షల చొప్పున పరిహారం అందించి పునరావాసం ఏర్పాటు చేస్తామని ఆశ చూపుతున్నారు.
- ములుగు జిల్లా కన్నాయిగూడెం, ఏటూరునాగారం, తాడ్వాయి, మంగపేట, గోవిందరావుపేట మండలాల పరిధిలో మొత్తం 53 గొత్తికోయ గ్రామాలను గుర్తించి 2022 జూన్‌లో సర్వే చేశారు. ప్రస్తుతం గూడేలు ఖాళీ చేయాలని, మంచి ప్యాకేజీలు ఇచ్చి మైదాన ప్రాంతాల్లో పునరావాసం కల్పిస్తామని వారిని బుజ్జగిస్తున్నారని తెలుస్తోంది.
- మహబూబాబాద్‌తో పాటు పక్కనే ఉన్న వరంగల్ జిల్లా ఖానాపురం మండలం చిలకమ్మనగర్ ఆదివాసీ గూడేలను కూడా ఖాళీ చేయించే ప్రయత్నంలో అధికారులు నిమగ్నమైనట్లు సమాచారం. ఇందులో భాగంగానే తొలుత దొరవారి తిమ్మాపురం గ్రామంపై దృష్టిపెట్టి ఆ గూడేన్ని ఖాళీ చేయించే పనిలో అధికారులు ఉన్నారు.
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల, పినపాక అడవి మధ్యలో ఉన్న అడవి రామారం, కాచనపల్లి, గుండాల మధ్యలో ఉన్న బాటన్న నగర్ గ్రామాలపై కూడా ఫారెస్టు అధికారుల కన్నుపడినట్లు సమాచారం. ఈ రెండు గ్రామాలను కూడా ఖాళీ చేయించే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతుండటంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు.



ఎక్కడికి పోవాలి..ఎట్టా బతకాలే..

అడవిలోనే పుట్టా. ఇక్కడే పెరిగాను. జంతువులు అంటే మాకేం భయం. ఇక్కడి నుంచి పొమ్మంటే ఎక్కడికి పోయేది. ఎట్టా బతకాలే.. మా ఊరు విడిచి వెళ్లలేం. ప్రాణం ఉన్నంత వరకు ఇక్కడే ఉంటాం. మా అవ్వ, అయ్యను పెట్టిన జాగలోనే నన్ను పెట్టాలి.

\- పిడబోయిన లక్ష్మయ్య, దొరవారి తిమ్మాపురం



ఖాళీ చేయమని చెప్పొద్దు

చుట్టూ అడవి. అడవి మధ్యలో మా ఊరు. అందరం పని చేసుకుంటూ బతుకుతాం. ఇంత మంచిగా ఉన్న మా ఊరును ఖాళీ చేయమంటే మేం ఎట్టా బతికేది. గవర్నమెంటోళ్లు మా ఊరికి రోడ్డు వేసి వసతులు కల్పించాలి. అంతేకానీ..ఖాళీ చేయమని మాత్రం అనొద్దు.

\- పెరుకు గోవిందమ్మ, దొరవారి తిమ్మాపురం

మోదీ విధానాల ఫలితమే దేశాభివృద్ధి

- కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్
- తాజా బడ్జెట్ ప్రాముఖ్యతపై మేధావుల సదస్సు



సాక్షి, హైదరాబాద్: అగ్రరాజ్యాలు ఆర్థికంగా పలు సమస్యలు ఎదుర్కొంటున్న సమయంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ తన విధానాల ద్వారా దేశాన్ని వృద్ధి పథంలో ఉంచారని కేంద్ర రైల్వే, ఐటీ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు. ఒకవైపు పేదలను ఆదుకుంటూనే... మౌలిక వసతుల కల్పనలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టడం ద్వారా అమృత్‌కాల్ సమయంలో భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు ప్రధాని మోదీ పునాదులు వేశారని ఆయన శనివారం హైదరాబాద్‌లో మాట్లాడుతూ చెప్పారు. ఈ నెల ఒకటిన పార్లమెంటులో ప్రవేశపెట్టిన 'కేంద్ర బడ్జెట్ 2023–24' ప్రాముఖ్యతను వివరించేందుకు భారతీయ జనతాపార్టీ ఏర్పాటుచేసిన ఈ మేధావుల సదస్సులో కేంద్ర మంత్రి మాట్లాడుతూ, మూడేళ్లుగా బడ్జెట్‌ల మూలధన వ్యయం పెరుగుతూ వచ్చిందని, రహదారులు, రైల్వేలైన్లు, రైల్వేలైన్ల విద్యుదీకరణ, ఫైబర్ ఆప్టిక్ కేబుళ్లు వేయడం వంటి మౌలికరంగ పనుల కోసం ఈ నిధులను ఖర్చుపెట్టడం వల్ల వృద్ధి పెరిగిందని, అదే సమయంలో కరోనా కష్టకాలంలో పేదలను ఆదుకునేందుకు 80 కోట్ల మందికి ఉచితంగా ఆహార ధాన్యాలు పంపిణీ చేయడం వల్ల ద్రవ్యోల్బణం పెద్దగా పెరగలేదని వివరించారు. 2020–21లో మూలధన వ్యయం 3.5 లక్షల కోట్ల రూపాయలుంటే.. తరువాతి సంవత్సరంలో రూ.5.5 లక్షల కోట్లు, 2022–23లో రూ.7.5 లక్షల కోట్లు, తాజా బడ్జెట్‌లో ఏకంగా రూ.10 లక్షల కోట్లకు చేరుకుందని చెప్పారు. రైల్వే పనుల్లో తెలంగాణకు తగిన ప్రాధాన్యమిస్తున్నామని, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో ఆధునీకీకరించేందుకు రూ.715 కోట్లు కేటాయించామని వివరించారు.

త్వరలో వందే మెట్రో రైళ్లు...

నగరాల్లో రవాణా కోసం మెట్రో రైళ్లు ఉన్న విధంగానే తక్కువ దూరమున్న రెండు నగరాలను కలిపేందుకు త్వరలో 'వందే మెట్రో' రైళ్లను ప్రవేశపెట్టనున్నామని కేంద్ర మంత్రి తెలిపారు. తెలంగాణలోని 39 రైల్వే స్టేషన్ల ఆధునీకరణకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని, కాజీపేటలో వ్యాగన్ తయారీ కేంద్రం ఏర్పాటు కానుందని తెలిపారు. సుమారు రూ.521 కోట్లతో ఏర్పాటు కానున్న ఈ ఫ్యాక్టరీకి తెలంగాణ ప్రభుత్వం 150 ఎకరాలు అందించిందని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలని అన్నారు. కార్యక్రమంలో కొండా విశ్వేశ్వరరెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ నేత ప్రేమేందర్ రెడ్డి, మాజీ ఐపీఎస్ అధికారి కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సర్కార్ సహకరించడం లేదు

- భూసేకరణకు చొరవ, రాష్ట్రవాటా అందిస్తే మరిన్ని నిధులొస్తాయి
- కేటీఆర్ బడ్జెట్ కేటాయింపు లెక్కలు తెలుసుకుని మాట్లాడాలి
- కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం చేపట్టే పనులకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించడం లేదని కేంద్ర రైల్వే, టెలీకమ్యూనికేషన్ల శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వ్యాఖ్యానించారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాల కోసం భూసేకరణతో పాటు రాష్ట్ర వాటా అందజేసే విషయంలో సహకారం ఉంటే రాష్ట్రానికి మరిన్ని నిధులు వస్తాయన్నారు. ఈ విషయంలో తెలంగాణ సర్కార్ సహకరించకపోవడం దురదృష్టకరమని, కేంద్రం ఒంటరిగా అన్నింటిని చేయలేదని పేర్కొన్నారు. మౌలిక వసతులు, అభివృద్ధిపైనా తెలంగాణ ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదని చెప్పారు. కేంద్రబడ్జెట్‌లో తెలంగాణకు కేటాయించిన నిధుల గణాంకాలను గురించి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. శనివారం పార్టీ కార్యాలయంలో అశ్వినీ వైష్ణవ్ మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణలో రూ. 29,581 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టు పనులు పురోగతిలో ఉన్నాయని, మరో 39 రైల్వే స్టేషన్లు ఆధునీకరిస్తున్నట్టు తెలియజేశారు. విభజన చట్టంలో కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ అంశం ఉందని చెప్పారు. కాజీపేటలో రైల్వే వ్యాగన్ తయారీ కేంద్రం ఏర్పాటుకు రూ. 521 కోట్లు కేటాయించినట్టు, ఇందుకు 160 ఎకరాలు అవసరంకాగా ప్రభుత్వం 150 ఎకరాలు ఇచ్చిందని వెల్లడించారు.

నేటి నుంచి లింగమంతుల జాతర


విద్యుత్ దీపాల వెలుగులో పెద్దగట్టు వ్యూ

సూర్యాపేట: తెలంగాణలో రెండో అతి పెద్దదైన శ్రీలింగమంతుల స్వామి (పెద్దగట్టు) జాతర ఆదివారం గంపల ప్రదక్షిణతో ప్రారంభం కానుంది. సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం దురాజ్‌పల్లి గ్రామ శివారులో ఐదురోజుల పాటు ఈ జాతర కొనసాగనుంది. ఇప్పటికే జాతరకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. యాదవుల ఆరాధ్య దైవంగా భావించే లింగమంతుల స్వామి జాతరకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా తమిళనాడు, మహారాష్ట్ర, బిహార్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి సుమారు 20 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. జాతర మొదటి రోజు అత్యంత కీలకమైన ఘట్టం గంపల ప్రదక్షిణ. కేసారం గ్రామం నుంచి చౌడమ్మ తల్లి ఉన్న దేవరపెట్టెను తీసుకొని యాదవ, రెడ్డి కులస్తులు కాలినడకన బయలుదేరి దురాజ్‌పల్లిలో ఉన్న గొల్లగట్టు (పెద్దగట్టు)కు చేరుకుంటారు. రెండో రోజు సోమవారం చౌడమ్మ తల్లికి బోనాలు సమర్పిస్తారు. మూడో రోజు మంగళవారం స్వామివారి కల్యాణోత్సవంలో భాగంగా చంద్రపట్నం వేస్తారు. నాలుగో రోజు జరిగే కార్యక్రమం నెలవారం. కేసారం నుంచి పాలు తీసుకొచ్చి రెండు కొత్త బోనం కుండల్లో పాలు పొంగిస్తారు. జాతరలో ఐదోరోజైన గురువారం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తుల దర్శనార్థం ఉంచుతారు.

జాతీయ రహదారిపై ట్రాఫిక్ మళ్లింపు

జాతర సమయంలో పోలీసులు వాహనదారులకు దూరభారం తగ్గించేలా ట్రాఫిక్ మళ్లింపు చేపడుతున్నారు. ఇందుకోసం ఇటీవల నిర్మించిన జాతీయ రహదారి 365 బీబీని ఉపయోగించుకుంటున్నారు.

- హైదరాబాద్ వైపు నుంచి విజయవాడ వైపు వెళ్లే వాహనాలను సూర్యాపేట మండలం టేకుమట్ల వద్ద జాతీయ రహదారి 365 బీబీ మీదుగా మళ్లించి రాఘవాపురం స్టేజీ, నామవరం నుంచి గుంజలూరు స్టేజీ మీదుగా విజయవాడ వైపు పంపనున్నారు.
- విజయవాడ వైపు వెళ్లే భారీ, ట్రాన్స్‌పోర్ట్ వాహనాలను టేకుమట్ల నుంచి జాతీయ రహదారి 365 బీబీ మీదుగా మళ్లించి నాయకన్‌గూడెం మీదుగా కోదాడ వైపు పంపనున్నారు.
- హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలను స్వామి నారాయణ్ గురుకుల్ స్కూల్ ఎదురుగా ఉన్న ఎస్ఆర్ఎస్‌పీ కెనాల్ రోడ్డు మీదుగా రోళ్లబండ తండాకు మళ్లించి రాయినిగూడెం వద్ద యూటర్న్ చేసి హైదరాబాద్ వైపు పంపనున్నారు.
- విజయవాడ వైపు నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలను కోదాడ, హుజూర్‌నగర్, నార్కట్‌పల్లి మీదుగా పంపనున్నారు.

'హైటెక్ సెక్స్‌రాకెట్'లో అసిస్టెంట్ డైరెక్టర్

- టాలీవుడ్‌కు చెందిన సురేశ్ బోయినతో సహా మరొకరి అరెస్టు
- ముంబై, ఢిల్లీ నుంచి మోడల్స్ అక్రమ తరలింపు
- వాట్సాప్ గ్రూప్‌లు, వెబ్‌సైట్లలో ఫొటోలు పెట్టి దందా
- పాస్‌పోర్టు, ఆధార్, పాన్‌కార్డులు స్వాధీనం


అఖిల్‌కుమార్


సురేశ్ బోయిన

సాక్షి, హైదరాబాద్: సంచలనం సృష్టించిన హైటెక్ సెక్స్‌రాకెట్ కేసులో అరెస్టుల పర్వం కొనసాగుతోంది. తాజాగా మరో ఇద్దరు నిందితులను సైబరాబాద్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం (ఏహెచ్‌టీయూ) అరెస్టు చేసింది. ఈ కేసులో సురేశ్ బోయిన అనే టాలీవుడ్ అసిస్టెంట్ డైరెక్టర్ కూడా పోలీసులకు చిక్కాడు. ఈ ముఠా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి మహిళలను అక్రమంగా తరలించి వాట్సాప్ గ్రూప్‌లు, వెబ్‌సైట్లలో వారి ఫొటోలను పెట్టి, కాల్‌సెంటర్ల ద్వారా విటులను ఆకర్షిస్తూ స్టార్ హోటళ్లు, ఓయో రూమ్‌లలో వ్యభిచార దందా నిర్వహిస్తోంది. ఇప్పటివరకు ఈ కేసులో సైబరాబాద్ పోలీసులు 33 మంది నిర్వాహకులను అరెస్టు చేశారు. వీరిలో బాలీవుడ్‌లో కథారచయిత ముంబైకి చెందిన మోహిత్ సత్పాల్ అలియాస్ గార్గ్ ఉన్న సంగతి తెలిసిందే. తాజాగా ఖమ్మం జిల్లా ముదిగొండకు చెందిన మేకల అఖిల్‌కుమార్, నెల్లూరు జిల్లా కావలిలోని వెంగళరావునగర్‌కు చెందిన సురేశ్ బోయిన అలియాస్ కుమార్ శెట్టిని పోలీసులు అరెస్టు చేశారు. వీరిపై మాదాపూర్, పంజగుట్ట ఠాణాలో ఇప్పటికే నాలుగు కేసులున్నాయి. నిందితుల నుంచి ఐదు సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్, స్వైపింగ్ మెషీన్, పాస్‌పోర్ట్, ఆధార్, పాన్‌కార్డులను స్వాధీనం చేసుకున్నారు.

- బంజారాహిల్స్‌లోని హయత్ హైట్స్‌లో ఉండే సురేశ్ బోయిన ఓ ప్రముఖ టాలీవుడ్ దర్శకుడి దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు. సినీపరిశ్రమకే చెందిన నందు అనే వ్యక్తితో కలిసి సురేశ్ ఫ్లాట్ అద్దెకు తీసుకొని వ్యభిచార దందా మొదలుపెట్టాడు.
- పశ్చిమ బెంగాల్, ముంబై, ఢిల్లీ వంటి నగరాల నుంచి సినిమా అవకాశాలు ఇప్పిస్తానని సురేశ్ నమ్మించి మోడల్స్, సినీతారలను అక్రమంగా తరలించి హైదరాబాద్‌లోని పెద్దలకు పరిచయం చేసేవాడు. లొకాంటో, స్కోక్కా, బ్లాక్ పేజ్ వంటి వెబ్‌సైట్లలో అమ్మాయిల ఫొటోలు పెట్టి విటులను ఆకర్షించేవాడు. 35–40 శాతం కమీషన్ తీసుకొని మహిళలను సరఫరా చేసేవాడు. సురేశ్ ఈ దందాను కొంతకాలం గోవాలో కూడా నిర్వహించాడు. ఇప్పటివరకు 450–500 మంది బాధితులను వ్యభిచారకూపంలోకి దింపాడు.
- 2019లో గచ్చిబౌలిలోని క్లబ్‌రోగ్ పబ్‌లో వ్యభిచారగృహాన్ని నిర్వహిస్తున్న దీపక్ రాయ్‌తో అఖిల్‌కు పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో అఖిల్ మాదాపూర్‌లో ఫ్లాట్‌ను అద్దెకు తీసుకొని దందా మొదలుపెట్టాడు. కొన్ని నెలల్లోనే పోలీసులు దాడి చేసి నిర్వాహకులపై కేసులు నమోదు చేశారు. ముంబై, ఢిల్లీ, బెంగళూరు నుంచి 400–500 మంది మహిళలను తీసుకొచ్చి వ్యభిచార కూపంలోకి దింపి, హైదరాబాద్‌లో కాల్ సెంటర్ నిర్వహిస్తూ విటులను ఆకర్షించేవాడు.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Printed at Jagati Publications Limited, Sakshi Press, Plot no. D-75 & E-52, Industrial Estate (APIE), Balanagar, Medchal Dist. and Published at 6-3-249/1, Sakshi Towers, Road No. 1, Banjara Hills, Hyderabad - 500 034, Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. +91-40-23256000 (30). RNI Reg No. TELTEL/2008/23482.